ఉప వేదాంగాలు

బ్రహ్మ మీమాంసా దర్శనము



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org

సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

బ్రహ్మమీమాంసా దర్శనము

వ్యాస మహర్షి

చర్ల గణపతిశాస్త్రి

ఈ రెండింటిలోని విషయములను విమర్శచేసి సరిగా చర్చించి, అందు విరుద్ధములుగాఁ బైకిఁ దోఁచిన విషయములను సమన్వయపఱచి లోప భూయిష్ఠములగు నితర మతములను దర్శనములను ఖండిఁచి తత్త్వమును నిర్ణయించినవి బ్రహ్మసూత్రములు. వీనికిఁ గర్త వ్యాసభగవానుఁడు. ఇది సర్వోత్తమమైన గ్రంథము. ఇది యుపనిషత్తులను ప్రమాణముగా గ్రహించి చెప్పఁబడినది.

మన మెవరము

మనస్సునన్న ప్రాణిఅలోచించుట మొదలుపెట్టెను. తానెవరు? తానె క్కడనుండి వచ్చెనని. ఆలోచింపఁగా భావనకుఁ దోఁచినది. తాను పర మాత్మనని. ఆ పరమాత్మనుండి విడివడిన తానుజీవాత్మనని, జల లకు మూలస్థానమేది యన సముద్రమని వేఱుగాచెప్పవల సిన పని లేదు. విస్ఫులింగములకు మూలస్థానమేది అగ్నిగోళమని చెప్పకయె తెలియుచున్నదే. "తదేత త్సత్యం యథా సుదీప్తా త్పావకాద్విస్ఫు లింగాః సహస్రశః ప్రభ వంతే సరూపాః" ఇదంతయు సత్యము. బాగుగా మండిన యగ్నినుండి వేలకొలఁది సమాన రూపములు కణము గల నెఱసులు ప్రభవించునట్లు" అని ముండకోపనిషత్తు నొక్కి చెప్పుచున్నది. జీవాత్మయగు తనకు మూలమేది, పర పమాత్మ యని స్పష్ట పడుచున్నదే. దీనికింత ఆలోచన విమర్శన భావన అక్కరలేదే. కాని తన మనస్సుతో ఆలోచించకపోతే ఏమియు తెలియదు. ఆలోచింపవలెను. "తథాక్షరా ద్వివిధాః సోమ్యభావాః ప్రజా యంతే తత్ర చైవాపియంతి" అట్లే ఓ సౌమ్యుడా! అక్షర పరమాత్మనుండి వివిధములైనజీవులు బయలుదేఱుచున్నవి. అందెలయమై పోవుచున్నవి అని ముండకోపనిషత్తు చెప్పవలసిన పనేమున్నది. కాని చెప్పవలసి వచ్చినది ఎందుకు? ఎవరికి మన మాలోచింపకపోవుటవలన, ఆలోచన చేయక సోమరిగా ఇంద్రియముల మత్తులోపడిన వారికి?

జ్ఞాన దీపిక

ప్రతిజీవి ఏదో ప్రయోజనమును లక్ష్యమును ఆశించియే పని చేయును. కాని ఆ సరియైన లక్ష్యమేదో దానికి సరిగాఁ దెలియదు. అది తెలిసినప్పుడు దానికోసమై సర్వవిధముల ప్రయత్నము చేయుటయు దానిని చేరుటయు జరగును. ఆ లక్ష్యమును చేరుటకు ముందుగా తానెవరో తానెక్కడి నుండి వచ్చెనో ఎక్కడికిఁ బోవలయునో తెలిసికొనవలయును గదా. తన సంగతి తన లక్ష్యము తెలిసికొనకుండ చేయు ప్రయత్నము వ్యర్థమగుటయేగాక అది లక్ష్యమును జేర్చక విరుద్ధముగాఁ దీసికొనిపోవును. అందుచేతనే తాననేకకష్టనష్టములకు అధీనము కావలసి వచ్చుచున్నది. ఆ లక్ష్యములనే మన పూర్వులు పురుషార్థము లనిరి. అవి ధర్మార్థకామమోక్షములని నాలుగు. అందులోఁ గూడ ధర్మమును, ధర్మముతోఁ గూడిన యర్థకామములను తెలిసికొని మోక్షమును పొందనఁగాని సత్యమైన యానందము లక్ష్యమును జేరుటకు వీలుపడదు. అందుచే వానిని సరిగాఁ దెలిసికొనవలయును. అట్లు తెలిసికొనక ప్రాణి అర్థకామములనే పురుషార్థములుగాఁ దలఁచి తాను అనంతమగు కష్టనష్టములను జరావ్యాధి సహిత జన్మమరణములను పొందుచున్నది, కాన వానిని సరిగాఁ దెలుపుచు తన నిజస్వరూపమేదో సరియైన లక్ష్యమేదో తెలిసికొని కష్టములు లేని నిత్యానందమును దానికి ముఖ్యసాధనమైన జ్ఞానమునుపొందు మార్గములను తెలిసికొనవలయును.

అట్టి మార్గములు మూఁడు. వానినే ప్రస్థానత్రయము అందురు. ఉపనిషత్తులు, భగవద్గీత, బ్రహ్మసూత్రములు అను నీ మూడు ప్రస్థానత్రయ మనఁబడును. ఆ యుపనిషత్తులు నూటయెనిమిది. వానిలో ముఖ్యములగు ఈశ, కేన, కఠ ప్రశ్న ముండక మాండూక్య తైత్తిరీయ ఐతరేయ ఛాందోగ్య బృహదారణ్యక నరసింహ పూర్వతాపినులకు. భగవద్గీతకు బ్రహ్మసూత్రములకు శంకరాదులు భాష్యములు వ్రాసిరి. ఇందు ఉపనిషత్తులు వేదముల శిరస్సులు. వేదములు భగవంతుని నిశ్వాసముల వంటివి గాన అపౌరుషేయము లనఁబడును. భగవంతుఁడగు శ్రీకృష్ణుఁడు అర్జునికి ఉపదేశించినది వ్యాసమహర్షి రచించఁగాఁ

మనుష్యులు దూరదృష్టి లేక తమకు ప్రత్యక్షముగాఁ గనిపించినవే తమ యనుభవములోని విషయములచే సత్యమనుకొని యట్లు ప్రవర్తించి కష్టనష్టములకు గుఱియై స్వర్గ నరకలోకములను అజ్ఞాన జన్మలను పొందుచున్నారు. ఈ సత్యవిషయములను తెలిసికొనుటకు మన పూర్వులు ప్రత్యక్షము అనుమానము ఉపమానము శాబ్దము అను ప్రమాణములు చెప్పియున్నారు.(చూనాదరనములను)పదార్థములను ధర్మాధర్మములను జీవాత్మ పరమాత్మను కొలిచి గ్రహించునవి గాన ప్రమాణములనఁబడెను. ఏదైనను ఒక వస్తువున్నదా లేదా అను సందేహము కలిగినపుడు ప్రమాణము నిశ్చయించి ఉన్నదో లేదో చెప్పును. శబ్దమును చర్మముగాని కన్నుగాని నాలుకగాని ముక్కుగాని తెలిసికొనలేవు. చెవిమాత్రమె తెలిసికొనును. ఇట్లే స్పర్శమును ఒక చర్మమెగాని యితరేంద్రియములు తెలిసికొనలేవు. ఇట్లే కన్నుముక్కు నాలుకలు తమ విషయములను మాత్రమే గ్రహించును. ఇట్లు వీనిని తెలిసికొనుటను పత్యక్ష ప్రమాణమందురు. ఈ సకలప్రపంచ వస్తువులు పంచేంద్రియములకు గోచరించును. కాన ఇవి ప్రత్యక్షము లనఁబడును. కొన్ని ప్రత్యక్షప్రమాణములచేఁ దెలిసికొనఁబడవు గాన అవియున్నవా లేవా? అని సందేహము కలుగును. దూరముగా బర్వతమున నిప్పు ఉన్నదో లేదో సందేహము కలుగును. పొగమాత్రము కనిపించును. అప్పుడు మనకుఁ బ్రత్యక్ష ప్రమాణముచేఁ దెలిసిన పొగచే నిప్పును ఊహించి నిప్పుఉన్నదని నిశ్చయింతుము, ఈ నిశ్చయమునుగలిగించు ప్రమాణమును అనుమాన ప్రమాణమందుము. కారణములచే ఊహించి తెలిసికొనవలసినవి కొన్ని. అవి ధర్మాధర్మములు పుణ్యపాపములు ఆత్మ పునర్జన్మ ఈశ్వరుఁడు మొదలైనవి. వీనిని గన్నులు చెవులు మొదలైన వానిచేఁ దెలిసికొనలేము. జీవి సుఖముగా మంచి పుట్టుకలో ఉన్నచో ధర్మము పుణ్యము చేసెనని కష్టములో చెడ్డపుట్టుకలో ఉన్నచో అధర్మము పాపము చేసెనని కారణములనుబట్టి కార్యములను ఊహింపవలసి యున్నది, దేనిని అనుమాన ప్రమాణమందురు. ఇట్లు సరిగా ఊహించుకొనలేక అజ్ఞులు ధర్మాధర్మములను పుణ్యపాపములను భగవంతుని నమ్మక నమ్మినను బలహీనతచే చేయక స్వర్గ నరకాదులను నీచోత్తమ జన్మలను పొందుదురు. ఇట్టివారే

8. చైష్టికము (చేష్టాజన్యము) గూడఁ గలదని తాంత్రికులు.

ఈ విధముగా అనేకులు అనేక విధములుగాఁ జెప్పియున్నారు. ఈ దర్శనములో పై మతము లన్నియు సహేతుకముగను, ఉపనిషత్తుల ప్రమాణములతోను ఖండింపఁబడినవి.

అసలు ఈ యాత్మ పరిశుద్ధమైనదే గదా ఎందుకిట్లు అనేక విధములు గఁ గనిపించుచున్నది. అంటే శరీరసంబంధమువలన జీవాత్మయొక్క జ్ఞానైశ్వర్యములు పోవుచున్నవి అని ఈ దర్శనము నిరూపించుచున్నది. (చూడుము, 3 వ అధ్యాయము 3 వ పాదము 6 వ సూత్రము) శరీర ప్రకృతిచే అది బలహీనము బలయుతము గూడనయి నీచకర్మలు పుణ్య కర్మలు చేయుచున్నది. జ్ఞానమును పోగొట్టుకొని అజ్ఞాని యగుచున్నది. శరీరమునకు వశమైనను అగ్నివలెమంటికిని పాపమును దగులపెట్టుచు ఆ తగులపెట్టునపుడు ఆ వస్తువుల దుర్గంధ సుగంధములవంటి పాపపుణ్యము లను పొందుచు చివరకుఁ బ్రకృతిని జయించి శుద్ధము బుద్ధము నిత్యము ఆనందము నగుచున్నది. ఎప్పుడైతే నీచకర్మలు చేయునో అపుడది వాని ఫలితములను పొందుచున్నది. కాన క్రింది విధముగా నీచాది కర్మలకు వశముగాకుండునట్లు ప్రాణి తన నిజస్వరూపమగు నిత్యశుద్ధ బుద్ధస్వరూప మును పొందుటకుఁ బ్రయత్నింపవలసి యున్నది. ఆత్మ గాలివలె, నిప్పు వలె పరిస్థితిబట్టి మారినను చివరకు శుద్ధమగును.

1. శరీరసంబంధముచే ధనపుత్రాది వ్యామోహము గలవారు యమ లోకములో శిలాకీట పశుపక్ష్యాది జన్మలనుపొందుదురు.

2. ఇష్టా(యాగాదులు) పూర్త (వాపీకూప తటాకాదులు) దానధర్మా దులు చేసినవారు ధూమయానము (పితృయాణము) ద్వారా చంద్రలోక స్వర్గాదులనుపొంది ఆ పుణ్యములు అయిపోయిన తరువాతతిరిగి జరామరణ సహిత మానవ జన్మలను పొందుదురు.

3. ఆత్మజ్ఞానము గలవారు జీవన్ముక్తులై దేహము వీడినపిదప అర్చి రాది యానము (దేవయానము) ద్వారాపోవుచు ఒకఅమానవ పురుషునిచే

ఇదివరకటి కర్మలవల్ల ప్రారంభింపఁబడిన పుణ్యపాపములను, ప్రారబ్ధము మూలములగు సంచితములు ప్రారబ్ధములు పోవును గాన ఇంక ఆగామి అనఁగా ముందు జరుగఁబోవు కర్మలను అన్నిటిని జ్ఞానాగ్ని భస్మముచేసి వైచును. ఇంక జన్మించుటకు బీజములేదు కాన అది జన్మజరావ్యాధి మరణాదులను బొందక నిత్యమై శుద్ధమై ముక్తమై నిత్యానందమై యుండి బ్రహ్మైక్యమును పొందును. ఇట్టి స్థితియే యుత్తమస్థితి. ఇదే లక్ష్యము దీనిని అనుభవించినఁ గాని దానిలోని సంపూర్ణానందము నిత్యానందము మనకు అర్థము కాదు.

ఇట్టి లక్ష్యస్థితిని తెలిసి ఆచరించి లక్ష్యము పొందువఱకు పరమాత్మ నుండి విడిన జీవాత్మ జగత్తంతయు వివిధ పరిణామములను పొందునని వివిధ శాస్త్రకారులు నాలుగు వాదములను చెప్పిరి 1. ఆరంభము 2. సంఘాతము 3. పరిణామము 4. వివర్తము.

> ఆరంభ పక్షః కణభక్ష పక్షః సంఘాతపక్షస్తు భదంత పక్షః
> సాంఖ్యాదిపక్షః పరిణామ పక్షో వేదాంతపక్షస్తు వివర్తపక్షః

అందు ఆరంభపక్షము వైశేషికులది. సంఘాతపక్షము బౌద్ధులది. పరిణామ పక్షము సాంఖ్యులది. వివర్తపక్షము వేదాంతులది సంఘాతపక్షము బౌద్ధులది. పరిణామ పక్షము సాంఖ్యులది. వివర్తపక్షము వేదాంతులది. మధుసూదన సరస్వతి సంఘాతవాదమును గాక మిగిలిన మూఁడు పక్షములను తన ప్రస్థానభేదమున నిరూపించి యుండెను. పంచభూతములు పరమాణువు మొదలు బ్రహ్మాండమువఱకు కారకవ్యాపారముచే జగత్తును ఆరంభింపఁ జేయునన్నది ఆరంభపక్షము. ఇది వైశేషికాదితార్కికులది. సర్వము క్షణికము అయినను బాహ్యవస్తువుల సంఘాతము ప్రపంచమును గలుగఁ జేయుచున్నదన్నది సంఘాతవాదము ఇది బౌద్ధ జైనాదులది సున్నము తమలపాకులు కలిసినచో ఎఱుపురంగువచ్చినట్లు పరస్పరవిశేష శక్తిగల వస్తువుల కలయికవల్ల విచిత్రవస్తుజగత్తు పుట్టునని చార్వాకాదులు సత్త్వ రజస్తమో గుణాత్మక ప్రకృతి మహదహంకార క్రమముగా జగద్రూపముగా మాఱుచున్నదని సూక్ష్మముగా నున్న కార్యమె కారణవ్యాపా

బ్రహ్మసూత్రముల శైలి

ఈ బ్రహ్మసూత్రములు ధారణకు అనుకూలమైన సూత్రశైలిలో ఉండుటచే ప్రసంగములను బట్టి యా యా యర్థములను గ్రహించుకొనవలసి యుండును. వీనికి టీక వ్రాయుటలో ఆ సూత్రములకెంతవరకు అరమో అంతమాత్రమె వ్రాయఁబడినది. దాని కనువాదమగు తెనుఁగు సూత్రములలో వాని పూర్వాపరసందర్భములనుబట్టి ఆయా శ్రుతి స్మృతివాక్యములను గలిపి వానికి పూర్తి యర్థము శంకర భాష్యానుసారముగ వివరింపఁబడినది. దానినిచదువరులు గ్రహింతురుగాక.

మొదటి ముద్రణ 1976
రెండవ ముద్రణ 1996
ఆర్షవిజ్ఞాన పరిషత్తు

ఇట్లు
బుధ విధేయుడు
చర్ల గణపతి శాస్త్రి

జీవుల ప్రయాణములు

- పితృయాణము
- దేవయానము
- నరకము
  - స్థావరాది నీచ జన్మలు

జీవుల వివిధగతులు

దేవయానము అర్చిరాదిమార్గము	పితృయాణము ధూమాది మార్గము	స్వర్గములో పుణ్యమను భవించి జన్మించువారు
తపస్సు శ్రద్ధగలవారు	యజ్ఞములు వాపీకూప తటాకాదులు దానధర్మాదులు చేసినవారు	ఆకాశము
అర్చిస్సు	ధూమము	వాయువు
దినాదికాలక్రమమున	రాత్ర్యాదిక్రమమున	పొగ
ఆదిత్యుడు చంద్రుడు విద్యుత్తు	పితృలోకము ఆకాశము చంద్రుడు	మబ్బు వర్షము ధాన్యాదులు
విద్యుత్తునుపొందిన వారిని ఒక అమానవ పురుషుడు బ్రహ్మలోకమును పొందించును	ఈ లోకములో పుణ్యమనుభవించి భూలోకము పొందుదురు	అన్నము
		ఈ అన్నము తిన్న జీవులనుండి
		ప్రాణులు
		జరామరణాదులు పొందుదురు

విషయసూచిక

1 వ అధ్యాయము 1 వ పాదము	పుట
1. సాంఖ్యోక్త ప్రధానము బ్రహ్మము కాదు	3
2. బ్రహ్మము జగత్కారణము	5
3. జీవుడు ఆనందమయుడు కాడు	7
4. సూర్యమండల మధ్యవర్తి పురుషుఁడు పరమాత్మయె	9
5. బ్రహ్మము జగత్కారణము	11
6. ప్రాణగాయత్రిపదములు బ్రహ్మపరములు	13
7. ప్రాణమన బ్రహ్మము	15
1 వ అధ్యాయము 2 వ పాదము	16
8. బ్రహ్మమె ఉపాసింపఁదగినది	17
9. భక్షించువాఁడు పరమేశ్వరుఁడె	19
10. కన్నులలోనివాఁడు పరమాత్మయె	21
11. అంతర్యామి బ్రహ్మమె	23
12. భూతయోని పరమాత్మయె	25
13. వైశ్వానరుఁడన పరమాత్మయె జఠరాగ్ని కాదు	27
14. భూతయోని పరమాత్మయె	31
1 వ అధ్యాయము 3 వ పాదము	32
15. భూమతత్త్వము బ్రహ్మమె	33
16. ఉపాస్యుఁడు పరమాత్మయె	35
17. భూమతత్త్వము బ్రహ్మమె	39
18. దహరాకాశము పరమాత్మయె	41
19. హృదయమును బట్టి దేవుఁ డంగుష్ఠమాత్రుడు	43
20. వేదములు నిత్యములు	45
21. సూర్యాదులు అధిదేవతలు	47
22. సత్యమును బ్రాహ్మణుఁడు గానివాఁడు చెప్పలేఁడు	49
23. ఆకాశపదము బ్రహ్మపదము	51
1 వ అధ్యాయము 4 వ పాదము	53
24. అజా అనఁగ పుట్టుకలేనిది అనియుగాని ప్రధానము అర్థముగాదు	55

51. బాహ్యేంద్రియముల కంటె మనస్సు వేఱుగనున్నది 127
52. ఈశ్వరుఁడు సుఖాదులు పొందఁడు 129
53. జీవుఁడు కర్త 131
54. ఈశ్వరుఁడు సుఖాదులు పొందఁడు 133
55. జీవుఁడు కర్త 135

2 వ అధ్యాయము 4 వ పాదము 136

56. ఈశ్వరుఁడు సుఖాదులు పొందఁడు 139
57. ఇంద్రియములు భోగసాధనములు జీవుఁడు భోక్త 141
58. ప్రాణము ఇంద్రియము గాదు 143
59. సముద్రాదుల నామరూపములను ఈశ్వరుఁడే చేసెను 145
60. ప్రాణము ఇంద్రియము గాదు 147

3 వ అధ్యాయము 1 వ పాదము 148

61. సముద్రాదుల నామరూపములను ఈశ్వరుఁడే చేసెను 149
62. శ్రద్ధయనఁగా జలములు అర్థము 151
63. పశువులవలె జీవులు దేవతలకుపకరణము 153
64. పాపకర్మ చేసినచో యమలోకము పొందును 155
65. నీచకర్మ చేయువారు ఈ లోకమునె పొందుదురు 157
66. జన్మలెత్తువారు ఆకాశాదులతో సమానరూపము పొందుదురు 159
67. నీచకర్మ చేయువారు ఈ లోకమునె పొందుదురు 161
68. పుణ్యపాపములచే బంధింపఁబడరాదు 163

3 వ అధ్యాయము 2 వ పాదము 164

69. నిద్రలో జీవుడు బ్రహ్మమున ఏకీభవించును 165
70. బ్రహ్మము నిర్గుణము 167
71. రూపాదులున్నట్లు చెప్పు శ్రుతులు ఉపాసనాపరములు 169
72. బ్రహ్మము నిర్గుణము 171
73. బ్రహ్మము ఉపాధులనుబట్టి మాఱుచున్నట్లు కనిపించును 173
74. జీవాత్మ పరమాత్మలు అభిన్నములు 175
75. బ్రహ్మము ఉపాధులనుబట్టి మాఱుచున్నట్లు కనిపించును 179
76. సర్వకర్మఫలదాత ఈశ్వరుఁడె 181

బ్రహ్మ మీమాంసా దర్శనము

మొదటి యధ్యాయములో మొదటి పాదము
స్పష్టబ్రహ్మ బోధకశ్రుతి వాక్యసమన్వయము

1 జిజ్ఞాసాధికరణము

ప్రతి అధికరణములోను, తెలుపఁదగిన యంశము 1, సంశయము 2, పూర్వపక్షము 3, సిద్ధాంతము 4, సమన్వయము 5 అనునవి యుండును.
ఏదైనను తెలుపునపుడు దానిలో తెలిసికొనవలసిన భాగము ఉండును దానిలో సందేహము కలుగును. దానిలోనే తప్పుగా నిర్ధారణచేయు నితర మతములవారి పూర్వపక్షమును దానిని ఖండించి చేయు సిద్ధాంతమును దానిని చెప్పు వాక్యముల సమన్వయమును ఉండును. వానినే అధికరణము అందురు. ఆ అధికరణములో ఇవన్నియు నుండునని భావము.

ఇవి యాయా సూత్రములలోఁ దెలిసికొనునది.

1 సూ. 1. అథాఽతో బ్రహ్మ జిజ్ఞాసా.

అథ=మఱి, అతః=బ్రహ్మవిజ్ఞానమువలనఁ బరమపురుషార్థము సిద్ధించును గనుక, బ్రహ్మ జిజ్ఞాసా=బ్రహ్మమును దెలిసికొను కోరిక చేయవలెను

సూ. మఱి యందువలన బ్రహ్మమును దెలిసికొనఁ గోరవలసియున్నది. సాధన చతుష్టయమును సంపాదించిన పిదప బ్రహ్మమును దెలిసికొనఁగోరవలయునని "మఱి" అను పదము సూచించుచున్నది.

1 నిత్యానిత్య వస్తువివేకము=ఏవి నిత్యవస్తువులో ఏవి యనిత్య వస్తువులో తెలిసికొనుట 2 ఇహాఽముత్రఫలభోగ విరాగము=ధనకనక కాంతా భూవస్త్ర వాహనాదులైన ఇహలోక భోగములందును స్వర్గలోక భోగములందును వైరాగ్యము. 3 శమము=అంతరింద్రియ నిగ్రహము, 2దమము బహిరింద్రియ నిగ్రహము, 3 ఉపరతి=శాస్త్రవిహిత కర్మల సంన్యసించుట

4 తితిక్ష=శీతోష్ణ సుఖదుఃఖాదులను సహించుట. 5 సమాధానము=విషయ వాంఛల నుండి మనస్సును మరల్చుట, 6 శ్రద్ధ=గురు వేదాది వాక్యము అందు విశ్వాసము. 4 మోక్షేచ్ఛ యను నివి నాలుగు సాధన చతుష్టయ మనఁబడును. ఇవి యన్నియుఁగలిగిన పిదప బ్రహ్మజిజ్ఞాస చేయవలెనని భావము. ఇవి కలుగక ముందు మనసు నిర్గుణబ్రహ్మను సరిగాఁ దెలిసి కొనలేదని గ్రహింపవలెను.

2 జన్మాద్యధికరణము

2 మూ. జన్మాద్యస్య యతః

జన్మాది=జన్మాదులు, అస్య=ఈజగత్తునకు, యతః=ఎవనివల్లనో

మూ. జన్మస్థితిలయములకుఁ గారణమైనది బ్రహ్మము

"యతోవా ఇమాని భూతాని జాయంతే, యేనజాతాని జీవంతి,యత్ప్రయంత్యభిసంవిశంతి తద్విజిజ్ఞాసస్వ తద్బ్రహ్మ" (తై_త్తి. 3-1) "దేని వల్ల ఈ ప్రాణులు పుట్టుచున్నవో, దేనిచేఁ బుట్టి ప్రాణులు జీవించుచున్నవో దేనిని జేరి లయించుచున్నవో దానిని దెలిసికొనఁ గోరుము అది బ్రహ్మము' అని శ్రుతిప్రమాణము.

3 శాస్త్రయోనిత్వాధికరణము

3 మూ. శాస్త్రయోనిత్వాత్=

శాస్త్రములు ప్రమాణముగా నుండుట వలన

సూ. జన్మాదులకు బ్రహ్మమె కారణమని శాస్త్రప్రామాణ్యము వలన దెలియుచున్నది.

"యతో వా ఇమాని భూతాని జాయంతే' (ఎందువల్ల ఈ ప్రాణులు బుట్టుచున్నవో) (తై_త్తి. 3-1) ఇత్యాది శ్రుతిశాస్త్రములు ప్రమాణములు.

4. సమన్వయాధికరణము

4 మూ. తత్తు సమన్వయాత్.

తత్తు=ఆ శాస్త్రప్రమాణత్వమైతే, సమన్వయాత్=సమన్వయించుటవల్ల

సూ. వేదాంత శాస్త్ర వాక్యములు బ్రహ్మమందె సమన్వయించుట వలన అవి బ్రహ్మమును ప్రబోధింపఁజేయునవి అని సిద్ధించుచున్నది.

అరుంధతిని జూపఁదలఁచి మొదట సప్తర్షులను పిదప అరుంధతి దగ్గర నున్న పెద్దనక్షత్రమును జూపి తరువాత అది అరుంధతి గాదు ఆ పెద్దనక్షత్రము దగ్గరనున్న చిన్న నక్షత్రము అరుంధతి అని స్థూలారుంధతి న్యాయము ననుసరించి చెప్పునట్లు స్థూలముగా ఆసత్పదార్థమనఁగా ఆత్మ యని చెప్పినను పిదప సత్పదార్థ మనఁగా ఆత్మగాదు ప్రధానము అని యాత్మపరమైన యర్థమును నిషేధించి ప్రధానపరముగ అర్థము చెప్పక పోవుట వలన ఆ సత్పదార్థమునకుఁ బ్రధానము అర్థము అని చెప్పరాదని భావము.

9 సూ. స్వాప్యయాత్.

స్వాప్యయాత్ = ఆత్మయందు నిద్రలో లయ మొందుటవలన

సూ. నిద్రావస్థయందు అంతఃకరణముతోఁగూడిన ప్రాణులు తమ కాధారమైన యాత్మస్వరూపమైన తనయందు లయమొందుట సంభవింపదు గాన సత్పదార్థము చేతనమైన యాత్మయె కాని ప్రధానముగాదు.

"యత్రైతత్పురుషః స్వపితినామ సతా సోమ్య తదా సంపన్నో భవతి" (ఛాందో. 6_8-1) "పురుషుఁడు నిద్రించు సమయమున ఓసౌమ్యుడా! సత్పదార్థముతో నైక్యమందుచున్నాఁడు" అని శ్రుతి

10 సూ- గతిసామాన్యాత్

గతిసామాన్యాత్ = అవగతి (జ్ఞానము) సమానముగ నుండుటవలన

సూ. శ్రుతులన్నింటియందును జగత్తులకుఁ జేతనమె కారణమను నవగతి (జ్ఞానము) సమానముగ నుండుటవలన బ్రహ్మమె జగత్తునకుఁ గారణము.

"యథాగ్నేర్జ్వలతః సర్వాదిశో విస్ఫులింగా విప్రతిష్ఠేరన్ ఏవమేవైతస్మాదాత్మనః సర్వే ప్రాణాయథాయతనం విప్రతిష్ఠంతే ప్రాణేభ్యోదేవా, దేవేభ్యో లోకా (కౌషి 3-3) నుండుచున్న యగ్నినుండి యన్నిదిక్కులను నెరసులు ప్రవేశించుచున్నట్లు ఈ యాత్మనుండి సర్వప్రాణములు తమ తమ స్థానములను బొందుచున్నవి. ఈప్రాణములనుండి సూర్యాదిదేవతలు ఆ దేవతలనుండి లోకములు వెడలుచున్నవి. "తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశః సంభూతః (తైత్తి. 2-1) ఆయా యాత్మనుండియె యాకాశము పుట్టినది. "ఆత్మన ఏ వేదం సర్వం (ఛాం. 7-26-1) ఇది యంతయు ఆత్మనుండియె వెడలుచున్నది" మొదలైన శ్రుతులన్నియు జగత్తులకు ఆత్మనే కారణముగఁ దెలుపుచున్నవని భావము.

సూ. ఆనందమయపదములోని "మయ" ప్రత్యయమునకుఁ బ్రాచు ర్యమే యర్థముగాని వికారముగాదు కానఆనందమయుఁడన పరమాత్మయె యర్థముగాని జీవుఁడుగాదు.

14 సూ. తద్ధేతువ్యపదేశాచ్చ.

తద్ధేతువ్యపదేశాత్ చ=దానికి, ఆనందమునకు హేతువుగా చెప్పుట వలన

సూ. ఆనందమునకు హేతువు బ్రహ్మమని వ్యపదేశించుట వలనను ఆనందమయపదములోని 'మయ'ప్రత్యయమునకుఁ బ్రాచుర్యార్థమె చెప్ప వలయును.

"ఏష హ్యేవానందయాతి" (తై. 2-7) "ఇతఁడె యానందపెట్టును" అను శ్రుతిలో బ్రహ్మమె యానందకారణముగఁ జెప్పఁబడెనని భావము.

15 సూ. మాంత్రవర్ణికమేవ చ గీయతే

మాంత్రవర్ణికం ఏవ చ=మంత్రవర్ణములందుఁ జెప్పఁబడిన బ్రహ్మమే గీయతే=చెప్పఁబడుచున్నది.

'సత్యంజ్ఞానమనంతం బ్రహ్మ' (తై. 2-1) 'సత్యస్వరూపము జ్ఞాన స్వరూపము అనంతమునగునది బ్రహ్మము' అను మంత్రముచేఁ జెప్పబ డిన బ్రహ్మమె అన్యోఽంతర ఆత్మాఽఽనందమయః (తై. 2-5) ఆనంద మయుఁడు విజ్ఞానమయకోశముకంటె నితరమైన లోపలియాత్మ" అని చెప్పఁబడినదని భావము.

16 సూ. నేతరోఽనుపపత్తేః.

ఇతరః=ఇతరమైనజీవుఁడు. అనుపపత్తేః=ఉపపన్నము కాకపోవుట వలన=ఆనందమయుఁడు కాఁడు.

సూ. సృష్టి మొదలగు క్రియలు జీవునియందు ఉపపన్నములు గాక పోవుటవలన ఆనందమయుఁడన జీవుఁడు గాడు.

"సోఽకామయత బహుస్యాం ప్రజాయేయ ఇతి, స తపోఽతప్యత స తపస్తప్త్వా ఇదంసర్వమసృజత యదిదం కించ (తై. 2-6) నేను అనేక ముగ అగుదును అనేకముగఁ బుట్టుదును అని యా బ్రహ్మము సంకల్పిం చెను. ఇట్లు సంకల్పించిన యా యీశ్వరుఁడె తపస్సుచేసి యాలోచిం

7. అంతరధికరణము

20 సూ. అంతస్తద్ధర్మోపదేశాత్.

అంతః=సూర్యునిలోపల, తద్ధర్మోపదేశాత్=బ్రహ్మముయొక్క ధర్మము లుపదేశించుటవలన.

సూ. బ్రహ్మముయొక్క యపహతపాప్మత్వాది (పాపరహితాది) ధర్మములు సూర్యమండలాంతర్వర్తియగు పురుషునియందు ఉపదేశించుటవలన సూర్యమండల గతపురుషుఁడు పరమాత్మయె.

అథ య ఏషోఽంతరాదిత్యే హిరణ్మయః పురుషోదృశ్యతే హిరణ్యశ్మశ్రుర్హిరణ్యకేశ అప్రణఖాత్సర్వ ఏవసువర్ణః (ఛాందో. 1-6-6) ఈ సూర్యునందున్న పురుషుఁడు బంగారపు బొమ్మవంటివాఁడుగను బంగారపు గడ్డము మీసములుగలవాఁడుగను బంగారపు వెండ్రుకలు గలవాఁడుగను కాలిగోరువఱకు బంగారపు సర్వదేహముగలవాఁడుగను గనిపించుచున్నాఁడు తస్యయథా కప్యాసం పుండరీకమేవమక్షిణీ తస్యోదితి నామ స ఏషసర్వేభ్యః పాప్మభ్య ఉదిత ఉదేతిహ వై సర్వేభ్యః పాప్మభ్యో య ఏవంవేద (ఛాందో 1-6-7-8) ఆ పురుషుని కన్నులు కోఁతి పృష్ఠమువలెను ఎఱ్ఱతామరవలెను ఉన్నవి. అతఁడు పాపముల నన్నింటినుండి దాటినవాఁడు. అతనికి ఉదితి యనిపేరు. (ఉదిత=దాటినవాఁడు) ఆ పురుషుని ఇట్లు తెలిసినవాఁడు సర్వపాపములనుండి దాఁటుచున్నాఁడు. అని శ్రుతిలో ఆ పురుషునికి అపహతపాప్మత్వాదిధర్మములు చెప్పఁబడినవి.

21 సూ. భేదవ్యపదేశాచ్చాన్యః.

భేదవ్యపదేశాత్ చ=భేదముగ వ్యవహరించుట వలనను, అన్యః=ఈశ్వరుఁడు వేఱు.

సూ. నియమింపఁబడు సూర్యశరీరాభిమాని జీవులకంటె నియామకుడయిన యీశ్వరుని వేఱుగ వ్యపదేశించుటవలన ఆ జీవులకంటె ఈశ్వరుఁడు భిన్నుఁడు.

య ఆదిత్యేతిష్ఠన్నాదిత్యాదంతరో యమాదిత్యోనవేద, యస్యాఽఽదిత్యః శరీరం, య ఆదిత్యమంతరో యమయత్యేష తఆత్మా అంతర్యామ్యమృతః (బృహ. 5-7-9) సూర్యునియందుండి సూర్యునికంటె వేఱుగ

కతమాసాదేవతా, ప్రాణఇతిహోవాచ, సర్వాణిహ వాఇమాని భూతాని ప్రాణమే వాభిసంవిశంతి,ప్రాణమభ్యుజ్జిహతే సైషాదేవతా ప్రస్తావ మన్వాయత్తా' (ఛాందో. 1-11-4.5) ప్రస్తోత యుషస్తి నిట్లు లడిగెను. "ఆ దేవత యెవరు? ప్రాణము. సర్వభూతములు ప్రాణమునే ప్రవేశించుచున్నవి. ప్రాణముండియె పుట్టుచున్నవి ఈ ప్రాణదేవతయె నుపాసింపదగినది." అని యుషస్తి చెప్పెను. పైనిజెప్పిన దర్మములు బ్రహ్మముయొక్క ధర్మములేగాని ప్రాణవాయువుయొక్క ధర్మములుగావు. కాన ప్రాణపదము బ్రహ్మపరమైనది యని భావము.

10 జ్యోతిశ్చరణాధికరణము

24 సూ. జ్యోతిశ్చరణాభిధానాత్

చరణాభినాదాత్=చరణములు చెప్పుట వలన, జ్యోతిః=జ్యోతిస్సు అనఁగా బ్రహ్మము.

సూ. ఈ జ్యోతిస్సునకు సర్వభూతములు చరణములు అని చెప్పఁబడుటచే తేజోవాచియగు జ్యోతిస్సునకు చరణములుండుట సంభవింపదు గాన శ్రుతిలోని జ్యోతిశ్శబ్దము బ్రహ్మపరమైనది.

"అథ యదతః పరోదివోజ్యోతిర్దీప్యతే. విశ్వతః పృష్ఠేషు సర్వతః పృష్ఠేషు అనుత్తమేషూత్తమేషులోకేష్విదం నావతద్యదిద మస్మిన్నంతః పురుషే జ్యోతిః" (ఛాందో. 2-13-7) మఱి యీద్యులోకముకంటెను సమస్త ప్రాణులకంటెను భూరాదిలోకముకంటెను దీనికంటె నుత్తమములేని యుత్తమలోకములకంటెను పైనున్న యీ జ్యోతి యీపురుషుని గర్భముననున్న జఠరాగ్నిరూపజ్యోతిగాఁ బ్రకాశించుచున్నది." అను శ్రుతిలోని జ్యోతిః పదమునకు బ్రహ్మమె యర్థముగాని సూర్యాదిజ్యోతిగాదు. "పాదోఽస్య విశ్వాభూతాతాని" (ఛాందో. 3-12-6) "ఇతని పాదము సమస్తభూతములు అని పూర్వము బ్రహ్మమునకు మూఁడు పాదములు చెప్పి యా బ్రహ్మమునె ద్యులోకసంబంధముగా జ్యోతిర్వాక్యమందు గుర్తుగా జెప్పుటవలన ఈ జ్యోతిఃపదము మొదటఁ జెప్పిన బ్రహ్మమెగాని సూర్యాదిజ్యోతి గాదని భావము.

25 సూ. ఛందోఽభిధాన్నేతి చేన్న తథా, చేతోఽర్పణనిగదాత్ తథాహి దర్శనం.

సూ. "ఈ బ్రహ్మముయొక్క యమృతరూపమైనమూఁడవపాదము ద్యులోకమందున్నది" అనుచో ద్యులోకమందు అని సప్తమిగను "మఱియీ జ్యోతి యీద్యులోకముకంటెఁ బైని బ్రకాశించుచున్నది" అనుచో ద్యులోకముకంటె అని పంచమిగను విభక్తిభేదముగ నుపదేశించుటవల్ల ఇట బ్రహ్మము యొక్క ప్రత్యభిజ్ఞానము లేదన్నచో ఉపదేశములో భేదమున్నను పరస్పరము అర్థవైరుద్ధ్యము లేకపోవుటవలన బ్రహ్మముయొక్క ప్రత్యభిజ్ఞానము గాయత్రియందుఁ జెప్పవచ్చును.

"త్రిపాదస్యామృతం దివి" (ఛాందో. 3-12-6) అనుచోట దివి అని సప్తమిగను "అథయదతః పరోదివో జ్యోతిర్దీప్యతే" అనుచో దివః అని పంచమిగను ఉపదేశింపఁబడెను. డేగ చెట్టునందున్నది చెట్టుపైనున్నది అను లోకవ్యవహారములోవలె ఇటను విరోధము లేదని భావము. లేక దివి అను సప్తమికి పంచమ్యర్థమైనను జెప్పికొనవచ్చునని భావము.

11. ఇంద్రప్రాణాధికరణము

28 సూ. ప్రాణస్తథానుగమాత్

అనుగమాత్=పూర్వాపరశ్రుత్యనుగతినిబట్టి తథా=అట్లె, ప్రాణః=ప్రాణపదముఁగా బ్రహ్మము.

సూ. ముందు వెనుకల శ్రుతివాక్యములను బర్యాలోచింపఁగా సమన్వయముండుటవలనఁ బ్రాణపదము బ్రహ్మపరమైనది.

దివోదాసుని కుమారుఁడగు ప్రతర్ధనుఁడనురాజు యుద్ధముచేతను పౌరుషముచేతను ఇంద్రునికిఁ బ్రియవాసమైన స్వర్గమునకుఁబోగాఁ నింద్రుఁడు సంతసించి నీకు వరమిచ్చెదఁగోరుమనియెం. అప్పుడు ప్రవర్దనుఁడు "మనుష్యులకు మేలుగూర్చుదానిని నీవే యాలోచించియిమ్ము" అనెను. అపుడింద్రుఁడు "సహోవాచ ప్రాణోఽస్మి ప్రజ్ఞాత్మా తంమామాయురమృతముపాసస్వ" (కౌషీ. 3-1) నేను ప్రాణమను చేతనుఁడను అట్టి నన్ను ఆయువునకుఁ గారణముగను అమృత స్వరూపముగను ఉపాసింపుము అని యింద్రుఁడనియె." అను శ్రుతిలో ప్రాణపదము బ్రహ్మపరమైనది. "సఏషప్రాణ ఏవ ప్రజ్ఞాత్మానందోఽజరోఽమృతం" (కౌషీ. 3-1) ఆ ప్రాణమె చేతన స్వరూపమైనది. ఆనందమైనది చావుఁబుట్టుకలు లేనిది. మోక్షరూపమైనది

అహంమమరభవం సూర్యశ్చ అని వామదేవుండనుకొనెను. ఇట్లె అహమేవ పరంబ్రహ్మ అను శాస్త్రదృష్టిచే మామేవజానీహి అని యిందుౖడు, చెప్పెనని భావము.

31 సూ. జీవముఖ్యప్రాణలింగాన్నేతిచే న్న ఉపాసాత్రైవిధ్యాస్ దాశ్రితత్వాదిహ తద్యోగాత్.

జీవముఖ్యప్రాణలింగాత్=జీవునికిముఖ్యమైన ప్రాణలింగమువలన, న=బ్రహ్మమని చెప్పరాదు, ఇతిచేత్=అనియన్నచో న=అట్లనరాదు, ఉపాసాత్రైవిధ్యాత్=మూండు విధములైన యుపాసన లుండుట వలన ఇహ=ఇందు ఆశ్రితత్వాత్=ఆయుపాసనలు ఆశ్రయింపంబడుటవలన, తద్యోగాత్=సంబంధించియిండుటవలన.

సూ. జీవునియొక్కయుం బ్రధానమైన ప్రాణముయొక్కయు ధర్మములు గనిపించుటవలన నిట బ్రహ్మము అర్థము కాదన్నచో అందు జీవోపాసన, ప్రధాన ప్రాణోపాసన బ్రహ్మోపాసన యని యుపాసన మూండు విధములుగ నుండుటవలన ఆ మూడు విధములైన యుపాసనలు ఇట సంగీకరింపంబడుటచే నిందు అమూడు విధములైన యుపాసనలు స్థూలారుంధతీ న్యాయముగ నిర్గుణ బ్రహ్మజ్ఞానసాధనముగ సంబంధించియున్నవిగాన ఇందు బ్రహ్మమును గురించియె చెప్పంబడినది.

న వాచం విజిజ్ఞాసీత వక్తారం విద్యాత్ వాక్కును దెలిసికొనంగోరకుము వక్తను దెలిసికొనుము. అథఖలు ప్రాణఏవప్రజ్ఞాత్మా ఇదంశరీరం పరిగృహ్యోత్థాతయతి (కౌషీ. 3-3) చేతనమైన యీ ప్రాణమె యీ శరీరమ్మును అవలంబించి లేవందీయుచున్నది. ఇత్యాది శ్రుతులు వక్తృమగు జీవుని ప్రధాన ప్రాణమును; "స ఏష ప్రాణ ఏవ ప్రజ్ఞాత్మా ఆనందోఽజరోఽమృతం" ఆ యీ ప్రాణమె చేతనము ఆనందము చావులేనిది మోక్షరూపమైనది' ఇత్యాది శ్రుతులు బ్రహ్మమును జెప్పుటచే మూడు విధములైన యుపాసనలు ఇట సమ్మతము. ఈ యుపాసనలద్వారా నిర్గున బ్రహ్మోపాసనము సులభమగునని భావము.

ఇది శ్రీ వెంకమాంబా నారాయణశాస్త్రి దంపతుల తనయుండగు

చర్ల గణపతిశాస్త్రిచే అనువదింపంబడిన

బ్రహ్మమీమాంసా దర్శనమందు మొదటి యధ్యాయమున

స్పష్టబ్రహ్మ బోధకశ్రుతి వాక్యసమన్వయమను మొదటి పాదము.

సూ. ఉపాసనయందు స్వీకరింపఁదగినవిగ నుద్దేశింపబడిన సత్య సంకల్పాది గుణములు బ్రహ్మమందె యుపపన్నములగును ఇట ఉపాస్యము బ్రహ్మమె.

"సత్యకామ స్సత్యసంకల్పః" ఆ బ్రహ్మము సత్యమైన కామము సత్యమైన సంకల్పముగలది. య ఆత్మా అపహతపాప్మా (ఛాందో. 8-7-1) ఆ యాత్మ పాపములేనిది అప్రాణో హ్యమనా శ్శుభ్రః ఆ బ్రహ్మము ప్రాణములేనిది, మనస్సులేనిది, శుద్ధమైనది ఇత్యాది శ్రుత్యుక్త గుణములు బ్రహ్మమందెగాని జీవునియందు ఉపపన్నములుగావని భావము.

3 సూ. అనుపపత్తేస్తు శారీరః

అనుపపత్తేః తు=ఉపపన్నములుగాకపోవుటవల్లనైతే, శారీరః=శరీరగత జీవుఁడు, న=ఉపాసింపఁదగినవాఁడు గాఁడు.

సత్యసంకల్పః, ఆకాశాత్మా సత్యసంకల్పుఁడు ఆకాశస్వరూపుఁడు అవాకీ అనాదరః వాగాదీంద్రియ శూన్యుఁడు కోరికలు లేనివాఁడు. జ్యాయాన్ పృథివ్యా జ్యాయా నంతరిక్షాత్ భూమికంటె గొప్పవాఁడు ఆకాశము కంటె గొప్పవాఁడు. ఆకాశవత్సర్వ గతశ్చ నిత్యః ఆకాశమువలె సర్వగతుఁడు నిత్యుఁడు. ఇత్యాది గుణములు శరీరమందు బద్ధుఁడయిన జీవునికి సరిపడవని భావము.

4. సూ. కర్మకర్తృ వ్యపదేశాచ్చ

కర్మకర్తృ=బ్రహ్మమును కర్మగను జీవుని కర్తగను వ్యపదేశాచ్చ=వ్యవహరించుట వలనను.

సూ. ఉపాసింపఁదగిన బ్రహ్మమును కర్మగను ఉపాసించు జీవుని కర్తగను వ్యవహరించుటవల్లఁ గూడ ఇట ఉపాసింపదగినది బ్రహ్మమె.

ఏత మితః ప్రేత్యాభిసంభవి తాస్మి (ఛాందో. 3-14-4) మనోమయత్వాది గుణములు గల యీ యాత్మను ఈ శరీరమునుండి పొందెదను. అను శ్రుతిలో కర్తయగుజీవుడు కర్మమయిన యాత్మను పొందుననిచెప్పబడినది గాన ఇట ఉపాసింపదగినది బ్రహ్మమె యని భావము.

సూ. "ఈ యాత్మ నా హృదయములోపలనున్నది" ఇత్యాది శ్రుతులలో స్వల్పమైన నివాసముగలవాఁడుగను "పరిగింజకంటెఁగాని యవగింజకంటెఁగాని మిక్కిలి యణువైనవాఁడు" ఇత్యాది శ్రుతులలో అణువుగను వ్యపదేశింపఁబడుటవలనను జీవుఁడేగాని పరమాత్మ యిటఁ జెప్పఁబడలేదనరాదు. అణీయస్త్వాది గుణగణములతో నిండిన యీశ్వరుఁడు సూక్ష్మమగు హృదయపద్మమునఁ జూడఁబడినవాఁడగుటవలన అనంతాకాశము ఘటాద్యాకాశముగను సకల వసుధాధిపతి యయోధ్యాధిపతిగను వ్యవహరింపఁబడినట్లు ఇట ఈశ్వరుఁడే వ్యవహరింపఁబడెను గాని జీవుఁడు వ్యవహరింపఁబడలేదు.

"ఏష మ ఆత్మా అంతర్హృదయే" ఇత్యాదులలో స్వల్పస్థానముగలుగునట్లు "అణీయాన్ వ్రీహేర్వా యవాద్వా" ఇత్యాదులలో అణీయస్త్వము గలుగునట్లుగఁ గనిపించుటచే జీవుఁడే చెప్పఁబడుచున్నాఁడని సందేహము గలుగఁగానిది చెప్పఁబడెను.

8 మూ. సంభోగప్రాప్తి రితిచేన్న వైశేష్యాత్.

వైశేష్యాత్=బ్రహ్మమందు గుణవిశేషములుండుటవలన, సంభోగప్రాప్తిః=ఫలభోక్తృత్వాదులు ప్రాప్తించును, ఇతిచేత్=అని అన్నచో, న=అట్లనరాదు.

సూ. ఆకాశమువలే సర్వగతుఁడగు బ్రహ్మమునకు సర్వప్రాణి హృదయములతో సంబంధముండుటవలన అతనికి ఫలభోక్తృత్వాదులు సంభవించుననరాదు. మిథ్యాజ్ఞానముగల జీవునికంటె సమ్యగ్జ్ఞానముగల పరమాత్మకు గుణవిశేషముండుటవలన ఫలభోక్తృత్వాదు లతనికి సంభవింపవు.

2. అత్త్రధికరణము

9 మూ. అత్తాచరాచరగ్రహణాత్.

చరాచరగ్రహణాత్=చరాచరములను భక్షించువాఁడుగా గ్రహింపఁబడుట వలన, అత్తా=భక్షకుఁడు బ్రహ్మమె.

సూ. చరాచరములను భక్షించువాఁడుగ గ్రహింపఁబడుటవలన అత్త (=భక్షకుఁడు) అనఁగా బరమేశ్వరుఁడె.

షము" ఇత్యాది శ్రుతులలో జీవునికిఁ బరమాత్మకు గుహాప్రవేశమున్నట్లు కనిపించుచున్నది గాన ఇట బుద్ధిజీవులను జెప్పరాదని భావము.

12 మూ. విశేషణాచ్చ.

విశేషణాచ్చ=విశేషించి చెప్పుట వలనను.

సూ. శ్రుతులలో జీవునిని బ్రహ్మము పొందువానినిగాను, బ్రహ్మమును జీవునిచేఁ బొందఁదగినవానినిగను విశేషించి చెప్పుట వలనను హృదయ గుహను ప్రవేశించినవారు జీవాత్మ పరమాత్మలే గాని బుద్ధి జీవులు గారు.

"ఆత్మానంరథినం విద్ధి శరీరం రథమేవతు (కఠ. 1-3-3) ఆత్మను రథికునిగను శరీరమును రథముగను దెలిసికొనుము" అనుచోట రథికునిగ నిరూపింపఁబడిన జీవాత్మ పరమాత్మను సంసార మోక్షములను బొందువానిగఁ జెప్పఁబడెను. "సోఽధ్వనః పారమాప్నోతి, తద్విష్ణోః పరమంపదం (కఠ 1-3-9)" ఆ జీవుడు సంసారసాగరమున కావలియొడ్డయిన యుత్కృష్టమగు విష్ణుపదమును బొందుచున్నాఁడు" అను శ్రుతిలోఁ బరమాత్మ పొందఁదగినవాఁడుగఁ దెలుపఁబడెను. "అధ్యాత్మయోగాధిగమేన దేవం మత్వా ధీరో హర్షశోకౌ జహాతి" అధ్యాత్మయోగమును దెలిసికొనుటచేత ఈశ్వరుని దలఁచి ధీరుఁడు హర్షశోకములను విడచుచున్నాడు" అను శ్రుతిలో జీవునిని దలఁచు వానినిగను ఈశ్వరుని దలఁపఁదగినవానినిగను దెలుపఁబడెను. వీనిని బట్టి హృదయగుహను బ్రవేశించువారు జీవాత్మ పరమాత్మలని భావము

4. అంతరాధికరణము

13 సూ. అంతర ఉపపత్తేః

ఉపపత్తేః=శ్రుతిధర్మములు ఉపపన్నములగుటవలన,అంతరః=కనులందలి పురుషుఁడు బ్రహ్మమె.

సూ. "కనులందుఁగనిపించుచున్న యీపురుషుఁడె యాత్మ అమృతరూపుఁడు అభయుఁడు బ్రహ్మము అని చెప్పెను" ఇత్యాది శ్రుతులలోఁ జెప్పఁబడిన కనులలోనిపురుషుఁడు పరమాత్మ అనిచెప్పినప్పుడే శ్రుత్యుక్త ధర్మములు ఉపపన్నములగును గాన ఆ కనులలోని పురుషుఁడు పరమాత్మయెగాని జీవుఁడుగాని యింద్రియాధిదేవతగాని కారు."

మె వివిమునుబట్టి యాకాశమనఁగా ఆకాశభూతము గాదు. బ్రహ్మమె. ఆకాశమునుబట్టి సుఖమనఁగా బ్రహ్మము. ఈ శ్రుతినిబట్టియుఁ బూర్వశ్రుతిలోని పురుషుఁడు బ్రహ్మమని తెలియువలెను.

16 సూ. శ్రుతోపనిషత్క గత్యభిధానాచ్చ.

శ్రుతోపనిషత్క=ఉపనిషద్రహస్యమును పొందువానికి, గతి=ఉత్తమ గతి అభిధానాత్చ=చెప్పుటవలనను.

సూ. ఉపనిషత్తుల రహస్యమును గ్రహించినవానికిఁ గలిగెడి యుత్తమగతి, కంటిలోని పురుషునుపాసించువానికిని గలుగునని చెప్పుటవలనను ఆ కంటియందున్న పురుషుఁడు బ్రహ్మమె.

"అథోత్తరేణ తపసా బ్రహ్మ చర్యేణ శ్రద్ధయా విద్యయా ఆత్మాన మన్విష్య ఆదిత్య మభిజయంతే ఏతద్వై ప్రాణానా మాయతనమ్ తదమృత మభయ మేత త్పరాయణ మేతస్మా న్న పునరావర్తంతే" (ప్రశ్న 1-10) "మఱియు తపస్సుచేతను బ్రహ్మచర్యము చేతను శ్రద్ధచేతను విద్యచేతను ఆత్మను అన్వేషించి యుత్తరాయణముద్వారా సూర్యునిజయించుచున్నారు ఈ హిరణ్య గర్భలోకమే ప్రాణముల కాధారము, ఇదే జరామరణములు లేనిది, భయములేనిది. ఇదే యుత్తమగతి. దీని నుండి తిరిగి జన్మమరణములను బొందరు." అను శ్రుతిలోని యుత్తమ గతియే "అథ యదుచైవాస్మిన్ శవ్యం కుర్వంతి యదిచన, అర్చిష మేవ అభిసంభవతి.... ఆదిత్యాచ్చంద్ర మసం చంద్రమసో విద్యుతం తత్పురుషోఽమానవః స ఏనాన్ బ్రహ్మగమయతి ఏష దేవపథో బ్రహ్మపథః, ఏతేన ప్రతిపద్యమానా ఇమం మానవ మావర్తం నావర్తంతే నావర్తంతే. (ఛాందో. 4-15-5) కంటియందున్న పురుష నుపాసించినవారు శరీరమును విడిచిన పిదప వాని పుత్రాదులు వానికి శవ సంస్కారము చేసినను చేయకున్నను అర్చిరాదిలోకములు పొంది సూర్యుని బొందుదురు.... సూర్యుని నుండి చంద్రుని, చంద్రునినుండి విద్యుల్లోకమును పొందుదురు. అక్కడ నుండి యొక దివ్యుఁడగు పురుషుఁడు వీరిని బ్రహ్మమును పొందించును. ఇదియె దేవమార్గము. ఇదె బ్రహ్మమార్గము. ఈ మార్గమున బ్రహ్మమును పొందినవారు జన్మమరణములుగల కల్పమును ఈ మనుష్య శరీరమును పొందరు

సూ. ప్రధానమందులేని ద్రష్టృత్వాది ధర్మములు ఇటఁ జెప్పఁబడుట వలనఁ గపిలస్మృతి యందుఁ జెప్పబడిన ప్రధానము అంతర్యామి గాదు. పరమాత్మమె అంతర్యామి.

"అదృష్టో ద్రష్టా, అశ్రుతః శ్రోతా, అమతో మంతా, అవిజ్ఞాతో జ్ఞాతా (బృహ. 3-7-23) ఆ బ్రహ్మము చూడఁబడనివాఁడైనను చూచువాఁడు, వినఁబడనివాఁడైనను వినువాఁడు తలంపఁబడనివాఁడైనను, తలఁచువాడు తెలియఁబడనివాఁడైనను తెలియువాఁడు. ఇత్యాది శ్రుతులందుఁ జెప్పఁబడిన ద్రష్టృత్వశ్రోతృత్వాదులు జడమైనను ప్రధానమందు సంభవింపవని భావము.

20 సూ. శారీరశ్చోభయేఽపి భేదేనైన మధీయతే.

ఉభయేఽపి=కాణ్వ, మధ్యందినశాఖీయులగు వారిద్దఱును, భేదేన=భేదముగా, ఏనం=ఈ జీవుని అధీయతే=చదువుచున్నారు, కాన శారీరశ్చ=శరీరస్థజీవుఁడును బ్రహ్మమె.

సూ. కణ్వశాఖీయులును మధ్యఁదిన శాఖీయులును ఈ జీవుని బరమాత్మకంటె వేఱుగాఁ జదువుచున్నారు. కాన ఆయధిదేవతలలో నుండి నియమించువాఁడు పరమాత్మయె గాని శరీరస్థజీవుఁడు గాడు

"యోవిజ్ఞానేతిష్ఠన్ (బృహ. 3- -22) ఎవఁడు విజ్ఞానాత్మయగు జీవుని యందుండెనో, అని కణ్వశాఖీయులును, 'య ఆత్మనితిష్ఠన్ ఎవఁడు ఆత్మ యందు ఉండెనో అని మధ్యందిన శాఖీయులును జీవునికంటె బ్రహ్మమును వేఱుగఁ జెప్పుటచే అంతర్యామి పరమాత్మయె యని భావము. అంతర్యామి జీవుఁడన్నచో 'నాన్యోఽతోఽస్తి ద్రష్టా ఇతనికంటె మఱియొక ద్రష్టలేఁడు ఇత్యాది శ్రుతులు విరోధించునని భావము.

6. అదృశ్యత్వాధికరణము

21 సూ. అదృశ్యత్వాదిగుణకో ధర్మోక్తేః

ధర్మోక్తేః=సర్వజ్ఞత్వాదిధర్మములు చెప్పఁబడుటవలన, అదృశ్యత్వాది గుణకః=అదృశ్యాదిగుణములు గలవాఁడు బ్రహ్మమె.

అక్షరాత్పరతః పరః అను శ్రుతిలో భేదముగాఁజెప్పుటనుబట్టియు అదృశ్యాది గుణయుక్తుఁడు పరమాత్మయని భావము.

23 సూ. రూపోపన్యాసాచ్చ.

రూపోపన్యాసాచ్చ=రూపమును ఉపన్యసించుట వలనను.

సూ. ఈ భూతయోనికి తల యగ్ని కన్నులు సూర్య చంద్రులు, చెవులు దిక్కులు, వాక్కులు వేదములు ప్రాణము వాయువు హృదయము విశ్వము, ఇతని పాదములనుండి భూమి పుట్టెను, ఇతఁడు సర్వప్రాణులకు అంతరాత్మ అని శ్రుతిలో రూపము ఉపన్యసించుట వలనను ఆ భూతయోని పరమాత్మయె.

అగ్నిర్మూర్ధా చక్షుషీ చంద్రసూర్యౌ, దిశః శ్రోత్రే, వాగ్వివృతాశ్చ వేదాః, వాయుః ప్రాణో, హృదయం విశ్వ మస్య పద్భ్యాంపృథివీ, హ్యేష సర్వ భూతాంతరాత్మా (ముండక. 2_1_4) అను శ్రుతిలో ఆ భూతయోనికిఁ జేయఁబడిన రూపోపన్యాసమును బట్టియు ఆ భూతయోని పరమాత్మయె యని భావము.

7 వైశ్వానరాధికరణము

24 సూ. వైశ్వానరః సాధారణ శబ్దవిశేషాత్

సాధారణ శబ్ద విశేషాత్=సాధారణ వాచక శబ్దమునకు విశేషము చెప్పుట వలన, వైశ్వానరః=వైశ్వానరుఁడు బ్రహ్మమె.

సూ. జఠరాగ్ని, అగ్ని, అగ్నిదేవతను నర్థములందు వైశ్వానర శబ్దము సామాన్యమైనను ఇందుద్యుమూర్ధత్వాది విశేషములు చెప్పఁబడుట వలన వైశ్వానరుఁడనఁగా బ్రహ్మమె.

తస్యహవా ఏతస్యాత్మనో వైశ్వానరస్యమూర్ధాఏవ, సుతేజాశ్చక్షుర్విశ్వరూపః, వాయుః ప్రాణః, పృథగ్వర్త్మా, సందేహో బహులో వస్తిరేవ రయిః, పృథివ్యేవ పాదా, పురఏవవేదిర్లోమానిబర్హిర్హృదయంగార్హపత్యో మనో అన్వాహార్యపచన, ఆస్యమమాహవనీయః (ఛాందో. 5-18-2) ఆత్మ

సూ. వైశ్వానరశబ్దము అగ్నిపరముగఁ బ్రయుక్తమగుట వలనను వైశ్వానరునికి త్రేతాగ్నులను అవయవములుగఁ జెప్పుటవలనను వైశ్వానరుఁడు హృదయములలోనున్న వాఁడుగ శ్రుతిలోఁ జెప్పఁబడుట వలనను ఇట వైశ్వానరుఁడనఁగా జఠరాగ్నియని చెప్పవలయునేగాని పరమాత్మయని చెప్పరాదు. అన్నచో అట్లనరాదు. జఠరాగ్నియందుఁ పరమాత్మదృష్టిచే నుపాసనచెప్పఁబడుటవలనను ద్యులోకము తలమొదలగు విషయములు జఠరాగ్నియందు సంభవింపకపోవుటవలనను వాజసనేయులు ఈ వైశ్వానరుని బరమపురుషునిగఁ బఠించుటవలనను వైశ్వానరుడనఁగాఁ బరమాత్మయె యగుఁగాని జఠరాగ్నికాదు.

"సఏషోఽగ్నిర్వైశ్వానరః" అయా యగ్ని వైశ్వానరుఁడు. "హృదయంగార్హపత్యః' ఇతనికి హృదయముగార్హపత్యాగ్ని "పురుషేఽతః ప్రతిష్ఠితంవేద" "వైశ్వానరుని పురుషునిలోపలనున్నవానినిగఁ దెలిసికొనుము" (ఛాందో. 5-18-2) ఇత్యాదులు వైశ్వానరపదమునకు జఠరాగ్నియని పూర్వపక్షము. 'సఏషోఽగ్నిర్వైశ్వానరో యత్పురుషః సయోహైతమేవమగ్నిం వైశ్వానరం పురుషం పురుషేఽతః ప్రతిష్ఠితంవేద" ఆ యితఁడు జఠరాగ్ని యుపాధిగల వైశ్వానరుఁడు. ఈ వైశ్వానరుని మూర్ధునిగాను మూర్ధచిబుకములకు మధ్యనున్న వానినిగను దెలిసికొనువాఁడు అంతట భోగ్యమును భుజించును" (శతపథ. 10-6-1-11) ఈ వాజసనేయుల శ్రుతి సిద్ధాంతము అని దెలియునది.

27 సూ. అతఏవ న దేవతా భూతంచ.

అతఏవ=కనుకనే, దేవతా=అగ్న్యభిమాన దేవతయును, భూతకంచ=అగ్నిభూతమును, న=కాదు.

సూ. ద్యుమూర్ధత్వాది ధర్మవిశేషములు సంభవింపక పోవుచున్నవి గనుగనే వైశ్వానరుఁడనఁగా అగ్న్యభిమానదేవతగానిపంచభూతములలోని అగ్నిగాని కాదు. పరమాత్మయె.

28. సూ. సాక్షాదప్యవిరోధం జైమినిః

సాక్షాత్‌అపి=సాక్షాత్తుగాఁగూడ, అవిరోధం=విరోధములేదని, జైమినిః=జైమిని.

సూ. వైశ్వానరపదమునకు జఠరాగ్ని రూపమైన పరమాత్మయనిగాని జఠరాగ్నియందలి పరమాత్మయనిగాని చెప్పి యీ వైశ్వానరుని

"ప్రాదేశ మాత్రమివహ వైదేవాః సువిదితా అభిసంపన్నాస్తథా తు వ ఏతాన్ వక్ష్యామి యథా ప్రదేశ మాత్రమేవాభి సంపాదయిష్యామీతి" దేవతలు లొడితెండు పరిమాణము గలవానివలెనున్న యీశ్వరుని దెలిసికొని వానినే బొందిరి. లొడితెండంత గలవానిగనే ఈ యీశ్వరుని పొందించు గలను అని" "సహోవాచ మూర్ధాన ముపదిశ న్నువా చైషవా అతిష్ఠా వైశ్వానరఇతి. చక్షుషీ ఉపదిశ న్నువా చైష వైసుతేజా వైశ్వానరఇతి, నాసికే ఉవదిశ న్నువా చైష వైపృథగ్వర్త్మాత్మా వైశ్వానరఇతి" "అశ్వపతిరాజు ప్రాచీనశాలాదులతోఁ జెప్పి తన శిరస్సును జూపుచు ఇదే ద్యులోకమను వైశ్వానరుని శిరమని చెప్పెను. కన్నులను జూపుచు శుభతేజస్సుగల సూర్యుఁడను వైశ్వానరుని కన్నులనెను. ముక్కులోని ప్రాణమును జూపుచు ఇదే వాయురూపమైన వైశ్వానరుని ప్రాణమనెను. "ముఖ్యమాకాశ ముపదిశన్ ఉవాచైషవై రయి బహులో వైశ్వానరఇతి. ముఖ్యా అప ఉపదిశన్నువాచైషవై రయి ర్వైశ్వానరఇతి. చుబుక ముపదిశన్ ఉవాచైషవై ప్రతిష్ఠా వైశ్వానరఇతి" నోటిలోని ఆకాశమును జూపుచు ఇదే బహుగుణము గల యాకాశమును వైశ్వానరుని దేహమధ్యభాగమనెను. నోటిలోని చొంగనీటిని జూపుచు ఇదేవైశ్వానరుని పొత్తికడుపులోని జలమనెను చుబుకమును జూపుచు ఇదే పృథివి యను వైశ్వానరుని పాదములనెను. ఈ శ్రుతిలోని తల దగ్గర నుండి చిబుకమువఱకుఁ గల యవయవములు లొడిఁతెడు పరిమాణము గలుగుటచే లొడితెండు పరిమాణముగల వాఁడుగఁ జెప్పఁబడెనని భావము.

32 సూ. అమనంతి చైనమస్మిన్

ఏవం=ఈ బ్రహ్మమును, అస్మిన్=ఈప్రదేశమందు, అమనంతిచ=చెప్పుచున్నారుగూడ.

సూ. ఈ పరమాత్మను లొడితెండు మాత్రమె పరిమాణముగల తలకు చిబుకమునకు మధ్యగల ప్రదేశము గలవానినిగ జాబాలురు చెప్పుచున్నారుగూడ.

ఇది శ్రీ వెంకమాంబా నారాయణశాస్త్రిదంపతుల తనయుఁ శిష్యుఁడగు
చర్ల గణపతిశాస్త్రిచే అనువదింపఁబడిన
బ్రహ్మమీమాంసా దర్శనమందు మొదటి యధ్యాయమున
స్పష్టబ్రహ్మ బోధకశ్రుతి వాక్యసమన్వయమను రెండవ పాదము.

పరాత్పరం పురుష ముపైతి దివ్యం" అట్లు విద్వాంసుండు నామరూపముల నుండి విముక్తుండై పరాత్పరుండు దివ్యుండునగు పురుషుని పొందును" అని చెప్పఁబడియె, "యదాసర్వే ప్రముచ్యంతే కామాయేఽస్య హృదిస్థితాః అథమర్త్యోఽమర్త్యోభవతి అత్రబ్రహ్మ సమశ్నుతే" (బృహ. 4-4-7) వీని హృదయములందున్న సర్వకామములు పోయినప్పుడు మర్త్యుండు ముక్తుండై యీలోకముననే బ్రహ్మమును పొందును" ఇత్యాదిశ్రుతులందు బొందఁదగినవాఁడుఁగఁ జెప్పఁబడుటచే నాపొందఁదగినవాఁడు బ్రహ్మమె గాని జడమైన ప్రధానాదులు గావని భావము.

3 సూ. నానుమాన మతచ్ఛబ్దాత్.

అతచ్ఛబ్దాత్=ప్రధానాదులను బోధించు శబ్దములు లేకపోవుటవలన అనుమానం=అనుమానసిద్ధము, న=కాదు.

సూ. శ్రుతులలోఁ బరమాత్మను ప్రతిపాదించు శబ్దములేగాని జడము లగు ప్రధానాదులను ప్రతిపాదించు శబ్దములు లేకపోవుటవలన నిటద్యులోక భూలోకాదులకు స్థానము ప్రధానాదులగునని యనుమాన ప్రమాణముచే నూహింపరాదు.

4 ప్రాణభృచ్చ.

ప్రాణభృచ్చ=ప్రాణధారియగు జీవుఁడు (న=కాదు)

సూ. సర్వజ్ఞత్వాదిధర్మములు సంభవింపకపోవుటవలనఁ బ్రాణధారి యగు జీవుఁడును ద్యులోకాదులకు స్థానముగాఁడు.

5 సూ. భేద వ్యపదేశాత్.

భేదవ్యపదేశాత్=వేఱుగ వ్యపదేశించుటవలన.

సూ. జీవునిదెలిసికొనువాఁడుఁగను, పరమాత్మను దెలిసికొనఁదగినది గను భిన్నముగ వ్యపదేశించుటవలనను జీవుఁడు ద్యులోకాదులకు స్థానము గాఁడు.

6 సూ. స్థిత్యదనాభ్యాంచ

స్థిత్యదనాభ్యాంచ=సాక్షిగానుండుటవలనఁ గర్మ ఫలానుభవము వల నను

8 సూ. ధర్మోపపత్తేశ్చ

ధర్మోపపత్తేశ్చ = సుఖరూపత్వాది ధర్మములు ఉపపన్నములగుట వలనను

సూ. భూమమునకుఁ జెప్పఁబడినసుఖరూపత్వాది ధర్మములు బ్రహ్మమని చెప్పినప్పుడే యుపపన్నములగుటవలనను భూమమనఁగా బ్రహ్మమెగాని భూతాకాశముగాదు

"యోవై భూమాతత్సుఖం నాల్పే సుఖమస్తి భూమైవసుఖం" ఏది భూమయో అదియె సుఖము అల్పమందు సుఖములేదు. భూమయెసుఖము

"యోవై భూమా తదమృతం" "ఏదిభూమయో అదియె యమృతము" (ఛాందో. 7-23-9) అని శ్రుతులందు భూమమునకుఁజెప్పఁబడిన సుఖత్వాది ధర్మములు భూతాకాశమునకు సంభవింపవుగాన భూమ అనఁగా బ్రహ్మమని భావము.

3. అక్షరాధికరణము

9 సూ. అక్షర మంబరాంత ధృతేః

అంబరాంత ధృతేః = ఆకాశము వఱకు ధరించుటవలన, అక్షరం = అక్షరమనఁగ బ్రహ్మమె.

సూ. భూమి మొదలుకొని యాకాశము వఱకు అక్షరము ధరించుచున్నదని శ్రుతియందుఁ జెప్పఁబడుటవలన ఆ యక్షరమఁగా బ్రహ్మమెగాని వర్ణములుగావు.

"కస్మిన్ను ఖల్వాకాశ ఓతశ్చ ప్రోతశ్చ" ఆకాశము దేనియందుఁ బడుగు పేకలందు వస్త్రమువలెఁ గలిసియున్నది" అని యాజ్ఞవల్క్యుని గార్గి యడుగఁగా "సహోవాచ ఏతద్వై తదక్షరం గార్గి బ్రాహ్మణా అభివదంత్య స్థూలమనణు" ఓ గార్గి! అకలిసి మెలసి యున్నది యక్షరమని బ్రహ్మవేత్తలు చెప్పుచున్నారు. అది స్థూలమునుగాదు సూక్ష్మమునుగాదు' అని యాజ్ఞవల్క్యుఁడనెను (బృహ. 3-8-8) అని శ్రుతి.

10 సూ. సాచ ప్రశాసనాత్.

సా చ = ఆ శ్రుతియును, ప్రశాసనాత్ = శాసించుటవలన,

సూ. ఓ గార్గి! ఈ యక్షరుని శాసనమందు సూర్యచంద్రులు నిలఁ

జెప్పఁబడిన యోంకారముచే నుపాసింపఁదగినవాఁడు పరమాత్మయేగాని అపరుఁడగు హిరణ్యగర్భుఁడుగాఁడు

వివ:- ఏతద్వై సత్యకామ పరంచాపరంచ బ్రహ్మ యదోంకారస్తస్మాద్విద్వానేతేనైవాయతనేనైకతర మన్వేతి ఓ సత్యకామ! పరుఁడగు పరమాత్మయు అపరుఁడగు కార్యబ్రహ్మయు అనఁగా హిరణ్య గర్భుఁడును ఒంకారమె. విద్వాంసుఁడు ఈయోంకారోపాసనచేతనే పరమాత్మనో హిరణ్యగర్భునినో ఎవరో యొకరిని పొందుచున్నాఁడు. అని ప్రారంభించి యః పునరేతంత్రిమాత్రేణోమిత్యేతేనైవాక్షరేణ పరంపురుష మభిధ్యాయీత (ప్ర. 5-5) ఎవఁడు త్రిమాత్రకమైన ఓం అను నక్షరముచే పరమ పురుషున్నిధ్యానించునో అనుచోట నుపాసింపఁదగినవాఁడు హిరణ్యగర్భుడా? పరమాత్మయా? అని సందేహము గలుగఁగా స ఏతస్మాజ్జీవ ఘనాత్పరాత్పరం పురిశయం పురుష మీక్షతే (ప్ర. 5-5) స్థావరజంగమములకంటెఁ బరుఁడగు హిరణ్యగర్భునికంటెఁ బరుఁడై యెల్ల శరీరమందున్న పరమాత్మను త్రిమాత్రకమగు నోంకారము నుపాసించినవాఁడు చూచుచున్నాడు అని పై శ్రుతులకుఁ జివరఁ గర్మగా ఆత్మ జెప్పఁబడుటవలన ఓంకారముచే నుపాసింపఁదగినవాఁడు పరమాత్మయేగాని హిరణ్య గర్భుఁడు గాఁడని భావము.

5. దహరాధికరణము

13 సూ. దహర ఉత్తరేభ్యః

ఉత్తరేభ్యః=చివరచెప్పఁబడిన కారణములబట్టి, దహరః=సూక్ష్మము (బ్రహ్మమె)

సూ. శ్రుతిలోఁ జివరఁ జెప్పఁబడిన దహరా (సూక్ష్మా) కాశస్థి[?] వృథివ్యాది కారణములఁ బట్టియు అపహతపాప్మత్వాదికారణములఁ బట్టియు దహర (సూక్ష్మ) మనఁగాఁ బరమాత్మయెగాని భూతాకాశ జీవులు గారు.

వివ:- "అథ యదిద మస్మిన్ బ్రహ్మపురే దహరం పుండరీకం వేశ్మ దహరోస్మిన్నంతరాకాశ స్తస్మిన్యదంత స్తదన్వేష్టవ్యం తద్వావ విజిజ్ఞాసితవ్యం" [ఛాందో. 8-1-1] మఱి యీ బ్రహ్మపురమగు శరీరమందు

వివ:- ఇమాః సర్వాః ప్రజా అహరహ ర్గచ్ఛంత్యఏతం బ్రహ్మలోకం నవిందంతి [ఛాందో. 8-3-2] అని శ్రుతిః సతాసోమ్య తదా సంపన్నో భవతి [ఛాందో. 6-8-1] అనునది శ్రుత్యంతరము.

వివ:- బ్రహ్మలోకమను చోట బ్రహ్మమె లోకము బ్రహ్మలోకములని చెప్పవలయును. లోకమనగా నిద్ర పొందిన వానిని "బ్రహ్మమైన వాఁడు బ్రహ్మత్వమును బొందును' అనియు, ననుట దృష్టము.

15 మూ. ధృతేశ్చ మహిమ్నో ఽస్యాస్మిన్నుపలబ్ధేః.

ధృతేః=లోకధారణ రూపమైన, మహిమ్నఃచ=మహిమ వల్లను, అస్య=దీనికి, అస్మిన్=దీనియందు, ఉపలబ్ధేః=ఆమహిమ యుపలబ్ధమగుట వల్లను.

సూ. ఈదహరాకాశమునకు శ్రుతిలో లోకధారణ రూపమగు మహిమ చెప్పఁబడుటవలన శ్రుత్యంతరమున నామహిమ యుపలబ్ధమగుటవలనను దహరాకాశమను దానికిఁ బరమాత్మయె యర్థము.

వివ:- "దహరోస్మిన్నంతరాకాశః దీనిలోనున్న దహరము అకాశము వంటిది అనిదహరమును బ్రస్తావించి ఆకాశముతో సామ్యమును జెప్పి దాని యందే యాత్మశబ్దమును బ్రయోగించి అథ య ఆత్మా స సేతు ర్విధృతి రేషాం లోకానామసంభేదాయ [ఛాందో. 8 4-1] దహరాకాశ రూపమైన యాత్మ భూరాదిలోకముల రక్షణ కొఱకు సేతువు వానిని ధరించునది. అను శ్రుతితో లోకధారణము చెప్పఁబడినది. ఏతస్యవా అక్షరస్య ప్రశాసనే గార్గి సూర్యా చంద్రమ సౌ విధృతౌతిష్ఠతః [బృ. 3-8,6] ఓ గార్గి యీ యక్షరుని శాసనమందు సూర్యచంద్రులు నియమింపఁబడి యున్నారు. అని ధారణ మహిమకు శ్రుత్యంతరము. ఎష సర్వేశ్వర ఏష భూతాధిపతిరేష భూతపాల ఏషసేతుర్విధరణ ఏషాం లోకనామసంభేదాయ [ఛాందో. 8,4,1] ఇతఁడే సర్వేశ్వరుఁడు ఇతఁడే భూతనాథుఁడు, ఇతడు భూతరక్షకుఁడు ఇతడు లోకరక్షణకు సేతువు ధరించువాఁడు అనియు శ్రుతి.

6 ఉత్తరాధికరణము

16 మూ. ఉత్తరాచ్చే దావిర్భూతస్వరూపస్తు

ఉత్తరాత్=ఉత్తరశ్రుతి వాక్యపరామర్శవలన చేత్=అన్నచో అవిర్భూతస్వరూపఃతు=ఆవిర్భవించిన స్వరూపముగలవాఁడు.

నన్నచో ఉపాసనకై యల్పత్వముగ నిదివఱకె చెప్పఁబడెను గాన నిట జీవుఁడని చెప్పరాదు.

వివ: [చూ. బ్రహ్మమీమాం 1అ. 2పా. 7సూ.]

7. అనుకృత్యధికరణము

19 మూ. అనుకృతేస్తస్యచ.

తస్య=ఆ బ్రహ్మముయొక్క, అనుకృతేః=అనుకరణము వలనను

సూ. సూర్యచంద్రాదులు ఆ బ్రహ్మము ననుకరించి ప్రకాశించు చున్నవని చెప్పుటవలన అతని కాంతిచే నిది యంతయుఁ బ్రకాశించు చున్నది' అను శ్రుతిలో "అతని' అనఁగాఁ బరమాత్మయొక్క అనియెగాని తేజోభూతముయొక్క అని అర్థముగాదు.

వివ: నతత్ర సూర్యోభాతి నచంద్ర తారకం నేమావిద్యుతోభాంతి కుతోఽయమగ్నిః తమేవభాంత మనుభాతి సర్వం తస్య భాసా సర్వమిదం విభాతి' (ముం. 2-2-10) ఆ బ్రహ్మము ముందట సూర్యుఁడు ప్రకాశింప లేఁడు, చంద్రుడు నక్షత్రములు ప్రకాశింపలేవు, ఈ మెఱపులు మెఱయు లేవు, ఈ యగ్ని యెక్కడఁ బ్రకాశింపఁగలదు, ప్రకాశించునతని ననుస రించియె యిది యంతయుఁ బ్రకాశించుచున్నది. అతని కాంతిచేత నిది యంతయుఁ బ్రకాశించుచున్నది. అనిశ్రుతి.

20 మూ. అపిచస్మర్యతే.

వివ:- స్మృతులందుఁ జెప్పఁబడుచున్నదిగూడ.

సూ. పరమాత్మ కిట్టి రూపము స్మృతులందును జెప్పఁబడుచున్నది.

వివ:- 'నతద్భాసయతే సూర్యోనశశాంకో నపావకః, యద్గత్వాన నివర్తంతే తద్ధామ పరమంమమ' (గీత. 15-12) ఏనాపరమధామమును బొంది తిరిగిరారో యట్టిదానిసూర్యుఁడు ప్రకాశింపఁజేయలేఁడు, చంద్రుఁడు ప్రకాశింపఁజేయలేఁడు, అగ్ని ప్రకాశింపఁజేయలేఁడు. 'యదాదిత్యగతం తేజో జగద్భాసయతేఽఖిలం యచ్చంద్రమసియచ్చాగ్నౌ తత్తేజోవిద్ధిమా మకం (గీత. 15-6-12) సకలజగత్తును బ్రకాశింపఁజేయు సూర్యుని తేజ

స్సును చంద్రుని తేజస్సును, అగ్ని తేజస్సును, నా తేజస్సునుగాఁ దెలిసికొనుము" అని భగవద్గీత.

22 సూ. శబ్దాదేవప్రమితః

శబ్దాదేవ=భూతభవ్యములకు ఈశానుఁడను శబ్దమువల్లనే ప్రమితః=బొటనవ్రేలంత ప్రమాణము గలవాఁడు.

సూ. "మూఁడు కాలములందలి వస్తువులకుఁ బ్రభువగు పురుషుఁడు శరీరమధ్య బొటనవ్రేలంతయైయున్నాఁడు" ఇత్యాది శ్రుతులలో "మూఁడు కాలములందలి వస్తువులకుఁ బ్రభువు" అను శబ్దమును బ్రయోగించుటవలన బొటనవ్రేలంత పరిమాణము గలవాఁడు పరమాత్మయె.

వివ:- "అంగుష్ఠమాత్రః పురుషో మధ్య ఆత్మనితిష్ఠతి ఈశానో భూత భవ్యస్య" (కఠ. 2-1-12) అని శ్రుతి.

23 సూ. హృద్యపేక్షయాతు మనుష్యాధికారత్వాత్.

మనుష్యాధికారిత్వాత్=మనుష్యుఁడె అధికారి యగుటవలన, హృదపేక్షయాతు=హృదయమునుబట్టియె.

సూ. శాస్త్రమునకును ఉపాసనాజ్ఞానములకును మనుష్యుఁడె యధికారి కావన ఆ మనుష్యుని యొక్క పరిమాణమును బట్టియె సర్వగతుఁడైన పరమాత్మకు అంగుష్ఠమాత్ర పరిమాణత్వము చెప్పఁబడినది.

8. దేవతాధికరణము

24 సూ. తదుపర్యపి బాదరాయణః సంభవాత్

సంభవాత్ = సంభవించుటవలన, తదుపరిఅపి = మనుష్యులకంటె పై వారగు దేవతలకునని, బాదరాయణః=బాదరాయణుఁడు.

మనుష్యులకంటెఁబైనున్న దేవతలకును శాస్త్రోదులందు అధికారము సంభవించుటవలన దేవతల హృదయ పరిమాణమునుబట్టియుఁ బరమాత్మకు దేవతల అంగుష్ఠమాత్ర పరిమాణత్వము చెప్పవచ్చునని బాదరాయణుడు

28 సూ. సమాననామరూపత్వాచ్చావృత్తావప్యవిరోధోదర్శనాత్స్మృతేశ్చ.

అవృత్తావపి= మరలమరల సృష్టివచ్చుటయందును, సమాననామరూపత్వాత్=సమానమైన నామరూపములు గలదగుటవలన, దర్శనాత్= అట్లుగనిపించుగవలన, స్మృతేః చ=స్మృతినిబట్టియు, అవిరోధః=విరోధము లేదు.

సూ. దేవతాది సకలప్రపంచముయొక్క పుట్టుటకు నాశనమునకు మూలమైన మహాసృష్టి ప్రళయములు మరలమరల వచ్చుచున్నను శ్రుతి స్మృతులనుబట్టి దేవతాది సకల ప్రపంచము యొక్క నామరూపములు పూర్వ సృష్టికో సమానముగ నుండునట్లు తెలియుట వలన "ప్రళయములో వేదములు నశించును గదా యను విరోధముగాని యట్టివానికి అప్రామాణ్యవిరోధముగాని" గలుగదు.

వివ:- "యోబ్రహ్మాణం విదధాతి పూర్వం యోవై వేదాంశ్చ ప్రహిణోతి తస్మై, తంహి దేవమాత్మ బుద్ధిప్రకాశం ముముక్షుర్వై శరణమహం ప్రపద్యే [శ్వేతా 6-18] ఎవఁడు పూర్వము బ్రహ్మను సృజించెనో, ఆ బ్రహ్మ కొఱకెవ్వఁడు వేదము లిచ్చెనో యట్టి బుద్ధిప్రకాశకుడైన వానిని మోక్షకామినై నేను శరణుపొందుదును. "సూర్యచంద్రమసౌధాతా యథా పూర్వమకల్పయత్" [ఋ. సం. 10-190-3] బ్రహ్మ సూర్యచంద్రులను పూర్వమువలె సృజించెను. ఇత్యాది శ్రుతులనుబట్టియు, 'ఋషీణాం నామధేయాని యాశ్చ వేదేషు దృష్టయః, సర్వర్యంతే ప్రసూతానాం తాన్యేవైభ్యోదదాత్యజః, యథర్తావృతులింగాని నానారూపాణి పర్యతే దృశ్యంతే తానితాన్యేవ తథాభావాయుగాదిషు, యథాభిమానినోఽతీతస్తుల్యాస్తే సాంప్రతైరిహ దేవాదేవైరతీ తైర్హ్విరూపైర్నామభిరేవచ" బ్రహ్మకు రాత్రియగు ప్రళయము చివర జన్మించిన ఋషులకు పేర్లను, వేదములను గుఱించిన జ్ఞానములను పూర్వసృష్టి యందలి వానిని ఇచ్చుచున్నాఁడు. పూర్వసృష్టి యందున్న నామరూపములలోనే, సృజించెను. పూర్వదేవతలు ఇప్పటి చక్షురాద్యభిమానదేవతలతో సమానముగనే యుండిరి" ఇత్యాది స్మృతులను బట్టియు ప్రతికల్పనమునందు సకలదేవతాది ప్రపంచము సమాననామరూపములతో నన్నట్లు తెలియుచున్నది, కాన మహాప్రళయమున

వివ;- ఆదిత్యాదిదేవతావాచకములగు పదములు వానివాని మండలముల యధిదేవతలను జెప్పుచున్నవి గాని యచేతనమగు తేజోమండలములనుగూర్చి చెప్పుటలేదు. 'తద్యోయోదేవానాం ప్రత్యబుధ్యత సఏవ తదభవత్ తథర్షీణాం తథామనుష్యాణాం" [బృ. 1-4-10] దేవతలలో నెవ్వడెవ్వడు ఆ బ్రహ్మమును దెలిసికొనెనో వాఁడు ఆ బ్రహ్మమే యయ్యెను, అట్లే ఋషులలోను, మనుష్యులలోను బ్రహ్మమునుదెలిసికొన్నవాఁడు బ్రహ్మమే అగును. ఇత్యాదులను బట్టి దేవతలకును బ్రహ్మవిద్యాధికారమున్నదని తెలియుచున్నదని భావము. "మేధాతిథిం హకాణ్వాయన మింద్రో మేషో భూత్వా జహార" [షడ్వింశ.బ్రా. 1-1] ఇంద్రుఁడు మేషమై కాణ్వాయనుఁడైన మేధాతిథి యను మునిసుతుని హరించెను. "ఆదిత్యో పురుషో భూత్వా కుంతీముపససార" సూర్యుడు పురుష రూపముగలవాఁడై కుంతిని సమీపించెను. ఇత్యాదిస్మృతులనుబట్టి సూర్యాదులు అధిదేవతలుగ గ్రహింపవలయునని భావము.

9 అపశూద్రాధికరణము

సూ. శుగస్య తదనాదర శ్రవణాత్తదాద్రవణాత్ సూచ్యతేహి.

తదనాదర శ్రవణాత్=ఆ హంసల యనాదరవాక్యముల వినుటవలన తదాద్రవణాత్=అపుడు రైక్వునిదగ్గరకు పరుగెత్తుటవలన, అస్య=ఈ జానశ్రుతియను రాజునకు శుక్ దుఃఖము, సూచ్యతేహి=సూచింపఁబడుచున్నది గదా.

సూ. హంసల యనాదరవాక్యములు వినుటవలన వెంటనే జానశ్రుతి యనురాజు శోకముపొంది రైక్వుఁడను మునిదగ్గరకు ఆత్మజ్ఞానము పొందుటకు పరుపెత్తఁగా నారైక్వుఁడు అతని దుఃఖమును చూచి సంబోధించిన "ఓ శూద్రా" అను పదముచే శోకము సూచింపఁబడుచున్నది గాని శూద్రజాతివాఁడా! యని సూచింపబడుటలేదు గాన "అయ్యో ఓ శూద్రా! [=దుఃఖించినరాజా!] శుక్=దుఃఖముచే, ద్రా=రైక్వునిదగ్గరకు పరుగెత్తినవాఁడా, హారములతోఁ గూడిన యీ రథము గోవులతోఁ గూడ నీకే యుండుఁగాక" అను శ్రుతిలో శూద్రపదమునుబట్టి శూద్రునకు బ్రహ్మవిద్యాధికారమున్నదనరాదు.

34 సూ. సంస్కార పరామర్శా త్తదభావాభిలాపాచ్చ.

సంస్కార పరామర్శాత్=ద్విజులకే ఉపనయనాది సంస్కార పరామర్శవలన, తదభావాభిలాపాచ్చ=ఇతరుల కాసంస్కారము లేదని చెప్పుట వలనను.

సూ. బ్రహ్మక్షత్రియవైశ్యులకే శ్రుతులందు ఉపనయన వేదాధ్యయనాది సంస్కారము విధించుట వలనను శూద్రుల కట్టి యుపనయనాది సంస్కారము లేకపోవుట వలనను శూద్రునకు బ్రహ్మవిద్య యందధికారము లేదు.

35 సూ. తదభావనిర్ధారణేచ ప్రవృత్తేః

తదభావనిర్ధారణే=అశూద్రత్వము లేదని నిర్ధారణ చేయుటయందు ప్రవృత్తేః=ప్రవర్తించుటవలన.

సూ. సత్యము పలుకుటచే జాబాలుని యందు శూద్రత్వము లేదని బ్రాహ్మణుఁడని నిశ్చయించి గౌతముఁడు వానికి ఉపనయనము వేదాది విద్య లుపదేశించుటకు ప్రవర్తించుట వలనను శూద్రునికి బ్రహ్మవిద్యాధికారము లేదు.

వివ:- "నైత దబ్రాహ్మణో వివక్తు మర్హతి సమిధం సోమ్యాహరోప త్వానేష్య న సత్యాదగాః" (ఛాం 4-4-5) (ఈ సత్యమును బ్రాహ్మణుఁడు గానివాఁడు చెప్పఁడు ఓ సౌమ్యుఁడా! సమిధలను తెమ్ము నీకు బ్రహ్మవిద్య నుపదేశించుటకు ఉపనయింతును (దగ్గఱకుఁ దీసికొందును) నీవు సత్యము నుండి తొలఁగలేదు) అను శ్రుతినిబట్టి సత్యము పలికినవాడు బ్రాహ్మణుఁడు గాన సత్యము పలుకుట బ్రాహ్మణ లక్షణము, అందుచే సత్యము పలుకని వాఁడు శూద్రుఁడు అట్టి శూద్రునకు బ్రహ్మవిద్యాధికారము లేదని భావము.

36 సూ. శ్రవణాధ్యయనార్థ ప్రతిషేధాత్ స్మృతేశ్చ.

శ్రవణాధ్యయనార్థ ప్రతిషేధాత్=వేదశ్రవణమును పాఠమును అర్థమును నిషేధించుట వలన, స్మృతేశ్చ=స్మృతివలనను.

వివ:- ఏష సంప్రసాదోఽస్మాచ్ఛరీరాత్సముత్థాయ పరంజ్యోతిరుప సంపద్య స్వేనరూపేణాభినిష్పద్యతే (ఛాం. 8-12-3) అనిశ్రుతి. య ఆత్మా అపహతపాప్మా....సోఽన్వేష్టవ్యస్సవిజిజ్ఞాసితవ్యః (ఛాం. 8-7-1) (అపహత పాప్మమయిన యాత్మ యన్వేషింపదగినది తెలిసికొనఁదగినది) అశరీరం వావ సంతం ప్రియాప్రియే స్పృశతః (ఛాం. 8-12-1) (తాను శరీరము లేనివాఁడని తెలిసికొన్నవానిని ప్రియముకాని అప్రియముకాని స్పృశింపవు) అను శ్రుతిప్రకరణమునఁ జెప్పఁబడిన పాపరాహిత్యము శరీరశూన్యత్వము మొదలగు గుణములు గల జ్యోతి బ్రహ్మమే కాని భౌతిక తేజస్సు కాదని భావము.

12. అర్థాంతరత్వవ్యపదేశాధికరణము

39 సూ. ఆకాశోఽర్థాంతరత్వాది వ్యపదేశాత్.

అర్థాంతరత్వాదివ్యపదేశాత్=నామరూపాదులకంటె నితరమైనది మొదలుగా వ్యపదేశించుటవల్ల, ఆకాశః=ఆకాశపదము బ్రహ్మపరము.

సూ. ఆకాశమె నామరూపములను నిర్వహించునది ఆ నామరూపములకంటె మఱొకదానిగ వ్యపదేశించుట మొదలగువానివల్ల అందలి యాకాశ పదము బ్రహ్మపరమైనది.

వివ:- "ఆకాశోహవై నామరూపయోర్నిర్వహితాతేయదంతరాతద్బ్రహ్మ" (ఛాం. 8-14-1) అనిశ్రుతి నామరూపములకంటె భిన్నమైనది బ్రహ్మమొక్కటె మిగిలిన ప్రపంచమంతకు నామరూపములు గలవు గాన నామరూపములకంటె వేఱుగఁ జెప్పఁబడినది బ్రహ్మమె యగునని భావము.

13. సుషుప్త్యధికరణము

40 సూ. సుషుప్త్యుత్క్రాంత్యోర్భేదేన.

సుషుప్త్యుత్క్రాంత్యోః = సుషుప్తియందు దేహము విడుచునపుడు భేదేన=భేదముగ చెప్పుటచే.

సూ. "ఆత్మయెవఁడు" అని జనకుండు ప్రశ్నింపఁగా "విజ్ఞానమయుఁడును ప్రాణములందును, హృదయములోపల జ్యోతిస్స్వరూపుఁడు

బ్రహ్మ మీమాంసా దర్శనము

మొదటి యధ్యాయమున నాలుగవ పాదము.

బ్రహ్మబోధకాఽస్పష్టశ్రుతి వాక్యసమన్వయము.

1. ఆనుమానికాధికరణము

1 సూ. అనుమానికమ ప్యేకేషా మితిచేన్న శరీరరూపక విన్యస్త గృహీతేర్దర్శయతి చ.

అనుమానికమపి = అనుమానప్రమాణసిద్ధమగు ప్రధానముగూడ, ఏకేషాం=కొందఱయొక్క మతమున, ఇతిచేత్‌న=అన్నచో అట్లనరాదు, శరీరరూపకవిన్యస్త గృహీతేః=శరీరమును రూపకముగానుంచి గ్రహించుట వలన, దర్శయతిచ=అట్లని శ్రుతి చూపుచున్నదిగూడ.

సూ. 'మహత్తుకంటె అవ్యక్తముగొప్పది అవ్యక్తముకంటెఁ బురుషుఁడు గొప్పవాఁడు అను శ్రుతిలోని యవ్యక్తము అనఁగా అనుమానప్రమాణముచేసిద్ధమైన ప్రధానమే కొందఱ మతమున నగునన్నచో 'ఆత్మను రథికునిగాఁ దెలియుము శరీరమును రథముగాఁ దెలియుము' అనుచోట రథముగా నారోపింపఁబడిన శరీరమే యిట అవ్యక్తపదముచే గ్రహింపఁబడుటవలన అవ్యక్తనఁనఁగా శరీరమేగాని ప్రధానముగాదు. ఇట్లే యుత్తర శ్రుతియందుఁ గనిపించుచున్నది.

వివ-"మహతః పరమవ్యక్త మవ్యక్తాత్పురుషః పరః (కాఠ. 1-3-11) అనిశ్రుతిలోని అవ్యక్తపదమునకు,"ఆత్మానంరథికం విద్ధి శరీరం రథమేవచ అను తరువాతి శ్రుతిలో రథముగ నారోపింపఁబడిన శరీరమే అర్థమని శ్రుతి చూపుచున్నదని భావము.

2 సూ. సూక్ష్మంతు తదర్హత్వాత్.

తదర్హత్వాత్=అవ్యక్తపదమున కర్హమగుటవల్ల, సూక్ష్మంతు=అవ్యక్తమనగా సూక్ష్మశరీరమే.

సూ. శరీరము వ్యక్తమగుచున్నదిగాన అవ్యక్తపదముచే శరీరమని చెప్పుట తగదన్నచో సూక్ష్మశరీరమైనచో అవ్యక్తపదార్థమునకు అర్హమై

6. మూ. త్రయాణామేవ చైవముపన్యాసః ప్రశ్నశ్చ.

త్రియాణామేవచైవం= అగ్ని జీవపరమాత్మ ముఖ్వురికేఇట్లు, ఉపన్యాసః=ఉపన్యాసము, పశ్నశ్చ=ప్రశ్నయును,

సూ. ఆ కఠవల్లి ప్రకరణమందు అగ్ని, జీవ, పరమాత్మలు ముప్పరిని గూర్చియె ఇట్లుప్రస్తావించుటయు, ప్రశ్నించుటయుఁ గలదు గాని ప్రధానమును గూర్చియటఁ బ్రస్తావింపఁబడలేదు.

7. మూ. మహద్వచ్చ.

మహద్వచ్చ=మహత్పదమువలెను.

సూ. సత్త్వగుణప్రధాన ప్రకృతియొక్క పరిమాణమైన సత్తామాత్రమందు సాంఖ్యులచే వాడఁబడిన మహత్తను శబ్దము శ్రుతులందు వేఱుగ వాడఁబడినట్లు అవ్యక్తపదమును శ్రుతులలో వేఱుగ వాడఁబడుట వలనను అవ్యక్తమనఁగాఁ బ్రధానముగాదు.

వివ:- "బుద్ధేరాత్మా మహాన్పరః (కాఠ 1. 3. 11) బుద్ధికంటె ఆత్మ ఎక్కువ మహత్తుగలది వేదాహమేతం పురుషం మహాంతం (శ్వే. 3 8.) (ఎక్కువ వ్యాపకుడగు ఈ పురుషుని నే నెఱుఁగుదును. ఇత్యాది శ్రుతులందు మహత్పదము ప్రధానార్థమందు వాడఁబడలేదని భావము.

2. చమసాధికరణము

8. మూ. చమసవదవిశేషాత్.

చమసవత్=చమసశబ్దమునకువలె, అవిశేషాత్=సామాన్యవాచియగుట వలన

సూ. చమస శబ్దమునకువలె అజాశబ్దమునకు ఈ యర్థవిశేషమునే చెప్పవలయునను నియమము లేకపోవుటవలన అజాశబ్దమునకుఁ బ్రధానమను నర్థమును జెప్పరాదు.

వివ:- అర్వాగ్బిలశ్చమస ఊర్ధ్వబుధ్నః (బృ. 2. 2 3,) (పైని గుండ్రనియాకారము గలిగి క్రింద బిలమున్నది చమసము) ఇక్కడ చమసమును దానికి పైనిగుండ్రనియాకారము క్రిందబిలముగల పదార్థమేదైనను అర్థమే యగును. అంతియే గాని విశేషముగ నిట్టిదే చమసము అనుటకు వీలులేదు ఇట్లే 'అజామేకాం లోహితశుక్లకృష్ణాంబహ్వీః ప్రజాః సృజమానాం సరూపాః, అజో హ్యేకో జుషమాణోఽనుశేతే జహాత్యేనాం భుక్తభోగామజోఽన్యః' (శ్వే 4. 5.) ఒకమేఁకపోతు ఎఱుపు తెలుపునలుపు రంగులుగల తనతో సమానాకారముగల చాలపిల్లలను గనుచున్న యాడు

10 సూ. కల్పనోపదేశాచ్చ మధ్వాదివ దవిరోధః

మధ్వాదివత్=సూర్యాదులను మధువు మొదలగువానివలెను, కల్పనోపదేశాచ్చ=కల్పించి యుపదేశించుటవలనను, అవిరోధః=విరోధము లేదు

సూ. సూర్యుని మధువుగను, వాక్కును గోవుగను, ద్యులోకాదులను అగ్న్యాదులుగను గల్పన జేసి చెప్పినట్లు అవ్యక్తమును మేకఁగా గల్పన చేసియుపదేశించుటవల్ల "అజాపదమునకుఁ బ్రకృతియను నర్థముచెప్పుట" విరోధించుననరాదు.

వివ:- "అసౌవా ఆదిత్యో దేవమధు" ఇత్యాదులందు సూర్యాదులను మధ్వాదులుగఁ గల్పన చేయఁబడినదని భావము.

3. సంఖ్యోప సంగ్రహాధికరణము

11. సూ. నసంఖ్యోప సంగ్రహాదపి నానాభావా దతిరేకాచ్చ.

సంఖ్యోపసంగ్రహాదపి=ఇయిదయిదు సంఖ్యలచే సంగ్రహింపఁబడుచున్నప్పటికిని, నానాభావాత్=వేఱుగా నుండుటవల్లను, అతిరేకాచ్చ=ఆత్మాకాశములు ఎక్కువగా నుండుటవల్లను, న=ప్రధానమనరాదు.

సూ. శ్రుతియందు చెప్పఁబడిన అయిదు సంఖ్యలచే నిరువదియైదు తత్త్వములు సంగ్రహింపఁబడుచున్నవి గాన అవి సాంఖ్యులచే లెక్కింపఁబడుటచే శ్రుతిలోని అజాపదముచేఁ బ్రధానమే గ్రహింపఁబడుననిన్నను, ఆ యిరువదియైదు తత్త్వములు అయిదేసి చొప్పున సజాతీయములుగా నుండక వేఱువేఱు భావములుగ నుండుటవల్లను, ఇరువదియైదుకంటె నెక్కువగా ఆత్మాకాశములు ఉండుటవల్లను, ప్రధానమని చెప్పరాదు.

వివ:- "యస్మిన్ పంచ పంచ జనా ఆకాశశ్చ ప్రతిష్ఠితః తమేవ మన్య ఆత్మానం, విద్వాన్ బ్రహ్మఽమృతోఽమృతం" (బృ. 4-4-1) (పంచజన సంజ్ఞగల యైదు (ప్రాణ చక్షుశ్శ్రోత్రాన్న మనంబులు) ఆకాశమును ఏ బ్రహ్మమునందుఁ గల్పింపఁబడినవో ఆ బ్రహ్మముసే నేను అని తలఁచుచున్నాను. అమృతస్వరూపమగు బ్రహ్మమును దెలిసినవాఁడనై నేను అమృతస్వరూపమగుచున్నాను. మఱియు 5 జ్ఞానేంద్రియములు 5 కర్మేంద్రియములు 5 పంచభూతములు 5 శబ్దస్పర్శరూప రసగంధములు. ఈ నాలుగు గణములు సజాతీయములైనను ప్రధానము మహత్తత్త్వము

వివ:- 'తద్దేవా జ్యోతిషాం జ్యోతిరాయుర్హోపాసతేఽమృతం' ఆదేవతలు సూర్యాది జ్యోతిస్సులకు జ్యోతియయిన బ్రహ్మమును ఆయువుగ నుపాసించుచున్నారు అను శ్రుతిలోని జ్యోతిస్సును అయిదవదానిని గ్రహింతురని భావము. కాణ్వశాఖీయుల పాఠములో 'అన్నస్యాన్నం' అనునది లేనందువల్ల జ్యోతిస్సు గ్రహింపవలెను అని భావము.

4. కారణత్వాధికరణము

14. మూ. కారణత్వేన చాకాశాదిషుయథావ్యపదిష్టోక్తేః

ఆకాశాదిషు = ఆకాశాదులందు, కారణత్వేనచ = కారణముగాఁగూడ, యథావ్యపదిష్టోక్తే =వ్యపదేశించి చెప్పబడుటవలన.

సూ. ఆపరమేశ్వరుని నుండి మొదట ఆకాశము పుట్టినట్లు ఒకచోటను ప్రాణము పుట్టినట్లు ఒకచోటను, సత్తుపుట్టినట్లు ఒకచోటను లోకములు పుట్టినట్లు ఒకచోటను, ఇట్లు విభిన్నముగా సృష్టికార్యములు చెప్పఁబడినను ఒకానొకఁ పరమేశ్వరుఁడొకడే కారణముగా శ్రుతులన్నింటియందు వ్యపదేశింపఁబడుటవలన విరోధములేదు.

వివ:- "ఆత్మన ఆకాశః సంభూతః (తై. 2-1) ఆత్మనుండి యాకాశము పుట్టినది. "తత్తేజోఽసృజత్" (ఛా. 6 2-3) ఆ బ్రహ్మము తేజస్సును సృజించెను. 'స ప్రాణమసృజత' (ప్ర. 6-4) అతఁడు ప్రాణమును సృజించెను. 'స ఇమాన్ లోకానసృజత్' అతడు లోకములను సృజించెను. (ఐ.ఉ. 4-1-2) ఇత్యాదులందు ఆకాశాది సృష్టికి ఆ పరమేశ్వరుఁడే కారణముగా అన్నియెడల చెప్పఁబడెను. ఒకచోట ఆకాశము ఒక చోట ప్రాణము ఇట్లే వేఱువేఱుగా సృష్టికార్యములు చెప్పఁబడుటచే సృష్టికారణము గూడ వేఱు వేఱని తలఁపరాదని భావము

15. మూ. సమాకర్షాత్.

సమాకర్షాత్=సమాకర్ష చేయుటవలన.

సూ. "ఆ బ్రహ్మమునే సత్యముగ బ్రహ్మవిదులు చెప్పుచున్నారు" అను పూర్వశ్రుతి వాక్యమును 'అసత్తుగనే యిది మొదట నుండెను" అను శ్రుతివాక్యమును సమాకర్షచేయుటవలన అసత్తనఁగా నామరూపాది రహితమగు బ్రహ్మమే యర్థముగాని శూన్యరూపమగు ప్రధానము అర్థముగాదు.

సూ, శ్రుతియందలి ప్రశ్నోత్తరములనుబట్టి యందు జీవప్రాణముల నుదాహరించుట బ్రహ్మను దెలుపుటకె యని జైమిని తలంచుచున్నాఁడు వాజసనేయులు నిట్లె తలఁచున్నారు

వివ:- "క్వైష ఏతద్బాలాకే పురుషోఽశయిష్టక్వ వా ఏత దభూత్కుత ఏత దాగాత్" (కౌ. బ్రా. 4-19) (ఓ బాలాకి ఈజీవుఁడు భేదజ్ఞాము లేకుండు నట్లు ఎందునిద్రించెను. ఇదియెటనుండెను, ఇది యెటనుండి వచ్చెను అని ప్రశ్నము. "యదాస్వప్త స్స్వప్నం నకంచన పశ్యత్య థాస్మిన్ ప్రాణ ఏకైకథా భవతి" నిద్రించువాఁడు ఎప్పుడు ఎట్టి స్వప్నమును జూడఁడో అప్పుడు ఈ ప్రాణమునందె ఏకీభవించుచున్నాఁడు అనియు "ఏతస్మా దాత్మన స్సర్వే ప్రాణా యథాయతనం విప్రతిష్ఠంతే, ప్రాణేభ్యో దేవా దేవేభ్యో లోకాః" (కౌ బ్రా 4-20) ఎల్లప్రాణములు ఈ యాత్మనుండియె వాని స్థానముల ననుసరించి వివిధముఁగ ప్రవేశించుచున్నవి, ప్రాణము లకంటె దేవతలు దేవతల కంటె లోకములు వానివాని స్థానముల ననుస రించి ప్రవేశించుచున్నవి- అనియు నుత్తరము గానిపించుచున్నది, సుషుప్తి కాలమందు జీవుఁడు పరబ్రహ్మములో నైక్యమగుటయు, ప్రాణా దులగ సర్వజగము బ్రహ్మము నుండియె పుట్టుటయు వేదాంత మర్యాద ఇట్లే వాజసనేయులు యఏష విజ్ఞానమయః పురుషక్వైష తదాభూత్కుత ఏతదగాత్, (బృహ 2-1-16) విజ్ఞానమయుఁడగు పురుషుడు సుషుప్తిలో నెందుండెను ఈ స్థితిలో ఎటనుండి వచ్చెను అని ప్రశ్న "యఏషోంత ర్హృదయ ఆకాశస్తస్మింఛ్ఛేతే' పురుషుఁడు హృదయమధ్యమందున్న ఆకాశము నందు శయనించుచున్నాఁడు అనియు, సర్వఏత ఆత్మనోవ్యు చ్చరంతి' (ఈ జీవులెల్ల ఆత్మనుండియె బయలు దేఱుచున్నవి అనియు నుత్తరము వాజసనేయులు చెప్పుచున్నారని భావము.

6. వాక్యాన్వయాధికరణము

19 సూ- వాక్యాన్వయాత్

వాక్యాన్వయాత్=పూర్వాపర శ్రుతివాక్యాన్వయమునుబట్టి

సూ, "ఓ మైత్రేయి! ఆ యాత్మయె చూడఁదగినది వినఁదగినది మననము చేయఁదగినది ధ్యానింపఁదగినది" అను శ్రుతిలోని ఆత్మపదము పూర్వాపరశ్రుతి వాక్యపర్యాలోచనమును బట్టి పరమాత్మమునె దెలుపును.

దగినది. అన్నపుడు ఆత్మయనఁగా పరమాత్మ గాన నభేదము జీవాత్ముఁడు పరమాత్మకంటె భిన్నుఁడన్నచో పరమాత్మ తెలియఁబడఁగా నిదియంతయు దెలియునన్న ప్రతిజ్ఞకు భంగము కలుగును గాన నిట ఇద్దరకు అభేదము కమక భేదాభేదము గలదని ఆశ్మరథ్యుఁడనెనని భావము

21 మూ- ఉత్క్రమిష్యత ఏవంభావాదిత్యౌడులోమిః

ఉత్క్రమిష్యతః=దేహమునుండి వెడలువానికి, ఏవంభావాత్=ఐక్యముగలుగుటవల్ల, ఇతి=అని, ఔడులోమిః=ఔడులోమి

సూ- ఇంద్రియ మనోబుద్ధిసంఘాత రూపమగు దేహసంబంధముచేఁ గలుషితుఁడై జ్ఞానధ్యానాదులచే నిర్మలుడైన జీవుఁడు దేహము నుండి వెడలి పరమాత్మతో నైక్యముపొందుట యుపన్నమగుటవల్ల శ్రుతియందు జీవాత్మపరమాత్మలకు అభేదముగ ప్రారంభమునఁ జెప్పఁబడెనని యౌడులోమి యనియె.

వివ:- "ఏష సంప్రసాదోఽస్మాచ్ఛరీరాత్సముత్థాయ పరంజ్యోతి రుపసంపద్య స్వేన రూపే ణాభిసంపద్యతే" (ఛా. 8-12-3) ఈ జీవుఁడు ఈ శరీరము నుండి బయలు వెడలి పరజ్యోతిని పొంది తన రూపమును పొందును. అను శ్రుతియు, "యథానద్యః స్యందమానాః సముద్రేఽస్తం గచ్ఛంతి నామరూపే విహాయ, తథా విద్వాన్నామ రూపాద్విముక్తః పరాత్పరం పురుష ముపైతి" (ముం. 3-2-8) నదులు ప్రవహించుచు తమతమ వేఱువేఱైన నామరూపములను విడిచి సముద్రముననైక్యము పొందినట్లే విద్వాంసుఁడు నామరూపముల వీడి పరాత్పరుఁడైన పురుషునిఁ బొందుచున్నాఁడు అను స్మృతియు నా యర్థమునే తెలుపుచున్నవి

22. మూ. అనవస్థితేరితి కాశకృత్స్నః

అనవస్థితేః = భిన్నముగా ఉండకపోవుటవల్ల, ఇతి = అని, కాశకృత్స్నః=కాశకృత్స్నుఁడు

సూ. ఈపరమాత్మయె ఆజీవాత్మ రూపముగా నుండుటవల్ల జీవాత్మ పరమాత్మలకు అభేదముగా నుపక్రమించి చెప్పట యుపన్నమగునని కాశకృత్స్నుఁడనియె.

మూ. అభిధ్యోపదేశాచ్చ

అభిధ్యోపదేశాత్‌చ=సృష్టివిషయకధ్యానమున్నట్లు ఉపదేశించుటవలన

సూ. పరమేశ్వరునికి సృష్టిసంకల్ప విషయకధ్యాన మున్నట్లు శ్రుతులందు ఉపదేశించుటవల్లను సర్వమునకు పరమాత్మ యుపాదాన కారణము నిమిత్త కారణమనగును.

వివ:- 'సో౽కామయత బహుస్యాంప్రజాయేయ' ఎక్కువమంది సంతానమును గనుదును అనియతఁడు తలఁచెను. 'తదైక్షత బహుస్యాం ప్రజాయేయ' అనేకసంతానము గనుదునని యతఁడు చూచెను.

25. మూ. సాక్షాచ్చోభయామ్నాత్.

సాక్షాత్‌చ = సాక్షాత్తుగాఁగూడ, ఉభయామ్నానాత్ = సృష్టిప్రళయములు రెండు చెప్పుటవలన.

సూ. సృష్టిప్రళయములు రెండును పరమాత్మ నుండియె యగునని శ్రుతియందు సాక్షాత్తుఁగ జెప్పఁబడుటవలనను సర్వమునకు పరమాత్మయె ఉపాదాన కారణము నిమిత్తకారణము నగును.

వివ:- "సర్వాణిహవాఇమాని భూతాన్యాకాశాదేవసముత్పద్యంతే ఆకాశం ప్రత్యస్తంయంతి" (ఛాం. 1-9-1) ఈ సర్వప్రాణులును ఆకాశరూపమయిన బ్రహ్మ నుండియె పుట్టుచున్నవి అందె లయించుచున్నవి. పరమాత్మయుపాదానకారణము గానిచో పరమాత్మ నుండి పుట్టుటయు అందె లయించుటయుఁ గుదురదని భావము.

26. మూ. ఆత్మకృతేః పరిణామాత్.

ఆత్మకృతేః=తన్నుఁదానే చేసికొనుటవల్ల, పరిణామాత్ = ప్రపంచముగా మాఱుటవల్ల.

సూ. పరమాత్మ తన్నుఁదానే చేసికొనుటవల్లను, దానే ప్రపంచ రూపముగా మారుటవల్లను పరమాత్మ యుపాదాన కారణమునిమిత్తకారణమునగు.

వివ :- "తదాత్మానం స్వయ మకురుత" తై. 2-7) ఆ పరమాత్మ తన్నుఁదానే చేసికొనెను" అని శ్రుతి, "సచ్చత్యచ్చా౽భవత్ నిరుక్తంచ"

బ్రహ్మ మీమాంసా దర్శనము

రెండవ యధ్యాయమున మొదటి పాదము.
బ్రహ్మబోధకాఽస్పష్టశ్రుతి వాక్యసమన్వయము.

1. స్మృత్యధికరణము

మూ. స్మృత్యనవకాశప్రసంగ ఇతిచేన్నాన్యస్మృత్యనవకాశ దోష ప్రసంగాత్.

స్మృత్యనకాశ ప్రసంగః = సాంఖ్యస్మృతులకవకాశము లేకపోవలసి వచ్చును, ఇతి చేత్=అన్నచో, న=అట్లనరాదు, అన్యస్మృత్యనవకావదోష ప్రసంగాత్=అపుడు వైదికస్మృతులు వ్యర్థములగునను దోషము ప్రసక్త మగుట వలన.

సూ. చైతన్యమగుబ్రహ్మమే జగత్తులకుఁ గారణమని యంగీకరించి జడమగు ప్రధానము కారణముఁగాదనినపుడు ప్రధానమె కారణమనితెలుపు సాంఖ్యస్మృతులు వ్యర్థమగునని ప్రధానమును గారణముగ నంగీకరించి నచోఁ జైతన్యమె కారణమని చెప్పు స్మృతులన్నియు వ్యర్థము గావలసి వచ్చును గాన సాంఖ్యస్మృతి వ్యర్థమగునను కారణముచేత మాత్రము ప్రధానమును గారణముగ నంగీకరింపవలెననరాదు.

వివ : వేదమునందు సర్వజ్ఞుఁడుగఁ జెప్పఁబడిన కపిలుఁడు భగవద వతారము. సాంఖ్యస్మృతిని వ్రాసిన కపిలుఁడు మఱియొకఁడు. వేదము లందుదాహరింపనివాఁడు గాన వేదవిరోధము లేదని తెలియునది.

2. మూ. ఇతరేషాంచానుపలబ్ధేః

ఇతరములగు మహదాదితత్త్వములు, అనుపలబ్ధేః = వేదలోకముల నుపలబ్ధముగాకపోవుటవలన.

సూ. ప్రధానముతోపాటు సాంఖ్యస్మృతియందుఁ జెప్పఁబడిన మహదాదితత్త్వములు వేదమునఁగాని లోకమునఁగాని యుపలబ్ధముగాకపోవుట వలనను సాంఖ్యస్మృతి వ్యర్థమగునను కారణముచేమాత్రము ప్రధానమును గారణముగ నంగీకరింపవలెననరాదు.

5. మూ. అభిమాని వ్యపదేశస్తు విశేషగతిభ్యాం.
విశేషగతిభ్యాం= విశేషములనుబట్టి అనుగ మనమునుబట్టి. అభిమానివ్యప దేశఃతు=అభిమానిదేవతా వ్యపదేశమైతే చేయఁ బడినది.

సూ. (1) "భూమి పలికెను" (2) "నీళ్లు పలికెను" (3) "ఆ తేజస్సు సంకల్పించెను" ఇత్యాది శ్రుతులలో చేతనగుణ క్రియాదిరూపమైన పలుకుట మొదలగు విశేషగుణము లుండుటవల్లను, (4) "అగ్నివాక్కు రూపుపొంది ముఖము చొచ్చెను" (5) "ఆ ప్రాణములు తండ్రియైనప్రజాపతిని సమీపించి పలికెను" ఇత్యాదులలో "చొచ్చుట సమీపించుట" అని ముఖమునుగూర్చి ప్రజాపతినిగూర్చి యను గమనము చెప్పుటవలనను, అందున్న భూమి, నీళ్లు. తేజస్సు, అగ్ని, ప్రాణములను భూమాద్యభిమానినులగు దేవతలుగా వ్యవహారమైతే చేయఁబడినదిగాన మిగిలిన సమస్త జడప్రపంచమందు చేతన వ్యవహారము సంభవింపకపోవుటచే చేతనమగు బ్రహ్మము విజాతీయమగు జడ ప్రపంచమునకు ఉపాదాన కారణమనరాదు.

వివ:- (1) "మృదబ్రవీత్" (2) "అపోఽబ్రువన్" (3) "తత్తేజ ఐక్షత్" (ఛా, 6. 2. 3) (4) "అగ్నిర్వాగ్భూత్వా ముఖం ప్రావిశత్" (ఐ. ఆ. 2. 4. 2. 4.) (5) "తేహప్రాణాః ప్రజాపతిం పితరమేత్యోచుః" (ఛా. 5. 1. 7.) అని శ్రుతులు. ఇదియుఁ దార్కికుల పూర్వపక్ష సూత్రము.

6. మూ. దృశ్యతేతు.

దృశ్యతేతు=కనిపించుచున్నదిగదా.

సూ. చేతనములుగఁ బ్రసిద్ధములైన పురుషులనుండి యచేతనములగు కేశ నఖాదులు సాలెపురుగునుండి దారములును పుట్టుటయు, అచేతనములుగాఁ బ్రసిద్ధములైన పేడ, చెమట మొదలగు వానినుండి త్రేళ్లు, పేలు మొదలగునవి చేతనములు పుట్టుటయు లోకమునఁ గన్పించుచున్నదేగాన చేతనమగు బ్రహ్మము నుండి యచేతనమగు ప్రపంచము పుట్టుట విరుద్ధముగాదు.

వివ:- ఇది సిద్ధాంతసూత్రము.

7. మూ. అసదితిచేన్న ప్రతిషేధ మాత్రత్వాత్.

ములనగు ప్రపంచము బ్రహ్మములో లీనమైనపుడు భేదములేకయుండు టచే జన్మమోక్షాదులు సంకరమై నియమములేక యొకరి ఫలము లొకరికి సంభవించుటయు ఒకటే రకముగఁ బుట్టుటయు బ్రహ్మములో వేటికవి విభిన్నములై యున్నవన్నచోఁ బ్రళయమే లేదని చెప్పవలసి వచ్చు టయు గలుగును గాన బ్రహ్మము జగమునకుఁ గారణమని చెప్పుట సమంజసముగాదు.

వివ :- ఇది పూర్వపక్షము.

9. మూ. నతు దృష్టాంతభావాత్=దృష్టాంతములుండుటవల్ల,నతు = అట్లు కారణముగాదనరాదు.

సూ. భూమి మొదలగు భూతములవల్లఁ గలిగిన పాత్రలందును ప్రాణులందును గల దోషములు తమకు కారణములైన భూమి మొదలగు వానికి నంటునట్లును స్వప్నము చూచినవానికి స్వప్నగతదోషములంటు నట్లును, ప్రాణులందలి యజ్ఞానము జ్ఞానము మొదలగునవి నిద్రాసమాధాలి దిదశలందు వానిలో లీనమై మరలఁ బ్రబోధకసమయమందు అజ్ఞానము జ్ఞానము స్ఫురించినట్లును, లోకమున దృష్టాంతములు కనిపించుటవల్లను వేదాంతమున బ్రహ్మముకంటె వేఱుగా జగము ఉండదు గాన పై దోష ములు ప్రవర్తింపవు అందుచే బ్రహ్మము జగమునకుఁ గారణమనుట సమంజసమే.

వివ :- “సర్వంఖల్విదంబ్రహ్మ” ఇది యంతయు బ్రహ్మమే ఇత్యాది శ్రుతులందు కార్యజగత్తు కారణమగు బ్రహ్మమే అని చెప్పఁబడెను

10. మూ. స్వపక్షదోషాచ్చ

స్వపక్షదోషాచ్చ=ప్రధానము జగత్తునకుఁ గారణమను స్వపక్ష మందు దోషము ఉండుటవలనను.

సూ. బ్రహ్మము జగమునకుఁ గారణమని చెప్పినపుడే యే దోష ములు చెప్పఁబడెనో యవి యన్నియును శబ్దాదులుగల జగత్తునకు శబ్దాది హీనమగు విజాతీయమగు ప్రధానము కారణమని చెప్పినప్పుడును సంభ వించుచున్నవి. పైనిచెప్పినరీతిని వేదాంతమతమున దోషము లేకపోఁగా

మునకుఁ గారణము'' మొదలైనవాదములుగూడ నిరాకరింపఁబడినవని తెలియఁదగు

5. భోక్త్రాపత్త్యధికరణము

13 సూ_ భోక్త్రాపత్తేరవిభాగశ్చేత్స్యాల్లోకవత్

భోక్త్రాపత్తేః=అంతయు భోక్తయైన బ్రహ్మమే యగుటవలన, అవిభాగఃచేత్స్యాత్=భోజ్యభోక్తలవిభాగము లేకపోవలసివచ్చునన్నచో, లోకవత్=సముద్రము నురుగువలె లోకవ్యవహారము గ్రహింపవలయును

సూ_ బ్రహ్మము ప్రపంచమునకు ఉపాదానకారణమని చెప్పఁగా అంతయు భోక్తయైన బ్రహ్మమే కావలసివచ్చుటవలన జీవుఁడు భుజించువాఁడును విషయాదులు భుజింపఁదగినవియును విభాగము లేకపోవలసివచ్చునన్నచో లోకమందునురుగు, కెరటములు బుడగలు సముద్రరూపముకంటె నితరము గాకపోయినను సముద్రమనియు నురుగు కెరటములు, బుడగలనియు వేఱువేఱుగ వ్యవహరింపఁబడునట్లు అంతయు బ్రహ్మమైనను జీవుని భోక్తగను విషయాదులను భోగ్యముగను వ్యవహరింపవచ్చును గాన దోషములేదు

వివ :_ మురికిగానున్న యద్దమందుఁ బ్రతిఫలించిన ముఖము మురికిదిగాను అట్లే దోషయుక్తమగు శరీరమందుఁ బ్రతిఫలించిన పరమేశ్వరుఁడు శరీరమునందున్న దోషములనుబట్టిదోషయుక్తుఁడుగఁ దోఁచుచున్నాఁడు అప్పుడే వానికి బద్ధుఁ డనువ్యవహారము గలిగినది కాని స్వతస్సిద్ధముగాఁ బరమేశ్వరుఁడు ముక్తుఁడేయని భావము

14 సూ_ తదనన్యత్వ మారంభణ శబ్దాదిభ్యః

ఆరంభణశబ్దాదిభ్యః=అధారము మొదలగు శబ్దాదులనుబట్టి, తదనన్యత్వం=బ్రహ్మభిన్నముగాదు

సూ_ "వాక్కుల కాధారమైనపేరులకు మాత్రమె బేధము గాని వస్తువులకు భేదములేదు అన్నిటిలోను మట్టి మాత్రమే సత్యముగా నున్నది" ఇత్యాది శ్రుతులలో ఆధారము మొదలగు శబ్దములఁబట్టి ప్రపంచము బ్రహ్మముకంటె భిన్నమైనదిగాదు.

వలన, నఇతిచేత్=కార్యములేదన్నచో, ధర్మాంతరేణ = ఇతరధర్మముతోను న్నట్టు వాక్య శేషమునుయిట్టి, న=అట్లనరాదు.

సూ. 'ఈ ప్రపంచము సృష్టికిఁ బూర్వము అసత్తుగనే యుండెను' ఇత్యాది శ్రుతులందు సృష్టికి ముందు ఈ ప్రపంచమును అసత్తుగానే వ్యపదేశింపఁబడుటవలన సృష్టికి ముందు కార్యమన్నది లేదుగదా యన్నచో 'ఆయసద్రూపముగా నున్న ప్రపంచము సద్రూపముగ నుండెను' అని తరువాతి వాక్యశేషమునుబట్టి సృష్టికిఁ బిదప వ్యాకృత నామరూపములు గల ప్రపంచము సృష్టికిఁ బిదపటిధర్మముకంటె నితరధర్మములతో సృష్టికి ముందున్నదని చెప్పుటకే యట్లు వ్యపదేశింపఁబడినది గాన దోషములేదు.

వివ :- "అసదే వేదమగ్రఆసీత్" (ఛాం. 3-16-1) అనిశ్రుతి. "తత్స దాసీత్" అని వాక్యశేషమందున్న శ్రుతి.

18. మూ. యుక్తేశ్శబ్దాంతరాచ్చ.

యుక్తేః=యుక్తినిబట్టి, శబ్దాంతరాత్‌చ=సత్తుగనేయుండెనని శబ్దాంతరమునుబట్టియు.

సూ. పెరుగునకుఁ బాలును, కంకణములకు బంగారము, కుండకు మట్టియు నియతకారణములై పాలనుండి కంకణములుగాని కుండగాని, బంగారమునుండి పాలుగాని కుండగాని, మట్టినుండి కంకణముగాని పాలు గానికాక పాలకంటె వేఱుగ పెఱుగును, బంగారముకంటె వేఱుగ కంకణములును మట్టికంటె వేఱుగ కుండయునుండక కారణములగు పాలు బంగారము మట్టి మొదలగువాని రూపముగా పెఱుగు మొదలగునవి యున్నట్లు బ్రహ్మము కార్యమగు ప్రపంచమునకు నియతకారణమై ప్రపంచముకంటె వేఱుగాక యొకటిగానున్న యుక్తినిబట్టియు, (1) 'అసత్తునుండి సత్తుఎట్లు పుట్టును" అని యాక్షేపించి "ఓసౌమ్యుఁడా! ఈప్రపంచమంతయు సృష్టికిఁ బూర్వము సద్రూపముగనేయుండెను" అనినిర్ధారణచేయు సద్రూపముగనే అను శబ్దాంతరమునుబట్టియుఁ గార్యమగుప్రపంచము కారణమగు బ్రహ్మముకంటె వేఱైనదిగాదు.

వివ :- "కథమసతః సజ్జాయేత్ అని యాక్షేపశ్రుతి సదేవసౌమ్యేద మగ్ర ఆసీత్ (ఛా. 6-2-1) అన్నది నిర్ధారణ చేయు శ్రుతి.

"తత్సృష్ట్వాతదేవానుప్రావిశత్" ఆ ప్రపంచము సృజించి బ్రహ్మము ఆ ప్రపంచమునే ప్రవేశించెను ఇత్యాదులలో జీవాత్మత్వబ్రహ్మత్వములు వ్యపదేశింపబడినవి.

22. మూ. అధికంతుభేదనిర్దేశాత్.

భేదనిర్దేశాత్=జీవాత్మకంటె పరమాత్మకుభేదము, అధికంతు=పరమాత్మకు అధికగుణములున్నవిగదా.

సూ."ఆ నిర్దోషమగు నాత్మయె యన్వేషింపఁదగినది యదియెతెలిసి కొనదగినది" ఇత్యాది శ్రుతులందు జీవాత్మకంటెఁ బరమాత్మను వేఱుగ నిర్దేశించుటవల్ల జీవాత్మకంటెఁబరమాత్మకు నిత్యశుద్ధత్వము, బద్ధత్వము ముక్తత్వము జగత్స్రష్టృత్వము మొదలగు గుణములు అధికములుగ నుండుట వలన హితము చేయకపోవుట మొదలగు దోషములు ప్రసక్తములుగావు.

వివ:- (1) సోఽన్వేష్టవ్యః సవిజిజ్ఞాసితవ్యః (ఛాం. 8. 7. 1.) ఇత్యాది శ్రుతులు జీవాత్మ పరమాత్మయి వాస్తవమునకు భిన్నులు గాక పోయినను ఘటాకాశ మహాకాశాది వ్యవహారమువలె భిన్నులు నభిన్నులు అని భావము.

23. అశ్మాదివచ్చ తదనుపపత్తిః.

అశ్మాదివత్చ= రాళ్లు మొదలైనవివలెను, తదనుపపత్తిః= ఆ దోషములు ఉపపన్నములుగావు.

సూ. మట్టి రాళ్లు, గాజుపెంకులు, సూర్యకాంతములు, వజ్రవైడూర్యములు మొదలగునవి యన్నియు భూమరూపములైనను విచిత్రముగ నున్నట్లే బ్రహ్మమునకు జీవాత్మ పరమాత్మ భేదమును వానికార్యములందు వైచిత్ర్యమును గనిపించుచున్నది గానఁ బైని జెప్పఁబడిన దోషములు ఉపపన్నములు గావు.

వివ:- ఒక మట్టిని ఆశ్రయించిన బీజములు అనేకములగు ఆకులు పువ్వులు పండ్లు కలిగినట్లును అన్నరసమొకటైనను ఆ యన్నరసమువలన రక్తము, మాంసము, ఎముకలు, గోళ్లు, వెండ్రుకలును విచిత్రముగఁ గలిగినట్లు బ్రహ్మము ఒకటైనను గార్యవైచిత్ర్యము గలుగునని భావము.

నట్లు సర్వశక్తులు గల బ్రహ్మము బాహ్యసాధనములు లేకయె జగత్తులను సృజింపగలదు గాన బ్రహ్మము జగత్తులకుఁ గారణమనుటలో అసమంజస మేమియు లేదు.

9. కృత్స్న ప్రసక్త్యధికరణము

26. కృత్స్నప్రసక్తిర్నిరవయవత్వశబ్దప్రకోపోవా.

సూ. కృత్స్నప్రసక్తిః=బ్రహ్మమంతయు ప్రపంచము గావలసి వచ్చును నిరవయవత్వశబ్దప్రకోపఃవా=అవయవము లుకానిదని చెప్పు శ్రుతు లుప్రకోపించుట గూడనగును.

సూ. బ్రహ్మము అవయవములులేనిదని చెప్పినచో సర్వబ్రహ్మము ప్రపంచరూపముగఁ బరిణమించునుగాన నింకఁ బ్రపంచముకంటె వేఱుగ బ్రహ్మ లేకపోవలసివచ్చును. మఱి యింక అవయవములు లేనిదనితెలుపు "బ్రహ్మము కళలు లేనిది క్రియలు లేనిది శాంతమైనది నిరవ్యమైనది నిరంజనమైనది" ఇత్యాది శ్రుతులన్నియు విరోధించును.

వివ :- 'ఇది పూర్వపక్ష సూత్రము, నిష్క్రియం శాంతం నిరవద్యం నిరంజనం" (శ్వే. 6-10) ఇత్యాది శ్రుతులు విరోధించునని భావము.

28. మూ. శ్రుతేస్తు శబ్దమూలత్వాత్.

శ్రుతేఃతు=శ్రుతి అయితే శబ్దమూలత్వాత్ = వేదమె ప్రమాణమగుట వలన.

సూ. ఇంద్రియములకు గోచరము కాని విషయముల యాథార్థ్య మును దెలుపు శ్రుతికి నిలుకడలేని తర్కము ప్రమాణము గాక వేదమె ప్రమాణముగా నుండుటవల్ల ఆ శబ్దప్రమాణమగు (1) "ఈ జీవాత్మతోఁ గూడఁ బ్రవేశించి నామరూపములను వివరింతును" (2) "ఇతని ప్రపంచ మహిమ యంతటిది ఈ ప్రపంచముకంటెఁ బురుషుఁడు గొప్పవాఁడు సర్వ భూతము లితని నాల్గవ పాదము, ఇతని మూడు పాదములు గల యమృ తము సూర్యమండలమందున్నది" (3) "ఇతఁడు కంటిచేఁగాని వాక్కు లచేఁ గాని గ్రహింపఁబడఁడు" ఇత్యాది శ్రుతులను బట్టి పరమాత్మ ప్రపంచరూపము గానే గాక వేఱుగాఁ గూడ నుండినట్లు దెలియుచున్నది

సూ- పరమాత్మ సర్వశక్తులు గలవాఁడని శ్రుతులందుఁ గన్పించుట వలనను బ్రహ్మము అట్టిదే.

వివ :- "సర్వకర్మా సర్వకామః" (ఛాం. 3. 14. 4) సర్వమును రచించినవాఁడు ఆప్తకాముఁడు "యస్సర్వజ్ఞః సర్వవిత్" (ముం. 1. 1. 9) అన్ని విధముల అన్నీ తెలిసినవాఁడు "ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి సూర్యాచంద్రమసౌ విధృతౌ తిష్ఠతః" (బృ. 3. 8. 9) ఓ గార్గీ యితని శాసనమందే సూర్యచంద్రులు ధరింపఁబడియున్నారు. ఇత్యాది శ్రుతులు పరమేశ్వరునికి సర్వశక్తులు బోధించుచున్నవని భావము.

31. మూ. వికరణత్వాన్నేతి చేత్తదుక్తం.

వికరణత్వాత్=ఇంద్రియములు లేకపోవుటవలన, న ఇతి చేత్=అట్లు కాదన్నచో తత్=అది, ఉక్తం=వెనుక చెప్పఁబడినది.

సూ. బ్రహ్మము దేహేంద్రియాదులు లేనిదిగదా యెట్లు జగత్తును సృజింపఁగలదన్నచో నీ సంగతి యిదివరకె చెప్పఁబడినది.

వివ :- (చూ. సవిలక్షణత్వాధికరణము)

11. న ప్రయోజనవత్త్వాధికరణము

32. మూ. న ప్రయోజనవత్త్వాత్.

న ప్రయోజనవత్త్వాత్=ఇతనికెట్టి ప్రయోజనములు లేకపోవుటవలన.

సూ. సర్వ ప్రవృత్తులను ప్రయోజనాపేక్ష గలిగి యుండుట వలన నితనికెట్టి ప్రయోజనములేదు గానఁ పరమాత్మ ప్రపంచమునకుఁ గారణముగాదు.

వివ :- ఇది పూర్వపక్షసూత్రము

33. మూ- లోకవత్తు లీలాకైవల్యం

లోకవత్=లోకమందువలె, లీలాకైవల్యం=కేవలము బ్రహ్మకు లీలయె

సూ, లోకమున సర్వకామములు దీరిన రాజు అమాత్యులును కేవలము లీలకొఱకు విహరించుచున్నట్లే పరమాత్మయుఁ గేవలము లీలకొఱకె

మూ, సృష్టికిఁ బూర్వము కర్మవిభాగము లేకపోవుటవలన సృష్టి యంతయు నొకటేవిధముగా నున్నదిగాన బ్రహ్మము ప్రాణుల ధర్మాధర్మ ముల నపేక్షించి సృజించుట వీలుపడదన్నచోఁ బ్రాణి సంసారమంతయు అనాది యగుటవలన అనాదిగా నుండు ప్రాణుల ధర్మాధర్మముల నపే క్షించి సృజించుచుండుటవలన దోషములేదు.

వివ :- గింజ ముందా మొక్క ముందా అనుదానివలె సంసారము అనాది గింజ లేనిచో మొక్కలేదు ఇట్లే ప్రపంచము అనాదియని తెలియు నది.

36- మూ॰ ఉపపద్యతేచాప్యుపలభ్యతేచ

ఉపపద్యతేచ=ఉపపన్నమగుచున్నది, అపి=మఱియు, ఉపలభ్య తేచ=శ్రుతిలోనుపలబ్ధమగుచున్నదిగూడ.

సూ. ప్రపంచము అనాదియనుట యుక్తియుక్తమును శ్రుతిప్రమా ణము సిద్ధమునగుచున్నది.

వివ:- ప్రపంచమునకు ఆదిగలదన్నచో ముక్తులకు పునర్జన్మమును సృష్టివైషమ్యమము నిర్హేతుకమగుటయు సంభవించును మఱియుఁ జేయ నికర్మలకు ఫలము, చేసిన కర్మలకు ఫలము లేకపోవుటయుఁ గలుగును. అవిద్యయు నొక్కవిధమైనదే గాన నందఱకు ఒక విధమైన ఫలమునే కల్పించును. అవిద్యయు ప్రాణుల రాగద్వేషావాసనలఁబట్టి విషమఫలము లను గల్పించుగాని స్వయముగఁ గల్పింపదు. పుణ్యపాపకర్మ లేనిచో శరీరమును శరీరములేనిచో పుణ్యపాప కర్మలును సంభవింపవు. ఇట్లు అన్యోన్యాశ్రయదోషము కలుగును. కాన ప్రపంచము అనాదియని చెప్ప వలయును 'అనేన జీవేనాత్మ నానుప్రవిశ్య నామరూపేవ్యాకరవాణి' ఈ జీవాత్మరూపముగాఁ బ్రవేశించి నామరూపములను వివరింతును. 'సూర్యా చంద్రమసౌధాతా యథాపూర్వమకల్పయత్' బ్రహ్మ సూర్యచంద్రుల ఇదివఱకువలెఁ గల్పించెను. ఇత్యాది శ్రుతులను బట్టియు 'నరూపమస్యేహ తథోపలభ్యతే నాంతో నచాదిర్నచ సంప్రతిష్ఠా' ఈ ప్రపంచము యొక్క రూపమెవ్వనిచేతను ఇందు తెలిసికొనఁబడదు దీనికి అంతుగాని మధ్యము

బ్రహ్మ మీమాంసా దర్శనము

ద్వితీయాధ్యాయమున రెండవ పాదము.
సాంఖ్యాది మతఖండనము

7. రచనాఽనుపపత్త్యధికరణము

1 సూ, రచనానుపపత్తేశ్చ నానుమానం.

రచనానుపపత్తేః చ=విచిత్రరచనగుదురకపోవుటవలనను, అనుమానం =ప్రధానానుమానము, న=తగదు.

సూ. అచేతనమగు ప్రధానము తనంతఁదానుగ వివిధ విచిత్రవస్తువులను రచించుట యుపపన్నముగాదు గావునఁ బ్రధానము జగత్తులకుఁ గారణమని యనుమానింపఁదగదు.

2- సూ, ప్రవృత్తేశ్చ

ప్రవృత్తేః చ=ప్రవర్తించుటవలనను

సూ- చేతనములగు కుమ్మరి మొదలగువారికేగాని యచేతనములగు మట్టి మొదలగువానికిఁ జేతనసంబంధము లేకుండఁ గార్యరచనయందుఁ బ్రవర్తించుట లేనట్లు జడమగు ప్రధానము జగద్రచన చేయుటకుఁ బ్రవర్తించుట యనుపపన్నమగుటవలనను ప్రధానము జగములకుఁ గారణమని యనుమానింపరాదు

3 సూ- పయోంబువచ్చేత్తత్రాపి

పయోంబువత్ చేత్=పాలు నీళ్లువలె అన్నచో, తత్రఅపి=వాటిలోఁగూడ

సూ, అచేతనములగు పాలు వత్సపోషణకు నీళ్ళు లోకోపకారమునకును స్వభావసిద్ధముగఁ బ్రవర్తించునట్లు జడమగు ప్రధానము జగత్తుల రచనకు బ్రవర్తించుట యనుపపన్నముగాదన్నచో ఆపాలను నీళ్ళనుగూడ బరమేశ్వరుఁడే ప్రవర్తింపఁజేయుచున్నాఁడుగాని యవి స్వతంత్రముగాఁ బ్రవర్తించుటలేదు

వివ:- "యోఽప్సు తిష్ఠన్ యోఽపోఽంతరోయమయతి" (బృ_3_2-4) ఎవడు నీళ్ళలో నుండెనో యెఁడు నీళ్ళలోనే యుండి వానిని బ్రవర్తింప

బెట్టినపుడును అ వచ్చుగడ్డినే ఒక గంపలో వేసినపుడును పాలుగా మాఱుట లేదు ఆ వచ్చుగడ్డి పాలుగా మాఱుటకు ఆవును దైవమును గారణమగు చున్నవి గాన అట్టి గారణము ప్రధానమునకు లేకపోవుటచేఁ బ్రధానము జగమునకుఁ గారణమనరాదు.

6. మూ. అభ్యుపగమేఽప్యర్థాభావాత్.

అభ్యుపగమేఽపి = ఏదోరీతిగ అంగీకరించినను, అర్థాభావాత్=పురుషార్థము లేకపోవుటవలన.

సూ. ఏదోయొకరీతిగ జడమైన ప్రధానమునకు జగద్రచనలోఁ బ్రవృత్తి యున్నదని యంగీకరింతమన్నను జడమైన ప్రధానమున భోగ మోక్షాది పురుషార్థప్రయోజనము సంభవింపదు గానఁ బ్రధానము జకమునకుఁ గారణమనుటలో దోషము తప్పదు.

వివ :- తరమేశ్వరునికిఁ గూడఁ బ్రయోజనము లేకపోయినను గేవలము లీలయుండుటవలనఁ బరమేశ్వరుఁడు జగమునకుఁ గారణమనుటలో దోషములేదని భావము.

7. మూ. పురుషాశ్మవదితిచేత్తథాపి.

పురుషాశ్మవత్=పురుషుఁడు, సూదంటురాయివలె, ఇతిచేత్=అన్నచో తథాపి=అట్లయినను దోషమే.

సూ. కుంటివాఁడు గ్రుడ్డివానిని నడపించునట్లును, సూదంటురాయి ఇనుమును కదుపునట్లును ప్రధానము జగములను బ్రవర్తింపఁజేయునన్నచో నట్లయినను ఈకుంటివాని సూదంటురాతి దృష్టాంతములు సరిపడక పోవుటచేత స్వమతసిద్ధాంతములకు విరుద్ధము కలుగు దోషముసంభవించును

వివ:- సాంఖ్యమందు అంగీకరింపబడిన పురుషుఁడు నిష్క్రియుఁడు నిర్గుణుఁడు ఉదాసీనుఁడును. అతఁడు జగములను బ్రవర్తింపఁజేయునని యందుఁ జెప్పఁబడలేదు. ప్రధానము స్వతంత్రముగనే ప్రవర్తించునని యంగీకరింపఁబడెను. దృష్టాంతములోఁ గుంటివాఁడుగ్రుడ్డివానిని సూదంటురాయి ఇనుమును బ్రవర్తింపఁజేయునట్లు ప్రధానము జగమును బ్రవర్తింపఁజేయునట్లు ప్రధానము జగమును బ్రవర్తింపచేయునని చెప్పఁబడు

అంతఃకరణము ఒకటని యిట్లు పరస్పరము విరుద్ధముగాఁ జెప్పఁబడుట వల్లను ఈశ్వర కారణవాదియగు శ్రుతికి విరుద్ధముగా నుండుటవల్లను సాంఖ్యుల దర్శనము అసంజసమైనది.

2. మహద్దీర్ఘాధికరణము

1. మూ. మహద్దీర్ఘవద్వా హ్రస్వ పరిమండలాభ్యామ్.

హ్రస్వపరిమండలాభ్యాం = హ్రస్వమునుండి పరమాణువునుండి, మహద్దీర్ఘవద్వా = మహత్తుదీర్ఘ వస్తువులు పుట్టినట్లుగాని.

సూ. మహత్త్వ గుణములేని ద్వ్యణుకమునుండిమహత్త్వ గుణముగల త్ర్యణుకాదిమహాప్రపంచమును, దైర్ఘ్యగుణములేని పరమాణువుల నుండి దైర్ఘ్యగుణములుగల ద్వ్యణుకాది ప్రపంచమును బుట్టినట్లు సచ్చిదానంద రూపమగు చేతన బ్రహ్మమునుండి సచ్చిదానందరూపములు లేని యచేతన ప్రపంచముపుట్టువచ్చునుగాన "సజాతీయకారణ గుణములు సజాతీయకార్య గుణములను బట్టించుచెగాని విజాతీయ గుణములనుబుట్టింపవు. చేతన బ్రహ్మమునుండి జడ ప్రపంచము పుట్టుట సంభవము" గాదను వైశేషిక మతము సమ్మతముగాదు.

వివ:- ఎండవేళ కిటికీలలోగాని ఇంటిచిల్లులలోఁగానిసూర్యకాంతిలోఁ గనిపించు నలుసులు త్ర్యణుకములు, దానిలో నాఱవ భాగము పరమాణువు, రెండు పరమాణువులు ద్వ్యణుకము, పరమాణువు అణువనియు నందురు. కార్యగుణములను బుట్టించునని వైశేషికన్యాయాదిమతము. తెల్లి నూలు తెల్లబట్టనే గాని నల్లబట్టను బుట్టింపదని వారి మతము. దానినిబట్టి పరమాణువు నుండి ద్వ్యణుకమును, ద్వ్యణువునుండి త్ర్యణువును బుట్టునని చెప్పుట స్వసిద్ధాంత విరుద్ధమని భావము. పరమాణువులనుండి విజాతీయ ద్వ్యణుకాదులు పుట్టినట్లు చేతన బ్రహ్మమునుండి విజాతీయజడప్రపంచము పుట్టుట విరుద్ధముగాదని భావము.

3. పరమాణుజగదకారణత్వాధికరణము

12. మూ. ఉభయథాపి న కర్మాతస్తదభావః

ఉభయథాఅపి = రెండు విధములనుగూడ, కర్మ న = కర్మలేదు, అతః = కనుక, తదభావః = అసృష్టి ప్రళయములు లేకపోవలసివచ్చును.

14. మూ. నిత్యమేవచ భావాత్.

నిత్యంఏవచ=ఎల్లపుడును, భావాత్ = సృష్టియొకటేగాని ప్రళయ మొక్కటే గాని యుండుటవలన.

సూ. పరమాణువులు ప్రవృత్తి స్వభావముగల వన్నచో నిత్యము సృష్టిమాత్రమొక్కటియు నివృత్తి స్వభావముగలవన్నచో నిత్యము ప్రళయముమాత్రమొక్కటియు నుండవలసివచ్చును నింక నుభయ స్వభావముగలవనుట విరుద్ధముగాన సమంజనముగాదు గాన, బరమాణు కారణ వాదము అయుక్తము.

15. మూ. రూపాదిమత్త్వాచ్చ విపర్యయోదర్శనాత్

రూపాదిమత్త్వాచ్చ=రూపాదిగలవగుటవలన, దర్శనాత్ = కానిపించుటవలన, విపర్యయము=విరుద్ధముగ జెప్పవలసివచ్చును.

సూ. నైయాయికమతమున, బరమాణువులకు రూపాదులంగీకరింప, బడుటవలనను ఆరూపాదులుగల ఘటాదులకు అనిత్యత్వము సావయత్వము గనిపించుటచేతను పరమాణువులు అనిత్యములని సావయవములని చెప్పవలసి వచ్చును గాన, బరమాణువులు జగత్కారణమనుట యుక్తముగాదు.

16. మూ ఉభయథా చ దోషాత్.

ఉభయథా చ=రెండు విధములను, దోషాత్=దోషముఉండుటవలన

సూ. పరమాణువులు అనేకగుణములు గలవా? లేక యొక్కొక్క గుణములు గలవా? అనేక గుణములు గల వందమన్న నట్టి పరమాణువుల కధిక స్వరూపము గలుగును గాన, బరమాణుత్వ హాని కలుగును. అందుచే పరమాణుత్వసిద్ధికై యొక్కొక్క గుణములు గలవన్నచో, దేజః పరమాణువులకు రూపమొకటెగాని స్పర్శలేదనియు, జలపరమాణువులకు రసమెగాని రూపస్పర్శములు లేవనియు, పృథివీపరమాణువులకు గంధమెగాని రూప రసస్పర్శములు లేవనియు, జెప్పవలసి వచ్చును. పోని అన్ని పరమాణువులు నాలుగేసి గుణములు గలవన్నచో నీటియందు గంధమును, తేజస్సున గంధరసములును వాయువున గంధరూపరసములును గనిపింపవలసివచ్చును. ఇది యనుభవ విరుద్ధముగాన, బరమాణు కారణవాదము ఉపపన్నముగాదు.

వారి మతమున సర్వమును క్షణికము. ఈ క్షణమందున్న రూపపరిమాణాదికము లుత్తరక్షణమున మార్పుచెందుచు నశించుచుఁ గ్రొత్త రూపాదులఁబొందును. గాన సర్వముగు ప్రతిక్షణమందుఁ బూర్ణముగా వినాశముఁ జెందును అని వారనుటచే వారిని బూర్ణవైనాశికులందురు.

వివ:- పూర్ణవైనాశికుల సిద్ధాంతము వారి జ్ఞానమునుబట్టి గాని, శిష్యుల భేదమునుబట్టిగాని యనేక విధములుగ నున్నది. అందు సర్వాస్తిత్వవాదులు కొందఱు, విజ్ఞానాస్తిత్వమాత్రవాదులు కొందఱు, సర్వశూన్యత్వవాదులు కొందఱు, అందు సర్వాస్తిత్వవాదులు బాహ్యాభ్యంతర వస్తువులను, భూతములను, భౌతికములను, చిత్తమును, చిత్తమునకు సంబంధించినవానినీ అంగీకరింతురు భూతములు పృధివిధాతువులు. మొ. భౌతికములు=రూపాదులు, నేత్రాదులు. ఖరస్వభావముగల భూమి, స్నేహస్వభావముగల నీరు ఉష్ణస్వభావముగల యగ్ని, ప్రేరణస్వభావముగల వాయువు, ఈనాలుగింటి భూతముల పరమాణువులు పృథివ్యాదిరూపముగ సంఘాతములగునని వారు తలఁతురు. అట్లే రూప, విజ్ఞాన వేదనా సంజ్ఞా సంస్కారములనెడి పంచస్కంధములును ఆధ్యాత్మరూపమును సర్వవ్యవహారమునకు వీలుగా సంఘాతములగుననియు వారు తలఁతురు.

వారు గురువుయొక్క ప్రతిభనుబట్టి శిష్యుల బద్ధులను బట్టి యనేక విధములుగ నున్నారు. 1. మాధ్యమికులు, 2. యోగాచారులు, 3. సౌత్రాంతికులు, 4. వైభాషికులు అని వారు నాలుగు విధములుగనున్నారు. అందు మాధ్యమికులు "సర్వము శూన్యము" అనిగురువు చెప్పిన రీతిగా గ్రహించి తమ బుద్ధి విశేషమునుబట్టి గురువు చెప్పినదానికి మించి గాని తగ్గిగాని పడువక మధ్యమమార్గమున నడుచుటచే వారినిమాధ్యమికులనిరిఁ సర్వము శూన్యమని గురువు ఉపదేశింపఁగా విజ్ఞానముకంటె మిగిలినదంతయు శూన్యమని మఱికొందఱు తమ బుద్ధివిశేషముచే గ్రహించి యావిజ్ఞానమును యోగమని తలఁచి యా విధముగా నాచరించినవారు గాన వారు యోగాచారులనంబడిరి. ప్రతీతి సిద్ధమైన యర్థము శూన్యము గాఁజాలదు గాన విజ్ఞానమువలె బాహ్యార్థమును సత్యమె యని చెప్పఁగా శిష్యులు అవును అది యట్లే కావచ్చునని తలఁచి బాహ్యార్థములు అనుమేయములు ప్రత్యక్ష సిద్ధము గావని గురువు చెప్పఁగా ఈ సూత్రమే యంతము పఱకు సరి

నామములు. వానినుండి రూపములు అనఁగా శుక్రశోణితములు వానినుండి షడాయితనములు = ఇంద్రియములు అయిదు మనస్సు. వానినుండి స్పర్శము=తాకుట, దానినుండి వేదన=సుఖాదులు. వానినుండి తృష్ణ= కోరిక. దానినుండి ఉపాదానము=విషయములయందుఁ బ్రవృత్తి, దానినుండి జాతి=దేహోత్పత్తి, దానినుండి జర=పంచస్కంధముల పరిపక్వస్థితమైన ముసలితనము, దానినుండి మరణము=స్కంధనాశము, దానినుండి శోకము, దానినుండి ఏడుపు, దానినుండి దుఃఖము, దానినుండి దుర్మనస్త= మనోవ్యధయు గలుగునని బౌద్ధుల సిద్ధాంతము ఇవి పరస్పరము గారణములని యన్నను వానికి బ్రేరకుడు లేక పోవుటచే సృష్టిసంఘాతము గలుగకపోవలసివచ్చును. ఒకవేళ స్వభావముగనే సంఘాతమును బుట్టించునన్నచో తమతో సమానమైన సంఘమునె పుట్టింపవలసి యుండును. అట్లగుచో సృష్టియంతయు ఒక్కవిధమై కావలసివచ్చును. అప్పుడు కీట జంతు పక్షి మనుష్యదేవాది భేదములు గలుగవు. అట్లుగాక తమకంటె భిన్నమైన సంఘమునె నియమము లేక పుట్టించునన్నచో మనుష్యాదులు మరునిముషమున గజాదులుగను, గజాదులు మరునిముషమున మనుష్యాదులుగను గావలసివచ్చును. ఇట్లుజరుగుట విరుద్ధముగదా. కర్మ భుజించు స్థిరుఁడైన జీవుఁడు లేఁడను వారి వాదములో భోక్త లేకపోఁగా భోగమోక్షములింక నెవనికి? అట్లు గాక భోగమోక్షముల వరకు భోక్త యుండునన్నచో క్షణిక వాదమునకు బాధకలుగును. కాన నీ వాదము సమంజసము గాదనిభావము

20. మూ. ఉత్తరోత్పాదే పూర్వనిరోధాత్.

ఉత్తరోత్పాదే=తరువాతికార్యము పుట్టుచుండఁగా, పూర్వనిరోధాత్= పూర్వపు కారణము నశించుటవలన.

సూ. ఉత్తరక్షణము పుట్టుచుండఁగాఁ బూర్వపక్షము నశించునని బౌద్ధమతమునఁ జెప్పఁబడుటవలనఁ బూర్వకాలీనమగు హేతువున కధీనమైన యుత్తరకాలీనమగు కార్యము పుట్టుట సంభవింపదు గాన నీ వాదము సమంజసముగాదు.

21. మూ. అసతి ప్రతిజ్ఞోపరోధో యౌగపద్యమన్యథా.

అసతి = కారణము ఉండదన్నచో, ప్రతిజ్ఞోపరోధః = స్వప్రతిజ్ఞకు

యవిద్యాదివినాశము యమనియమాదిసమ్యగ్జ్ఞానముచేఁ గలుగునన్నచో "నిర్హేతుకముగా వినాశము గలుగు" నను నా వైనాశికుల సిద్ధాంతమునకు విరోధమును, ఏ సమ్యగ్జ్ఞానము లేకుండ స్వభావసిద్ధముగనే యవిద్యాదినాశము గలుగునన్నచో "సర్వము క్షణికము సర్వము దుఃఖము ఇత్యాదులను భావించిన నిర్వాణము గలుగు" నని నిర్వాణమార్గము ఉపదేశించుట వ్యర్థమగుటయుఁ గలుగును గాన నీ రెండు విధములనేఁగూడ దోషము ప్రసక్తించుచుండుటచే వైనాశికుల దర్శనము సంగతము గాదు.

24. సూ. ఆకాశే చావిశేషాత్.

ఆకాశేచ=ఆకాశమందును, అవిశేషాత్=విశేషము లేకపోవుటవలన.

సూ. ఆకాశముగూడ జ్ఞానాజ్ఞానపూర్వకవినాశములవలెఁ బదార్థమగుటలో విశేషము లేకపోవుటవలన ఆకాశము శూన్యమని చెప్పిన వైనాశికులమతము సంగతముగాదు.

వివ :- ఆవరణము లేకపోవుటయె యాకాశము. అది శూన్యము అని వైనాశికులమతము. "ఆత్మన ఆకాశస్సంభూతః" (తై. 2-1) ఆత్మనుండి యాకాశము పుట్టినది. అని శ్రుతి చెప్పుచున్నది. వారు శ్రుతికిఁ బ్రామాణ్యము నంగీకరింపరు గాన గంధాదిగుణములు పృథివ్యాదులు నాశ్రయించినట్లు శబ్దము ఆకాశము నాశ్రయించి యుండుటచే శబ్ద గుణమునుబట్టి యాకాశము ఊహింపఁదగి యున్నది. వైనాశికులు "వాయుః కింసంనిశ్రయః' (వాయువు దేనినాశ్రయించియున్నది) అని ప్రశ్నించికొని "వాయురాకాశసంనిశ్రయః" (వాయువు ఆకాశమును ఆశ్రయించియున్నది) అని చెప్పఁబడినది. ఆకాశము పదార్థము కానిచో వాయువున కాకాశము ఆధారమైనది యని చెప్పు స్వవాక్యమునకు విరోధము గలుగును. అది గాక 'నిరోధద్వయమాకాశం చత్రియ మప్యేత న్నిరూపాఖ్య, మవస్తు నిత్యంచ' (జ్ఞానాజ్ఞానపూర్వక వినాశద్వయమును ఆకాశమును ఈమూఁడు శూన్యమైనవి, వస్తుభిన్నములు నిత్యములు) అనుచో ఆకాశమునకు నిత్యత్వవ్యవహారము చెప్పుట విరోధించును. వస్తువునకే నిత్యత్వాది ధర్మధర్మిభావము ఘటాదివస్తువులకే సంభవించును గాన ఈ వైనాశికుల మతము. సమంజసముగాదని భావము.

నివచ్చును. అది యనుభవవిరుద్ధము. స్థిరస్వభావము గలిగి గురుతింపఁ బడుచున్న బంగారము మొదలగునవి కడియములు మొదలగువానికిఁ గారణములుగాఁ గనిపించుటవలన కారణము నశించిననేగాని కార్యము పుట్టదనరాదు. నశించిపోకుండ అనుగతముగా వచ్చు బీజావయవములె యంకురములకుఁ గారణమని యంగీకరించుట వలన నశించినవేగాని యంకురములు పుట్టవనరాదు. చతుర్భిశ్చ త్రైతైత్రా ఉత్పద్యంతే, పరమాణుభ్యశ్చ భూత భౌతిక లక్షణః సముదాయ ఉత్పద్యతే" (విషయాదులు నాల్గింటివలన జ్ఞానము, సుఖాదులును, పరమాణువులనుండి పృథివ్యాదులును దేహాది సముదాయమును బుట్టుచున్నవి.) అని వైనాశికులు మొదట అంగీకరించి మరల అభావమునుండి భావములు పుట్టునని చెప్పుటలో స్వవచన వైరుద్ధ్యము సంభవించుచున్నది. ఇట్టి విరుద్ధవచనములచే లోకులను వారు కంగారు పెట్టుటయు జరుగుచున్నది.

2.7 మూ. ఉదాసీనామపిచైవం సిద్ధిః

ఉదాసీనానాం=ఊరక కూర్చుండువారికిని, ఏవం=ఇట్లు, సిద్ధిః=సిద్ధింపవలసివచ్చును.

సూ. అభావమునుండి భావపదార్థములు పుట్టునన్నచో ఏపనియుఁ జేయక యూరక కూర్చుండువారికిఁ గూడ పంటలు, ఘటాదివస్తువులు, స్వర్గము మోక్షము మొదలగు ఫలములు సిద్ధింపవలసివచ్చును గాన నీ దర్శనము సంగతముగాదు.

5. ఉపలబ్ధ్యధికరణము

28 మూ. నాభావ ఉపలబ్ధేః

ఉపలబ్ధేః=ఉపలబ్ధమగుటవలన, అభావః=వస్తువులు లేకపోవుట, న=లేదు.

సూ. "ఈ ఘటపటాది సర్వవ్యవహారములు అంతర్గతమైనవే గాని విజ్ఞానముకంటె నితరమగు బాహ్యపదార్థములేదు" అన్నచో ఘటపటాదులు మనయనుభవమున ఉపలబ్ధమగుటవలన బాహ్యపదార్థములు లేవనరాదు

సూ- బాహ్యపదార్థములులేకున్నను వాసనా వైచిత్ర్యమునుబట్టి ఘట పటాది జ్ఞానవైచిత్ర్యము గలుగుననన్నచో "బాహ్యపదార్థములే యుపలబ్ధములుగావు" అని చెప్పిన యీ మతమున బాహ్యపదార్థములే లేనప్పుడు ఆ బాహ్యపదార్థములనుబట్టి గలిగెడు వాసనా వైచిత్ర్యమును గలుగదు.

31. మూ. క్షణికత్వాచ్చ.

క్షణికత్వాత్‌చ=క్షణికమగువలనను.

సూ. "నిర్వాణము వఱకు నుండు నేను నే" ననెడి యాలయవిజ్ఞానము వాసనలకు ఆధారముగాఁ గల్పింపఁబడినను ఆ యాలయ విజ్ఞానము క్షణికమగుట వలనను ఆ విజ్ఞానము వాసనల కాధారము కానేరదు.

వివ :- ఆ విజ్ఞానము స్థిరమని యంగీకరించిచచోఁ గూటస్థచైతన్య రూపమగు బ్రహ్మము నంగీకరించినట్లే యగును గాన స్వసిద్ధాంతహాని యగునని భావము. క్షణికత్వనిమిత్తములైన దోషములు ఇదివరికె నిరాకరింపఁబడినవి. (చూ. 2 అధ్యా. 2 పాద. 20 సూ.) శూన్యవాది పక్షము సర్వప్రమాణ నిషిద్ధము గాన దానిని నిరాకరింపఁ బనిలేదని భావము.

32 మూ. సర్వథానుపపత్తేశ్చ.

సర్వథాఅనుపపత్తేఃచ = అన్ని విధములనుపపన్నము గాక పోవుట వలనను.

సూ. అన్ని విధములచేత ఉపపన్నము గాకపోవుటవలనను వైనాశిక దర్శనము ఆదరింపఁదగినదిగాదు.

6. ఏకస్మిన్నసంభవాధికరణము

33. నైకస్మిన్నసంభవాత్

ఏకస్మిన్ = ఒకకాలమందె, అసంభవాత్ = సంభవింపకపోవుటవల్ల న=కాదు.

ఒకకాలమందె యొకపదార్థమందు భావాభావాది విరుద్ధధర్మములు శీతోష్ణములవలె నుండుట సంభవింపదు గాన దిగంబరుల సిద్ధాంతము సమ్మతము గాదు.

అని వారు చెప్పు దానిలో శరీరమంత పరిణామమును నంగీకరించుటచే ఆత్మ పరిచ్ఛిన్నమైనదని యనిత్యమైనదని చెప్పవలసివచ్చు దోషము గూడ సంభవించును గాన ఆ మతము ఆదరణీయముఃగాదు.

వివ:- ఆత్మకు శరీరమంతపరిమాణమున్నపుడు ఒకే జన్మలో బాల్య మందలి యాత్మపరిమాణము కౌమార యౌవన వార్ధక్యములలో మారుచుం డునని చెప్పవలసియుండును. ఒకటే పరిమాణముగల యాత్మ భిన్నా వస్థలలో మారుటఎట్లు? మఱియు జన్మాంతరములలో చీమగాఁగాని పక్షిగా గాని ఏనుఁగుగాఁగాని పుట్టినచో మనుష్యజన్మలోఁ దనకున్న శరీరమంత పరిమాణము తగ్గుటగాని హెచ్చుటగాని సంభవింపదుగూడ నని తెలియు చున్నది. కాన ఈ మతము ఆదరణీయము గాదని భావము.

౩౫. మూ. న చ పర్యాయా దప్యవిరోధో వికారాదిభ్యః

పర్యాయాదపి=ఒకసారి హెచ్చునన్ను నొకసారి తగ్గుచునుండునన్నను వికారాదిభ్యః=శరీరవికారాదులఁబట్టియు, న అవిరోధః=విరోధములేదు అన రాదు.

సూ. శరీరమునుబట్టి ఆత్మ పరిణామము ఒకసారి తగ్గుచు ఒకసారి హెచ్చుచు నుండునందమన్నను ఆత్మ తగ్గుచు హెచ్చుచు వికారాదులను బొందుచుండుటవలన ఆత్మకు అనిత్యత్వదోషము విరోధింపకమానదు.

వివ :- పోని యెడతెగకుండ తగ్గుచు హెచ్చుచునుండు భావము ప్రవాహమువలె నిత్యమగు నందమన్నచో అట్టి యెడతెగకుండు భావము ఒక పదార్థము గాకపోవుటవలన ఆత్మ యనుపదార్థమే లేదనవలసివచ్చును ఒకవేళ అది వస్తువన్నచో వికారాది దోషములు తప్పవని భావము.

౩౬. మూ. అంత్యావస్థితే శ్చోభయనిత్యత్వాదవిశేషః

అంత్యావస్థితేశ్చ=చివరనుండుటవలనను, ఉభయనిత్యత్వాత్=చివర మధ్య నిత్యమగుటవలన, అవిశేషః=విశేషము లేకపోవలసివచ్చును.

సూ. చివరియవస్థయగు మోక్షమందుండు జీవపరిమాణము నిత్య మని యా దిగంబరజైను లంగీకరించుచుండిరి గాన ఆత్మ శరీరమంత పరి మాణము గలదని చెప్పినప్పుడు చివరి యవస్థయగు మోక్షమునందువలె అది మధ్యావస్థలందును ఆత్మపరిమాణము హెచ్చుతగ్గులులేకపోవుట వలన

తార్కికుల యీశ్వరమతకల్పన సంగతము కాదు.

సూ. ప్రధానము, పురుషుడు, ఈశ్వరుడును సర్వవ్యాపకులు నిరవయవులు గాన ఒకనిచే ఒకడు నియమింపఁబడుట పొసఁగదు. ఈశ్వరుని చేఁ బ్రవర్తింపఁ జేయఁబడు ప్రధానమునకును, పురుషునికిని సంయోగాది సంబంధము లేమియును సంభవించవు గనుక శాస్త్రమున కనుపపన్నమగుటవలనను ఈశ్వరుని ప్రవర్తకత్వము ఘటింపదు.

వివ. ప్రధానము పురుషుఁడు ఈశ్వరుఁడను ఈ మూఁటిలో ఒకటి చిన్నదిగాను ఒకటి పెద్దదిగాను, ఒకటి అవయవముగాను ఒకటి అవయవిగాను ఉన్నచో వానికి సంయోగ సంబంధముగాని, ఆశ్రయాశ్రయిభావ సంబంధముగాని, అవయవావయవి సంబంధముగాని, ఇట్టి ఇతరము లేవైన సంబంధములుగాని కలుగవచ్చును. విభువులగుటచేత ఈ మూఁటికిని పరస్పర సంబంధము సంభవింపదు. అంతట అదృష్టమైన కారణము వల్ల నియమింప సమర్థుఁడగు నీశ్వరునకు అదృష్టముతోను సంబంధము లేదు. ఇతరులు మాత్రము దృష్టాంతముగ చెప్పు కాల దేశాదులను సంబంధింపఁజేయునట్లు అదృష్టము నుపయోగించి ప్రవర్తింపఁజేయుదురు. సర్వజ్ఞుఁడగు నీశ్వరుని చేత ప్రవర్తింపఁబడు శాస్త్రము లన్నియు సర్వజ్ఞముగాఁ జెప్పఁబడు చున్నవి కాన దోషము గలుగుటవలన ఆ ప్రమాణమువలన కావు. కాన సాంఖ్యయోగాదులు ఈశ్వరుని గల్పించుట యుక్తము కాదు. ఇట్లే యుక్తములైన వేదబాహ్యమతములను గ్రహింపనగును.

౩౯. సూ. అధిష్ఠానానుపపత్తేశ్చ.

అధిష్ఠానానుపపత్తేః = ఆధారము ఉపపన్నము కాకపోవుటవలనను.

సూ. రూపాదులు గలిగి ప్రత్యక్షమగు మట్టి మొదలగు వానికి కుమ్మరి మొదలగువారు ఆధారమైనట్లు రూపాదులు లేక ప్రత్యక్షము కాని ప్రధానాదులకు ఈశ్వరుఁడు ఆధారమగుట యుక్తము కాకపోవుట వలనను తార్కికుల ఈశ్వరకల్పనము సంగతము కాదు.

ఈ సూత్రమునకు అర్థాంతరమును జెప్పుచున్నారు. శరీరముతో నున్న రాజు రాష్ట్రమునకు రాజుగా నున్నట్లు ఈశ్వరుఁడు శరీరయుక్తుఁడై యుండునని చెప్పవలసి యున్నచో ఆధారమైన శరీరము సృష్టికి పిదపనేగాని సృష్టికి ముందు ఉపపన్నము కాదు గాన తార్కికుల యీశ్వరకల్పనము సంగతము కాదు.

భావము. లోకమున అంతుగల ఘటాదులు ఆదిగలవై, ఉత్పత్తికిపూర్వము శూన్యములై కనిపించుచున్నవిగదా, కాన తార్కికుల ఈశ్వర కారణ వాదము అయుక్తమని భావము.

7. ఉత్పత్త్యసంభవాధికరణము

42. మూ. ఉత్పత్త్యసంభవాత్.

ఉత్పత్త్యసంభవాత్=పుట్టుక సంభవింపకపోవుటవలన.

సూ. అనిత్యత్వాదిదోషములు తగులుటచే జీవునికి పుట్టుక సంభవింపదు గాన వాసుదేవుఁడను పేరుగల భగవంతునికి సంకర్షణుఁడను పేరుగల జీవుఁడు పుట్టునని యనరాదు.

వివ:- "భగవంతుఁడైన వాసుదేవుఁ డొక్కఁడె నిరంజన జ్ఞానస్వరూపుఁడు పరమార్థతత్త్వము. అతఁడు 1. వాసుదేవ వ్యూహము, 2. సంకర్షణ వ్యూహము, 3. ప్రద్యుమ్న వ్యూహము, 4. అనిరుద్ధవ్యూహము అను నాలుగు రూపములుగఁ దన్ను విభజించుకొనెను. వాసుదేవుఁడనఁగా బరమాత్మ, సంకర్షణుఁడనఁగా జీవుఁడు, ప్రద్యుమ్నుఁడనగా మనస్సు, అనిరుద్ధుఁడనఁగా అహంకారము. వాసుదేవుఁడు పరప్రకృతి, ఇతరులగు సంకర్షణాదులు కార్యములు ఇట్టి పరమేశ్వరుని సమీపించి ఆశ్రయించి, యజ్ఞవేద యోగములచే నూఱేండ్లు పూజించి క్షీణక్లేశుఁడై భగవంతునినె పొందునని భాగవతులందురు. దానికీసూత్రము ఖండనము. జీవునికి పుట్టుక యున్నదన్నచో అనిత్యత్వమును నాశమును గలుగును కాన నశించుపోవు జీవునికి మోక్షసిద్ధి యెట్లు? కనుకనే "నాత్మా శ్రుతేర్నిత్యత్వాచ్చ తాభ్యః" (చూ. 2 అ. 3 పా. 17) అని యాచార్యుఁడు జీవునికిఁ బుట్టుకను నిషేధించున్నాడు

43. మూ. నచకర్తుఃకరణమ్.

కర్తుః=కర్తనుండి, కరణమ్=సాధనము, నచ=పుట్టవుగూడ.

సూ. కర్తనుండి సాధనసామగ్రి పుట్టుట లోకవిరుద్ధముగానఁ గర్తయగు జీవునినుండి కరణమగు మనస్సు అహంకారమును పుట్టుటయును విరుద్ధము.

వివ :. కుమ్మరి నుండి సాలె, దండములుగాని, సాలెవాని నుండి మగ్గము, నాడికాని పుట్టనట్లే మనస్సునుండి అహంకారము పుట్టవు కాన

బ్రహ్మ మీమాంసా దర్శనము

ద్వితీయాధ్యాయమున మూఁడవ పాదము.
పంచమహాభూత జీవశ్రుతి విరోధ పరిహారము

1. వియదధికరణము

1. మూ. న వియదశ్రుతేః

అశ్రుతేః=శ్రుతియందుఁజెప్పకపోవుటవలన, వియత్=ఆకాశము, న=పుట్టుకలేనిది.

సూ. ఉత్పత్తి ప్రకరణములో పంచభూతములలో మూఁడవదగు తేజస్సుతో మొదలుపెట్టి నీరు అన్నము మొదలగు వాని పుట్టుకయె గాని యాకాశముయొక్క పుట్టుకమాత్రము అతీంద్రియార్థ విజ్ఞానోత్పత్తియందుఁ బ్రమాణమైన శ్రుతులందుఁ జెప్పఁబడకపోవుటవలన ఆకాశమునకు పుట్టుక లేదు.

వివ :- స్వమతమందు పరులచే శ్రుతివాక్యములందుఁ జూపు విరోధములకీపాదమునందు సమాధానము చెప్పఁబడుచున్నది. ఇది పూర్వపక్ష సూత్రము. బ్రహ్మమునకు పుట్టుకలేనట్లే స్వమతమునందలి ప్రధాన పురుషేశ్వరులకును యాకాశమునకును బుట్టుక లేదని ప్రతివాది వాదించుచున్నాడు.

2. మూ. అస్తి తు.

అస్తి తు=ఒకచోట శ్రుతిలోఁ జెప్పఁబడియున్నదిగదా.

సూ. "ఆ యీ యాత్మనుండి యాకాశము పుట్టినది" అని ఛాందోగ్యోపనిషత్తులో ఆకాశమునకుఁ బుట్టుక కూడఁ జెప్పఁబడియున్నది గాన నిట్లు ఒకచోఁ బుట్టుక లేనట్లును ఒకచోటఁ బుట్టుక యున్నటులను పరస్పరవిరోధముగాఁ జెప్పబడుటచే నీ దృశ విరోధము శ్రుతులందును గలదు.

వివ:- ఇదియుఁ బూర్వపక్ష సూత్రము. (తై. 2-1) "తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశః సంభూతః" అయా ఆత్మనుండి ఆకాశము పుట్టినది. అనిశ్రుతి.

చోట ముఖ్యార్థముగను ఒకేశబ్దమునకు రెండు అర్థములు చెప్పుటకు వీల గును కనుక ఆకాశములకుఁ బుట్టుకలేదనవచ్చును_

వివ:- ఇట్లు పూర్వపక్షిచేత శ్రుతులందును విరోధము చూపఁబడినది

౬_ మూ_ ప్రతిజ్ఞాహానిరవ్యతిరేకాచ్ఛబ్దేభ్యః

ప్రతిజ్ఞాహానిః=శ్రుతి ప్రతిజ్ఞకుహానియు, శబ్దేభ్యః=శ్రుతులవల్ల, అవ్యతి రేకాత్‌చ=విరోధము లేకపోవుటవలనను

సూ. ఓ సౌమ్యుఁడా! ఈ సత్పదార్థమె ముందురెడెను, అదియొకటి యద్వితీయమైనది" ఆ యాత్మ చూచెను, ఆ యాత్మ తేజస్సును సృజిం చెను" ఇత్యాది శ్రుతి వాక్యములవలన బ్రహ్మముయొక్క కార్యములకంటె "ఇది యంతయు ఈ యాత్మ స్వరూపమైనదె", అని యాత్మను అభిన్న ముగఁ జెప్పుటవల్ల "ఆత్మ చూడఁబడఁగా మననము చేయఁబడఁగాఁ దెలి సికొనఁబడగా నిది యంతయుఁ దెలియఁబడెను అను ప్రతిజ్ఞకు హాని లేకుం డుటఁబట్టి యాకాశాదులు బ్రహ్మమునుండి యుత్పన్నమయ్యెనని తెలియఁ బడుచున్నది గాన శ్రుతులకు పరస్పరము విరోధములేదు.

వివ:- ఆకాశము నిత్యమై బ్రహ్మముకంటె భిన్నమైనదైనచో బ్రహ్మము తెలియఁబడఁగానిది యంతయుఁ దెలియఁబడినది అను ప్రతిజ్ఞకు భంగము కలుగును. ఈ ప్రతిజ్ఞ అన్నిచోట్ల గనిపించుచున్నది. 'తస్మాద్వా ఏతస్మా దాత్మన ఆకాశః సంభూతః ఆకాశాద్వాయుః వాయోరగ్నిః" (తై. 2-1) (ఆయా యాత్మనుండి ఆకాశము పుట్టినది ఆకాశము నుండి వాయువు, వాయువు నుండి అగ్నియుఁ బుట్టెను) అను క్రమముగాఁ జెప్పఁబడినది. ఆ తేజస్సును సృజించెను అనుచోట మాత్రము ఆ యాకాశమును వాయు వును సృజించి మూఁడవదిగా తేజస్సును సృజించెను అని యర్థము చెప్పు కొనినచో ఒకసారి మొదట ఆకాశమును సృజించినట్లు ఒకసారి మొదట తేజస్సును సృజించినట్లు చెప్పఁబడెను అది యెట్లు అను విరోధము కలు గదని తెలియునది.

౭ మూ- యావద్వికారంతు విభాగో లోకవత్

లోకవత్=లోకమునందువలె, యావద్వికారంతు = వికారముగల వాని కన్నిటిని, విభాగః=విభాగముగలదుగదా

సూ. ఆకాశమునకుఁ బుట్టుక కలదని చెప్పుటచేత ఆకాశమునకు వలె గాలికిఁగూడ జన్మకలదని వ్యాఖ్యానము చేయఁబడినదని తెలియఁదగు.

వివ:- ఆకాశమునందుఁ గల పూర్వపక్షములకు వలెనే గాలి యందలి పూర్వపక్షములకును సిద్ధాంతము ఊహించునది.

3. అసంభవాధికరణము

9. మూ. అసంభవస్తు సతోఽనుపపత్తేః

సతః=సద్రూపబ్రహ్మమునకు, అనుపపత్తేః = ఉపపన్నము గాదు గాన, అసంభవః=పుట్టుక లేదు.

సూ. సద్రూపమైన బ్రహ్మమునకు జన్మ యుపపన్నము కాదు కాన ఆ బ్రహ్మమునకు జన్మ లేదు.

వివ:- ఆకాశమునకు బ్రహ్మము కారణమైనట్లే బ్రహ్మమునకును మఱియొకటి కారణమున్నదని యనుమానింతురేమో యని యీ సూత్రము చెప్పఁబడినది. బ్రహ్మముకంటె గొప్పదగునది మఱియొకటి లేదు కాన ఈ బ్రహ్మమునకు మఱియొక్క దానివలనఁ బుట్టుక సంభవము కాదు. మట్టి మొదలగు సామాన్యవస్తువులు ఘటాది విశేషవస్తువులకుఁ గారణమగుఁ గాని ఘటాది విశేష వస్తువులు మట్టి మొదలగు సామాన్య వస్తువులకుఁ గారణము కావు గాన సామాన్యమగు బ్రహ్మమునకు విశేషములగు ఆకాశాదులు కారణములు గానేరవు. ఆకాశమునకు బ్రహ్మమును కారణముగా నంగీకరించినట్లు బ్రహ్మమునకు మరొకటి ఏదోయొకటి కారణముగా నంగీకరించినచో దానికింకొకటి దానికింకొకటి యని కారణములను కల్పించినచో అనవస్థా దోషము సంభవించును. ఎట్లు చూచినను బ్రహ్మమునకుఁ బుట్టుక లేదని భావము.

1. మూ. తేజోఽత స్తథాహ్యాహ.

అతః గాలి నుండి, తేజః=తేజస్సు పుట్టినది, తథాహి=అట్లే ఆహ= శ్రుతి చెప్పెను.

సూ. ఈ గాలినుండి తేజస్సు పుట్టినది. ఇట్లే శ్రుతియును జెప్పెను.

వివ:- "వాయోరగ్నిః" (గాలినుండి తేజస్సు పుట్టినది) అను శ్రుతిని

రూపము అన్నము యొక్క రూపము. భూమియొక్క అని దాని రూపము నల్లనిదని చెప్పఁబడుటచే ఈ యన్నమనఁగా భూమియని తెలియుచున్నది. "అద్భ్యః పృథివీ" నీళ్ళనుండి పృథివి పుట్టుచున్నది. ఈ శ్రుతిని బట్టి నీళ్ళనుండి పృథివి పుట్టినదని తెలియుచున్నది. కావున పై శ్రుతిలోని అన్న పదమునకు పృథివి యని చెప్పవలయును. "పృథివ్యా ఓషధయ ఓషధీభ్యోఽన్నమ్" (పృథివి నుండి ఓషధులు ఓషధులనుండి అన్నము పుట్టినవి) దీనిని బట్టి పృథివినుండి అన్నము పుట్టినట్లును దెలియుచున్నది. కాని ప్రకరణ, రూప, శ్రుతి వాక్యముల నుండి పై శ్రుతిలోని అన్న పదమునకు పృథివి యని యర్థము చెప్పవలయునని భావము.

7. తదభిధ్యానాధికరణము

13. సూ. తదభిధ్యానాదేవ తు తల్లింగాత్సః

తదభిధ్యానాదేవ = అతడే సంకల్పించుటవలననే, తల్లింగాత్ = ఆ శ్రుతి లింగము వలన, సః = ఆ బ్రహ్మయే సృష్టికర్త.

వ్యా. "1. పృథివియందుండి, పృథివిలోపలఁ జొచ్చి, పృథివిచేఁ దెలియఁబడనివాఁడై, పృథివి శరీరమును ధరించి, లోపలనుండియె పృథివిని నడపించునతఁడే వానికందఱకు ఆత్మము" అని శ్రుతియందుఁ జెప్పుటవలన ఆ పరమేశ్వరుఁడె యాయా యాకాశాది రూపములను బొంది యున్నట్టి యందుండి సంకల్పించుట వలననే సృష్టి చేయుచున్నాఁడని తెలియుచున్నది. కాని కేవలము అచేతనములైన యాకాశవాయ్వాదులు సృష్టి చేయుట లేదు.

విశ.: "1. యః పృథివ్యాం తిష్ఠన్, యః పృథివ్యా అంతరో, యం పృథివీ న వేద యస్య పృథివీ శరీరం, యః పృథివీ మంతరో యమయతి" (బృ. 3.7.3) అను శ్రుతిని బట్టి ఆకాశాదులందున్న పరమేశ్వరుఁడే కాని ఆకాశాదులు కేవలము సృష్టికి గర్తలు గావు. "సచ్చ త్యచ్చాభవత్" (తై. 2.6.1) అతఁడు మూర్తము అమూర్తము అయ్యెను ఇత్యాది శ్రుతులును దీనినే తెలుపుచున్నవి.

బుద్ధి మనస్సు ఇంద్రియములు పరమేశ్వరునికిని భూతములకును మధ్యఁ జెప్పఁబడిన యీ క్రమముచేఁ బూర్వము చెప్పఁబడిన భూతముల యుత్పత్తి క్రమమునకు భంగము కలుగునన్నచో బుద్ధి మొదలగునవి భూతములకంటె అభిన్నములన్నను భిన్నములన్నను విశేషము లేకపోవుట వలన భూతముల యుత్పత్తి క్రమమునకు భంగము లేదు.

వివ:- 1. "ఏతస్మాజ్జాయతే ప్రాణోమనః సర్వేంద్రియాణిచ ఖం వాయుర్జ్యోతిరాపః పృథివీ విశ్వస్యధారిణీ" (ముండ. 2-1-3) అని శ్రుతి "అన్నమయంహి సోమ్య మన ఆపోమయః ప్రాణ స్తేజోమయీ వాక్" (ఛాం. 6-5-4) ఓ సౌమ్యుఁడా! మనస్సు అన్నరూపమైనది, ప్రాణము నీటిరూపమైనది, వాక్కు తేజోరూపమైనది అను శ్రుతిని బట్టి మనస్సు మొదలైనవి భౌతికములనవచ్చును. కాన అప్పుడు భూతోత్పత్తిక్రమము నకు భంగము లేదు. పోని అవి భూతములు గావన్నచో మొదట మనస్సు మొదలైనవి పుట్టిన పిదపనే భూతములు పుట్టెననవచ్చును గాన అప్పుడు భూతోత్పత్తిక్రమములో విశేషము గలుగదు గాన భూతోత్పత్తిక్రమమునకు భంగము లేదని భావము.

10. చరాచరవ్యపాశ్రియాధికరణము

16. సూ. చరాచరవ్యపాశ్రయస్తు స్యాత్తద్వ్యపదేశోభాక్తస్తద్భావ భావిత్వాత్.

చరాచరవ్యపాశ్రయస్తు=జీవుని జన్మమరణముల చరాచరరూపముల ఆశ్రయించినవి. తద్భావభావిత్వాత్=అట్టి భావములను భావించుటవలన తద్వ్యపదేశస్తు=జన్మమరణవ్యవహారమైతే, భాక్తః=గౌణమై,స్యాత్=అగును

సూ. చరాచర రూపశరీరములు గనిపించుటయె జన్మమనియు ఆ శరీరములు గనిపింపకపోవుటయె మృత్యువనియు వ్యవహారముఁ గలుగు చుండుటవలన చరాచరశరీరముల నాశ్రయించి కలిగిన "దేవదత్తుఁడు పుట్టెను. దేవదత్తుఁడు చనిపోయెను" మొదలగు వ్యవహారములు గౌణములు గాన దేవదత్తుని శరీరము కనిపించుచుండెను, దేవదత్తుని శరీరము కనిపిం చుటలేదు అనియె పై వ్యవహారముల కర్థము కనుక జీవునికి జన్మమరణ ములు లేవు.

17. ఉత్క్రాంతిగత్యధికరణము

19. మూ. ఉత్క్రాంతిగత్యాగతీనాం.

ఉత్క్రాంతి = దేహము విడుచుట, గతి=లోకాంతరగతి అగతినాం= భూలోకాగమములయొక్క శ్రుతివల్ల.

సూ. శరీరములను విడుచుచు, ఇతర లోకములకుఁ బోవుచు, ఈ భూలోక శరీరములఁ బొందుచునుండుట వలన జీవాత్మ అణుపరిణామము గలదని చెప్పవలయును.

వివ:- ఇది పూర్వపక్ష సూత్రము.

20. మూ. స్వాత్మనాచోత్తరయోః

ఉత్తరయోః = రాకపోకలందు, స్వాత్మనా = తన ఆత్మతో సంబంధ ముండుట వలన.

సూ. శరీరమందున్న యధికారమునే విడుచుటయే శరీరమును విడుచుట యగును గాని యసలు ఆత్మకుఁ జలనము లేదు గాన అణుపరి మాణము గలది గాదన్నను ఇతర లోకములకుఁ బోవుటలోను భూలోక శరీ రములను బొందుటలోను ఆత్మకు సంబంధముండుటవలన ఆత్మ అణుపరి మాణము గలదనవచ్చును.

వివ:- ఇది పూర్వపక్షమును స్థాపించు సూత్రము.

21. మూ. నాణురతచ్ఛ్రుతేరితిచేన్నేతరాధికారాత్.

అతచ్ఛ్రుతేః=అణు శ్రుతి లేకపోవుటవలన, అణుః=ఆత్మ అణువు, న ఇతి చేత్=కాదన్నదో, ఇతరాధికారాత్=ఆ ఆత్మ ఇతరమగు బ్రహ్మప్రకరణమును జెప్పఁబడుటచే, న=ఈ యాత్మ అణువు కాదనరాదు.

సూ. "ఈ యాత్మ వ్యాపకమైనది పుట్టుకలేనిది" ఇత్యాది శ్రుతులను బట్టి యాత్మ అణుపరిమాణము గలదిగాదన్నచో వ్యాపకమైనదిగాఁ జెప్పఁ బడిన యా శ్రుతి బ్రహ్మ ప్రకరణమునఁ జెప్పఁబడినది గాన అక్కడఁ జెప్పఁబడిన యాత్మ బ్రహ్మమే గాన జీవాత్మకు అణుపరిమాణము గలదని చెప్పుటలో విరోధము లేదు.

వివ:- "సవాఏష మహానజ ఆత్మా" (బృ. 4-4-22) అని శ్రుతి. ఇదియుఁ బూర్వపక్షమును స్థాపించు సూత్రమె.

వివ:- 1 "హృదిహ్యేష సవాఏష ఆత్మా" (ప్ర 3-6) అని శ్రుతి. ఇదియు బూర్వపక్షస్థాపక సూత్రమె.

25. మూ. గుణాద్వాలోకవత్.

లోకవత్=లోకమందువలె, గుణాత్వా=చైతన్యగుణమువల్లఁగాని.

సూ. లోకమున దీపము మొదలగునవి యొకచోటనె యుండి కాంతిచే నింటినంతను బ్రకాశింపఁ జేయునట్లు ఆత్మయును ఒకచోటనె యుండి దన చైతన్య గుణమువల్లఁగాని శరీరమునంతను జైతన్యవంతముగఁ జేయఁగలదు.

వివ:- ఇదియుఁ బూర్వపక్ష స్థాపకసూత్రమె.

26. మూ. వ్యతిరేకోగంధవత్.

గంధవత్=గంధమువలె, వ్యతిరేకః=విడిపోయియుండును.

సూ. పువ్వులు మొదలగునవి యొకచోటనె యుండి కదలకున్నను వానినుండి విడిపోయి గంధము ఎల్లచోట వ్యాపించినట్లు జీవాత్మ హృదయమందుండి గదలకయున్నను దానినుండి విడిపోయి చైతన్య గుణము శరీరమునంతను వ్యాపించవచ్చును గాన ఆత్మ యణువనుటలో బాధలేదు.

27. మూ. తథాచ దర్శయతి.

తథాచ=ఇట్లును దర్శయతి=శ్రుతిచూపుచున్నది.

సూ. ఆత్మ హృదయమున నున్నదనియు అణుపరిమాణము గలదనియుఁ జెప్పుటయెగాక. "ఆత్మ వెండ్రుకల వఱకు గోళ్ల చివరల వఱకు వ్యాపించి యున్నది'' అని శ్రుతియుఁ జూపుచున్నది.

వివ:- ‹‹ఆలోమభ్య ఆనఖాగ్రేభ్యః" (ఛా. 8 - 8 - 3) అని శ్రుతి. ఇదియుఁ బూర్వపక్ష స్థాపకసూత్రమె.

28. పృథగుపదేశాత్.

పృథగుపదేశాత్=వేఱుగానుపదేశించుటవలన.

సూ. ‹‹ఆత్మ ప్రజ్ఞచే శరీరమును బొంది సుఖదుఃఖములఁ బొందుచున్నది" ఇత్యాది శ్రుతులందు ఆత్మను గర్తగాను ప్రజ్ఞను గారణముగను

చెప్పుటయు సంగతముగాదు దట్టమైన తేజస్సు దీపము వలుచని తేజస్సు కాంతి గాన కాంతియు ద్రవ్యము ఆ ద్రవ్యమె వ్యాపించినది గాన ఒకచోట నున్న దీపమునుండి వేఱుగా కాంతివ్యాపించుచున్నట్లు అణువగుజీవమునుండి చైతన్యము వ్యాపించుచున్నదని దీపకాంతి దృష్టాంతమును దగదు- గంధము పృథివిగుణము నీటియందును గాలియందును గనిపించు గుణము పృథివిదె గాని నీటిదియు గాలిదియుఁ గాదు కాన నీటిలోను గాలిలోను పృథివి గలిసియున్నది గాన గంధము పృథివిని విడిచి గాలిలోను నీళ్ళలోను గలిసినదనరాదు- కాన దీనిబట్టి అణువైన జీవునిని విడిచి చైతన్యము శరీరమంతట వ్యాపించినదనియుఁ జెప్పరాదని భావము జీవునికి చైతన్యమునకును గుణగుణి భావములేదు- ఉష్ణరూపమైన యగ్నివలె జీవుఁడు చైతన్యస్వరూపుఁడు గాన సమస్త శరీరమందును చైతన్యమున్నది- 'వాలాగ్ర శతభాగస్య శతధా కల్పితస్యచ, భాగో జీవః స విజ్ఞేయః స చానంత్యాయ కల్పతే' (శ్వే- 5-9) తోక చివరి భాగమును నూఱు భాగములుగాఁ జేయఁగానైన భాగమె జీవుఁడు అతఁడు అనంతుఁడుగఁ గల్పింపఁబడుచున్నాఁడు- "ఏషోఽణురాత్మా చేతసా వేదితవ్యః (ముండ 3-1-9) ఈ యాత్మ యణుపరిమాణము గలవాఁడు మనస్సుచే తెలియదగినవాఁడు ఇత్యాది శ్రుతులకు ఆత్మ తెలిసికొన శక్యము గానిదనియు ఉపాధినిబట్టి అణువుగానున్నదనియుఁ దెలుపుటయె తాత్పర్యము ప్రజ్ఞయా శరీరం సమారుహ్య (కౌషీ- 3-6) ఆత్మ ప్రజ్ఞచే శరీరమును పొంది సుఖదుఃఖాదులను బొందుచున్నది ఇత్యాది స్థలములందును ఉపాధియైన ప్రజ్ఞారూపమైన బుద్ధిచే జీవుఁడు శరీరమును పొంది సుఖాదులను బొందుచున్నాఁడు అను నర్థమునె గ్రహింపవలయు రాతిబొమ్మయొక్క శరీరమను వ్యవహారము వలెనైన గ్రహింపఁదగును ఆత్మ ఈ శరీరమును విడిచి స్వర్గాదిలోకములఁ బొందుచు ఈ శరీరమును బొందుచున్నదను వ్యవహారము గూడ బుద్ధియొక్క యుపాధిని బట్టియె గలిగినదని తెలియువలయునని భావము.

30. సూ. యావదాత్మభావిత్వాచ్చ నదోష స్తద్దర్శనాత్.

యావదాత్మభావిత్వాత్చ= ఆత్మ యున్నంతవఱకు బుద్ధిలో సంబంధముండుటవలనను, నదోషః=దోషములేదు, తద్దర్శనాత్=అది శ్రుతిలో గనిపించుటవలన.

31. మూ. పుంస్త్వాదివత్త్వస్య సతోఽభివ్యక్తియోగాత్.

పుంస్త్వాదివత్=పురుషత్వాదులవలె, సతః=ఉన్న, అస్య=ఈ బుద్ధికి అభివ్యక్తియోగాత్=సమయములో అభివ్యక్తమగుటవలన.

సూ. జీవునికి బుద్ధిసంబంధము నిద్రయందును బ్రళయమందును నశించునుగానఁ దిరిగి జీవునికి సంసారముపొందుటకై బుద్ధిసంబంధమెట్లు సంభవించునన్నచో బాల్యాదులందుఁబైకి స్ఫుటముగాఁ గనిపింపకపోయి నను బీజరూపములుగానుండి యౌవనాదిసమయములందు సంతానోత్పాదకశక్తియు గడ్డములు మీసములు మొదలగునవి యావిర్భవించినట్లు నిద్రాప్రళయములందు బీజరూపముగా నుండి కనిపింపకున్న బుద్ధిసంబంధము బోలుకవయందును బుట్టినప్పుడును అభివ్యక్తమగును గాన దోషము లేదు.

వివ:- «సతిసంపద్య న విదు స్సతి సంపత్స్యామహే (ఛాం.6-9-3) జీవులు త్సదార్థమందేకీభవించియు సత్పదార్థమందేకీభవించితిమని తెలియకున్నారు. త ఇహ వ్యాఘ్రో సింహో వా.... (ఛాం. 6-9-3) యద్యద్భవంతి తదాభవంతి జీవులు నిద్రాప్రళయములకుఁ బూర్వము సింహవ్యాఘ్రాది జంతువులలో నెట్లు ఉండిరో జాగ్రదావస్థయందును సృష్టియందును అట్లే యుందురు. ఇత్యాది శ్రుతులు నాభావమునే ధృఢపఱచుచున్నవనిభావము

32. మూ. నిత్యోపలబ్ధ్యనుపలబ్ధిప్రసంగోఽన్యతరనియమోవాన్యథా

నిత్యోపలబ్ధ్యనుపలబ్ధిప్రసంగః=ఎల్లప్పుడు ఉపలబ్ధమగుటగాని ఉపలబ్ధముగాక పోవుటగాని ప్రసక్తమగును. అన్యథా=అట్లుగానిచో, అన్యతర నియమః=ఏదో యొకటి యడ్డుతప్పక కలుగుటగాని యగును.

సూ. జీవుని కుపాధియైన యంతఃకరణమె లేదన్నచో నొక్కసారియె యన్ని విషయములు ఉపలబ్ధమగుటగాని యెల్లప్పుడు నుపలబ్ధముగాకుండుటగాని కలుగవలసివచ్చును. మఱియు ఆత్మ ప్రవర్తించునపుడు ఇంద్రియము లాత్మకు అడ్డుతగులుటగాని యింద్రియములు ప్రవర్తించునపుడు ఇంద్రియముల కాత్మ యడ్డుతగులుటగాని సంభవించును గాన- వివిధ వ్యాపారములనుబట్టి మనస్సనియు బుద్ధియనియు విజ్ఞానమనియుఁ జిత్తమనియుఁ నామాంతరములుగల యంతఃకరణమును నంగీకరింపకతప్పదు

34. మూ. విహారోపదేశాత్

విహారోపదేశాత్=విహరించునట్లు ఉపదేశించుటవలన.

సూ:- 1. ఆ యాత్మ యెందుఁ గామమును గోరునో దానిగూర్చి పోవుచున్నాఁడు, 2. తన శరీరమునందు తన యిష్టమువచ్చినట్లు జీవుఁడు సంచరించు చున్నాఁడు ఇత్యాది శ్రుతులందు జీవప్రకరణమున స్వప్నములో విహరించుచున్నట్లు ఉపదేశించుటవలన జీవునకుఁ గర్తృత్వము గలదు.

వివ:- 1. స ఈయతేఽమృతో యత్రకామం (బృ. 4-3-12) 2. స్వేశరీరే యథాకామం పరివర్తతే (బృ. 2-1-17) అని శ్రుతులలో నుపదేశించుటవలన జీవుడు కర్తయగుచున్నాడు.

35. ఉపాదానాత్.

ఉపాదానాత్=గ్రహించుటవలన

సూ. 1 "నిద్రలో ఈయింద్రియముల విజ్ఞానమును విశేషజ్ఞానముచే గ్రహించి జీవుఁడు శయనించుచున్నాఁడు" 2. రాజువలె జీవుఁడు ఇంద్రియముల గ్రహించి శరీరమున సంచరించుచున్నాఁడు' ఇత్యాదిశ్రుతులలో నింద్రియములను గ్రహించినట్లు చెప్పఁబడుటవల జీవుఁడు కర్తయగును.

వివ:- 1. "తదేషాంప్రాణానాం విజ్ఞానేన విజ్ఞానమాదాయ (బృ. 21-1-17) ప్రాణాన్ గృహీత్వా' (బృ. 21-1-18) ఇత్యాది శ్రుతులును జీవునికిఁ గర్తృతమును దెలుపుచున్నవి.

36. మూ. వ్యపదేశాచ్చ క్రియాయాం నచేన్నిర్దేశవిపర్యయః

క్రియాయాం=క్రియయందు, వ్యపదేశాత్చ=కర్తగా వ్యపదేశించుటవలనను, నచేత్=అట్లుగానిచో, నిర్దేశవిపర్యయః = నిర్దేశించుటలో తృతీయచే మార్పుచేసి యుండును.

సూ. "విజ్ఞానము=(జీవుఁడు) యజ్ఞమును చేయుచున్నది కర్మలను గూడఁ జేయుచున్నది' అని శాస్త్రమున లౌకిక వైదిక క్రియలకు కర్తగా వ్యపదేశించుటవలనను, శ్రుతిలోని విజ్ఞానపదమునకు బుద్ధియని యర్థముగాని జీవుఁడు గాదన్నచో విజ్ఞానపదమునకు బుద్ధియే యర్థమైనయెడల

వివ:- "నేను వెళ్లుచున్నాను తినుచున్నాను నేను త్రాగుచున్నాను ఇత్యాది జ్ఞానములలో బుద్ధియె కర్తగా చెప్పవలసి యుండును లోకమున కర్త కరణమును సంపాదించుకొని కార్యములందుఁ బ్రవర్తించుట గనిపించుచున్నది. ఆబుద్ధికె యింకొక కరణమున్నదన్నచో బుద్ధిని కర్తగను ఇంకొక దానిని కరణముగను జెప్పినచో నామభేదమెగాని వస్తుభేదము లేదు గాన ఆ కర్తయె జీవుఁడని కరణమయె బుద్ధియని యనుట సమంజసమని భావము.

39 సమాధ్యభావాచ్చ

సమాధ్యభావాత్‌చ=సమాధి లేకపోవుటవలనను

సూ. ఉపనిషదాదులందుఁ జెప్పఁబడిన బ్రహ్మాత్మ రూపమును బొందుటయను సమాధి బుద్ధికి లేకపోవుటవలన జీవుఁడె కర్తగాని బుద్ధి కర్తగాదు

వివ:- "ఆత్మా వా అరేద్రష్టవ్య శ్రోతవ్యో మంతవ్యో నిధిధ్యాసితవ్యసోఽన్వేష్టవ్యః సవి జ్ఞాసితవ్యః' (బృ, 2-4-5) ఓసీ యాత్మయె చూడఁదగినది వినఁదగినది మననము చేయఁదగినది, ధ్యానింపదగినది అన్వేషింపదగినది తెలిసికొనదగినది, "ఓ మిత్యేవం ధ్యాయథ ఆత్మానం (ముండ- 2-2-6) బ్రహ్మప్రాప్తికై ఆత్మను ఓమ్ అని ధ్యానింపుఁడు ఇత్యాది శ్రుతులందుఁ జెప్పఁబడిన బ్రహ్మాత్మ ప్రాప్తి రూపసమాధి బుద్ధికి లేకపోవుటవలన జీవుఁడె కర్తయని భావము అది ఆత్మకు కర్తృత్వము చెప్పనపుడు సంభవింపదు

15. తక్షాధికరణము

40 సూ, యథాచతక్షోభయథా

యథాచతక్షా=వడ్రంగివలె, ఉభయుథా=కర్తయు సాధనము రెండునగును

సూ- ఉలి మొదలగు సాధనములతోఁ వాడినపుడు వడ్రంగి కర్తయై ఆ సాధనములు లేనప్పుడు అ కర్తగాకయె యున్నట్లు అవిద్యాకృతమయిన బుద్ధి యుపాధితోఁ గూడినపుడు ఆత్మ కర్తగను ఆయుపాధి రహితమైనపుడు అకర్తగను ఉన్నది గాన ఆత్మకు గర్తృత్వము ఉపాధి కల్పితముగాని స్వాభావికముగాదు.

సూ. ఈశ్వరుఁడు జీవుని ధర్మాధర్మములనుబట్టి వానిని ప్రేరేపించును గాన ఈశ్వరుని కొకని యెడలఁ బక్షపాతమును ఒకనియెడ విరోధాదులును ప్రసక్తింపవందువలననే విధి నిషేధశాస్త్రములు సార్థములగును.

వివ:- ఈశ్వరుడు ధర్మాధర్మముల నపేక్షింపనిచో పురుషకారమును దేశకాల నిమిత్తములును వ్యర్థమగుటయును, ప్రయత్నింపకయె జీవునికి ఫలసిద్ధియగుటయు సంభవింపవలసి వచ్చును. జీవుని ధర్మాధర్మములు అనాదులు గాన పరస్పరాశ్రయ దోషమును గలుగదని భావము.

17. అంశాధికరణము

43. మూ. అంశో నానావ్యపదేశాదన్యథా చాపి దాశకితవాదిత్వ మధీయతఏకే

నానావ్యపదేశాత్=జీవేశ్వరులవేఱుగా వ్యవహరించుటవలన, అన్యథా చాపి=మరొకరీతిగాఁగూడ, దాశకితవాదిత్వం=బ్రహ్మమునకు పల్లె, జూదరి భావమును, ఏకే=కొన్ని శాఖలవారు, అధీయతే=చదువుచున్నారు, కాని అంశః=జీవుఁడీశ్వరునంశము.

సూ. " అతఁడు వెదకఁదగినవాఁడు అతఁడు తెలిసికొనఁదగినవాఁడు 2 ఇతనినే తెలుసుకొని ముని యగుచున్నాఁడు" ఇత్యాది శ్రుతులందు జీవేశ్వరులను భేదముఁగ వ్యవహరించుటవలనను మఱియొక విధముగాఁగూడ 3పల్లెవాండ్రును బ్రహ్మమె సేవకులును బ్రహ్మమె ఈజూదరులును బ్రహ్మమె అని కొన్ని శాఖలవారు జీవుని ఈశ్వరుని అభేదముఁగఁ చెప్పుటవలనను అగ్నికి నెరసుపలె ఈశ్వరునికి జీవుఁడంశము.

వివ:- 1 సోఽన్వేష్టవ్యః సవిజిజ్ఞాసితవ్యః (ఛాం. 8-7-1) ఏతమేవ విదిత్వామునిర్భవతి" "3 బ్రహ్మదాశా బ్రహ్మదాసా బ్రహ్మైవేమేకితవాః" ఇత్యాదశ్రుతులు. "త్వం స్త్రీత్వంపుమానసిత్వం కుమార, ఉతవాకుమారీ" (శ్వే. 4-7) "నీవు స్త్రీవి నీవు పురుషుడవు నీవు కుమారుఁడవు నీవు కుమారివి ఇత్యాదులును బ్రహ్మ జీవులకు అభేదమును దెలుపుచున్నవి.

44. మూ. మంత్రవర్ణాచ్చ.

మంత్రవర్ణాత్చ=మంత్రవర్ణమునుబట్టియు.

సూ. "ఈసహస్రశీర్షుడఁగు పురుషుఁడు ఈ ప్రపంచముకంటె గొప్ప

ఫలైశ్చాపి పద్మపత్రమివాంభసా, కర్మాత్మా త్వపరోయోఽసౌమోక్షబంధైః సయుజ్యతే స సప్తదశకేనాపి రాశినాయుజ్యతే పునః' జీవేశ్వరులందుఁ బరమేశ్వరుఁడు నిర్గుణుఁడని చెప్పఁబడెను. నీటిచేఁ దామరాకువలె కర్మఫలముచే నంటఁబడఁడు. కర్మల నాశ్రయించిన రెండవవాఁడగు జీవుఁడు మోక్షము తోడను బంధముతోడను గలిసియుండును. అతఁడే జ్ఞానేంద్రియములు కర్మేంద్రియ ములు పంచ ప్రాణములు మనస్సు బుద్ధి అను పదునేడిగుంపు గల లింగశరీరముతోడను గూడి యుండును. 'తయోరన్యః పిప్పలంస్వాద్వత్త్య నశ్నన్నన్యోఽభిచాకశీతి' (శ్వే. 4_6) ఆ జీవేశ్వరులలో నొకఁడగు జీవుడు రుచి గల కర్మ ఫలమును భుజించుచున్నాడు. రెండవవాఁడగు నీశ్వరుఁడు భుజింపనివాఁడై సాక్షిగానున్నాఁడు. 'ఏకస్తథా సర్వభూతాంతరాత్మా నలిప్యతే లోక దుఃఖేనబాహ్యః' (కఠ. 5_11) సూర్యునివలె ఒకఁడైన యీశ్వరుఁడు అన్ని భూతముల లోపలనుండి లోక దుఃఖములచే బాహ్యుఁడై అంటబడఁడు. ఇత్యాది శ్రుతులు వ్యాసాదివాక్యములు స్మృతులు నిదే సంగతి చెప్పుచున్నవనిభావము.

48. సూ. అనుజ్ఞాపరిహారౌ దేహబంధాజ్జ్యోతిరాదివత్,

జ్యోతిరాదివత్=సూర్యాది జ్యోతులవలె, దేహసంబంధాత్=దేహసంబంధమువలన, అనుజ్ఞాపరిహారౌ=విధినిషేధములు గలుగును.

సూ. ఆయా స్థానములనుబట్టి సూర్యాదులు గ్రహింపఁబడినవిగను గ్రహింపరానివిగను నున్నట్లె దేహసంబంధమును బట్టి ధర్మము నాచరింపుము, హింస చేయకుము ఇత్యాది విధి నిషేధములు జీవునికువపన్నములగును.

వివ:- శుచిప్రదేశమందలి సూర్యకాంతి గ్రహింపఁదగినది అశుచిప్రదేశములందలి సూర్యకాంతి గ్రహింపరానివి. హోమాగ్ని గ్రహింపఁదగినవి, శ్మశానాగ్ని గ్రహింపరానిది గోమూత్రపురీషములు గ్రహింపదగినది, ఇతర జంతువులవి గ్రహింపరానివి సూర్యాదులు శుద్ధులై ఒకటే స్వరూపము గలవయ్యును స్థానభేదమునుబట్టి గ్రాహ్యముగను అగ్రాహ్యముగను ఉన్నటే జీవుఁడు పరిశుద్ధుఁడైనను అవిద్యాదికృత దేహసంబంధమునుబట్టి విధి నిషేధములను బొందుచున్నాఁడని భావము.

సూ- అదృష్టవశముచే జీవులకు సుఖదుఃఖములు నియమముగ గలుగునన్నచో ఈ యదృష్టమీ యాత్మది యీ యదృష్టము మఱియొక యాత్మదియను నియమములేకపోవుటవలనఁ గర్మఫలములకు సాంకర్యము గలుగక మానదు కాన జీవుని నీశ్వరుని ప్రతిబింబముగనె గ్రహింపవలయు

వివః- అదృష్టము ఆత్మయందున్నదని కాణాదులును ప్రధానమందున్నదని సాంఖ్యులును దలచుచున్నారు- వారి మతములలో అదృష్టమునకు నియమములేదు కాన ఒకరి సుఖము మఱియొకనికి ఒకరి దుఃఖము మఱియొకనికిని గలిగి సాంకర్యము గలుగునని భావము

52 మూ- అభిసంధ్యాదిష్వపిచైవం

అభిసంధ్యాదిష్వపిచైవం = రాగద్వేషాదులందునిట్లె

సూ. అదృష్టమందువలె రాగద్వేషాదులందును "నేను దానిని బొందెదను నేను దానిని త్యజించెదను" అనునియమము లేకపోవుటవలనను గర్మసాంకర్యము గలుగును గాన జీవుడు ఈశ్వరుని ప్రతిబింబమె.

53 మూ ప్రదేశాదితి చేన్నాంతర్భావాత్

ప్రదేశాత్చ = స్థానమునుబట్టి, ఇతిచేత్ = అన్నచో అంతర్భావాత్ = ఆత్మములంతర్భవించుటవలన, న=కాదు

సూ- దేహాదిస్థానభేదములఁబట్టి రాగద్వేషాదులకు అదృష్టమునకును నియమ వ్యవస్థ కలుగునన్నచో ఆత్మలు వ్యాపించి యుండునవి గాన సర్వశరీరములందును ఆత్మలు అంతర్భవించి యుండుటవలన ఈ శరీరమే యాత్మది దానిదికాదు అను నియమము లేకపోవుటవలన అట్టి వ్యవస్థ కలుగదు

వివః- కాన జీవుఁడు ఈశ్వరుని ప్రతిబింబమె గాన నాత్మ యొకటే గాని భిన్నము గాదని భావము

ఇది శ్రీ వెంకమాంబా నారాయణశాస్త్రి దంపతుల తనయుఁడగు
చర్ల గణపతిశాస్త్రిచే అనువదింపఁబడిన
బ్రహ్మ మీమాంసా దర్శనమందు ద్వితీయాధ్యాయమున
పంచమహా భూతజీవశ్రుతి విరోధపరిహారమను
మూడవ పాదము

 139

కాదశః (బృ - 3-9-4) అని పదునొకండుగను సర్వేషాం స్పర్శానాంత్వగే కాయతనం (బృ- 2-4-11) అని పన్నెండుగను 'చక్షుశ్చ ద్రష్టవ్యం' (బృ 4,8) అని పదుమూండుగను జెప్పంబడెను । "సప్త ప్రాణాః ప్రభవంతి తస్మాత్" (ముండ, 2,1,8) 'సప్త వై శీర్షణ్యాః ప్రాణా (తై, సం, 5,1,7,1) అని శ్రుతులు ఈ సూత్రము పూర్వపక్ష సూత్రము

6, సూ, హస్తాదయస్తు స్థితేఽతో నైవమ్

హస్తాదయఃతు=హస్తాదులై యున్నవి, స్థితే=ఇట్లుండగా, అతఃనఏవం =ఏడని ఇట్లనరాదు

సూ, శ్రుతులందు ఏడింటికంటె నెక్కువగా హస్తములు మొదలగు ప్రాణములున్నట్లు తెలియుటవలనను ఎక్కువ సంఖ్యలో తక్కువ సంఖ్య యంతర్భవించును గాని తక్కువ సంఖ్యలో ఎక్కువ సంఖ్య యంతర్భవింపదు గావునను లాఘవమునుబట్టి ప్రాణము లేడే యనరాదు శ్రుతులందలి యుత్తర సంఖ్యను బట్టి పదునొకండు ప్రాణము లగును

వివ: 'దశేమే పురుషేప్రాణా ఆత్మైకాదశః [బృ, 3,9,4] పురుషుని యందు ఈ పది ప్రాణములున్నవి. ఆత్మ పదునొకండవది, ఇది యింద్రియముల ప్రకరణములోనిది గాన ఇందు ఆత్మపదమునకు మనస్సని యర్థము, శబ్దము, స్పర్శము, రూపము, రసము, గంధము అనునవి బుద్ధి భేదములు వానికివిషయములైన యింద్రియములు జ్ఞానేంద్రియములైదు పలుకుట గ్రహించుట, నడచుట, విడచుట ఆనందించుట అనునవి కర్మ భేదములు వానికి విషయములైన యింద్రియములు కర్మేంద్రియములు అయిదు అన్నిటిని గ్రహించుచు అన్ని కాలములందుండి అనేక వృత్తులు గల మనస్సు ఒకటి ఇట్లు మొత్తము పదునొకండు, ప్రాణశక్తికి తత్త్వ భేదములనుబట్టి పదునొకండే ప్రాణములు, ఏడని, ఎనిమిదని, పండ్రెండని, పదుమూడని శీర్షాదిస్థానభేదమునుబట్టి చక్షురాది రంధ్రభేదములంబట్టి చెప్పబడినవి అసలు తత్త్వమునుబట్టి పదునొకండె మనస్సు,బుద్ధి,అహంకారము చిత్తము అని మనస్సు యొక్క వృత్తులు నాలుగని చెప్పంబడెను గాని తత్త్వమును బట్టి యొక్కటె భేదకథనములో దత్త్వభేదమునుబట్టిచేయుట న్యాయముగాని స్థానాది భేదములనుబట్టి చేయుట న్యాయము గాదు గానం బ్రాణములు పదునొకండనుటయె యుక్తమని భావము

3. మూ. తత్ప్రాక్ శ్రుతేశ్చ.

తత్ప్రాక్ శ్రుతేఃచ=ఆకాశాదిపదములకంటె ముందు వినఁబడుటవలనను

సూ. 1 "ఈ బ్రహ్మమునుండి ప్రాణము పుట్టుచున్నది మనస్సు సర్వేంద్రియములును ఆకాశము వాయువు, జ్యోతిస్సు, నీళ్ళు, విశ్వమును ధరించు భూమియును' ఇత్యాది శ్రుతులలో 'పుట్టుచున్నది' మొదలగు పదములు ఆకాశాదిపదములకంటెఁ బూర్వము వినఁబడుటవల్ల ప్రాణములో సందర్భించు "పుట్టుచున్నది" ఇత్యాది పదములు తరువాతివగు ఆకాశము మొదలగువానితో సందర్భించుటవల్ల ఆకాశాదులతో సందర్భించునప్పుడు "పుటుచున్నది" ఇత్యాది పదములకు ఒకచో ముఖ్యార్థమును ప్రాణముతో సందర్భించునపుడు గౌణార్థమును జెప్పుట న్యాయముగాదు గావునను ప్రాణము పుట్టుచున్నది" అను దానికి ముఖ్యార్థమె చెప్పవలయును గాన ప్రాణము బ్రహ్మనుండి పుట్టినదె.

వివ :- 1. 'ఏతస్మాజ్జాయతే ప్రాణో మనస్సర్వేంద్రియాణిచ, ఖం వాయుర్జ్యోతిరాపఃపృథివీ విశ్వస్య ధారిణీ" (ముండ. 2-1-3) "స ప్రాణ మసృజత, ప్రాణాచ్ఛ్రద్ధాం (ప్రశ్న. 6-4) అతఁడు ప్రాణమును సృజించెను ప్రాణమునుండి శ్రద్ధను "ఏతస్మాదాత్మన స్సర్వే ప్రాణాస్సర్వే లోకాస్సర్వే దేవాస్సర్వాణి భూతానిచ వ్యుచ్చరంతి' ఈ యాత్మ నుండి సర్వ ప్రాణములు సర్వలోకములు సర్వదేవులు సర్వభూతములును బయలు దేఱుచున్నవి ఇత్యాదులందును సృజించెను బయలుదేఱుచున్నవి అను పదములకును ఒకచో ముఖ్యార్థమును ఒకచో గౌణార్థమునుజెప్పుట న్యాయము గాదు గావునను అన్నిచోట్ల ముఖ్యార్థమె చెప్పవలయును గాన బ్రహ్మము నుండి ప్రాణములు పుట్టుచున్నవనియె తెలియుచున్నదని భావము.

4. మూ. తత్పూర్వకత్వాద్వాచః

వాచః=వాక్కు మొదలైనవి, తత్పూర్వకత్వాత్=బ్రహ్మప్రకృతికము అగుటవల్ల.

సూ. 1. "అతడు తేజస్సును సృజించెను" అను ప్రకరణములో ప్రాణముల పుట్టుక చెప్పఁబడలేదుగదా అన్నచో వాక్కు ప్రాణములు మనస్సు ఇవి బ్రహ్మము ప్రకృతిగాఁగల తేజస్సు నీరు అన్నములకు

అది వాయువు అని శ్రుతి వాయువు శరీరమునుజొచ్చి ప్రాణాది పంచావస్థలనుబొంది విశేషాకారమున నుండి ప్రాణమని చెప్పఁబడుచున్నదియని చెప్పుటకేగాని ప్రాణము వాయువు ఒక్కటే యని చెప్పుటకుఁగాదని తెలియనది "సామాన్యాకరణవృత్తిః ప్రాణాద్యావాయవః పంచ" పంచ ప్రాణములు అను వాయువులు ఇంద్రియ సముదాయము యొక్క వ్యాపారమె అని సాంఖ్యుల మతము. అనేక పక్షులు గూడి యొక పంజరమును గదలించునట్లు పదునొకండింద్రియములు తమతమ పనులుచేసికొనుచు అన్నియును గూడి ప్రాణవ్యాపారము చేయునని సాంఖ్యులందురు. పక్షులవలె నింద్రియములట్లు చేయుననుటలోఁ బ్రమాణము లేకపోవుటవలనను ప్రాణవ్యాపారము శ్రవణాది వ్యాపారములకంటె విలక్షణమైనదగుటవలనను ఇంద్రియ వ్యాపారమె ప్రాణము గాదు గాన సాంఖ్యుల మతము యుక్తము గాదని భావము,

10. మూ. చక్షురాదివత్తుతత్సహ శిష్ట్యాదిభ్యః

తత్సహ శిష్ట్యాదిభ్యః=ఇంద్రియములతోపాటు శాసింపఁబడుటవలన చక్షురాదివత్తు=కన్నులు మొదలయనవానివలెనే యుండును.

సూ. కన్నులు మొదలగు నింద్రియములతోపాటు శ్రుతియందు ఉపదేశింపఁబడుట లోనగుకారణములవలనఁ గన్నులు మొదలగు నింద్రియములవలె, ప్రాణములును జీవునికి సాధనములెగాని స్వతంత్రములు గావు.

వివ:_ లోనగు కారణములు అనుదానిలోని లోనగుపదముచే ప్రాణములు నావయవములు జడములనుగాన వానికి స్వాతంత్ర్యమును లేదని భావము

11. మూ. అకరణత్వాచ్చ న దోషస్తథాహి దర్శయతి.

అకరణత్వాత్చ=ఇంద్రియము గాకపోవుటవలనను,నదోషః=దోషము లేదు, తథాహి=అట్లే, దర్శయతి=చూపుచున్నది

సూ. కన్నులు మొదలగువానికి రూపము మొదలగు విషయములున్నట్లే ప్రాణములకును విషయములుండవలయు అట్టి విషయము లేకపో

6. శ్రేష్ఠాణుత్వాధికరణము

13 సూ. అణుశ్చ.

అణుశ్చ = అణువుగూడ.

ఈ ముఖ్యప్రాణమును అణువైనదిగూడ.

వివ:- అణుత్వమన్న సూక్ష్మత్వము పరిచ్ఛిన్నత్వమును కనుకనే మరణ సమయాదులందుఁ గనిపింపదని భావము. 'సమః ప్లుషిణా సమోమశకేన సమోనాగేన సమఏభిస్త్రిభిర్లోకైస్సమోఽనేన సర్వేణ" (బృ. 1-3-22) ముఖ్యప్రాణము చిన్న పురుగుతో సమానమైనది దోమతో సమానమైనది. ఏనుఁగుతో సమానమైనది ఈమూఁడు లోకములతో సమానమైనది ఈ జగమంతతో సమానమైనది. ఇత్యాది శ్రుతులందు సమిష్టి వ్యష్టిరూపమైన హిరణ్యగర్భ స్వరూపప్రాణముచే వ్యాపకత్వము చెప్పఁబడినది గాని యాధ్యాత్మిక ప్రాణస్వరూపముచే చెప్పఁబడలేదు గాన దోషము లేదని తెలియునది

7. జ్యోతిరాద్యధికరణము

14. సూ. జ్యోతిరాద్యధిష్ఠానంతు తదామననాత్.

తదామననాత్=అట్లు చెప్పుటవలన, జ్యోతిరాద్యధిష్ఠానంతు=అగ్న్యధిష్ఠాన దేవతలె చేయును.

సూ. 'అగ్ని వాక్కు రూపముదాల్చి ముఖమును బ్రవేశించెను' ఇత్యాదులతో అగ్ని మొదలైన యధిష్ఠాన దేవతలు ఆయా యింద్రియములలోఁ బ్రవేశించి కార్యములను జేయఁగలుగుచున్నవని చెప్పఁబడుటవలనఁ బ్రాణములును అధిష్ఠాన దేవతలమబట్టియే గాని స్వతంత్రముగఁ గార్యకరణశక్తి గలిగినవిగావు.

వివ:- "అగ్నిర్వాగ్భూత్వా ముఖం ప్రావిశత్" [ఐత. 2-4] ఇత్యాదులు శ్రుతులు 15 సూ. "ఏదవఁ గన్ను ఈ కంటి యాకాశమును బ్రకాశించినప్పుడు ఆ పురుషుడు కంటినభిమానించు ద్రష్టయగును. ఆతనికిఁ గన్ను చూచుటకే యగును. మఱి గంధము వాసన చూతునని తలచు ఆ జీవుడు గంధముకొఱకు ఘ్రాణేంద్రియమును స్వీకరించును' [ఐత. 2-4] ఇత్యాది శ్రుతులనుబట్టి ప్రాణవంతుఁడు భోక్తయగు జీవుని సంబంధము గలిగినవాఁ

18- మూ- భేదశ్రుతేః

భేదశ్రుతేః=ప్రాణము వేఱుగ చెప్పు శ్రుతివలన

సూ- శ్రుతులలో వాగాదులైన యింద్రియములు పదునొకండుకంటె భిన్నముగఁ జెప్పబడుటవల్ల ప్రాణము ఇంద్రియముగాదు

19. మూ. వైలక్షణ్యాచ్చ.

వైలక్షణ్యాచ్చ=విలక్షణముగా నుండుటవలనను.

సూ. నిద్రాద్యవస్థలందు వాగాదులైన యింద్రియములకంటె విలక్షణముగనుండి దేహధారణాది కర్మలను జేయుట వలనను ప్రాణము ఇంద్రియముకంటె భిన్నమైనది గాన నది యింద్రియముగాదు.

వివ:- ప్రాణము ఇంద్రియాదులవలె ఉపకరణముఁగాదు కాని రాజునకు మంత్రివలె జీవునికి ఇంద్రియాది వ్యాపారములు చేయించునది యని భావము.

9. సంజ్ఞామూర్తిక్లృప్త్యధికరణము

10. మూ. సంజ్ఞామూర్తిక్లృప్తిస్తు త్రివృత్కుర్వత ఉపదేశాత్.

త్రివృత్కుర్వతః=ఈశ్వరుఁడె, త్రివృత్కరణముచేసినట్లు, ఉపదేశాత్=ఉపదేశించుటవలన, సంజ్ఞామూర్తిక్లృప్తిస్తు=సంజ్ఞాకల్పనయైతే ఈశ్వరునిదే

సూ. "ఇప్పుడు నేను తేజస్సు నీరు అన్నము అను నీ ముగ్గురు దేవతలను ఈ జీవాత్మ రూపముతోఁ బ్రవేశించి నామరూపములను స్పష్టపఱచెదను" అని యీ దేవత చూచెను అనియు వాటిలో ఒక్కొక్కదానిని మూటితోఁగూడిన దానినిగా జేయుదును' అనియు శ్రుతియందుఁ బరమేశ్వరుఁడె నామరూపములను జేసినట్లును త్రివృత్కరణము చేసినట్లును ఉపదేశించుట వలన పరమేశ్వరునిచేతనె నామరూపాది కల్పనము చేయఁబడుచున్నది గాని జీవునిచేఁగాదు.

భాగము మాంసమగును. అత్యంత సూక్ష్మ భాగము మనస్సగును. మూత్రము రక్తము ప్రాణము ఇవి నీటికార్యములనియు, ఎముక మజ్జ వాక్కులు తేజఃకార్యములనియుఁ దెలియునది.

మూ. వైశేష్యాత్తు తద్వాదః తద్వాదః

వైశేష్యాత్తు = ఆయా భూత భాగము లెక్కువగా నుండుట వలన, తద్వాదః = ఆయా వ్యవహారము, తద్వాదః = ఆయా వ్యవహారముఁ గలుగును

సూ. త్రివృత్కరణము చేయఁబడిన యా యా భూతభాగములందు ఆయా భూతముల భాగములు విశేషముగ నుండుటవలన ఆయా భూతముల వ్యవహారము కలిగినది. ఆయా భూతముల వ్యవహారము గలిగినది.

ఇది
శ్రీ వెంకమాంబా నారాయణశాస్త్రి దంపతుల తనయుఁడగు
చర్ల గణపతిశాస్త్రిచే అనువదింపఁబడిన
బ్రహ్మ మీమాంసా దర్శనమందు ద్వితీయాధ్యాయమున
లింగశరీర శ్రుతి విరోధపరిహారమను
మూఁడవ పాదము

అను శ్రుతికి "కర్మవాసనా పురస్కృతమైన భావిదేహము బుద్ధిలోఁ దోఁచగా ఆభావనాధైర్యముచే భావిదేహమును భావించుచున్నాఁడను భావమే చెప్పఁ గొనవలయును గాన సాక్షాత్తుగా దేహాంతరమును గ్రహించుట యని తాత్ప ర్యము కాదు కాన ఈ శ్రుతి విరోధింపదని తెలియునది.

2. మూ- త్ర్యాత్మకత్వాత్తు భూయస్త్వాత్.

త్ర్యాత్మకత్వాత్తు=భూతత్రయాత్మకమగుట వల్లనె, భూయస్త్వాత్ =అధిక్యమునుబట్టి జలవ్యవహారము చేయఁబడినది.

సూ- ప్రశ్న ప్రతివచనరూపమైన పై శ్రుతులందు జలములె పురుషా కారమును బొందునని చెప్పుటచేతను త్రివృత్కరణ శ్రుతినిబట్టి జలములు శరీరములును, భూమి, జల తేజోరూపభూతములు మూఁడింటి రూపమైన వగుటచేతను 'సూక్ష్మభూతములతోఁగూడినవాఁడై జీవుఁడు వెళ్లుచున్నా" డనుట యెట్లు సంభవించునన్నచో మూఁడు భూతములతో నిండిన శరీ రములతో నిండిన శరీరమునందు రసరక్తాది ద్రవజల భాగము ఎక్కుగా నుండుటవలన అట్లు వ్యపదేశింపఁబడినది గాన దోషము లేదు

3. మూ- ప్రాణగతేశ్చ

పా ణగతేఃచ=ప్రాణగమనము చెప్పఁబడుటవలనను

సూ. 1- "శరీరము వీడిపోవుచున్న యీ జీవుని అనుసరించి ప్రాణ ము పోవుచున్నది ప్రాణము అనుసరించి పోవుచుండఁగా సర్వప్రాణ ములు దాని ననుసరించి పోవుచున్నవి' అని శ్రుతియందుఁ బ్రాణములు జీవుని వెంటఁ బోవునని చెప్పఁబడుట వలనను వాని కాశ్రయములగు సూక్ష్మభూతములు లేకుండఁ బ్రాణములుండుట సంభవింపదు గాన జీవు నితోఁగూడ సూక్ష్మభూతములు పోవుచున్నవని సిద్ధించుచున్నది.

వివ:- 1. 'తముత్క్రామంతం ప్రాణోఽనూత్క్రామతి ప్రాణము త్క్రామంతం సర్వేప్రాణా అనూత్క్రామంతి" (బృ. 4-4-2) అని శ్రుతి.

4. మూ. అగ్న్యాదిగతిశ్రుతేరితిచేన్న భాక్తత్వాత్.

అగ్న్యాదిగతిశ్రుతేః=అగ్న్యాదులనుబొందుచున్నవను శ్రుతినిబట్టి, ఇతి చేత్=అన్నచో, భాక్తత్వాత్=అదిగౌణార్థకమగుటవలన, న=శ్రుతివిరోధము లేదు.

వివ:- 1. అసౌవాలోకో గౌతమాగ్ని ....తస్మి న్నేతస్మిన్నగ్నౌ దేవాః శ్రద్ధాంజుహ్వతి" (ఛాం. 5-4-2) 2. "శ్రద్ధావా ఆపః" అని శ్రుతులు. "అపోహాస్మైశ్రద్ధాం సంనమంతే పుణ్యాయకర్మణే" (జలములెగదా ఈ యజమానునికొఱకు శ్రద్ధను బుట్టించుచున్నవి) అని శ్రుతినిబట్టియు శ్రద్ధకు గారణమైన జలములను శ్రద్ధయనియు వ్యవహరించుటయు దోషముగాదు జలములు శ్రద్ధయని చెప్పఁబడినవని భావము.

6. మూ. అశ్రుతత్వాదితిచేన్నేష్టాది కారిణాం ప్రతీతేః

అశ్రుతత్వాత్=జలశక్తులతోడి జీవులు పోవుచున్నారని వినఁబడక పోవుటవల్ల, ఇతిచేత్ = అన్నచో, ఇష్టాదికారిణాం = యాగాదులను జేసిన వారికి, ప్రతీతేః=స్వర్గాదులు తోఁచుటవలన, న=దోషములేదు.

సూ 1. జలములు పురుషశబ్దవాచ్యమైన రూపము గలవగుచున్నవి అను శ్రుతియందు జలములె యగుచున్నవనియెగాని జలశక్తులతోఁగూడిన జీవులు పోవుచున్నారని వినఁబడకపోవుట వలన జీవులు సూక్ష్మభూతములతోఁగూడి పోవుచున్నారని చెప్పరాదన్నచో 2. పిదప ఏగృహస్థులు తమ గ్రామమున ఇష్టాపూర్తములను, దానమును గురుసేవాదులను ఉపాసించుచున్నారో వారు ధూమమును బొందుచున్నారు. అని మొదలుపెట్టి 3. వారు క్రమముగా ధూమాదులద్వారా ఆకాశమునుండి చంద్రుని బొందుదురు. ఈ చంద్రుఁడే వారికి రాజు ఇత్యాది శ్రుతులతో చెప్పినదానినిబట్టి యాగములు చేసినవారికి స్వర్గాదిలోకములు గలుగునని తోఁచుచుండుటవలన అక్కడ జీవులను పదము లేకున్నను జీవులె పోవుచున్నారని తోఁచుచున్నది గాన దోషము లేదు.

వివ:- 'ఆపః పురుష వచసోభవంతి' 2. అథ య ఇమేగ్రామ ఇష్టాపూర్తే దత్తమిత్యుపాసతే తేధూమమభి సంభవంతి" (ఛాం. 5-10-3) 3. ఆకాశాచ్చంద్రమసమేషసోమోరాజా (ఛాం. 2-10-4) అని మూలశ్రుతులు. పెరుగు, నేయి మొదలగునవి హోమము చేయఁబడి కర్మలద్వారా యపూర్వమను సంస్కారరూపముగా యాగకర్తలను కర్మలు చేసినవారిని ఆశ్రయించి మరణకాలమున వారితోఁ బోవుచున్నవని భావము.

వుదురని భావము. కనుకనే స్వర్గకామోయజేత స్వర్గమందు గోరికకల వాఁడు యాగము చేయవలయు ఇత్యాది విధులు సార్థకమగును. అట్లు గానిచో దేవతలె జీవులను తిన్నచో వారికింక యాగమువలన స్వర్గమెట్లు లభించును. కాన జీవులు సూక్ష్మభూతములతోఁగూడినవారై శరీరాంతము లను బొందుదురనుట యుక్తమె యని దెలియునది.

2. కృతాత్యయాధికరణము

8. మూ. కృతాత్యయేఽనుశయవాన్ దృష్టస్మృతిభ్యాం యథేతమనేవంచ.

కృతాత్యయే=చేసినపుణ్యకర్మ నశింపఁగా, అనుశయవాన్=సంచిత కర్మగలవాఁడై. యథేతం=వెళ్ళినట్లుగాని, అనేవంచ=మరొకదారినిగాని, దృష్టస్మృతిభ్యాం=శ్రుతిస్మృతులనుబట్టి భూలోకమును ప్రవేశించును.

సూ. చేసిన పుణ్యకర్మలు నశింపఁగా భుజింపఁగా మిగిలిన సంచిత కర్మ కలవాఁడై తాను వెళ్ళిన మార్గముగుండఁగాని మార్గాంతరముగుండఁ గాని భూలోకమును మరలఁ బ్రవేశించుచున్నాఁడని శ్రుతి స్మృతులఁబట్టి తెలియుచున్నది.

వివ:- 'యథేత మాకాశ, మాకాశాద్వాయుం, వాయుర్భూత్వాధూమోభవతి, ధూమోభూత్వా అభ్రంభవతి,అభ్రంభూత్వా మేఘోభవతి మేఘోభూత్వా ప్రవర్షతిత ఇహ వ్రీహియవా ఓషధివనస్పతయస్తిలమాషా ఇతిజాయంతే అతోవై ఖలు దుర్నిష్ప్రపతరం (ఛాం. 5-10-5) పుణ్యము క్షీణింపఁగాఁ దిరిగి ఈయాకాశమును పొంది,ఆకాశమునుండి వాయువై వాయువునుండి పొగయగును పొగయై, అభ్రమగును. అభ్రమై మేఘమగును మేఘమై వర్షించును. అది భూమియందు వడ్లు, యవలు, ఓషధులు, చెట్లు నువ్వులు, మినుములుగా పుట్టుదురు అవి భక్షించి రేతో రూపము పొంది యిందుండి క్రమముగ పొందరాని మనుష్యాది జన్మలు పొందుదురు. "తద్యఇహరమణీయ చరణా అభ్యాశో హయత్తే రమణీయాం యోనిమాపద్యేరన్ బ్రాహ్మణయోనిం వా క్షత్రియయోనిం వావైశ్యయోనింవాఅథ యఇహ కపూయచరణా అభ్యాశోహ యత్తే కపూయాం యోనిమాపద్యేరన్శ్వయోనిం వాచండాలయోనింవా (ఛాం. 5-10-7) పుణ్యమునసుభవించినపిదప శుభమైనయాచరణము గలవారు శుభజన్మనుగాని బ్రాహ్మణజన్మముగాని, క్షత్రి

11. మూ. సకృతదుష్కృతే ఏవేతితు బాదరిః

సుకృతదుష్కృతే ఏవేతి = ఆచరణమనఁగా పుణ్యపాపములే యని, బాదరిః = బాదరియనెను.

సూ. బాదరి మాత్రము ఆచరణమనఁగా సుకృత దుష్కృతములె యగుననెను.

3. అనిష్టాదికార్యధికరణము

12. మూ. అనిష్టాదికారిణామపిచ శ్రుతమ్.

అనిష్టాదికారిణాం అపిచ = యాగాదులు చేయనివారికిఁగూడ, శ్రుతం = చంద్రలోకగమనము శ్రుతమగుచున్నది.

సూ. "ఎవరైతే ఈ లోకమునుండి పోవుచున్నారో వారందఱును చంద్రలోకమునె పొందుదురు" అని శ్రుతిలో వినఁబడుచున్నదిగాన యాగాది కర్మలు చేసినవారలెగాక యాగాది కర్మలు చేయనివారు గూడ చంద్రలోకమును బొందుదురని చెప్పవలయును.

వివ:- ఇది పూర్వపక్షసూత్రము 1. యేవై కేచాస్మాల్లోకాత్ప్రయంతి చంద్రమసమేవతే సర్వేగచ్ఛంతి' (కౌషీ. 1-2) అని శ్రుతి.

13. మూ. సంయమనేత్వనుభూ యేతరేషా మారోహావరోహౌ తద్గతి దర్శనాత్

సంయమనేతు = యమలోకమునందైతే, అనుభూయ = యాతనలననుభవించి, ఇతరేషాం = యాగాదులు చేయనివారికి, తద్గతిదర్శనాత్ = యమలోకగతి చూపుటవలన, ఆరోహావరోహౌ = భూలోక యమలోకములకు రాకపోకలు గలుగును.

సూ. యాగాది కర్మలు చేయనివారు యమలోకమునకుఁ బోదురని శ్రుతి చూపుచుండుటవలన వారు యమలోకమున యాతనలననుభవించి యీ లోకమునకు వచ్చుచున్నారు. వారికీరీతిగా భూలోకయమలోకములకు రాకపోకలు గలుగుచున్నవి గాన అందఱు చంద్రలోకమునకుఁ బోదురనుట యుక్తముగాను.

వివ:- 'నసాంపరాయః ప్రతిభాతిబాలం ప్రమాద్యంతం విత్తమోహేన

17- మూ- విద్యాకర్మణోరితితు ప్రకృతత్వాత్

ప్రకృతత్వాత్=ప్రస్తుతమగుటవలన, విద్యాకర్మణోఃఇతితు = ఉపాసనలు, కర్మలకు మాత్రమె ఆ రెండు మార్గములుగలుగును.

సూ. 1. ఇష్టాపూర్తములను విద్యను బొందనివారు ఈ రెండు మార్గములలో (పంచాగ్ని విద్యోపాసనవల్లఁ గలుగు దేవయాన మార్గములోను కర్మలవలనఁ గలుగు పితృయాణ మార్గములోను) నే మార్గముచేతను బ్రహ్మలోకమునకుఁగాని చంద్రలోకమునకుఁగాని పోవుదురు. ఈ క్షుద్ర ప్రాణులు చావుఁబుట్టుకలలో మరలఁ మరలఁ దిరుగుచుండును. పుట్టుము చావుము అను నియ్యదె మూఁడవస్థానము. కనుక ఈ ప్రాణులు పుట్టుచు చచ్చుచు నీ లోకమందె యుండుచుండును గాన ఈ పితృయాణమునఁ గలుగు చంద్రలోకము నిండిపోదు అను నీ శ్రుతిలోని ఈ రెండుమార్గములు అనుదానికి, బ్రస్తుత ప్రకరణమునుబట్టి పంచాగ్ని విద్యోపాసనవలనఁ గల్గు పితృయాణమార్గమును ఈ రెండే యుక్తమగును గాన పంచాగ్ని విద్యను ఉపాసింపక యాగాది కర్మలు చేయక నీచకర్మలు చేయువారు ఈ మూఁడవ మార్గమగు చావుఁబుట్టుకలతోఁ గూడిన యా లోకమునె పొందుదురని తెలియవలయును.

వివ:- 1. అథైతయోః పథోర్నకతరేణచనః తానీమానిక్షుద్రాణ్యసకృదావర్తీని భూతాని భవంతి జాయస్వమ్రియస్వేత్యే తత్తృతీయంఁ స్థానం తేనాసౌలోకో నసంపూర్యతే (ఛాం. 5-10-8) అని శ్రుతి. పంచాగ్నులు = ద్యులోక, మేఘ భూమి, పురుష, వనితాగ్నులు (చూ. 3అ. 1పా. 1సూ.)

18. మూ. నతృతీయో తథోపలబ్ధేః

తథా=అట్లు, ఉపలబ్ధేః=ఉపలబ్ధమగుటవలన, తృతీయే=మూఁడవ మార్గమందు, న=హోమనియమములేదు.

సూ. "ఇట్లు అయిదవ వనితాగ్నియందు రేతోరూపమైన హోమద్రవ్యమును హోమము చేయఁగా జలములు పురుషశబ్ద వాచ్యమయిన రూపము గలవగుచున్నవి" అని శ్రుతియందు చెప్పఁబడిన ప్రకారము హోమము చేయకయే చావుఁబుట్టుకలతోఁ గూడిన మూఁడవ మార్గమును బ్రవేశించినవారికి దేహప్రాప్తి యుపలబ్ధమగుటవలన వారుదేహము పొందుటకు హోమము చేయవలయునను నియమమక్కఱలేదు.

21. మూ. తృతీయ శబ్దావరోధః సంశోకజస్య.

సంశోకజస్య = స్వేదజసృష్టికి, తృతీయశబ్దావరోధః = మూడవదగు ఉద్భిజ్జపదములో నంతర్భావము.

సూ. అండజములు, జీవజములు ఉద్భిజ్జములు అని శ్రుతియందు మూఁడు రకముల సృష్టియె గాని నాల్గవరకమగు స్వేదజసృష్టి చెప్పఁబడ లేదే యన్నచో ఉద్భిజ్జములనఁగా పైకిఁ జీల్చుకొని వచ్చునవి యర్థము గాన చెట్లు ఎట్లు భూమిని జీల్చుకొని వచ్చినవో యట్లే స్వేదజములునీటిని జీల్చుకొని వచ్చునవి గాన సామ్యమునుబట్టి ఉద్భిజ్జపదముచేతనే స్వేదజములు గ్రహింపఁబడుచున్నవి గాన దోషములేదు.

4. స్వాభావ్యాపత్త్యధికరణము

22. మూ. తత్స్వాభావ్యాపత్తిరుపపత్తేః

ఉపపత్తేః = ఉపపన్నమగుటవలన, తత్స్వాభావ్యాపత్తిః = ఆకాశాదులతో సమానభావమును పొందును.

సూ. యాగాది కర్మలు చేయువారు చంద్రలోకమును బొంది పుణ్యమునశింపఁగాఁ దిరిగి భూలోకమును బొందునపుడు యుక్తియుక్తమగుట వలన ఆకాశాదులతో సమానభావమునె పొందుదురు గాని యాకాశాది స్వరూపములఁ బొందరు.

వివ:- అథైతమే వాధ్వానం పునర్నివర్తంతే యథేత మాకాశ మాకాశాద్వాయుం వాయుర్భూత్వా ధూమోభవతి ధూమోభూత్వా అభ్రంభవత్యభ్రంభూత్వా మేఘోభవతి మేఘోభూత్వా ప్రవర్షతి (ఛాం. 10-5) మఱి చంద్రలోకమునకుఁ బోయినవాఁడు పుణ్యము నశింపఁగా పోయిన మార్గముననే తిరిగి మరలుదురు. వారు ఈ యాదేశమును బొంది ఆ యాకాశమునుండ వాయువును బొంది వాయువునుండి ధూమమై ధూమము నుండి యభ్రమై యభ్రము నుండి మేఘమై మేఘము నుండి వర్షించును ఇట తిరిగివచ్చునప్పుడు ఆకాశవాయ్వభ్రమేఘాదులతో సమానములగు భావమును బొందుదురని లక్షణచే గ్రహింపవలయునని భావము.

23. మూ. నాతిచిరేణ విశేషాత్.

గలుగనేరవు జీవులు వడ్లు యువలు మొదలగువానిరూపమెుంది సుఖదుఃఖాదు లను బొందుచుందురన్నచో వడ్లు మొదలగునవి కోసినప్పుడు చీల్చఁబడి నపుడు తినఁబడినపుడు వాని యందలి జీవులు లేచిపోదురుగదా అప్పుడు వారు స్త్రీ పురుష రేతోరూపములను పొందుట యెట్లు సంభవించును. అట్లు రేతోరూపము పొందనపుడు "యో యోహ్యన్న మత్తి యోరేతః స్త్రియాం సించతి తద్భూయ ఏవభవతి" (ఛాం- 5-10-6) ఎవ్వడెవ్వఁడు వడ్లు యవలు మొదలగు నన్నములు భుజించునో భుజించిన యన్నము యా రేతోరూపము పొందఁగా ఆ రేతస్సు నెవ్వఁడు స్త్రీ యందుంచునో వాని రూపమునె కర్మ మిగిలిన జీవులు తిరిగి తిరిగి పొందుదురు అని శ్రుతి వచ నము ఎట్లు సందర్భించును? కాన జీవులు వడ్లు మొదలగువానితో సంశ్లే షమువెగాని తద్రూపము పొంది సుఖదుఃఖాదులను బొందరు. దీనిని బట్టి వడ్లు యవలు మొదలగునవి యనుభవయోగ్యములు గాకపోవు. పాప బల మునుబట్టి స్థావరరూపమును బొందిన యితర జీవులకు అవి భోగస్థానము గావచ్చును గాని చంద్రలోకమునుండి దిగువారు మాత్రము స్థావర భావ మును బొందరని తెలియునది.

25. మూ. అశుద్ధమితిచేన్న శబ్దాత్.

అశుద్ధంఇతిచేత్=వైదికపశుహింస దుష్టమన్నచో, శబ్దాత్=వేదప్రమా ణమువలన, న=దుష్టముగాదు.

సూ. పశుహింసాసంబంధమువలన వేదోక్త యజ్ఞకర్మలుకూడ దుష్టమగు టచే అనిష్టఫలము గలుగవచ్చును గాన పుణ్యకర్మ శేషింప మిగిలిన కర్మ లనుబట్టి వడ్లు, యవలు మొదలగువానితో సంశ్లేషము మాత్రమెగాక వడ్లు యవలు మొదలగువాని జన్మమునె చంద్రలోకమునుండి దిగిన జీవులు పొంది సుఖదుఃఖాదులను బొందుదురన్నచో ధర్మాధర్మవిషయక విజ్ఞానము అతీంద్రియ జ్ఞానమూలకము గాన అది శాస్త్రమువలననె సిద్ధించుటచే అట్టి శాస్త్రములకు మూలమగు శ్రుతిప్రమాణమునుబట్టి వేదోక్త పశుహింస దుష్ట ముగాదు గాన వడ్లు మొదలగువానితో సంశ్లేషమెగాని వాని జన్మనుపొంది జీవులు సుఖదుఃఖాదులను బొందరు.

విశ:- "న హింస్యాత్సర్వా భూతాని" ఏభూతములను హింసింపరాదు అను శ్రుతి సామాన్యమైనది. 'అగ్నిషోమీయం పశుమాలభేత' అగ్ని యు

27. సూ. యోనేశ్శరీరమ్.

యోనేః=యోనివల్ల, శరీరమ్=శరీరముగును.

సూ. పిదప యోనియందు రేతస్సు ఉంచఁబడఁగా అందుండి శరీరము పుట్టుచున్నది.

వివ:- "శుభమైన యాచరణముగలవారు" అను పూర్వోక్త శ్రుతిని బట్టి పుణ్యము నశింపఁగా చంద్రలోకమునుండి దిగి మిగిలిన కర్మలను అనుభవించుటకు జీవులు ఆయా శరీరములను బొందుదురని తెలియుచున్నది. అంతియెకాని వడ్లు యవల రూపమును బొందినపుడు జీవులు సుఖదుఃఖాదులను బొందరు. కనుక ఆ జీవులు వడ్లు యవలు మొదలగువానితో సంబంధమును పొందుటసె వారి పుట్టుకగా గ్రహింపవలయును.

ఇట్లు స్వర్గనరకములకు రాకపోకలకుఁ గారణమైన పుణ్యపాపముల బంధింపఁబడక బ్రహ్మవిచారముచేసి ముక్తి పొందవలయునని ఈ పాదమునకు తాత్పర్యము.

ఇది

శ్రీ వెంకమాంబా నారాయణశాస్త్రి దంపతుల తనయుఁడగు
చర్ల గణపతిశాస్త్రిచే అనువదింపఁబడిన
బ్రహ్మ మీమాంసా దర్శనమందు మూఁడవయధ్యాయమున
వైరాగ్యమునకు జీవుల రాకపోకల విచారణ యను
మొదటి పాదము

కార్త్స్న్యేన=పూర్తిగా దేశకాలాదులు, అభివ్యక్తిస్వరూపత్వాత్=వ్యక్తముగాని స్వరూపము గలుగుటవల్ల, మాయామాత్రంతు=స్వప్న విషయములు మాయామాత్రములు.

సూ. రథాది స్వప్న విషయముల స్వరూపము పూర్తిగా తత్తద్దేశకాలములందుండక పోవుటవలనను మెలకువయందు ఆ విషయములకు బాధ కలుగుటవలనను రథాది స్వప్న విషయములు మాయామాత్రములెగాని వాస్తవికములు గావు.

వివ:- ఇది సిద్ధాంత సూత్రము. స్వప్న విషయములు వాస్తవికములన్నచో స్వప్నమునం గనిపించిన యా రథాదులు ఏకాలమందైనను నే దేశమందైనను మెలకువవచ్చినప్పుడును ఉండవలసి వచ్చును స్వప్నములో ఒకచోట నుండి యనేక దేశములు దిరిగివచ్చినట్లుగ లోకమున అనుభవమున లేవు గాన వాస్తవికములు గావని భావము. "బహిః కులాయా దమృతశ్చరిత్వాసఈయతేఽమృతో యత్రకామం" (బృ. 4-3-12) ఈ పురుషుండు మరణము లేనివాండై శరీరముకంటె వెలుపల సంచరించి కామములున్నచోటకు పోవుచున్నాండు అను శ్రుతికి "పురుషుండు శరీరమందున్నను దానివలనం బ్రయోజనము బొందక శరీరమునుండి వెలుపలకుం బోయినవాండువలెనగుచున్నాండు" అని గౌణముగా వ్యాఖ్య చేసికొనవలయును. అప్పుడు ఈ శ్రుతి పై విషయమునకు విరోధింపదని తెలిసికొనవలయును.

4. మూ- సూచకశ్చహి శ్రుతే రాచక్షతే చతద్విదః

తద్విదః=స్వప్న ఫలవేత్తలు, ఆచక్షతే = చెప్పుచున్నారు గానను శ్రుతేః=శ్రుతినిబట్టి. సూచకఃచ=శుభాశుభ సూచకమగును గూడ.

సూ. "(1) కామ్యకర్మలు చేయునప్పుడు స్వప్నమున స్త్రీని జూచినచో ఆ స్వప్న నిదర్శనమునుబట్టి వానికి కర్మలు సిద్ధించును" ఇత్యాది శ్రుతులబట్టి స్వప్నఫలవేత్తలు స్వప్నము రాంబోవు శుభాశుభ ఫలములను సూచించునని తెలుపుదురు కాన స్వప్న దృశ్యములగు వస్తువులు వాస్తవికములు గాకున్నను వానినిబట్టి కలుగు ఫలములు సత్యములగునని తెలియునది.

వివ:- (1) యదా కామ్యేషు కర్మసు స్త్రియం స్వప్నేషుపశ్యతి

సూ. (1) "నిద్రించు జీవుండు ఎప్పుడు ఎట్టి స్వప్నమును జూడండో యప్పుడు ఆనాడుల యందును ఈ పరమాత్మయందును ఏకీభవించుచున్నాండు" అను శ్రుతినిబట్టి స్వప్నములుగాంచని సుషుప్తిస్థానమును జీవుడు నాడులందును హృదయమునకుం జుట్టుకొనియున్న పెద్దపేగు నందును దానిద్వారా పరమాత్మయందును సుషుప్తిని బొందుచున్నాండు.

వివ:- (1) "తాను తదాభవతి యదాసుప్త స్స్వప్నం నకంచన పశ్యత్యథాఽస్మిన్ ప్రాణఏకై కథాభవతి" (కౌషీ. 4-19) అని శ్రుతి. ఇందలి ప్రాణపదము పరమాత్మపరమైనది. (చూ. 1అ. 2పా. 28 సూ.)

8. మూ. అతః ప్రబోధోఽస్మాత్.

అతః=కనుక, అస్మాత్=ఈ పరమాత్మనుండి, ప్రబోధః=మేలంకువ

సూ. జీవుండు నాడులు మొదలగు వానిద్వారా పరమాత్మ యందే సుషుప్తిని బొందుచున్నాండుగాన ఆ పరమాత్మ నుండియె యితనికి మేలకువ గలుగుచున్నది.

వివ:- "యథాగ్నేః క్షుద్రా విస్ఫులింగా వ్యుచ్చరంత్యేవమే వాస్మాదాత్మనః సర్వే ప్రాణాః" (బృ. 2-1-20) అగ్ని నుండె యెట్లు చిన్నచిన్న నెఱసులు బయలుదేఱుచున్నవో యట్లే యీ యాత్మనుండి సర్వేంద్రియములు బయలుదేఱుచున్నవి. 'సత ఆగమ్య న విదుః సత ఆగచ్ఛామహే" (ఛాం. 6-10-2) సత్తు నుండి వచ్చియు సత్తునుండి వచ్చుచున్నామని జీవులు తెలియరు ఇత్యాది శ్రుతులు ఆత్మనుండి మేలంకువ గలుగునట్లు చెప్పుచున్నవి.

3. కర్మానుస్మృతి శబ్దవిధ్యధికరణము

9. మూ. స ఏవతు కర్మానుస్మృతి శబ్ద విధిభ్యః

కర్మానుస్మృతి=కర్మలను స్మరించుటవలన, శబ్ద విధిభ్య= శ్రుతివిధానములంబట్టియు, స ఏవతు= ఆ జీవుండే మేల్కొనును

సూ. సుషుప్తావస్థకుం బూర్వము జీవుండు తా నేయే కర్మములను జేసెనో యా కర్మలచే నిద్రించి లేచిన పిదపం గూడ స్మరించి చేయుచుండుట వలనను, (1) "మరల జీవుండు ఆయా యింద్రియస్థానములను

సూ. కొన్ని చోట్ల శ్రుతులందు సగుణరూపము గలదని చెప్పఁబడి నను అన్ని శ్రుతులందును ఒకే విధముగ నిర్గుణమని చెప్పబడుటచే ఉపాస్థానముఁనుబట్టి కూడఁ బరబ్రహ్మము సగుణ నిర్గుణ రూపమైన యుభయ చిహ్నములు గలది గాదు.

వివ:- ఇంక సుషుప్త్యాద్యవస్థలందు జీవుఁడేకీభవించు బ్రహ్మస్వరూపము తెలుపఁబడుచున్నది. "సర్వకర్మా సర్వ కామః సర్వగంధః సర్వ రసః (ఛాం. 3-14-2) బ్రహ్మము అన్ని కర్మలు గలది అన్ని కోరికలు గలది అన్ని వాసనలు గలది అన్ని రసములు గలది ఇత్యాది శ్రుతులు సగుణత్వ ప్రతిపాదకములు "అస్థూల మనణ్వహ్రస్వమదీర్ఘం" (బృ. 3-8-8) బ్రహ్మము స్థూలమైనది కాదు, అణువుగాదు పొట్టిదిగాదు పొడుగుది గాదు "ఇత్యాదిశ్రుతులు నిర్గుణత్వ ప్రతిపాదకములు, బ్రహ్మస్వరూపమును దెలుపునట్టి "అశబ్దమస్పర్శ, మరూప, మవ్యయం" (కఠ. 3-15- ముక్తికో 2-72) బ్రహ్మము శబ్దములేనిది రూపములేనిది మార్పులేదు ఇత్యాది శ్రుతి వాక్యములందు ఎట్టి గుణములు లేనట్లు చెప్పఁబడుటచే బ్రహ్మము నిర్గుణ మని ఉపాధులగు దృశ్యమాన ప్రపంచము భ్రమమూలకముగాన మిథ్య యనియు భావము. స్వచ్ఛస్వరూపమైన స్ఫటికము లత్తుక జేగురురంగు మొదలగు వాని సంబంధమువల్ల అస్వచ్ఛము గానట్లె నిర్గుణమగు బ్రహ్మము ఉపాధివశమువల్ల సగుణము గాదని భావము.

12. మూ. నభేదాదితిచేన్న ప్రత్యేక మతద్వచనాత్.

భేదాత్=భేదోక్తివల్ల, న=సగుణముగాదనరాదు, ఇతిచేత్= అన్నచో, ప్రత్యేకం=ప్రత్యేకముగా, అతద్వచనాత్=అట్లు చెప్పక పోవుటవలన, న= సగుణముగాదు.

సూ. "బ్రహ్మము నాలుగుపాదములుగలది. పదునాలుగుకళలుకలది కర్మఫలములఁ బొందించునదే, మూఁడు లోకములె శరీరముగఁ గలది వైశ్వానరమను పేరు గలది" అనియిట్లు ఉపాసనా విద్యయందు బ్రహ్మము భిన్నభిన్నముగఁ జెప్పఁబడుటవలన "బ్రహ్మము సగుణమైనది గాదని చెప్పగా"దన్నచో "ఈభూమియందుఁ దేజోమయుఁడై యమృతమయుడై యుగపురుషుఁడును ఈ శరీరమునఁ దేజోమయుఁడై యమృతమయుఁడై యున్న పురుషుడును గూడ ఆ పరమాత్మయే" అనిశ్రుతి, భిన్నభిన్నమైన

సూ. ఆకాశమంతటను వ్యాపించిన సూర్యచంద్రుల ప్రకాశము ఆయాయుపాధులలోఁబడి ఋజుత్వవక్రత్వాది రూపములను బొందునట్లు బ్రహ్మమును భూమిమొదలయునయుపాధిరూపములనుబొందినదై యుపాసనకై యుపయోగపడుచున్నదిగాన బ్రహ్మమునకు సాకారాది విషయమును దెలుపు శ్రుతులు వ్యర్థములుగావు.

16. మూ. ఆహచ తన్మాత్రం

తన్మాత్రం=చైతన్యమాత్రముగ, ఆహచ=శ్రుతిచెప్పెను గూడ

సూ. '(1) ఓమైత్రేయీ! లోపలఁగాని వెలుపలఁగాని వేఱొకరసము లేక యుప్పు గడ్డయంతయు నుప్పురసముతో నిండినట్లే ఈ పరమాత్మయు లోనను పైనను వేఱురసములు లేక సమస్తమును గేవల చైతన్యమాత్రమై యున్నది" అని శ్రుతియు పరమాత్మ చైతన్యమాత్రమై విలక్షణరూపాంతర రహితమై నిర్విశేషమై యున్నదని చెప్పెనుగూడఁ గాన బ్రహ్మము నిరాకారమైనదే.

వివ :- "(1) సయథా సైంధవఘనోఽనంతరోఽబాహ్యః కృత్స్నో రసఘన ఏవైవంవా అరేఽయమాత్మానంతరోఽబాహ్యః కృత్స్నః ప్రజ్ఞానఘనఏవ" (బృ. 4-5-13) అని శ్రుతి.

17 మూ. దర్శయతిచాథో అపిస్మర్యతే.

దర్శయతిచ=శ్రుతిచూపుచున్నది, అథోఅపి=మరియు, స్మర్యతే= స్మృతులచే స్మరింపబడుచున్నది.

సూ. "1 ఆ బ్రహ్మము, తెలిసిన ప్రపంచముకంటె వేఱొకటి అది తెలియని దానికంటెను భిన్నమైనది." "2. అది కళలు లేనిది, క్రియలు లేనిది శాంతమైనది' అని శ్రుతులును "3. ఆ బ్రహ్మము ఆది లేనిది నిరతిశయమైనది. అది సత్పదార్థమనిగాని యసత్పదార్థమనిగాని చెప్పఁబడదు" 4 ఓ నారద! దేనిచే నీవు నన్ను సర్వగంధాది గుణసహితునిగఁ జూచుచున్నావో యది నేను సృజించినమాయయే. ఇట్లు నన్ను మాయాసహితునిగఁ దెలియఁదగదు' అని స్మృతులును బ్రహ్మమును నిరాకారముగఁ జూపుచుఁ దెలుపుచున్నవి.

"1 అన్యదేవ తద్విదితాదథో అవిదితాదధి (కే. 1-3) 2. నిష్కలం

అంతర్భావాత్ = ఉపాధులందు అంతర్భవించుటవలన, ఉభయసామంజస్యాత్=దృష్టాంత దార్ష్టాంతికములు రెంటికి సామంజస్యముండుట వలన ఏవం. ఇట్లు, వృద్ధిహ్రాసభాక్త్వం=వృద్ధిక్షయములఁ బొందుట అగుచున్నది.

సూ. జలము మొదలైన యుపాధులందుఁ బ్రతిబింబించిన సూర్య చంద్రులు జలమువృద్ధిపొందిన వృద్ధిపొందుచు క్షయముపొందినక్షయము పొందుచుఁగదలినఁ గదలుచున్నట్లు గనిపించినను వాస్తవముగ సూర్య చంద్రులు వృద్ధిక్షయచలనములను పొందనట్లు బ్రహ్మము వాస్తవముగ ఒక్కటయ్యును వికారము లేనిదయ్యును దేహాద్యుపాధులందు నంతర్భవించుటవలన వానిన బొందుచున్నట్లు గనిపించుచు ఉపాధిధర్మములగు వృద్ధి క్షయచలనాదులను బొందుచున్నదను సామ్యముండుటవలన దృష్టాంత దార్ష్టాంతికములకు విరోధములేదు.

వివ:- ఇది సిద్ధాంతసూత్రము

21. మూ దర్శనాచ్చ

దర్శనాత్ చ = కనిపించుటవలనను

సూ. (1) 'ఈశ్వరుఁడు రెండుపాదములుగల మనుష్యశరీరముఁలను జేసెను. నాలుగుపాదములు గల పశుశరీరమునను జేసెను. ఇట్లు కన్నులు మొదలగునవి బయలుదేఱకముఁదు ఈశ్వరుఁడు లింగశరీరము దాల్చి శరీరములను బ్రవేశించెను. '( )ఈజీవాత్మద్వారా ఈశ్వరుఁడు ప్రవేశించి ఇత్యాది శ్రుతులందు పరమాత్మయె దేహాద్యుపాధులందుఁ బ్రవేశించినట్లు గనిపించుటవలనను జలగత సూర్యచంద్ర దృష్టాంతము సరిపోవుచున్నది.

వివ:- (1) 'పురశ్చక్రే ద్విపదః, పునశ్చక్రే చతుష్పదః, పురస్సపక్షీభూత్వాపురః పురుష ఆవిశత్॥ (బృ. 2-5-18) (2) అనేన జీవేనాత్మనానుప్రవిశ్య॥ (ఛాం 6-3-?) ఇత్యాదులు శ్రుతులు.

2. ప్రకృతైతావత్త్వాధికరణము

22. మూ. ప్రకృతైతావత్త్వం సాప్రతిషేధతి తతో బ్రువీతి చ భూయః

ప్రకృతైతాక్త్వంహి = ప్రస్తుతమగు మూర్తామూర్తరూప పరిమ్మాణ

వివ:- నచక్షుషాగృహ్యతే, నాపినాచా, నాన్యైర్దేవైస్తపసాకర్మణావా [ముం- 3-1-8] బ్రహ్మము కంటిచే గ్రహింపఁబడదు వాక్కుచేఁగాని యిత రేంద్రియములచేఁగాని కర్మచేఁగాని గ్రహింపఁబడదు అని శ్రుతి "అవ్య క్తోఽయమచింత్యోఽయమవికార్యోఽయ ముచ్యతే" [గీత- 2-2-5] ఈ ఆత్మ వ్యక్తముగానిది చింతింపరానిది వికారములేనిది" అని గీత చెప్పుచు న్నదని భావము

24- మూ- అపి చ సంరాధనే ప్రత్యక్షానుమానాభ్యాం.

అపిచ=మఱియు, సంరాధనే=ధ్యానమందు, ప్రత్యక్షానుమానాభ్యాం =శ్రుతి స్మృతులనుబట్టి

సూ- భక్తి, ధ్యాన, ధారణాది సమయములందు యోగులు ఈ పరమాత్మను జూచుచున్నారని శ్రుతిస్మృతులనుబట్టి తెలియుచున్నది

వివ:- "కశ్చిద్ధీరః ప్రత్యగాత్మాన మైక్షదావృత్తచక్షురమృతత్వమి చ్ఛన్" [కఠ. 4-1] ఒకానొక ధీరుఁడు ఇంద్రియములను విషయముల నుండి మఱలించి మోక్షమును గోరుచు ప్రత్యగాత్మను జూచెను "జ్ఞానప్ర సాదేన విశుద్ధ సత్త్వస్తతస్తు తంపశ్యతే నిష్కలంధ్యాయమానః [ముం. 3-1-8] జ్ఞానవైర్మల్యముచేఁ బరిశుద్ధమైన శక్తిగలవాఁడు కళలులేని యాత్మను ధ్యానించుచుఁ జూచుచున్నాఁడు అని శ్రుతులు. యంవినిద్రా జితశ్వాసాః సంతుష్టాః సంయితేంద్రియాః, జ్యోతిః పశ్యంతి యుంజానా స్తస్మై యోగాత్మనే నమః నిద్రలేనివారై ప్రాణాయామపరులై సంతుష్టులై జితేంద్రియులై ధ్యానించుయోగులు చూచునట్టి యాత్మజ్యోతికి నమస్కా రము. యోగినస్తం ప్రపశ్యంతి భగవంతం సనాతనం యోగులు అనశాత మఁడగు భగవంతునిఁ జూచుచున్నారు. ఇత్యాది స్మృతులలోను చెప్పు చున్నవని భావము.

25. మూ. ప్రకాశాదివచ్చావైశేష్యం ప్రకాశశ్చ కర్మణ్యభ్యాసాత్

ప్రకాశాదివత్ చ=సూర్యప్రకాశాలకువలె, అవైశేష్యం=అభేదము, ప్రకాశశ్చ=ప్రకాశమును, కర్మణి=కర్మయందు, అభ్యాసాత్=అలవాటువలన

సూ. వెలుఁగు ఆకాశము, సూర్యుఁడు మొదలగునవి వేళ్లు కమండ లుపు నీళ్లు మొదలయిన యుపాధులందు వేళ్లు మొదలగువాని రూప విశే

తేజస్త్వాత్ తే=జోరూపములగుటవలన, ప్రకాశాశ్రయవత్ వా=ప్రకాశమున కాధారమగు సూర్యుడువలె నుందురు.

సూ. లోక ప్రకాశమును ప్రకాశమునకాధారమైన సూర్యుఁడు తేజోరూపములగుటవలన అత్యంతము భిన్నములును గాన యభిన్నములును గాక యున్నట్లే జీవాత్మపరమాత్మలును భిన్నములు నభిన్నములునగును.

వివ:- ఇదియుఁ బూర్వపక్ష సూత్రము.

29 మూ. పూర్వవద్వా

పూర్వవత్ వా =పూర్వమువలెనే.

సూ. పూర్వము చెప్పఁబడినట్లు వెలుఁగుఆకాశము సూర్యుడు మొదలగునవి యుపాధులనుబట్టి భిన్నముగఁ దోఁచుచున్నట్లు పరమాత్మయు దేహాద్యుపాధులనుబట్టి భిన్నముగాఁ దోఁచుచున్నదేగాని వాస్తవికమునకు భిన్నముగాదు. భేద వ్యవహార శ్రుతులన్నియుఁ బూర్వవ్యవహార ప్రసిద్ధ భేదమునే యనువదించి యభేదమునే చెప్పుచున్నవి గాన దోషములేదు.

వివ:- ఇది సిద్ధాంతసూత్రము.

30. మూ. ప్రతిషేధాచ్చ.

ప్రతిషేధాత్ చ =నిషేధించుటవలనను.

సూ. (1) "ఈ పరమాత్మకంటె క్షేత్రజ్ఞుడు చూచువాఁడు లేఁడు" (2) 'మఱి యిరందువలన ఈ పరమాత్మకంటె భిన్నమైనది లేదని లేదని యుపదేశింపఁబడినది" ఇత్యాదులందును బరమాత్మకంటె వేఱైనది లేదని నిషేధించుటవలనను జీవాత్మపరమాత్మలు అభిన్నులెగాని భిన్నులుగారు.

వివ :- "నాన్యతోఽస్తి ద్రష్టా (బృ. 3-8-11) అథాత ఆదేశో నేతి నేతి [బృ. 2-3-6]"

3. పరాధికరణము

31. మూ. పర మతస్సేతూన్మాన సంబంధ, భేదవ్యపదేశేభ్యః

సేతూన్మాన సంబంధ భేదవ్యపదేశేభ్యః=సేతువుగ, పరిమాణము గలవాఁడుగ, శరీరసంబంధము గలవాఁడుగ, భేదస్థలముల నున్నవాఁడుగ

సూ. వ్యవహారముకొఱకు ధనమును పావలాలు అర్ధలు మొదలగు వానినిగఁ జెప్పినట్లు మందబుద్ధుల యుపాసనకై పరమాత్మకు బాదాది రూపకల్పనము చేయఁబడినది.

34. మూ. స్థాన విశేషాత్ప్రకాశాదివత

ప్రకాశాదివత్=ప్రకాశాదులవలె, స్థానవిశేషాత్=స్థానవిశేషమునుబట్టి

సూ. సూర్యప్రకాశము మొదలగునవి భిన్నములు గాకపోయినను ఆయా స్థానవిశేషములను బట్టి ఆయా స్థానములకు సంబంధించినవిగను భిన్నములుగను దోచుచున్నట్లు శరీరాద్యుపాధులనుబట్టి పరమాత్మ ఆయా శరీరములకు సంబంధించినదిగను దోఁచుచున్నదేగాని వాస్తవమునకు అ పరమాత్మకంటె నన్యమేదియులేదు.

35. మూ. ఉపపత్తేశ్చ

ఉపపత్తేః చ=ఉపపన్నమగుటవలనను.

సూ. శరీరాద్యుపాధుల సంబంధమునుబట్టి భిన్నముగఁ దోఁచినను వాస్తవమునకుఁ బరమాత్మకంటె నన్యమేదియు లేదు గనుకనె (1) "పరమాత్మ తన్నుఁ దానుబొందుచున్నాఁడు" అను శ్రుతి యుపపన్నమగుచున్నది.

వివ :- 1) "స్వమపీతో భవతి" (ఛాం. 6-8-1) అని శ్రుతి.

36. మూ. తథాన్యప్రతిషేధాత్.

తథా=అట్లే, అన్యప్రతిషేధాత్=ఇతరమైన వానిని నిషేధించుటవలన

సూ. అట్లే శ్రుతులందుఁ బరమాత్మకంటె నితరమైనది. లేదని ప్రతిషేధించుటవలనను సర్వము పరమాత్మయెగాని యన్యమేదియు లేదు.

వివ:- "బ్రహ్మైవేదం సర్వం" (ఛాం. 3-14-1) ఇది యంతయు బ్రహ్మమె 'ఆత్మైవేదం సర్వం' (ఛాం. 3-15-2) ఇది యంతయు ఆత్మయె "నేహ నానాస్తి కించన" (బృ. 4-4-19) పరమాత్మ విషయమున భిన్నత్వములేదు ఇత్యాది శ్రుతులు సర్వము పరమాత్మయెగాని యన్యమేదియు లేదని చెప్పుచున్నవని భావము.

40. సూ. ధర్మం జైమినిరత ఏవ,

అతః ఏవ=ఈ శ్రుతిని బట్టియె, ధర్మం=ధర్మమె ఫలమిచ్చునని, జైమినిః=జైమిని అనెను.

సూ. "స్వర్గము కోరువాఁడు యాగము చేయవలయు." అను శ్రుతిని బట్టి ధర్మమె ఫలము నిచ్చునది యని జైమిని యనియెం.

వివ:- "స్వర్గకామో యజేత" అని శ్రుతి,

41. సూ. పూర్వంతు బాదరాయణో హేతువ్యపదేశాత్.

హేతువ్యపదేశాత్=సర్వమునకు హేతువును చెప్పుటవలన, పూర్వంతు=బ్రహ్మమె ఫలమిచ్చునని, బాదరాయణః=బాదరాయణుఁడు.

సూ. కర్మఫలములకును, ధర్మాధర్మములకును ఈశ్వరుఁడె కారణమని శ్రుతులు చెప్పుటవలన ఈశ్వరునివల్లనె కర్మఫలములు గలుగునని బాదరాయణుఁడు.

వివ:- "ఏష హ్యేవ సాధు కర్మ కారయతి తం యమేభ్యో లోకేభ్య ఉన్నినీషతే, ఏషఉ ఏవాఽసాధు కర్మ కారయతి తం యమధో నినీషతే" ఈశ్వరుఁడు ఎవనిని ఉత్తమలోకములను బొందింపగోరునో వానిచే సత్కర్మల చేయించును, ఎవ్వనిని అధోలోకములఁ బొందింపఁ గోరునో వానిచే అసత్కర్మ చేయించును" అని శ్రుతి. ఈశ్వరుఁడె ధర్మాధర్మములకుఁ గారణమని చెప్పుచున్నదని భావము. 'యో యో యాం యాం తనుం భక్తః శ్రద్ధయార్చితు మిచ్ఛతి, తస్య తస్యాచలాం శ్రద్ధాం తామేవ విదధామ్యహం। స తయా శ్రద్ధయా యుక్తస్తస్యారాధన మీహతే, లభతే, చ తతః కామాన్ మయైవ విహితాన్ హి తాన్ ఏయే భక్తుఁడు శ్రద్ధతో, నే రూపుఁ గొల్వఁ గోరునో, వాని వానికి నందందే నిశ్చల భక్తిఁ గూర్చెదన్" అతఁడా భక్తితోఁ గూడి భజించు నెల్ల దేవులన్, నేనె యిచ్చిన కోర్కెలా, దేవులనుండి పొందును" అని గీతయుఁ జెప్పుచున్నది. ఈశ్వరుని బట్టియే ప్రాణులకు విచిత్రకార్యములు గలుగుచున్నవని భావము.

ఇది శ్రీ వెంకమాంబా నారాయణశాస్త్రి దంపతుల తనయుఁడగు
ఉర్ల గణపతిశాస్త్రిచే అనువదింపఁబడిన ఉపనిషద్వాక్య సమన్వయమను
బ్రహ్మమీమాంసా దర్శనమందు మూఁడవయధ్యాయమున
తత్త్వం అను పదార్థముల వివేకమను రెండవపాదము

3. సూ. స్వాధ్యాయస్య తథాత్వేన హి సమాచారేఽధికారాచ్చ సవవచ్చ తన్నియమః

స్వాధ్యాయస్య=వేదాధ్యయమునకే, తథాత్వేన=ఆ శిరోవ్రత నియమముండుటవల్ల, సమాచారే=వేదోవ్రతోపదేశ పరగ్రంథమున, అధికారాత్చ=అధికార విషయాధ్యయన శబ్దమువల్ల, సవవత్చ = సౌర్యాది యుగములవలె, తన్నియమః = దానికి నియమము.

సూ. విద్యాగ్రహణ సమయమున ఆధర్వణశాఖీయులు అగ్నిహోత్రపాత్రమును శిరస్సున ధరించుట యను శిరోవ్రతమును ధరింతురు. అన్యశాఖీయులు శిరోవ్రతమును ధరింపకయె విద్యను గ్రహింతురుగాన వారు గ్రహించు విద్యలలో భేదముండునుగదా యన్నచో, వేదాధ్యయనమునకె యీ శిరోవ్రతధారణము అంగముగ వేదవ్రతముల నుపదేశించు గ్రంథమున 'ఈ శిరోవ్రతము గూడ వేదవ్రతముగ వ్యాఖ్యానింపఁబడినది అని అధర్వణశాఖీయులు చెప్పుటచేతను. (2) శిరోవ్రతము నాచరింపని వాఁడు గ్రంథరూపమైన విద్యను గ్రహింపరాదు' అని వేదాధ్యయన రూప విద్యను గూర్చియె శిరోవ్రతనియమము చెప్పబడుటవలనను, సౌర్యాది యాగములు అధర్వణశాఖీయులకు మాత్రమె నియమింపఁబడినట్లు శిరోవ్రతము వేదాధ్యయమునకు మాత్రమె అంగముగ నియమింపఁబడినది గాని విద్యకంగముగఁ జెప్పఁబడలేదు గాన విద్యకు భేదము లేదు గనుక దోషములేదు.

వివ:-(1) "ఇదమపి వేదవ్రతత్వేన వ్యాఖ్యాతం" అని యాధర్వణికులందురు. (2) 'నైతదచీర్ణవ్రతోఽధీతే" (ముం. 3-2-11) 'తేషామేవైతాం బ్రహ్మవిద్యాం వదేత శిరోవ్రతం విధివద్యైస్తు చీర్ణం" [ముం. 3-2-10] ఎవరిచే నీ శిరోవ్రతము ధరింపఁబడినదో వారికె ఈ బ్రహ్మవిద్యను జెప్పవలెను అనుచోట 'ఈ బ్రహ్మవిద్యను" అని ప్రకృతమగు వేదాధ్యయన రూపగ్రంథ విద్యను బరామర్శించుటచే శిరోవ్రతము వేదాధ్యయన గ్రంథ విద్యకే నియమ మగునుగాని విద్యకుఁగాదు గాన నీ శ్రుతియు విరోధింపదని తెలియునది.

4 సూ దర్శయతి చ

3. అన్యథాత్వాధికరణము

6. సూ. అన్యథాత్వం శబ్దాదితి చేన్నాఽవిశేషాత్

శబ్దాత్=శ్రుతినిబట్టి, అన్యథాత్వం=వేఱుగనున్నది, ఇతిచేత్=అన్నచో అవిశేషాత్=విశేషము లేకపోవుటవలన, న=వేఱుగాదు.

సూ. (1) "ఓ ప్రాణమా! నీవు నాకొఱకు ఉద్గానము చేయుము" అనుచోట వాజసనేయులు ప్రాణమునుగర్తగను, (2) ఆ ప్రాణమును ఉద్గీథకునిగా నుపాసించిరి" అనుచోట ఛందోగులు ప్రాణమును గర్మగను ఉపక్రమించి వేఱువేఱుగఁ జెప్పుటచేఁ బ్రాణోపాసన భిన్నమైనదన్నచో నిట రెండుచోట్ల ప్రాణపరిశంసయె ముఖ్యముగాన విశేషము లేకపోవుటవలనఁ జెపబడిన రీతిగాఁ బ్రాణోపాస మొక్కటియె యనవలయును.

వివ:- (1) "త్వం న ఉద్గాయ" (బృ. 1-3-2) ఛందోగులు. పూర్వమందువలె నిటను ఉపాసన యొక్కటె యని పూర్వపక్షము చేయఁబడినది

7. సూ. నవా ప్రకరణ భేదాత్ పరోవరీయస్త్వాదివత్

ప్రకరణభేదాత్=ఉపక్రమ భేదమునుబట్టి, పరోవరీయస్త్వాదివత్= ఓంకారముయొక్క యుత్తమోత్తమత్వాదులవలె, న వా=అభిన్నమైనదియుఁగాదు.

సూ. (1) "అయా యుద్గీథావయవమైన యోంకారము ఉత్తమోత్తమైన యనంతమైన యుద్గీథమును, గంటియందు సూర్యుని యందునుండి హిరణ్యశ్మశ్రుత్వాది గుణములుగల యుద్గీథమును ఒకశాఖలోనున్నదైనను భిన్నమైనట్లు వాజసనేయు శాఖలో నుద్గీతమగు ప్రాణము ఉపాసింపఁదగినదనియుఁ ఛాందోగ్యశాఖలో ఉద్గీథాంగమగు ఓంకారము ఉపాసింపఁదగినదనియు ఉపక్రమభేదమునుబట్టి చెప్పుటవలన ఉపాసనలో భేదము తెలియుచున్నదిగాన పేరునకు రెండును ఉద్గీథోపాసనలైనను వానికి అభేదము లేదు.

వివ:- (1) 'సవీషపరోవరీయా నుద్గీథస్స ఏషోఽనంతః" (ఛాం. 1-6-2) అని శ్రుతి. "త ముద్గీథ ముపాసాం చక్రిరే" (ఛాం. 1-2-7) "ఆ ప్రాణమును ఉద్గీథముగా నుపాసించిరి" అను ఛాందోగ్యములు కర్త

రెంటిలో ఒకటె విభక్తు బుండుటవలన అట సామానాధికరణ్యము [ఆరెండు విభక్తులచేఁ జెప్పఁదగిన విషయ మొకటిగనే యగుట] ఉన్నది. సామానాధికరణమున్న చోట అధ్యాసము, అపవాదము, ఏకత్వము, విశేషణముఅను నాలుగును జెప్పవచ్చును. అధ్యాసమనగా ఒక వస్తువునందు ఇంకొక వస్తు ధర్మములను ఆరోపించుట, త్రాడును జూచి పాము అనుకొనుట. అసత్యమగుజగమును సత్యమగు బ్రహ్మమనుకొనుట, దేహమునుఆత్మగను ఆత్మను దేహముగను ఆరోపించుకొనుటఁ అపవాదమనగా అజ్ఞానాదులచే మొదటఁ గలిగిన మిథ్యాబుద్ధిని తరువాతఁ గలిగిన జ్ఞానాదులచే నివారించి యథార్థ బుద్ధిని నిశ్చయించుట, మొదటఁ త్రాడును పామనుకొని పిదప దీపముచే తెలిసికొని పిదప ఇది పాము కాదు త్రాడు అని నిశ్చయించుకొనుట, దేహమునే ఆత్మగాఁదలఁచి పిదప జ్ఞానముచే దేహమును ఆత్మకంటె భిన్నమైన దానిగనె తెలిసికొనుట ఏకత్వమనఁగా అభేదజ్ఞానము బ్రాహ్మణుఁడన్నను ద్విజోత్తముఁడన్నను ఒకరే అని తెలిసికొనుట విశేషమనఁగా సమానాకార వస్తువులనుండి యొక వస్తువును భేదము చేయుటకు ఒక విశేషగుణమును జెప్పుట. నల్లఁగలువ అనుచోట కలువలందును భేదము చెప్పుటకుఁ దెల్లఁ గలువ నుండి వేఱు చేయుటకు నల్లనిది. అని విశేషగుణము జెప్పుట. పైశ్రుతి యందు ఉద్గీథరూపమైన ఓంకారమును ఉపాసింపవలయును అని విశేషమెగాని అధ్యాసముగాని అపవాదముగానిఏకత్వముగాని చెప్పరాదని తెలుపుటకె యీ సూత్రము ప్రారంభింపఁబడినది. ఇట ఓంకారమునందు ఉద్గీథబుద్ధిగాని ఉద్గీతమందు ఓంకారబుద్ధిగాని అధ్యాసముచేఁ జెప్పరాదు ఓంకారబుద్ధిచే ఉద్గీథబుద్ధిగాని ఉద్గీథబుద్ధిచే ఓంకారబుద్ధిగాని నివారింపఁబడునట్లు అపవాదముగా చెప్పరాదు. ఓంకరము ఉద్గీథమును రెండు ఒకటిగా అభేదబుద్ధియుఁ జెప్పరాదని భావము.

10. సూ. సర్వాభేదాదన్యత్రేమే.

సర్వాభేదాత్=అన్నిటికి భేదము లేకపోవుటవలన, అన్యత్ర=మరొక శాఖయందు, ఇమే=ఈ గుణములు కలుగును.

సూ. ప్రాణోపాసనము అన్నిశాఖలయందును ఒక్కటియగుటవల్ల ఒక శాఖ యందుఁ బ్రాణోపాసనమునకుఁ జెప్పఁబడిన వసిష్ఠత్వాది గుణములు మఱొక శాఖయందుఁ జెప్పఁబడిన ప్రాణోపాసనమునకును సంక్రమించును

భేదము గల సగుణ బ్రహ్మమునందె గుణముల వృద్ధిక్షయము లుపపన్న మగును గాని, నిర్గుణ బ్రహ్మమునందు లుపపన్నముగావు గాన "ఇష్టవస్తు ప్రాప్తిరూపమైన ప్రియమె శిరస్సు" మొదలైన తైత్తిరీయ శాఖయందుఁ జెప్పఁబడిన గుణములు ఇతర శాఖలందుఁ జెప్పఁబడి సత్యకామత్వాదు లింకొక శాఖయందును బ్రాప్తింపవు.

వివ:_ ఇద్దఱు స్త్రీలు ఒకతె గొడుగు పట్టుకుని ఒకతె చామరము పట్టుకొని రాజును సేవించుచున్నారనుచోట సేవింపఁబడువాడు రాజొకఁడే యైనను ఆ సేవలో భేదము ధర్మవ్యవస్థలో భేదము ఉన్నట్లే యిందును ఉపాసనలో భేదముండును గాన ఒక శాఖలోఁ బ్రాప్తింపవని భావము నిర్గుణ బ్రహ్మము విషయమున భేదములేదు గాన దానికి దావేలేదు. ఈ భేదములన్నియు సగుణబ్రహ్మమునకే యని తెలియునది. వాస్తవమునకు నిర్గుణ బ్రహ్మముకంటె నితరమెద్దియు లేకున్నను ఇది మందబుద్ధులకుఁ జెప్పఁబడెనని తెలియునది.

13. ఇతరేత్వర్థ సామాన్యాత్.

అర్థసామాన్యాత్ = తెలుసుకొను అర్థములో సామ్యముండుటవలన, ఇతరేతు = ఇతర గుణములును.

సూ. తెలిసికొనఁదగినది బ్రహ్మమొక్కటియెగాన సత్యకామత్వాదులకంటెనితరమైన సచ్చిదానందాదిధర్మములును అన్నిచోట్లఁ దెలియదగినవి

7. ఆధ్యానాధికరణము

14. సూ. ఆధ్యానాయ ప్రయోజనాభావాత్.

ప్రయోజనాభావాత్ = వరుసలో ప్రయోజనము లేకపోవుటవలన ఆధ్యానాయ = పురుషదర్శనమునకే.

సూ. (1) "ఇంద్రియములకంటె విషయములు గొప్పవి. విషయములకంటె మనస్సు గొప్పది. మనస్సుకంటె బుద్ధి గొప్పది, బుద్ధికంటె వ్యాపియగు మహత్తు గొప్పది. మహత్తత్త్వముకంటె అవ్యక్తము గొప్పది. అవ్యక్తముకంటె పురుషుఁడు గొప్పవాఁడు. పురుషునికంటె గొప్పదిలేదు.

8. ఆత్మగృహీత్యధికరణము

16. మూ. ఆత్మగృహీతిరితర వదుత్తరాత్.

ఇతరవత్=ఇతర శ్రుతులందువలె, ఉత్తరాత్=ఉత్తర శ్రుతివాక్యమును బట్టి, ఆత్మగృహీతిః=ఆత్మయనగాఁ బరమాత్మ గ్రహింపఁబడును.

సూ. (1) " ఈ జగము ఒక యాత్మముగనె యుండెను. మఱొకటి. యేదియులేదు, ఆ యాత్మ లోకములను సృజింతునాయేమియని సంకల్పించెను" (2) 'సంకల్పించి యాత్మ స్వర్గమును, అంతరిక్షమును, భూమిని, పాతాళమును అను నీ లోకమును సృజించెను' ఇత్యాది శ్రుతులతోఁ జెప్పఁబడిన యాత్మపదముచే చివరఁజెప్పబడిన 'లోకములను సృజింతునాయేమియని సంకలించెను' 'ఈ లోకములను సృజించెను" అను వాక్యములను సృజించెను" అను వాక్యములనుబట్టి (3) 'ఆయా యాత్మనుండియె యాకాశము పుట్టెను' ఇత్యాది శ్రుతులందు ఆత్మ అనగా పరమాత్మగా గ్రహింపవలయునుగాని పరమాత్మకంటె మఱియొక ప్రజాపతిని గ్రహింపరాదు.

వివ:- (1) 'ఆత్మావా ఇదమేక ఏవాగ్ర ఆసీన్నాన్యత్కించన మిషత్స ఈక్షత లోకాన్నుసృజా ఇతి' (ఐ. 1-1) (2) సఇమాంల్లోకానసృజతాంభోమరీచీర్మరమాపః" (ఐ. 1-2) (3) తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశః సంభూతః" (తై. 2-1-1) ఇత్యాదులు శ్రుతులు. శ్రుతులందు మహా భూత సృష్టి చెప్పక లోకసృష్టిని చెప్పుటవలన ఈ సృష్టికర్త యెవరై యుండునను సందేహమును వారించుటకై యిది చెప్పఁబడెను.

17. మూ. అన్వయాదితి చేత్స్యాదవధారణాత్.

అన్వయాత్=సమన్వయించుటవలన, ఇతిచేత్=అన్నచో, అవధారణాత్=నిశ్చయముగా చెప్పుటవలన, స్యాత్=పరమాత్మమె యగును.

సూ. 'సంకల్పించి యాత్మ స్వర్గము అంతరిక్షము, భూమి పాతాళము అను నా లోకములను సృజించెను" అను శ్రుతివాక్యమునఁ జెప్పఁబడిన లోకసృష్టి పరమాత్మకంటె నన్యుఁడగు మఱియొక ప్రజాపతి యందు సమన్వయించుట వలన ఆత్మ యనఁగా బ్రజాపతియనియె గాని పరమాత్మ యని చెప్పరాదన్నచో సృష్టికిపూర్వము ఆత్మయొక్కటే యున్నదని నిర్ధారణ చేయుటవలన ఆ పరమాత్మకంటె వేఱొక ప్రజాపతి లేఁడని తెలియు

ఆసీదేక మేవాద్వితీయం" (ఛాం. 6-2-1) అని యుపక్రమశ్రుతి. [4] "స ఆత్మాతత్త్వమసి" [ఛాం. 6-8-7] అని ఛాందోగ్యశాఖలో నుపసంహారశ్రుతి

17వ సూత్రమున కర్థాంతమున సూత్రము.

సూ. ఛాందోగ్యశ్రుతియందు ఉపక్రమమందు ఆత్మశబ్దాన్వయము అగగా ఆత్మశబ్దము లేకపోపుటవలనఁ బరమాత్మ గ్రహింపఁబడదన్నచో [1] 'దేనిచే వినఁబడనిది వినఁబడినదగునో మననము చేయఁబడనిది మననం చేయఁబడినదగునో తెలియఁబడనిది తెలియఁబడినదగునో అదియే పరమాత్మ" అనియొక విజ్ఞానముచే సర్వవిజ్ఞానములు తెలియఁబడునని నిశ్చయించుటవలనను సృష్టికి పూర్వము సత్పదార్థమె యున్నదని నిర్ధరించుటవలనను ఆ సర్వవిజ్ఞానములను బొందఁగోరి "సత్పదార్థముగనె యున్నది" అని చెప్పఁబడినదానికి పరమాత్మయె గ్రహింపఁబడును.

వివ:. [1] యే నాశ్రుతం శ్రుతం భవత్యమతం మత మవిజ్ఞాతం విజ్ఞాతం [ఛాం. 6-1-1]

9 కార్యాఖ్యానాధికరణము

18. మూ. కార్యాఖ్యానాదపూర్వం.

కార్యాఖ్యానాత్=జలమును వస్త్రకార్యముగఁ జెప్పుటవలన, అపూర్వం =క్రొత్త విధియెగాని ప్రాప్త విధి చేయఁబడుటలేదు.

సూ. [1] ప్రాణమునకు జలము వస్త్రమగుటవలననె భుజింపఁ బోవు శ్రోత్రియులు భోజనమునకు ముందువెనుకల జలమును వస్త్రముతోఁ బ్రాణమును గలుపుచున్నారు అను ఛాందోగ్యశాఖ శ్రుతి యందును, (2)అందువలన ప్రాణమునకు జలము వస్త్రముగాన విద్వాంసులైన శ్రోత్రియులు భుజింపఁబోవువారై అచమనము చేయుచున్నారు భుజించియును ఆచమనము చేయుచున్నారు. అందులో ఈ ప్రాణమును ఆచమనముచే ప్రాణమును నగ్నముగానిడిగఁ జేయుచుంటిమని తలచుఁచున్నారు. అందువలన దీనినిదెలియువాఁడు భుజింపఁబోవుచు ఆచమనము జేయవలయును భుజించియు నాచమనము చేయవలయును. ఈ ప్రాణమునే నగ్నము గానిడిగఁ జేయుచున్నామని తలచుఁచున్నారు- అను వాజసనేయ శాఖాశ్రుతి

యము లోపలి వరిగింజవలెను యవగింజవలెను ఉన్నాఁడు ఆ యితఁడు అంతకు ఈశ్వరుఁడై అంతకు అధిపతియై ఈ సమస్త ప్రపంచమును శాసించుచున్నాఁడు" అని యీ వాజసనేయశాఖలోనే బృహదారణ్యకమునందును జెప్పఁబడిన బ్రహ్మోపాసనమునకు భేదము లేకపోవుటవలన భిన్నశాఖలలో ఉపాసనకు భేదము లేకపోవుటచే ఒక శాఖయందలి ఉపాసన గుణములు ఇంకొక శాఖయందలి యుపాసనను సంగ్రహింపఁబడునట్లు- ఒకే శాఖయందును సంగ్రహింపఁబడుట సమానమె యగునుగానఁ వైశ్రుతులలో ఉపాస్య బ్రహ్మమునకభేదమును, గుణములు సంగ్రహింపఁబడుటయునగు

వివ :- 1. "స ఆత్మానముపాసీత మనోమయం ప్రాణశరీరం భారూపం" 2. "మనోమయోఽయం పురుషోభాః సత్యస్తస్మిన్నంతర్హృదయే యథా వ్రీహిర్వా యవో వా స ఏష సర్వస్యేశానః సర్వస్యాధిపతిః సర్వమిదం ప్రశాస్తి యదిదం కించ" (బృ. 5-6-1) అని శ్రుతులు.

11. సంబంధాధికరణము

20. సూ॥ సంబంధాదేవమన్యత్రాపి.॥

సంబంధాత్=బ్రహ్మముతో సంబంధమువలన, ఏవం=ఇట్లు, అన్యత్రాపి=ఇతరోపాసనయందు.

సూ. "సత్యమె బ్రహ్మ[1]." అని యుపక్రమించి, 2. "సత్యస్వరూపమైన బ్రహ్మమే యీ సూర్యుఁడు, సూర్యమండలమందున్న పురుషుఁడే సూర్యుఁడు కుడి కంటియందున్న పురుషుఁడే యీ సత్యస్వరూపమైన బ్రహ్మము ఆ సూర్యుఁడు ఆ కంటి పురుషుఁడీయిద్దరూ ఒండొరులందున్నారు" అను బృహదారణ్యక శ్రుతిలో సత్యబ్రహ్మమును అధిదైవతోపాసనమైన సూర్యునిగను ఆధ్యాత్మోపాసనమైన కంటిలోని పురుషునిగను గల్పించి 3. "ఆ సూర్యునిలోని పురుషునికి అహస్సు అనునది రహస్యనామము అని ఆధ్యాత్మమందును గల్పింపఁబడిన పేరులుగల సత్యవిద్యోపాసనలు సత్యస్వరూపమైన బ్రహ్మముతో సంబంధము గలవగుటవలనఁ బూర్వోక్తమగు శాండిల్య విద్యోపాసన యందువలె సత్యవిద్యోపాసనలయందును ఒకదాని నామగుణము లొకదానికి సంగ్రహింపవచ్చును.

నివ:- ఇది పూర్వపక్షసూత్రము. 1. సత్యం బ్రహ్మ (బృ. 5-5-3)

బడిన శ్రుతి సూచనను బట్టి అట్లు అతిదేశించి చెప్పినచోట్లనే గాని మరి యొక చోట్ల అట్లు అతిదేశింపరా దనువ్యవస్థను శ్రుతి చూపుచున్నది గూఁడ గానఁ బైయుపాసనలతో అట్లు అతిదేశించి చెప్పనిచోట యొకదాని గుణ ములొకదానికిఁ జెప్పరాదు.

వివః- 1. తస్యైతస్య తదేవరూపం యదముష్య రూపం యావ ముష్య గేష్ణౌ తౌ గేష్ణౌ యన్నామ తన్నామ (ఛాం. 1-7.5) అనిశ్రుతి

12. సంభృత్యధికరణము

23. మూ. సంభృతి ద్యువ్యాప్త్యపి చాతః

సంభృతి ద్యు వాప్తి అపి చ=సంపూర్తశక్తి, ద్యులోక వ్యాప్తిగూడ, అతః=ఈ కారణమునుబట్టియె.

సూ. 1. బ్రహ్మమె శ్రేష్ఠకారణముగఁ గల యాకాశసృష్టి మొదలగు శక్తులు సంపూర్ణమైనవి సర్వశ్రేష్ఠమగు బ్రహ్మము మొదట స్వర్గమును వ్యాపించియుండెను. అను రాణాయనీయశాఖలోని శ్రుతిలోఁ జెప్పఁబడిన సంపూర్ణ శక్తులును స్వర్గవ్యాప్తియును గూడ, 2. ఈ గుణములుగల యాత్మ నా హృదయమునను న్నాఁడు, 3. కంటి యందున్న యా పురు షుఁడె యీ యాత్మ అని ఆ శాఖలోని యుపనిషత్తునందె హృదయాక్ష్యాది స్థానవిశేషములుగల్గినట్లు చెప్పఁబడిన శాండిల్య విద్యోపాసనలలో స్థానవిశే షమందుండుట యమనీకారణమునుబట్టియే సంగ్రహింపఁబడవు.

వివః- 1. బ్రహ్మ జ్యేష్ఠా వీర్యా సంభృతిని బ్రహ్మాగ్రే జ్యేష్ఠం దివ మాతతాన 2. ఏష మ ఆత్మాంతర్హృదయే (ఛాం. 3-14-3) 3. యఏ షోఽక్షిణి పురుషోదృశ్యతే (ఛాం. 4-15-1) అని శ్రుతులు.

13. పురుష విద్యాధికరణము

24. మూ. పురుష విద్యాయామివ చేతరేషామనామ్నానాత్.

పురుష విద్యాయాం ఇవ చ=పురుష యజ్ఞోపాసన యందువలెను, ఇతరేషాం=ఆ యితర గుణములకు, అనామ్నానాత్=చెప్పకపోవుటవల్ల.

సూ. 1. పురుషుఁడె యజ్ఞము, అతని మొదటి యిరువదినాల్గేండ్లు

సూ- 1. ఓ దేవతా! నా శత్రువు యొక్క శరీరమెల్ల జీల్చుము, గుండె బ్రద్దలు చేయుము, నాడులను త్రెంపుము, తల భేదింపుము, ఇట్లు యిన్నచో నా శత్రువు మూడు విధములుగ విశ్లేషముపొందును ఇత్యాదులు ఉపనిషత్తుల దగ్గఱఁ జెప్పఁబడినను అవి యాభిచారిక విషయములుగాన ఉపనిషత్తులలోఁ జెప్పఁబడిన విద్యావిషయములలో నర్థభేదముండుట వలన ఈ విషయములు ఉపనిషద్విద్యలందు సంగ్రహింపబఁడవు. అరణ్యములలోఁ జదువఁబడుటఁబట్టి యవి యుపనిషత్తుల దగ్గఱ నూరక పఠింపఁబడినవి.

వివ :- 'సర్వం ప్రవిధ్య హృదయం, ప్రవిధ్య ధమనీ ప్రవృజ్య శిరోభిః ప్రవృజ్య త్రిధావిపృక్తః"

15. హాన్యధికరణము

26. సూ- హానౌతూపాయన శబ్దశేషత్వాత్కుశాచ్ఛంద స్తుత్యుపగానవత్త దుక్తం.

కుశాచ్ఛంద స్తుత్యుపగానవత్=కుశలు, ఛందస్సులు, స్తుతులు, ఉపగానములందువలె, ఉపాయన శబ్దశేషత్వాత్=స్వీకరించుట అనునవె విశేషమగుటవలన, హానౌతు=విడుచుట అని చెప్పినను అందు స్వీకరించుట అనియు గ్రహింపవలెను. తత్=అది, ఉక్తం=పూర్వమీమాంసయందును జెప్పఁబడినది.

సూ 1. 'ఓ కుశలారా! మీరు వనస్పతులవల్లఁ గలిగిన వారు అట్టి మీరు నను రక్షింపుఁడు" అని భాల్లవశాఖ వారు కుశలను సామాన్యముఁగ వనస్పతులవల్లఁ గలిగినవిగ చెప్పినను శాట్యాయనశాఖ వారు ఆ కుశలను 2. "ఉదుంబర (మేడి) వృక్షములవల్లఁ గలిగినట్లు చెప్పుటచే శాట్యాయన శాఖవారు చెప్పిన రీతిగ ఆ కుశలను ఉదుంబరవృక్షములల్ల గలిగినవిగఁ జెప్పినట్లును, 3. 'ఛందస్సులచే స్తోత్రము చేయుఁడు" అని సామాన్యముగ జెప్పినను పైంగ్యశాఖ వారి వచనమునుబట్టి, 4. 'దేవచ్ఛందస్సులచే ముందును పిదప అసురచ్ఛందస్సులచే (తొమ్మిది యక్షరములు గలవి అసురచ్ఛందస్సులు తక్కువగలవి దేవచ్ఛందస్సులు) పిదపను స్తోత్రము చేయవలయునని చెప్పఁకొన్నట్లును, షోడశిస్తోత్రము చేయునప్పుడు కొన్ని

పుణ్యపాపములను విడచుచున్నాఁడు. వాని ప్రియ బంధువులు పుణ్యమును పొందుదురు. అప్రియులు పాపమును బొందుదురు. అని కౌషీతకీ శాఖలోను పఠింపఁబడుచున్నది. ఇందు విడువవలయునని మాత్రమె చెప్పఁబడినచోట పుణ్యమును స్వీకరింపవలెనని గ్రహింపవలయునని తెలియవలయునని భావము.

26 సూత్రమున కర్థాంతమున సూత్రము.

సూ. పై సూత్ర వివరణములోఁ జూపిన తాండాది శ్రుతులందలి 'విడువవలయును' అనుచోట పుణ్యపాపములు రూపముగల వస్తువులు గావు గాన 'విడువవలయును" అను దానికిఁ పుణ్య స్వీకారమును పాప హాని అనియె కుశలు, చందస్సు, స్తుతి, ఉపగాయనములందుఁజెప్పినట్లు చెప్పుకొనవలయును. ఇట్లే పూర్వమీమాంస యందును జెప్పఁబడినది.

వివ:- ధాతువులు అనేకార్థములు గాన 'ధూఞ్' వదలుచు అను ధాతువునకు హానియుఁ జెప్పవచ్చు నని భావము.

16. సాంపరాయాధికరణము

27. మూ. సాంపరాయే తర్తవ్యా భావాత్తథా హ్యన్యే.

సాంపరాయే=దేవయాన మార్గమున, తర్తవ్యాభావాత్=దాటఁదగినది లేకపోవుటవలన, తథాహి=అట్లే=ఇతర శాఖీయులును.

సూ. 1. 'పర్యంకమున నున్న బ్రహ్మము నుపాసించువాఁడు దేవ యాన మార్గము పొంది పిదప నగ్నిలోకమును బొందును" అని మొదలుపెట్టి 2. 'అతఁడు విరజా నదిని జేరును ఆ నదిని మనస్సంకల్పముచేతనే దాటును పిదప విద్యాబలముచేత పుణ్యములను విదలుచుచున్నాఁడు'' అని కౌషీతక శాఖలో దేహమును వీడునపుడె విద్వాంసుడు విద్యాబలముచే పుణ్య పాపములను విడచుచున్నాఁడని చెప్పబడినది గాన విద్యాబలముచే పుణ్య పాపములను ఇదివరకే విడచుటచే నింక మధ్య దాటదగినవి లేకపోవుట వలన శ్రుతియందుఁ జెప్పఁబడిన రీతిగనే దేవయాన మార్గమధ్యముననె పుణ్యపాపములను విడచుచున్నాఁడని చెప్పవలయునట్లే రోమములను

గలుగుననరాదు అట్లన్నచో 'పుణ్యపాపములను వీడి శుద్ధుండై నిరతిశయ మగు బ్రహ్మమును బొందును' అను శ్రుతి విరోధించును.

20 మూ. ఉపపన్నస్తల్లక్షణార్థోపలబ్ధేర్లోకవత్.

లోకవత్=లోకమందువలె, తల్లక్షణార్థోపలబ్ధేః=ఆ లక్షణములయొక్క యర్థము ఉపలబ్ధమగుటవలన, ఉపపన్నః=ఉపపన్నమగును.

సూ. లోకమందు ఆరోగ్యముకై గ్రామాంతరము పోయినపుడు ఆ ప్రదేశమును జేర్చు మార్గము అవశ్యకమగును. వెళ్ళకయె ఆరోగ్యము సిద్ధించిన వానికి ఆమార్గము అవశ్యకముకాదు అట్లే సగుణోపాసనమందును పర్యంకము నెక్కుట, పర్యంకమందున్న బ్రహ్మముతో మాటాడుట శిష్ట గంధాదులను బొందుటయును, మొదలగు ఫలములను బొందుటయును నిర్గుణోపాసనమందు సమ్యగ్వివేకము గలుగఁగా ఆత్మైకత్వమును దర్శించి అస్తకాములై సమస్త క్లేశబీజములను క్షయింపఁజేసికొని యున్న వారికి ఆరంభించిన పుణ్యపాపరూప భోగకర్మలను నాశనము జేసికొనుటయేగాని యింకఁగోరదగినదేదియు లేకపోవుటచే దేవయాన మార్గము అవశ్యకముగాదు గాన ఏ ఫలములు లేకపోవుటయును నుండును గాన సగుణోపాసనమందు దేవయాన గతిసార్థకమగుటయు, నిర్గుణోపాసన మందు దేవయాన మార్గము నిరర్థకమగుటయు నను నా రెండును ఉపపన్నమె యగును.

వివ : మరల ఈవిభాగము నాల్గవ యధ్యాయమున నిరూపింపఁ బడును.

18. అనియమాధికరణము

31 మూ. అనియమః సర్వాసామవిరోధః శబ్దానుమానాభ్యాం.

శబ్దానుమానాభ్యాం=శ్రుతి స్మృతులనుబట్టి, అనియమః=దేవయాన మార్గములో నియమములేదు, సర్వాసాం=అన్ని శ్రుతులకు అవిరోధః=నిరోధము లేదు.

సూ. సగుణోపాసన శ్రుతులలోఁగూడఁ గొన్నిచోట్ల దేవయాన మార్గము సంగతి చెప్పకపోయినను 1, "ఎవరు అరణ్యమందుండిరో అట్టి యీ వానప్రస్థులు మొదలగు వారు శ్రద్ధ తపస్సు గలిగి బ్రహ్మము నుపా

వివ : కనుకనే అపాంతరతముఁడు వసిష్ఠుడు నారదుఁడు మొదలగు వారు జ్ఞానులయ్యును, లోకస్థితికై మరల నా యా జన్మలందిరని యితి హాసాదులవల్ల దెలియుచున్నది. "అథ తత ఊర్ధ్వ ఉదేత్యనైవోదేతా నాస్తమేతైకల ఏవమధ్యే స్థాతా" (ఛాం 3, 11, 1) పిదప అధికారము ముగిసిన పిదప సూర్యుడుఁ బ్రహ్మస్వరూపుఁడై తటస్థుడై మధ్యను ఆత్మ రూపమునొందును అని శ్రుతియుఁ దెలుపుచున్నది. అంతియెగాని జ్ఞాన ముచే కర్మలను క్షయము చేసికొన్న వారి కొకసారి మోక్షము పిద. ఒకసారి జన్మ అనునవి యుండక మోక్షమొక్కటియె యగును.

20. అక్షరధ్యధికరణము

33. సూ. అక్షరధియాంత్వవరోధః సామాన్య తద్భావాభ్యామౌ పసద వత్తదుక్తం.

ఔపసదవత్ = ఉపసద్యాగమందువలె, సామాన్య తద్భావాభ్యాం= సామాన్యమువల్లను దాని భావము వల్లను, అక్షరధియాంతు= అక్షర బ్రహ్మ బుద్ధులకైతే. అవరోధ=స్థూలాది నిషేధమె గ్రహింపవలెను. తత్=అది, ఉక్తం=పూర్వమీమాంసలోఁ జెప్పఁబడినది.

సూ. అధ్వర్యువు యజుర్వేద మంత్రములచేతనె యాగము చేయు వాఁడయ్యు జామదగ్న్య హీనమను యాగమును జేయుచు,మఱిదానికంగ మైన యుపసద్యాగమున 1. 'వేదమున హోత చేయు కార్యమును వేద మున అధ్వర్యుపు చేయు కార్యమును అగ్నివగు నీ వలన నగును" తన వేదముకంటె నితరమైన సామవేత మంత్రము సంగ్రహించుకొని దానిచేత పురోడాశమును (హోమద్రవ్యమును) అగ్నిలో వేల్చినట్లు 2. "ఓగార్గీ! నీ వడిగినది యీ యక్షరమె యని బ్రాహ్మణులు చెప్పుచున్నారు అది స్థూలముగాదు అణువుగాదు పొట్టిదిగాదు" 3l "దేనిచే ఆ యక్షర బ్రహ్మము తెలియఁబడునో ఆవిద్య పరవిద్యయందులు ఆ బ్రహ్మము నిర్దేశింపరానిది గ్రహింపరానిది" ఇత్యాదులందు చెప్పఁబడిన యక్షరబ్రహ్మము యొక్క "స్థూలముగానిది" మొదలగు స్థూలాది విశేషములను నిషేధించుట అన్ని శ్రుతులందు సమానమగుటవలనను అన్ని శ్రుతులలోను ఆ స్థూలాది విశేష

22. అంతరత్వాధికరణము

35. మూ. అంతరా భూతగ్రామవత్ స్వాత్మనః

భూతగ్రామవత్ = పంచభూతములవలె, అంతరా=అన్నింటిలోను, స్వాత్మనః=పరమాత్మకే చెందును.

సూ. 1. 'ఏ బ్రహ్మము సాక్షాత్తుగనున్నదో ప్రత్యక్షమైయున్నదో ఏయాత్మయన్నింటిలోపల నున్నదో అది నాకుఁజెప్పుము' అని యాజ్ఞవల్క్యుని కహోడుఁడు ఉషస్తి యడిగిన ప్రశ్నలలోను 'సాక్షాత్తుగనున్నదో ప్రత్యక్షమైనదో' అని చెప్పిన యర్థమునే రెండుసారులు చెప్పినను వాటియందు ఆత్మకుఁ జెప్పఁబడిన "అన్నింటి లోపలనున్నదో" అను విషయము సమానమగుటవల్ల "పంచభూతాత్మకమైన శరీరమున భూమి కంటె నీరును నీటికంటె తేజస్సు కొంత కొంత తేడాగా నున్నది" అని యాపేక్షికమైన యంతరత్వమున్నదని చెప్పినను ముఖ్యమైన సర్వాంతర త్వము లేదని చెప్పినట్లు ఇచ్చటను "సాక్షాత్తుగనున్నదో ప్రత్యక్షమైనదో" అను రెండుసార్లు చెప్పఁబడిన విషయములలో ఒకటి పరమాత్మకు ఒక్కటి జీవాత్మకును జెందక అన్నింటిలోపలిపరమాత్మకే చెందును.

ఈ సూత్రమునకే అర్థాంతరమున సూత్రము.

సూ 1. ఏ బ్రహ్మము సాక్షాత్తుగనున్నదో ప్రత్యక్షమైనదో ఏయాత్మ యన్నింటిలోపలన్నదో అది నాకుఁ జెప్పుము అని యాజ్ఞవల్క్యుని కహోడుఁడు ఉషస్తి యడిగిన ప్రశ్నలలో సాక్షాత్తుగనున్నదో ప్రత్యక్షమైనదో అని చెప్పిన యర్థమునే రెండుసారులు చెప్పినను వాటియందు ఆత్మకుఁ జెప్పఁబడిన "అన్నింటిలోపలనున్నదో" అను విషయము సమానమగుటవల్ల .. దేవుఁడొక్కఁడే సర్వభూతములందు గూఢుఁడై సర్వవ్యాపియై అన్నిప్రాణులలోపల ఆత్మయై యున్నాఁడు అని శ్రుతిలో బ్రహ్మము భూతసముదాయ మందున్నాఁడని చెప్పినట్లు ఈపై శ్రుతులలో సమానము జెప్పుటవల్ల- సాక్షాత్తుగన్నునదో ప్రత్యక్షమైనదో" అను రెండుసార్లు చెప్పఁబడిన విషయములలో ఒకటి పరమాత్మకు ఒక్కటి జీవాత్మకుఁ జెందక అన్నింటిలోపలఁ బరమాత్మకే చెందును.

నైతరేయ శ్రుతి యందును, 9. " ఓ పూజ్యదేవతా! నీవే నేనై యున్నా ను. నేనే నీవై యున్నావు " ఇత్యాది శ్రుతులందును గూడ జీవేశ్వరు లకుఁ బరస్పరము విశేషణ విశేష్యభావము ఉపాసనకై చెప్పఁబడినది.

వివ:- 1, "త్వమహమస్మ్యహం చ త్వమసి, " అని జాబాలి శ్రుతి 2. "తద్యోఽహం సోఽసౌ యోఽసౌ సోఽహం" 3. త్వంవా అహమస్మి భగవోదేవతేఽహం వై త్వమసి" ఇత్యాదులు శ్రుతులు.

సత్యాద్యధికరణము

38. మూ. సైవహి సత్యాదయః

సా ఏవహి= ఆ సత్యవిద్యోపాసనయె, కావ, సత్యాదయః = సత్యాది గుణములు సంగ్రహింపఁబడును.

సూ 1. 'గొప్పదై పూజ్యమై అన్నింటికి మొదలు జన్మించియున్న యీ సత్యరూపమైన బ్రహ్మము నెవఁడుపాపించునో వానికి లోకజయమను ఫలము గలుగును" అని సత్యవిద్యను మొదలుపెట్టి 2. 'ఆ సత్యస్వరూప మైన బ్రహ్మము సూర్యమండలమందున్న పురుషుఁడే, ఆ బ్రహ్మము కుడికంటి యందున్న పురుషుఁడే, " అని చెప్పఁబడిన శ్రుతిలో " ఆ సత్య స్వరూపమైన బ్రహ్మము" అని పూర్వోక్త బ్రహ్మమును ఆకర్షించి చెప్పుట వలన ఆ సత్యవిద్యోపాసనమె యిదియునగును గాన సత్యాదిగుణములను ఈ రెండవ శ్రుతియందు సంగ్రహింప వలయును.

వివ:- 1. ' సయోహైతన్మహద్యక్షం ప్రథమజంవేద ' (బృ. 5. 4. 1.) 2. ' తద్యత్సత్యమసౌ స ఆదిత్యో య ఏష ఏతస్మిన్మండలే పురుషో యశ్చాయం దక్షిణేఽక్షన్పురుషః" (బృ. 5. 5. 2.) అని శ్రుతులు.

కామాద్యధికరణము

39. మూ. కామాదీతరత్ర తత్రచాయతనాదిభ్యః

ఆయతనాదిభ్యః= స్థానము మొదలగు వానినిబట్టి, కామాది=కామాది గుణములు, ఇతరత్ర=ఇతరమగుచోట్లను, తత్ర చ= అచ్చటను.

భుజింపకపోయినను 2. "కాన మొదట చేతికి వచ్చిన యన్నమే హోమ ద్రవ్యమగును, అతఁడు ఏ మొదట యాహుతిని ప్రాణమను నగ్ని యందు హోమము చేయునో దానిని "ప్రాణ యన కల్పింపఁబడుఁ గాక" అని ప్రాణాగ్ని యందు హోమము చేయవలయును.....ఎవఁడెట్లు అగ్ని విద్యను దెలిసి అగ్నిహోత్రమును హోమము చేయునో వాఁడు సర్వాత్మత్వమును బొంది యన్నియు ననుభవించును" 3. "ఆకలిగల బాలురు తల్లిని సేవించు నట్లు సర్వప్రాణులు అగ్నిని సేవించును'' అను శ్రుతులతో విధింపఁబడిన ప్రాణాగ్నిహోత్రమును మానక చేయవలయును.

వివ:- ఇది పూర్వపక్షసూత్రము ప్రాణమును అగ్నిగాఁ జెప్పి యందుఁ బంచప్రాణాహుతులని వలయునన్నప్పుడు భోజనద్రవ్యములు గ్రహింపక పోయినను అగ్నిహోత్రము లోపింపదు గాన జలమునుగాని యుపవాస వ్రతమునకు భంగముగాని యితర ద్రవ్యములను గాని యన్నమునకు బదులు గ్రహించి ప్రాణమను నగ్నియందు హోమము చేయవలయునని పూర్వపక్షము .... 1. "పూర్వోఽతిథిభ్యోఽశ్నీయాద్, యథాహవై స్వయమహుత్వా అగ్నిహోత్రం పరస్య జుహుయాదేవం తత్ (జాబాలశ్రుతి) 2. "తద్యద్భక్తం ప్రథమ మాగచ్ఛేత్తద్ధోమీయం స యాం ప్రథమామాహుతిం జుహుయాత్తాం జుహుయాత్ ప్రాణాయస్వాహా"....య ఏత దేవం విద్వానగ్ని హోత్రం జుహోతి (ఛాం. 5. 19. 1) 3. "యథేహ క్షుధితా బాలామాతరం పర్యుపాసతే ఏవం సర్వాణి భూతాన్యగ్నిహోత్ర ముపాసతే" (ఛాం. 5. 24. 5) అని శ్రుతులు.

41. సూ. ఉపస్థితేఽతస్తద్వచనాత్.

తద్వచనాత్ = హోమద్రవ్యముగాఁ జెప్పుటవలన, ఉపస్థితే = భోజనము ఉపస్థితమగునపుడు, అతః = భోజన ద్రవ్యమువలననే.

సూ. 1. "కాన మొదలఁ జేతికివచ్చిన యన్నమే హోమద్రవ్యమగును" అని వండి సిద్ధము చేసిన యన్నమనే హోమద్రవ్యమునుగాఁ జెప్పుటవలన భోజనము చేయునప్పుడే ఆ భోజన ద్రవ్యమువలననె హోమము చేయవలయును గాన ఉపవాసాదులందు భోజనము చేయనప్పుడు ప్రాణాగ్ని హోత్రమునకు హోమము చేయనక్కరలేదు.

భుజింపకపోయినను 2. "కాన మొదట చేతికి వచ్చిన యన్నమే హోమ ద్రవ్యమగును, అతఁడు ఏ మొదట యాహుతిని ప్రాణమను నగ్ని యందు హోమము చేయునో దానిని "ప్రాణ యన కల్పింపఁబడుఁ గాక" అని ప్రాణాగ్ని యందు హోమము చేయవలయును.....ఎవఁడెట్లు అగ్ని విద్యను దెలిసి అగ్నిహోత్రమును హోమము చేయునో వాఁడు సర్వాత్మత్వమును బొంది యన్నియు ననుభవించును" 3. "ఆకలిగల బాలురు తల్లిని సేవించు వట్లు సర్వప్రాణులు అగ్నిని సేవించును'' అను శ్రుతులతో విధింపఁబడిన ప్రాణాగ్ని హోత్రమును మానక చేయవలయును.

వివ:- ఇది పూర్వపక్షసూత్రము ప్రాణమును అగ్నిగాఁ జెప్పి యందుఁ బంచప్రాణాహుతులని వలయునన్నప్పుడు భోజనద్రవ్యములు గ్రహింపక పోయినను అగ్నిహోత్రము లోపింపదు గాన జలమునుగాని యుపవాస వ్రతమునకు భంగముగాని యితర ద్రవ్యములను గాని యన్నమునకు బదులు గ్రహించి ప్రాణమను నగ్నియందు హోమము చేయవలయునని పూర్వపక్షము .... 1. "పూర్వోఽతిథిభ్యోఽశ్నీయాద్, యథాహవై స్వయమహుత్వా అగ్నిహోత్రం పరస్య జుహు యాదేవం తత్ (జాబాలశ్రుతి) 2. "తద్యద్భక్తం ప్రథమ మాగచ్ఛేత్తద్ధోమీయం స యాం ప్రథమామాహుతిం జుహుయాత్తాం జుహుయాత్ ప్రాణాయస్వాహా"....య ఏత దేవం విద్వానగ్ని హోత్రం జుహోతి (ఛాం. 5. 19. 1) 3. "యథేహ క్షుధితా బాలామాతరం పర్యుపాసతే ఏవం సర్వాణి భూతాన్యగ్నిహోత్ర ముపాసతే" (ఛాం. 5. 24. 5) అని శ్రుతులు.

41. సూ. ఉపస్థితేఽతస్తద్వచనాత్.

తద్వచనాత్ = హోమద్రవ్యముగాఁ జెప్పుటవలన, ఉపస్థితే= భోజనము ఉపస్థితమగునపుడు, అతః= భోజన ద్రవ్యమువలననే.

సూ. 1. "కాన మొదలఁ జేతికివచ్చిన యన్నమే హోమద్రవ్యమగును" అని వండి సిద్ధము చేసిన యన్నమనే హోమద్రవ్యమునుగాఁ జెప్పుటవలన భోజనము చేయునప్పుడే ఆ భోజన ద్రవ్యమువలననె హోమము చేయవలయును గాన ఉపవాసాదులందు భోజనము చేయనప్పుడు ప్రాణాగ్ని హోత్రమునకు హోమము చేయనక్కరలేదు.

45. మూ. పూర్వవికల్పః ప్రకరణాత్స్యాత్ క్రియా మానసవత్,

ప్రకరణాత్ = ప్రకరణమునుబట్టి, పూర్వవికల్పః స్యాత్ =పూర్వోక్త వికల్పమే, స్యాత్ = అగును. క్రియా = కర్మ, మానసవత్ = మానస కర్మలవలె.

సూ. ద్వాదశాహ మను యజ్ఞమున ధ్యానమునకై మౌనవ్రత నియమముగల యవి వాక్యమను పేరుగల పదవ రోజున, సముద్రమను సోమ రసమును గ్రహించుట దానినొకచోట నుంచుట దానిని హోమము చేయుట హుతశేషమును గ్రహించుట ఆశేషమును ఋత్విజుల యనుజ్ఞచేఁ ద్రాగుట అను మానస కర్మములు యాగక్రియ కంగములైనట్లు మన శ్చయనాదులును యాగ ప్రకరణమును బట్టి యదివరకుఁ జెప్పఁబడి యాగ క్రియయొక, మారురూపమైన యంగములే యగుఁగాని స్వతంత్రములు గావు.

వివ:- ఇది పూర్వపక్ష సూత్రము.

46 మూ. అతిదేశాచ్చ.

అతిదేశాత్చ = పోల్చి చెప్పుటవలనను.

సూ. మనశ్చయనాగ్నులను యాగాగ్నులతోఁ బోల్చి చెప్పుట వలనను, మనశ్చయనాదులు యాగక్రియ కంగములగునే గాని స్వతంత్ర ములు గానేరవు.

వివ:- ఇదియుఁ బూర్వపక్ష సూత్రము.

47. మూ. విద్యైవతు నిర్ధారణాత్.

నిర్ధారణాత్=విద్యలుగానే నిర్ధారణ చేయుటవల్ల, విద్యైవతు=విద్యయె

సూ. 1. 'ఈ మనశ్చయనాదులు కేవలం విద్యాత్మకములే గాని యాగ క్రియా శేషములుగావు' ఈ మానసికాగ్నులు ఇట్లుపదేశించువానికి విద్యచేతనే చయనము చేయ బడుచున్నవగు చున్నవిగదా' అని శ్రుతి యందు మనశ్చయ నాదులు కేవల విద్యలుగనే నిర్ధారణ చేయఁబడుటచే స్వతంత్రములుగాని యాగక్రియాంగములు గావు.

ఇతరోపాసనలకంటె వేఱై స్వతంత్రములైనట్లు మనశ్చయనాదులును స్వతంత్రములెగాని యజ్ఞాంగములుగావు. రాజులచేతనె చేయందగు రాజసూయ యాగముయొక్క ప్రకరణమునుండి మూడువర్ణములచేతం జేయ తగిన యవేష్టియను యాగమును విడందీసి స్వతంత్రముగం జెప్పుట యుం జూడంబడినది. ఈ విషయము పూర్వ మీమాంసయందుం జెప్పం బడినదిగూడ.

వివః- 1. "తే మనసైవా ధీయంత మనసాచీయంత మనసైవ గ్రహ అగృహ్యంత మనసాస్తువన్ మనసాశంసన్, యత్కించ యజ్ఞే కర్మ క్రియేత, యత్కించ యజ్ఞియం, కర్మ మనసైవ తేషు తన్మనోమయేషు మనశ్చిత్సు మనోమయమేవ క్రియతే" అని శ్రుతి. "తేషామేకైక ఏవ తావాన్ యావానసౌపూర్వః" ఇదివరకుం జెప్పంబడిన యాగాగ్ని యెంత మహిమగలదో ఈమనశ్చయనాద్యగ్నులును అంత మహిమ గలిగినవే" అని మనశ్చయనాదులన్నిటియందు యాగాగ్నిత్వాతిదేశము చేయం బడినది. ఈ 'యతిదేశాదులు మొదలగు కారణములనుబట్టి" అనుచో టనున్న "మొదలగు"అను పదమును బట్టి గ్రహింపవలయును.

51 సూ. న సామాన్యాదప్యుపలబ్ధేర్మృత్యువ న్నహి లోకాపత్తిః.

సామాన్యాత్ అపి= సామ్యమునుబట్టియు, న= యజ్ఞాంగములు గావు. మృత్యువత్= మృత్యువునకు వలె, ఉపలబ్ధేః= సామ్యము లేనట్లు ఉపలబ్ధమగుట వలన, లోకాపత్తిః= లోకమునను సామాన్యాపత్తి, నహి= లేదుగదా.

సూ. మనశ్చయనాదులును పూర్వోక్తములగు మానస కర్మలును (చూ. 3 అధ్యా. 3 పాద. 45 సూ.) మనస్సంబంధులైనవను సామ్యమున్నను పూర్వోక్త శ్రుతి వ్యర్థమగుట(చూ. 3 అధ్యా 3 పాద. 50 సూ.) మొదలగు గారణములనుబట్టి మనశ్చయనాదులు స్వతంత్రములె గాని యాగాంగములు గావు. 1 "ఈ సూర్యమండలమందున్న పురుషుండె మృత్యువు "2 అగ్నియె మృత్యువు" అని శ్రుతులలో సూర్యుని అగ్నిని మృత్యువుగ నొక్క మృత్యు పదముచేం జెప్పినను సూర్యునికి అగ్నికి మృత్యువునకు అత్యంత సామ్యము లేనట్లు మనశ్చయనాదులకు మానస

శరీరే= శరీరమున్నపుడె, భావాత్= ఆత్మయుండుటవలన, ఆత్మనః= ఆత్మయొక్క (అభావమును) ఏకే= కొందఱు చెప్పుదురు.

సూ. శరీరమున్నపుడు మాత్రమె చైతన్యాది ధర్మములు గనిపించుచున్నవి, శరీరము లేనప్పుడా చైతన్యాదులు గనిపించుట లేదు గాన శరీరముకంటె వేఱుగ ఆత్మ యనునది లేదని కొందఱందురు.

వివ: - ఇది పూర్వపక్ష సూత్రము. పురుషార్థసిద్ధికై మనశ్శ్రయనాదులు చేయవలయునని చెప్పుచుండుటప్రసంగవశమున మనశ్శ్రయనాదులు చేయునట్టి పురుషునిలోని యాత్మాస్తిత్వమును గూర్చి విచారము చేయఁబడుచున్నది.

54. మూ. వ్యతిరేకస్తద్భావాభావిత్వాన్నతూపలబ్ధివత్.

తద్భావాభావిత్వాత్= శరీరము (మరణస్థమయ్యున్న) ఉన్నను చైతన్యాదులు లేకపోవుటవలన, వ్యతిరేకః= ఆత్మ వేఱు, నతు= దేహము మాత్రము గాదు, ఉపలబ్ధివత్= దేహముకంటె ననుభవజ్ఞానము వేఱుపలబ్ధమైనట్లు.

సూ. జీవుడు మరణించినపుడు దేహమున్నను దేహధర్మములగు రూపాదులున్నను ఆత్మధర్మములగు చైతన్యమును జేష్టయు స్మృతి మొదలగునవి లేకపోవుటవలన ఆత్మ యనునది దేహముకంటె విలక్షణమైనదెగాని దేహము మాత్రము గాదు. పంచభూత సముదాయరూపమగు దేహముకంటె ఆ దేహమును గూర్చి తెలిసికొను ననుభవజ్ఞానము వేఱుగ నుపలబ్ధమైనట్లే ఆత్మయును వేఱైనదియె.

వివ: - ఇది సిద్ధాంత సూత్రము.

అంగావబద్ధాధికరణము

55 మూ. అంగావబద్ధాస్తు న శాఖాసు హి ప్రతివేదం.

అంగావబద్ధాః తు = కర్మాంగోపాసనలైతే, శాఖాసు న = శాఖల యందు మాత్రమేగాదు. ప్రతివేదం= ప్రతివేదశాఖలందు వర్తించును.

సూ. 1 ‘ ఓ యుపమన్యుని పుత్రుఁడా! నీవు దేనిని వైశ్వానరునిగా నుపాసించుచున్నావు” అను ప్రశ్నకు 2. “ఓ పూజ్యుడా! ఓరాజా! ద్యులోకమునే వైశ్వానరునిగా నుపాసించుచున్నానని చెప్పెను. నీ వేవైశ్వానరుని నుపాసించుచున్నావో యితఁడే మంచి తేజస్సుగల వైశ్వానరుఁడు” అను సమాధాన శ్రుతిలోఁ జెప్పఁబడిన వైశ్వానరోపాసనము దర్శపూర్ణమాసాది క్రతువులవలె సమస్తోపాసనమె గాని వ్యస్తోపాసనము గాదు. 3. “ఆత్మరూపుఁడగు వైశ్వానరుని తల ద్యులోకము కన్నులు సూర్యుఁడు” అని చెప్పిన సమస్తోపాసన శ్రుతితోఁ బై శ్రుతికి ఏకవాక్యత యుండుటవలనను. 4. “ఈ ద్యులోకమె వైశ్వానరాత్మ యొక్క శిరస్సుగాని సమస్త వైశ్వానరుఁడు గాదు అని చెప్పెను.” 5 “నీవు నన్నుఁ జేరి సరిగ వైశ్వానరుని సమస్తోపాసనము తెలిసికొని యుండకపోతివేని సరిగా తెలిసికోవని నీతల బ్రద్ధలయి పోయియుండేది.” అనుశ్రుతులలో వైశ్వానరుని వ్యస్తోపాసనను నిందించుచు సమస్తోపాసనమునె ప్రధానముగఁ జెప్పుటవలనను వైశ్వానరోపాసనము అన్ని యవయవములతోఁ గూడిన సమస్తమెగాని ఏ యవయవమున కాయవయవమును విడిగాఁ జెప్పు వ్యస్తోపాసనము గాదు. 6. “ద్యులోకము తల కన్నులు సూర్యుడు గాలి ప్రాణము అన్ని యవయవములతోఁ గూడిన వైశ్వానరుని నుపాసించువాఁడు అన్ని లోకములందు అన్ని ప్రాణులందు అన్ని ఆత్మలందు అన్నము ననుభవించుచున్నాడు” అని శ్రుతి సమస్తోపాసనకె ఫలమును జూపుచున్నది. కావున వైశ్వానరోపాసనము సమస్తమెగాని వ్యస్తము గాదు.

వివ:- 1. “ఔపమన్యవ కంత్వమాత్మానముపాస్సే”(ఛాం. 5, 12. 2. “దివమేవ భగవో రాజన్నితిహోవాచ ఏష వై సుతేజా ఆత్మావైశ్వానరోయంత్వ మాత్మానముపాస్సే” 3. ‘తస్యహవా ఏతస్యాత్మనో వైశ్వానరస్య మూర్ధైవ సుతేజాశ్చక్షుర్విశ్వరూపః’ (ఛాం. 5. 18. 2.) 4. “మూర్ధాత్వేష ఆత్మన ఇతిహోవాచ” (ఛాం. 5. 12. 2.) 5. మూర్ధాతే వ్యపతిష్య ద్యన్మాం నాగమిష్యః” (ఛాం. 5. 12. 2.) 6, ‘ స సర్వేషు లోకేషు సర్వేషు భూతేషు సర్వేష్వాత్మ స్వన్నమత్తి’ (ఛాం, 5. 12, 1) అని శ్రుతులు,

యుపాసనలును ఉపాసింప నక్కరలేదు, అట్లన్ని యుపాసనలు ఉపాసింపఁదలఁచు మనస్సునకు ఒకదానియందును నిలకడలేక ఆ యుపాసనలచేఁ బొందఁదగు నీశ్వరుని బొందలేకపోవుట తటస్థించును.

యథాకామాధికరణము

60 మూ. కామ్యాస్తుయథాకామం సముచ్చీయేరన్నవా పూర్వహేత్వ భావాత్.

యథాకామం= కోరిక ననుసరించి, పూర్వహేత్వభావాత్= పూర్వహేతు విటులేకపోవుటవలన, కామ్యాస్తు = కామ్యోపాసనలు స్వేచ్ఛగా, సముచ్చీయేరన్= అన్ని యుపాసింపవచ్చును.

సూ 1. "పుత్రజీవితమును గోరుచు ఇట్లు ఈ వాయువును దిక్కులనెడు గోవులకు దూడగా నుపాసించువాఁడు పుత్రమరణ శోకమున శోకింపఁడు" ఇత్యాది కామ్యోపాసనలందు సిద్ధించు ఫలము సమానముగ నుండుట అను పూర్వహేతు వింటులేకపోవుటవలన ఆ యా యుపాసకుల కోరిక ననుబట్టి అన్ని కోరికలను సిద్ధింపఁజేయు నన్ని యుపాసనలను గలిసిగాని లేక అయా కోరికలు సిద్ధించుటకై ఆయా యుపాసనలను విడిగాఁ గాని యుపాసింపవచ్చును.

వివ:- 1. "సయఏతమేవం వాయుం దిశాం వత్సం వేద న పుత్రరోదం రోదితి" (ఛాం. 3. 15 2) అని శ్రుతి.

యథాశ్రయభావాధికరణము

61 మూ. అంగేషు యథాశ్రయ భావః

అంగేషు= కర్మాంగములందు, యథాశ్రయభావః= వాని కాశ్రయమగు స్తుతులనుబట్టి చేయవలయును.

సూ. ఉద్గీథాది కర్మాంగములను ఆశ్రయించి వేదత్రయమందు విధింపఁబడిన యుపాసనలు ఆ యుపాసనల కాశ్రయమైన స్తోత్రాదులను బట్టి యా స్తోత్రములవలెఁ గలిసియె యుష్ఠింపఁదగినవి.

అన్ని వేదములందు సమానముగ నుండుటవలనను ఆశ్రయములైన స్తోత్రములను ఆశ్రయించిన యుపాసనలు కలిపియె యనుష్ఠింపదగినవి.

ఈ సూత్రమున కర్థాంతరమున సూత్రము.

సూ॥ గుణసాధారణ్య శ్రుతేశ్చ.

గుణ సాధారణ్య శ్రుతేః చ= కర్మగుణములగు నుద్గీథాదులు సమానమను శ్రుతిని బట్టియు.

భా. కర్మగుణములైన యుద్గీథాదులు సర్వవేద ప్రయోగములందు సమానములు గానిచో వానినాశ్రయించిన యుపాసనలు గలిపి యన్నియు నుండుట సంభవింపదు. కాని యుద్గీథాదులు అన్ని వేదములందుఁ బ్రయోగింపఁ బడుచున్నవి యను సంగతి శ్రుతినిబట్టి తెలియుచున్నది గాన ఆశ్రయముల సాహచర్యముబట్టి ఆశ్రయించిన యుపాసనలకును సాహచర్యము సిద్ధించు చున్నది.

65 సూ. నవాతత్సహ భావాఽశ్రుతేః,

తత్సహభావాఽశ్రుతేః= కలిసి చేయవలయునని, వినఁబడకపోవుట వలన. నవా= కలసి గాక విడిగా చేయవచ్చును.

భా. ముందు వేదములందు విధింపఁబడిన యంగములనువలె ఉపాసనలను గలిపిచేయవలయునని శ్రుతి తెలపకపోవుటవలన గలిపి యన్నియుఁ జేయక యిష్టమువచ్చినట్లు ఆయా కోరికలనుబట్టి విడివిడిగ నాయా యుపాసనలను జేయవచ్చును.

వి:- 1. "గ్రహం నా గృహీత్వా, చమసంవోన్నీయ, స్తోత్రముపాకరోతి స్తుతమనుశంసతి ప్రస్తోతస్సామగాయ, హోతరేతద్యజ" 'సోమపాత్రమును గ్రహించిగాని చమసము నెత్తిగాని స్తోత్రము నారంభింపవలయును, స్తుతతంత్రము ననుసరించి శస్త్రముమబఠింపవలయు' ఓప్రస్తోతా నీవు సామమును గానము చేయుము. ఓ హోతాః దానిని యజింపుము॥

బ్రహ్మ మీమాంసా దర్శనము

అంతరంగ బహిరంగ సాధన విచారమను

నాల్గవ పాదము

పురుషార్థాధికరణము

1. సూ. పురుషార్థోఽతః శబ్దాదితి బాదరాయణః

శబ్దాత్= శ్రుతివాక్యమునుబట్టి, అతః= ఈ యాత్మజ్ఞానము వలననే పురుషార్థః= పురుషార్థమగు మోక్షము (కలుగును), ఇతి=అని, బాదరాయణః= బాదరాయణుఁడనియె.

సూ. 1. "ఆత్మను దెలిసినవాఁడు శోకమును దాటును" ఇత్యాది శ్రుతి వాక్యములనుబట్టి వేదాంతమందు విహితమైన కేవలాత్మజ్ఞానము వలననే పురుషార్థమైన మోక్షము సిద్ధించునని బాదరాయణుఁ డనియె, ఇది సిద్ధాంత సూత్రము.

వివః_ " తరతి శోకమాత్మవిత్" (ఛాం. 7. 1. 3)

2. సూ. శేషత్వాత్పురుషార్థవాదు యథాన్యేష్వితి జైమినిః

అన్యేషు యథా= ఇతర క్రతువులందువలె. శేషత్వాత్= కర్మశేషమట వలన పురుషార్థవాదః= ఆత్మనుగూర్చి చెప్పిన శ్రుతి పురుష రూపమైన యాత్మ యొక్క అర్థవాదమె, ఇతి= అని, జైమినిః= జైమిని అనెను.

సూ. ఆత్మయె యన్ని కర్మలకుఁ గర్తయగుచున్నది గాన నా యాత్మ యన్ని కర్మలకంటె వేఱైనది. ఆత్మజ్ఞానముకూడ ఆత్మకంటే వేఱైనదే యగుటవలన ఆ జ్ఞానముఁ కూడఁ గర్మలతో సంబంధించినదే యగుట వలన "ఆత్మను దెలిసిన వాఁడు శోకమును దాటును" అని ఫలమును జెప్పు శ్రుతి పురుషరూపమైన యాత్మస్తుతి పరమైన యర్థవాదమె, 1. "ఎవని

వివ:- 1. యదేవ విద్యయా కరోతి శ్రద్ధయోపనిషదా తదేవ వీర్యవత్తరం భవతి" (ఛాం. 1. 1. 10) అని శ్రుతి.

5. మూ. సమన్వారంభణాత్.

సమన్వారంభనాత్= విద్యాకర్మలు కలిసియుండునట్లు చెప్పుటవలన

సూ. "పరలోకమునకుఁ బోవు వానిని విద్యాకర్మలు రెండు వెంబడించును" అని విద్యాకర్మలు ఫలసిద్ధిలోఁ గలిసి యుండునట్లు చెప్పుటవలనను, ఆత్మజ్ఞానమొక్కటె స్వతంత్రముగ మోక్షమునకుఁ గారణము గాదు, గాన కేవలాత్మజ్ఞానము మోక్షకారణమని చెప్పు శ్రుతి స్తుతిపరమైన యర్థవాదము.

వివ:- "తం విద్యాకర్మణీ సమన్వారభేతే"(బృ. 4. 4. 2.)అనిశ్రుతి.

6 మూ. తద్వతో విధానాత్,

తద్వతః=వేదార్థము గలవానికి, విధానాత్= విధించుటవలన.

సూ. "గురువునకు సేవచేసి మిగిలిన కాలమున యథావిధానముగా వేదము అర్థసహితముగఁ జదివి యాచార్య కులమునుండి మరలివచ్చి కుటుంబమున శుచియగు దేశమునఁ గూర్చుండి వేదమును జదువువాఁడై యుండవలెను, అనిశ్రుతి సమస్త వేదార్థమును దెలిసినవానికిఁ గర్మలువిధించుటవలన కేవలాత్మజ్ఞానము మోక్షమునకుఁ గారణమనుట స్తుతిమాత్రమే.

వివ:- "ఆచార్య కులాద్వేదమధీత్య యథావిధానం గురోః కర్మాతిశేషేణాభిసమావృత్య కుటుంబే శుచౌదేశేస్వాధ్యాయ మధీయానః" (ఛాం 8. 15, 1,) అని శ్రుతి.

7. మూ. నియమాచ్చ.

నియమాత్ చ= నియమించుట వలనను.

సూ. "ఇందు కర్మలను జేయుచునే నూఱేండ్లు జీవింపఁగోరవలయునను నియమము విధించుటవలనను కేవలాత్మజ్ఞానము మోక్షమునకుఁ గారణ మనరాదు.

వివ:- 'కుర్వన్నేవేహ కర్మాణి జిజీవిషే చ్ఛతం సమాః' (ఈశ. 2) అని శ్రుతి

8 మూ. అధికోపదేశాత్తు బాదరాయణస్యైవం తద్దర్శనాత్,

వివ:- ఇది 3 వ సూత్రమునకు ఖండనము "ఏతద్ధస్మ వై తద్విద్వాంస ఆహు ర్‌ఋషయః కావషేయాః కిమర్థావయమధ్యేష్యామహే కిమర్థా వయం యక్ష్యామహే ఏతద్ధస్మ వై తత్పూర్వే విద్వాంసోఽగ్నిహోత్రం న జుహవాం చక్రిరే" అగ్నిహోత్రములు నిష్ప్రయోజనములని ప్రాచీనులగు బ్రహ్మవిదులు వాటిని త్యజించిరి. కాన యాగాధ్యయనాది కర్మలన్నిటిని విడిచి మనము బ్రహ్మనిష్ఠులమై యుండవలెనని కావషేయులనిరి. "ఏతం వై తమాత్మానం విదిత్వా బ్రాహ్మణాః పుత్రైషణాయాశ్చ విత్తైషణాయాశ్చ లోకైషణాయాశ్చ వ్యుత్థాయాథ భిక్షాచర్యం చరంతి" (బృ. 3. 5. 1) సంసారి ధర్మరహితము నపహతపాప్మత్వాది ధర్మసహితమునగు నీ యాత్మను దెలిసికొని బ్రాహ్మణులు పుత్రవాంఛనుండి ధనవాంఛ నుండి విడివడి యజ్ఞోపవీతాదుల వీడి సన్న్యాసాశ్రమము స్వీకరించి బ్రహ్మమును బొందుటకై భిక్షాచర్యము చేయుచుండిరి, 'ఏతావదరే ఖల్వమృతత్వమిత్యుక్త్వా యాజ్ఞవల్క్యః ప్రవవ్రాజ' (బృ. 4, 5 15) ఓ మైత్రేయీ! ఆత్మజ్ఞానమె సన్న్యాసమె మోక్షమునకు సాధనమని చెప్పి యాజ్ఞవల్క్యుండు సన్న్యసించెను, ఇత్యాదిశ్రుతులు కర్మాచరణ త్యాగమునె చెప్పుచున్నవి కాన స్వతంత్రముగఁ గేవలాత్మ జ్ఞానము మోక్షసాధనమని భావము, 'యక్ష్యమాణో హ వై భగవంతోఽహమస్మి' (ఛాం, 5, 11, 5) ఓ పూజ్యులారా! నేను యజ్ఞము చేయఁబోవుచున్నాను. ఇక్కడ నుండుడుఁ మీకుఁ గావలసినంత ధనమిచ్చెదను, ఇత్యాది కర్మాచరణ శ్రుతులు వైశ్వానరోపాసనా విషయమని తెలియునది, బ్రహ్మవిదులు లోకసంగ్రహార్థము కర్మలు చేయుచున్నను వారికా కర్మలందభిమానము ఆసక్తి లేకపోవుట వలన వారు చేయు కర్మలు కర్మలుకాక యకర్మలగునని తెలియునది,

10 సూ. అసార్వత్రికీ.

అసార్వత్రికీ— సర్వవిద్యలకు సంబంధించినది గానిది

సూ. "పురుషుఁడు జ్ఞానముతోడను శ్రద్ధతోడను రహస్య విజ్ఞానముతోడను ఏ కర్మ చేయునో యది మిక్కిలి శక్తి గలదగును." (ఛాం. 1, 1, 10.) అను శ్రుతి ప్రకృతమైన ఉద్గీథోపాసనకు సంబంధించినదిగాని సర్వవిద్యలకు సంబంధించినది గాదు గాన విరోధింపదు.

వివ:- ఇది 4 వ సూత్రమునకు ఖండనము.

సూ. ఒకవేళ ఆ శ్రుతిలో జ్ఞానము గలవాఁడు అందు కర్మలనుజేయు చునె నూతేండ్లు జీవింపఁగోరవలయును అని విశేషము చెప్పినప్పటికిని ఆ శ్రుతిలోనే "ఇట్లుచేసినచో మనుష్యుని గర్మలంటవు" (ఈశ. 2) అని చెప్పటచే జీవించినంత కాలము కర్మలు చేయుచున్నను జ్ఞానసామర్థ్యము చేత జ్ఞానముగల వానిని గర్మలంటవు" అను విషయమును స్తుతించి చెప్పుటకై యా శ్రుతి కర్మలకుమతి నిచ్చుచున్నదనిగాని గ్రహింపవలయును.

వివ:- ఇది 7 వ సూత్రమునకు ఖండనము.

15 మూ. కామకారేణచైకే

ఏకే= కొందఱు శాఖలవారు, కామకారేణ చ= ఇచ్ఛాపూర్వకముగనే.

సూ 1. "ఈ బ్రహ్మమే మనకుఁ బ్రత్యక్షమై గనిపించులోకము. సంతానముచే ఏ పనిని సాధింతుము అని తలఁచి ప్రాచీనులగు బ్రహ్మ వేత్తలు సంతానమును కర్మలను ఉపాసనలను గోరరు" అని వాజసనేయ శాఖవారగు కొందఱు బ్రహ్మవేత్తలు ఇచ్ఛాపూర్వకముగనే కర్మసాధనము లగు సంతానాదులను విడచుటవలన కర్మాచరణము మోక్షజ్ఞానమునకు సాధనము అనియును స్వతంత్రముగఁ గేవలాత్మజ్ఞానము మోక్షమునకుఁ గారణమను శ్రుతి స్తుతికొఱకైన యర్థవాదమనియుఁ జెప్పరాదు.

వివ:- 1. ఏతద్ధస్మ వై తత్పూర్వే విద్వాంసః ప్రజాం నకామయంతే కిం ప్రజయాకరిష్యామో యేషాం. నోఽయమాత్మాఽయం లోకః." (బృ. 4. 4. 22) అని శ్రుతి.

16. మూ ఉపమర్దం చ.

ఉపమర్దంచ= అవిద్యా ప్రపంచనాశమును.

సూ. 1. "ఎప్పుడు ఈ పురుషునికి సర్వప్రపంచము బ్రహ్మమే యగునో అప్పుడు దేనిచేత దేనిని జూచును, దేనిచేత దేనిని వాసన చూచు ను", ఇత్యాది శ్రుతులచే సమస్త ప్రపంచము విద్యాసామర్థ్యము వలన నశిం చు నని తెలుప బడుటచేతఁ గర్మాచరణతోపాటుగాక స్వతంత్రమగు కేవ లాత్మజ్ఞానము చేతనె మోక్షము గలుగునని తెలియవలయు.

పరామర్శాధికరణము

18 సూ. పరామర్శం జైమినిరచోదనా చాపవదతి హి.

పరామర్శం= ఆశ్రమ పరామర్శయు విధికి గాదు, అచోదనాచ= విధిబోధక ప్రత్యయాదులు లేవుగూడ, అపవదతి హి= నిషేధించుచున్నది గూడ. జైమినిః= అని జైమిని.

సూ. "ధర్మ ప్రధానములగు మూఁడు ఆశ్రమములుగలవు" ఇత్యాది శ్రుతులలో కర్మల వీడవలయును అని బోధించు విధివాక్యములు గాని యా విధివాక్యములను దెల్పు విధివాక్యప్రత్యయములు గాని లేకపోవుటవలన అవి విధివాక్యములు గావు అందు ఆశ్రమముల సిద్ధవస్తుస్థితిమాత్రమె పరామర్శింప బడినది ఆ పరామర్శయు అశ్రమ స్తుతికే - ని విధించుటకుఁగాదు మఱియు 1. "ఎవఁడు అగ్నిహోత్రాది కర్మల విడుచునో వాఁడు దేవతా వీరుల జంపిన వాఁడగును" 2 "గురువున కిష్టమగు ధనమునిచ్చి యనుజ్ఞ పొంది పిదప సంతానమగు తీగెను ద్రెంపకుండఁ బుత్రులను గనుము" 3. "పుత్రులు లేని వానికిఁ బుణ్యలోకము లేదని యందఱు మూర్ఖులును గూడ నెఱుంగుదురు" అని శ్రుతులు కర్మల వీడరాదని నిషేధించు చున్నవి గూడఁ గనుకఁ గర్మల వీడరాదు కానఁ గేవలాత్మజ్ఞానము వలన మోక్షము గలుగునని చెప్పరాదని జైమిని తలఁచుచున్నాఁడు.

వివ:- 1, "వీరహా వా ఏష దేవానాం యోఽగ్ని ముద్వాసయతే" 2, "ఆచార్యాయ ప్రియం ధనమాహృత్య ప్రజాతంతుం మావ్యవచ్ఛేత్సీః" (తై, 1. 11, 1.) 3. "నా పుత్రస్యలోకోఽస్తీతి తత్సర్వేపశవో విదుః" అని శ్రుతులు, "బ్రహ్మచర్యమునుండి సన్యసింపవలెను" అను శ్రుతిని అపేక్షింపక యీ విచారము చేయఁబడినదని తెలియవలయు.

19 సూ. అనుష్ఠేయం బాదరాయణః సామ్యశ్రుతేః

సామ్యశ్రుతేః = సమానముగ వినఁబడుటవలన, అనుష్ఠేయం =అనుష్ఠింపఁ దగినది అని, బాదరాయణః= బాదరాయణుఁ డనెను.

సన్యసింప వలెను లేక గృహస్థాశ్రమము నుండి గాని, వానప్రస్థాశ్రమము నుండి సన్న్యసింపవలయును. గృహస్థాశ్రమాద్యధికారులకు ఈ శ్రుతి సన్యాసాశ్రమమును విధించుచున్నది. అథ పునరేవ వతీనాఽవ్రీతీ వా స్నాతకోఽస్నాతకోవా ఉత్సన్నాగ్ని రనగ్నికోవా" (జాబా. 4) మఱి గోదానాది వ్రతములు చేసిగాని చేయకగాని ఉపవాస దీక్షాస్నానము చేసిగాని చేయకగాని అగ్నిహోత్రమును విడిచిగాని అగ్నిహోత్రము చేయకగాని సన్న్యసింపవలయును" ఇత్యాది శ్రుతులు బ్రహ్మజ్ఞాన పరిపాకము గలవారు సన్న్యసింపవచ్చునని తెలుపుచున్నవి. "శరీరం మే విచర్షణం" (నా శరీరము విచక్షణమైనది) అను శ్రుతి బట్టి బధిరపంత్వంధాది వికలాంగులకు సన్న్యాసము నందధికారములేదని తెలియుచున్నది. మఱియు "అథ పరివ్రాడ్వివర్ణ వాసాః ముండోఽపరిగ్రహః శుచిరద్రోహీ భైక్షాణో బ్రహ్మ భూయాయ భవతి" (జాబా. 5) మఱి సన్న్యాసి కాషాయవస్త్రములు ధరించి, శిఖనువీడి, ఎవనినుండి యేమియు గ్రహింపక ఏ ప్రాణిని హింసింపక భిక్షావృత్తిచే జీవించుచు బ్రహ్మ సాక్షాత్కారము పొందును. అను శ్రుతినిబట్టియు బ్రహ్మజ్ఞానమువల్లనె సంన్యాసము సిద్ధించునని తెలియుచున్నది. కాన శ్రుతులందు సంన్యాసాశ్రమములు వినబడుచున్నవి. ఇట్లు ఊర్ధ్వరేతస్కులకుఁ గేవలాత్మజ్ఞానము వలననె స్వతంత్రముగ మోక్షము సిద్ధించునని భావము.

స్తుతిమాత్రాధికరణము

21 సూ. స్తుతిమాత్ర ముపాదానాదితి చేన్నాఽపూర్వత్వాత్.

ఉపాదానాత్ = స్వీకరించుటవలన, ఇతిచేత్ = అర్థవాదము అన్నచో అపూర్వత్వాత్ = క్రొత్తదగుటవలన, స్తుతిమాత్రం = స్తుతిమాత్రములు, న = కావు.

సూ. 1 "పృథివ్యాది రసములలో మిక్కిలి మిగుల దగు ఉద్గీథావయవమయిన ఓంకారము అన్ని రసములలోను మిగుల సారవంతమైనది. శ్రేష్ఠమైనది పరమాత్మవంటిది." 2. "ఈ పృథివియే ఋక్కు, అగ్నియే సామము" 3. "ఈ యిష్టకా చితాగ్ని ఈ భూలోకమె" 4. "ఈ యుక్తమగు శస్త్రము ఈ భూమియె" ఇత్యాదులందుఁ గర్మాంగములైన యుద్గీ

సూ. 1 "అనేక కథలను జెప్పఁడు" అని ప్రస్తావించి 2. 'వైవస్వతమను వనురాజు గలఁడు" 3. 'వైవస్వతుఁడగు యముఁడను రాజు గలఁడు" 4. "ఆదిత్యుఁడైన వరుణుఁడుగలఁడు" అని ప్రత్యేకముగాఁ గథలను విశేషించి చెప్పుటవలన, 5. మఱి యాజ్ఞవల్క్యునికి మైత్రేయి కాత్యాయని అని భార్యలు ఉండిరి" 6. దివోదాసుని కుమారుఁ డగు ప్రతర్దనుఁ డింద్రుని ప్రియమగు గృహమునకుఁ బోయెను' 7. పౌత్రాయణుఁడగు జీవశ్రుతి శ్రద్ధగా నిచ్చువాఁడై బహుదాతయై, అన్నదాత యునై యుండెను' ఇత్యాదులు ఉపాసనా స్తుతి పరములేగాని కథా పరములు మాత్రము గావు.

వివ:_ 1. 'పారిప్లవమా చక్షీత' 2. 'మనుర్వైవస్వతో రాజా' 3. 'యమో వైవస్వతః' 4. "వరుణ ఆదిత్యః" 5 "అథహ యాజ్ఞవల్క్యస్య ద్వేభార్యే బభూవతు ర్మైత్రేయీచ కాత్యాయనీ చ" (బృ. 4. 5.) 6. "ప్రతర్దనో హ దైవోదాసి రింద్రస్య ప్రియంధామోపజగామ" (కౌషే. 7, 1) 7. "జానశ్రుతిర్హ పౌత్రాయణ శ్రద్ధాదేయో బహుదాతా, బహుపాక్యఆస" (ఛాం. 4. 1. 1) అని శ్రుతులు.

24. మూ. తథా చైకవాక్యతోపబంధాత్.

తథా చ= అట్లును, ఏకవాక్యతోపబంధాత్= ఉపాసనలతో నేక వాక్యత నిబంధింపఁబడుటవలన.

సూ, అట్లును వానికి సన్నిహితములగు నుపాసనలతో నేక వాక్యత నిబంధింపఁ బడుటవలన 1. "మఱి యాజ్ఞవల్క్యునికి మైత్రేయి కాత్యాయని అను భార్య లిద్దఱుండిరి" ఇత్యాదు లుపాసనా స్తుతిపరములే గాని కథాపరములు గావు.

వివ:_ "ఆత్మా వా అరే ద్రష్టవ్యః" (బృ, 4, 5, 6) ఓ మైత్రేయీ! ఈ యాత్మయె చూడఁదగినది "అను నుపాసనతో" మఱి యాజ్ఞవల్క్యునికి మైత్రేయి కాత్యాయని యను భార్య లిద్దరుండిరి" అను దానికైకవాక్యత గలదు. ప్రతర్దనునికి సంబంధించిన శ్రుతి 'ప్రాణోస్మి ప్రజ్ఞాత్మా' ప్రజ్ఞాత్మయగు ప్రాణమునై యుంటిని. అనుదానితో నేకవాక్యత గలదు. "వాయు

వివ:- 1 “ తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషంతి యజ్ఞేన దానేన తపసాఽనాశకేన ” (బృ. 4. 4. 22) 2. “అథ యద్యజ్ఞ ఇత్యాచక్షతే బ్రహ్మచర్యమేవతత్” (ఛాం. 8. 5. 1) 3. ‘సర్వే వేదాయత్పదమామనంతి, తపాంసి సర్వాణి చ యద్వదంతి, యదిచ్ఛంతో బ్రహ్మచర్యం చరంతి, తత్తేపదం సంగ్రహేణ బ్రవీ మ్యోమిత్యేతత్’ (కఠ. 2, 15) ఇత్యాదులు శ్రుతులు. ‘కషాయపక్తిః కర్మాణి జ్ఞానంతు పరమాగతిః కషాయే కర్మభిః పక్వేతతోజ్ఞానం ప్రవర్తతే’ యజ్ఞాదికర్మలు కల్మషనాశ హేతువులు, జ్ఞానమో మోక్షమునకు సాధనము. కర్మలచే పాపము జీర్ణమైపోఁగా పిదప జ్ఞాన ముదయించుచున్నది’ అను స్మృతియు ఆశ్రమకర్మలు జ్ఞాన హేతువులని యీ భావమునె సూచించుచున్నదని భావము. ‘ఈ పరమాత్మను దెలియఁగోరు చున్నారు’ ఇత్యాదులు పూర్వోక్తములు గావు గాన వానిని విధివాక్యములుగనె గ్రహింపవలెను. ఇవి స్తుతిపరములు గావని భావము.

27 సూ. శమదమాద్యుపేతః స్యాత్తథాపితు తద్విధేస్తదంగతయా తేషా మవశ్యానుష్ఠేయత్వాత్.

తథాపి= అయిన, తదంగయా= ఆత్మజ్ఞానమునకు అంగములుగా, తద్విధేః=ఆశ్రమములను విధించుటవలన నిష్కామ యజ్ఞాదులు, తేషాం= ఆశ్రమాదులు, అవశ్యానుష్ఠేయత్వాత్= తప్పక యనుష్ఠింపవలసినవిగాన శమదమాద్యుపేతః స్యాత్= శమాదులతోఁ గూడినవాఁడై యుండవలెను.

సూ 1. ‘ ఆత్మను దెలిసిన వాఁడు పాపముచే నంటఁబడఁడు గాన ఆత్మగర్మలచే నంటఁబడదని తెలిసినవాఁడు బహిరింద్రియములను అంతరింద్రియములను నిగ్రహించినవాఁడై ధనాద్యేషణలను వీడి, సుఖదుఃఖాది ద్వంద్వముల సహించి ధ్యానమున నుండి ఆత్మయందే ఆత్మను జూచును ” అని శ్రుతి ఆత్మజ్ఞానమునకు శమదమాదులను సాధనములుగ విధించుటవలన సాధకుఁడు యజ్ఞాదులను అపేక్షింపకపోయినను శమదమాదులు తప్పక యనుష్ఠింపఁదగిన వగుట వలన శమదమాదులతోఁ గూడిన వాడై యుండవలయును.

అప్పుడు మావటీఁడు " గుగ్గిళ్ళు ఎంగిలివి కావా? అవి యేల తింటివి" అనఁగా ' ఈ గుగ్గిళ్లు తినక పోయినచో నేను జనిపోయియుందును. నవా అ జీవిష్యమిమానకాదన్, కామోమే ఉదపానం ' (ఛాం, 1. 10, 5) నీరు ఎక్కడనైన దొరకును" అని చెప్పెను. ఇది ఛాందోగ్యములో (1. 10. 1) నున్న గథ.

29 మూ, అబాధాచ్ఛ.

అబాధాత్ చ = బాధలేకపోవుట వలనను

సూ, ప్రాణాపాయ సమయమందె గాని యెవ్వడు అభక్ష్యములను దినరాదని చెప్పినప్పుడు 'ఆహారము శుద్ధమైనప్పుడు సత్త్వ శుద్ధి యగును" ఇత్యాది శాస్త్రములు బాధింపఁబడవు గావునఁ ప్రాణాపాయ సమయముల కంటె నితర సమయములందు అభక్ష్యములను భక్షింపరాదు.

30 మూ. అపి చ స్మర్యతే.

అపిచ స్మర్యతే = స్మృతులఁదును స్మరింపఁ బడుచున్నది గూడ,

సూ "ప్రాణాపాయస్థితిని బొందినపుడెటనుండి లభించినదైనను అట్టి యన్నము తిన్నవాఁడు నీటిచే దామరపాకు వలెఁ బాపముచే నంటఁ బడఁడు' 2 కల్లు ద్రావినవారును భక్షిఁపరాని పదార్థములను దినినవారు ను పురుగులై పుట్టుదురు " ఇత్యాది స్మృతులు అభక్ష్యములను దినరాదు.

వివ;_ 1 జీవితాత్యయ మాపన్నో యోఽన్న మత్తి యతస్తతఃలిప్యతే నూవవాపేన పద్మపత్రి మివాంభసా '2 ' సురాపాఃక్రితయో భవ త్యభక్ష్య భక్షణః ఇత్యాదులు స్మృతులు.

31 మూ. శబ్దశ్చాతోఽకామకారే.

అతః = కనుకనే శబ్దశ్చ = అన్నిదినవచ్చునను శ్రుతియు, అకామ కారే = స్వేచ్ఛాప్రవృత్తి కంటె భిన్నమైన స్థలములందే

సూ. కనుకనే ' భక్షింపరానిది అన్నదేదియు లేదు" ఇత్యాది' శ్రుతులు అర్థవాదములు గావునే ' కనుక బ్రాహ్మణుఁడు గల్లుద్రాగరాదు ఇత్యాది స్వేచ్ఛాచారమును నిషేధించు శ్రుతులు సార్థకము లగుచున్నవి

35 సూ. అనభిభవం చ దర్శయతి.

అనభిభవం చ= రాగాదులచేఁ దిరస్కరింపఁబడకుంటయును, దర్శయతి= శ్రుతి చూపుచున్నది.

సూ 1. 'బ్రహ్మ చర్యముచేఁ బొందఁబడిన పరమాత్మ ఆ బ్రహ్మ చర్యమును సాధించు వానినుండి నశింపదు' అను శ్రుతి బ్రహ్మచర్యాది సాధన సంపన్నుఁడు రాగద్వేషాది క్లేశములచేఁ దిరస్కరింపబడఁడని చూపుచున్నది గాన యాగాది కర్మలు బ్రహ్మచర్యాద్యాశ్రమ కర్మలుగను మోక్షసాధనములుగను గూడ నుండును.

వివ:- 1, 'ఏష హ్యాత్మా న నశ్యతియం బ్రహ్మచర్యేణాను విందతే' (ఛా, ౮, ౫, ౩) అని శ్రుతి.

అంతరాధికరణము

36. సూ. అంతరాచాపి తు తద్దృష్టేః

తద్దృష్టేః= అది కనిపించుటవలన, అంతరా చ అపితు= అనాశ్రమి యయి యున్నను.

సూ, ఏ ఆశ్రమ ధర్మముల నాచరింపని రైక్వుఁడు, వాచక్నవి మొదలైనవారు బ్రహ్మవేత్తలుగా నున్నట్లు శ్రుతియందుఁ గనిపించుట వలన (విదురునికి) భార్య చనిపోయిన వానికిని ఏ యాశ్రమమును స్వీకరింపని వారికిని, ద్రవ్యాది సంపద లేనివారికిని బధిరపంగ్వంధాదులకును బ్రహ్మవిద్య యందధికారము గలదు.

37 సూ. అపి చ స్మర్యతే.

అపి చ= మఱియు, స్మర్యతే= స్మృతులందుఁ జెప్పఁబడుచున్నది.

సూ. సంవర్తుఁడు మొదలైనవారు దిగఁబరులై యాశ్రమ కర్మలాచరింపకున్నను వారు మహాయోగులుగా నుండిరని ఇతిహాసములందుఁ జెప్పఁబడుచున్నది.

38. సూ. విశేషానుగ్రహశ్చ.

విశేషానుగ్రహః చ = విశేషములచే విద్యలయనుగ్రహమును.

సూ. మృతపత్నీకుఁడు, ఆశ్రమ శూన్యుఁడు మొదలగు వారికి

అభావేభ్యః = లేకపోవుటవల్ల, తద్భూతస్య=ఊర్ధ్వరేతస్స్థితి పొందినవానికి, అతద్భావః = మోక్షస్థితి నుండి జారకపోవుట, జైమినేరపి = జైమినికిని సమ్మతమె.

సూ. 1. "ఆచార్యుని యింటఁ దన శరీరమును మిగులఁ గృశింపఁ జేయు బ్రహ్మచర్యాశ్రమము మూఁడవది" 2. "సంన్యాసియై అరణ్యమును బొందవలయునని శాస్త్రము" 3 "ఆ వానప్రస్థాశ్రమము నుండి తిరిగి మరలి రారాదని వేద రహస్యము" 4. "ఆచార్యుని యనుజ్ఞ పొంది యా నాలుగు ఆశ్రమములలోను ఏదో యొక యాశ్రమమును శరీరము వదలువఱకు యథావిధిగా ఆశ్రయింపవలెను" అను నియమములు మోక్షచ్యుతి లేకపోవుటను దెలుపుటవల్లను, 5. "బ్రహ్మచర్యము పూర్తిచేసి గృహస్థుఁడు గావలయు, గృహస్థాశ్రమము నుండి వానప్రస్థుఁడై ప్రవ్రజింపవలయును లేనిచో బ్రహ్మచర్యము నుండియే సన్యసింపవలయును" అను ప్రమాణమును క్రిందినుండి పైకి ఆరోహణమునే గాని పై నుండి గ్రిందికి అవరోహణమును దెలుపక పోవుటవల్లను, 6. "లెస్సగా నను ష్ఠింపఁబడిన ఏ ధర్మముకంటె గుణహీనమైనను స్వధర్మమె శ్రేష్ఠము" అని శాస్త్రము దెలుపుటవల్లను, ఉత్తమమైన యూర్ధ్వరేతస్స్థితిని బొందిన వారికి ఆ స్థితినుండి జాఱుట గలుగదనుట జైమినికిని సమ్మతమె.

వివ:- 1. 'అత్యంత మాత్మానమాచార్యకులేఽవ సాదయం స్తృతీయః' (ఛాం. 2. 23. 1), 2. 'అరణ్యమియాదితి పదం', 3. 'తతోనపునరేయాదిత్యుపనిషత్', 4. 'ఆచార్యేణాభ్యనుజ్ఞాత శ్చతుర్ణామేక మాశ్రమం, అవిమోక్షాచ్ఛరీరస్య సోనుతిష్ఠేద్యథా విధి', 5. 'బ్రహ్మచర్యం సమాప్య గృహీ భవేత్ (జా. 4) గృహాద్వనీ భూత్వా ప్రవ్రజేత్ యదివేతరథా బ్రహ్మచర్యాదేవ ప్రవ్రజేత్' (జా. 4), 6. 'స్వధర్మే నిధనం శ్రేయః, పరధర్మో భయావహః' (గీత. 3. 35) అని శ్రుతి స్మృతులు.

ఆధికారికాధికరణము

41. సూ. నచాధికారిక మపి పతనానుమానాత్తద యోగాత్.

పతనానుమానాత్ = పతనము గలుగునని స్మరించుట వలన, తద

న్యశాస్త్ర సంస్కారశ్చ" ప్రమాదము వ్రతలోపము కలుగు వానప్రస్థుఁడు మూఁడు పగళ్ళు ఒకసారి చొప్పున మూఁడు దినములును, మూఁడు రాత్రులు ఒకసారి చొప్పున మూఁడు దినములును, మూఁడు దినములు యాచింపక లభించిన దానిని దినుట యను పండ్రెండు రాత్రులు ఉపవసించుట యను కృచ్ఛ్రవ్రతమును జేసి తృణకాష్ఠ సమృద్ధమగు దేశము న నీరు పోసి పెంచవలయును, సంన్యాసియును వ్రతభ్రష్టుఁడైనచో సోమలతను బెంచుట మాని వానప్రస్థుని వలెఁ బై ప్రాయశ్చిత్తమును జేయవలయును మఱియుఁ దనకు విహితమగు శాస్త్రమందుఁ జెప్పఁబడిన ప్రాణాయామాదులును జేయవలయును" అని చెప్పఁబడుటవలన వానప్రస్థ సన్న్యాసులకును ప్రాయశ్చిత్తము గలదని తెలియవలయును. ఇది సిద్ధాంత సూత్రము.

బహిస్తూభయథాధికరణము, స్మృత్యాచారాధికరణము.

43. మూ. బహిస్తూభయథాపి స్మృతేరాచారాచ్చ.

ఉభయథాపి = ఉపపాతక మహాపాతకములు రెండింటియందును, స్మృతేః = స్మృతినిబట్టియు, ఆచారాత్ చ ఆచారమువలనను, బహిఃతు = బహిష్కరింపఁదగిన వారే

సూ. ఊర్ధ్వరేతసులును వ్రతభ్రష్టులైనచో స్మృతులను బట్టియు శిష్టాచారమును బట్టియు వారి వ్రతభ్రంశము అది యుపపాతకమైనను మహాపాతకమైనను వారు బహిష్కరింపఁదగినవారే యగుదురు.

స్వామ్యధికరణము

44 మూ స్వామినః ఫలశ్రుతేరిత్యాత్రేయః

ఫలశ్రుతేః=ఫలశ్రుతినిబట్టి, స్వామిన=యజమానునికే ఫలమగును, ఇ'=అని, ఆత్రేయః=ఆత్రేయుఁడు.

సూ. 1. "హింకారము, ప్రస్తావము, ఉద్గీథము, ప్రతిహారము, నిధనము అను నైదు విధములైన సామములను ఇట్లు దెలిసి వర్షదృష్టితో నుపాసించువానికి గోరినప్పుడు వర్షసమృద్ధి యగు" ఇత్యాది శ్రుతులను బట్టి వర్షాది ఫలములు యజమానునికే చెప్పఁబడుటవలన యాగాంగోపాసనము యజమానునివే గాని ఋత్విజులవి గావని యాత్రేయుఁ డనెను.

సూ. 1. "కనుక బ్రాహ్మణుఁడు పాండిత్యమును నిశ్చయముగా సంపాదించుకొని బాల్యముతో =(బాలురకు సహజమగు చిత్తశుద్ధితో) నుండవలెను. శాస్త్రజ్ఞానమును మౌనమును (మననమును) సంపాదించి మునియై (మననము చేయువాఁడై) యుండవలెను. శ్రవణాదులను మౌనమును (ధ్యానమును) పొంది పిదప బ్రహ్మమును బొందినవాఁడగును" అను శ్రుతిలో చాల సహజమైన చిత్తశుద్ధియు పాండిత్యమును లభింపని పక్షమునఁ జిత్తశుద్ధి పాండిత్యములలో మూఁడవదగు మౌనము గూడ బ్రహ్మ విద్యాజ్ఞానము గల సంన్యాసికి చాల సహజ చిత్తశుద్ధి పాండిత్యములవలె సహకారి యగునని విధింపఁబడుచున్నది. 1. "స్వర్గము గోరువాఁడు దర్శపూర్ణమాసములచే యజ్ఞము చేయవలయు" మొదలగు వానియందు అగ్న్యాధానము మొదలగునవి సహకారులుగ విధింపఁబడినట్లు క్రొత్తగాఁ జెప్పుటవలన సహకారిగ మౌనము విధింపఁబడుచున్నదే గాని యనువాదము గాదు.

వివ:- 1. "తస్మాద్బ్రాహ్మణః పాండిత్యం నిర్విద్య బాల్యేన తిష్ఠాసేత్ బాల్యం చ పాండిత్యం చ నిర్విద్యాథ మునిరమౌనం చ మౌనం చ నిర్విద్యాథ బ్రాహ్మణః" (బృ. 5. 5. 1) అని శ్రుతి. మననము చేయువాఁడు ముని యను వ్యుత్పత్తిని బట్టి ముని యనఁగా మననము చేయువాఁడు, ముని గుణము మౌనము. "మునీనామప్యహం వ్యాసః" మునులలోఁ గూడ నేను వ్యాసుఁడను" అను ప్రయోగమును బట్టి ముని యనఁగా మననము చేయు జ్ఞానాతిశయము గలవాఁడని యర్థము గాన సామాన్య జ్ఞానవాచకమగు పాండిత్య పదముచే మనన రూప విశేషార్థకమగు మౌనము గతార్థము గాదు "వాల్మీకిర్మునిపుంగవః" (వాల్మీకి ముని శ్రేష్ఠుఁడు) అను ప్రయోగమును బట్టి వాల్మీకి వానప్రస్థుఁడు గాని సంన్యాసిగాఁడు గాన ముని యనఁగా సంన్యాసి యను నర్థము చెప్పరాదు. ఈ శ్రుతిలో చిత్తశుద్ధి పాండిత్యములకంటె మూఁడవదగు మౌనము విధింపఁబడుచున్నదని భావము.

48. మూ. కృత్స్నభావాత్తు గృహిణోపసంహారః.

కృత్స్నభావాత్ తు = సమస్త కర్మలు గృహస్థునికె చెప్పుటవలన, గృహిణా = గృహస్థునితో, ఉపసంహారః = ఉపసంహారము చేయఁబడెను.

వలయునని యర్థము చెప్పినపుడే ఆ బాల్యము బ్రహ్మజ్ఞానమునకు ఉప కారకముగ నన్వయించుటవలన బాలుఁడు ప్రౌఢమైన యింద్రియములు గలవాఁడు గాకపోవుటచే నితరులకుఁ దన యాత్మను బ్రకటించుటకుఁ గోరనట్లు బ్రాహ్మణుఁడును జ్ఞానాధ్యయన ధార్మికత్వాదులచేఁ దన్నుఁ బ్రకటింపక దంభదర్పాదులు లేక యుండవలయును అని యా శ్రుతికర్థము గ్రహింపవలయును.

వివ:- 1. "తస్మాద్బ్రాహ్మణః పాండిత్యం నిర్విద్య బాల్యేనతిష్ఠా సేత్" (బృ. 3. 5. 1) అని శ్రుతి. "యం నసంతం నచాసంతం నాశ్రుతం నబహు శ్రుతం నసువృత్తాం నదుర్వృత్తం వేద కశ్చిత్సబ్రాహ్మణః" (లోకములో జనులు ఎవ్వనిని సత్పురుషుఁడని గాని, దుష్టుఁడని గాని, మూర్ఖుఁడని గాని, బహుజ్ఞాని యనిగాని గుర్తింపరో, సాధుశీలుఁడనిగాని, దుశ్శీలుఁడనిగాని ఎఱుఁగరో అతఁడె బ్రాహ్మణుఁడు.) "గూఢ ధర్మాశ్రితో విద్వా నజ్ఞాత చరితం చరేత్. అంధవజ్జడవచ్చాపి మూకవచ్చ మహీం చరేత్" గూఢముగఁ దన ధర్మము నాశ్రయించి విద్వాంసుఁ డితరులకుఁ దన నడత తెలియనట్లు చరింపవలయును. గ్రుడ్డివానివలెను, మూర్ఖుని వలెను, మూఁగివాని వలెను భూమిని జరింపవలయును. "అవ్యక్త లింగోఽవ్యక్తాచారః" ము ముముక్షువు తన చిహ్నములు ప్రకటింపనివాఁడై పరులకుఁ దెలియని నడతగలవాఁడై చరింపవలయును. ఇత్యాది స్మృతులును బ్రహ్మవేత్త బాలునివలె నెవరికిఁ దెలియనివాఁడై యుండవలయు నని చెప్పుచున్నవి.

ఐహికాధికరణము

51. సూ. ఐహికమప్యప్రస్తుత ప్రతిబంధే తద్దర్శనాత్.

తద్దర్శనాత్=అట్లు కనిపించుటవలన, అప్రస్తుత ప్రతిబంధే = ప్రస్తుతము ప్రతిబంధములు లేనియెడల, ఐహికమపి=ఇహలోక కర్మయు ఫల సిద్ధికిఁ గారణమగును.

సూ. 1. "చాలమందిచే వెయ్యది వినుటకును లభింపదో వినుచున్న వారైనను జాలమంది దేనిని ఎఱుఁగరో దానిని జెప్పువాఁడు అద్భుతమైన

వివ:- 'అస్థూలమనణు' ఆత్మ స్థూలమైనది గాదు సూక్ష్మమైనది యును గాదు. బ్రహ్మైవేదమమృతంపురతః' ముందుగానున్న యిదం తయు అమృతమె బ్రహ్మమె' ఇత్యాది నిర్గుణబ్రహ్మ విషయములు అన్ని శ్రుతులందు సమానముగనె యున్నవని భావము. సగుణోపాసనలో మాత్రము హెచ్చుఁదగ్గులుండును. 'తం యథాయథోపాసతే తదేవ భవతి' ఆ పరమాత్మను ఎట్లు ఏ యే రూపగుణములతో ఉపాసించునో ఆయా రూపగుణములె కలుగును అని శ్రుతి. నిర్గుణోపాసనలో గుణములు లేక పోవుటచే భేదము లేదని భావము.

ఇది

శ్రీ వెంకమాంబా నారాయణశాస్త్రి దంపతుల తనయుఁడు

చర్ల గణపతిశాస్త్రిచే అనువదింపఁబడిన

బ్రహ్మమీమాంసా దర్శనమందుఁ మూఁడవ యధ్యాయమున

అంతరంగ బహిరంగసాధన విచారము

అను

నాల్గవ పాదము

ఆత్మత్వోపాసనాధికరణము

3. సూ. ఆత్మేతి తూప గచ్ఛంతి గ్రాహయంతి చ.

ఆత్మా ఇతి తు = ఆత్మ అనియె, ఉపగచ్ఛంతి = అంగీకరించు చున్నారు. గ్రాహయంతి చ = గ్రహింపఁజేయుచున్నారు గూడ.

సూ. 1. పూజ్యమైన యో దేవతా! నీవే నేనై యున్నాను. పూజ్య మైన దేవతా! నేనే నీవై యున్నావు నేనే బ్రహ్మమను ఇత్యాదులందుఁ బరమేశ్వరునిగా నంగీకరించుటవలనను, 3. అమృత స్వరూపమయిన యీ నీ యాత్మయె యంతర్యామి, 4. ఈ యాత్మయే యెల్లవాని లోపల నున్నది. 5 ఆ సద్రూపమయిన యాత్మయె సత్యము అదియె జగత్తున కాత్మ, అదే నీవై యున్నావు ఇత్యాదులందుఁ బరమేశ్వరుని నాత్మగా బోధించుటవలనను బరమేశ్వరుఁడను నేనే యని ధ్యానింపవలయును గాని బరమేశ్వరుఁడు నాకంటె భిన్నుఁడు అనియు నాకుఁ బ్రభువనియుఁ గాని ధ్యానింపరాదు.

వివ:- 1. త్వం వా అహమస్మి భగవో దేవతే, అహం వై త్వమసి భగవో దేవతే, 2. అహం బ్రహ్మాస్మి, 3. ఏష త ఆత్మాఽంతర్యామ్యమృతః (బృ. 3-7-3), 4. ఏష త ఆత్మా సర్వాంతరః (బృ. 3-4-1), 5. తత్స త్యం స ఆత్మా తత్త్వమసి (ఛాం. 6-8-7) ఇత్యాదులు శ్రుతులు. అథ యోఽన్యాం దేవతా ముపాస్తేఽన్యోఽసావన్యోఽహ మస్మీతి న స వేద (బృ. 1-4-10) మఱి యెవఁడు ఆత్మకంటె నితరమగు దేవతను ఇది వేఱు నేను వేఱు అని యుపాసించునో వాఁడు తెలియని వాఁడు. మృత్యోః స్సమృత్యు మాప్నోతి య ఇహ నానేవ పశ్యతి (బృ. 4-4-19) ఎవఁడు ఆత్మను ఇట భిన్నముగఁ జూచునో వాఁడు చావునుండి చావును బొందును, సర్వంతం పరాదాద్యోఽన్యత్రాత్మన స్సర్వం వేద (బృ. 4-5-7) ఎవఁడు సర్వపదార్థమును ఆత్మకంటె వేఱుగఁ జూచునో వానిని సర్వపదార్థములు శ్రేయస్సు నుండి పడఁద్రోయును ఇత్యాదులు శ్రుతులు భిన్నత్వమును నిరసించుచున్నవని తెలియునది. యత్రత్వస్య సర్వమాత్మైవాభూత్ తత్కేన కంపశ్యేత్ (బృ. 2-4-14) ఎప్పుడిట్లు చూచునో వానికి సర్వము ఆత్మయె యయ్యెనో అప్పుడు దేనిచే దేనిని జూచును. అను శ్రుతిని

యుంచి యుపాసింపవలయునని యర్థము చెప్పవలయును గాని బ్రహ్మ మందు సూర్యాదుల దృష్టి యుంచి యుపాసింపవలెనని చెప్పరాదు.

వివ :- 1. అదిత్యో బ్రహ్మ, 2. ప్రాణో బ్రహ్మ విద్యుద్బ్రహ్మ అని శ్రుతులు. "సయ ఏతదేవం విద్వానాదిత్యం బ్రహ్మేత్యుపాస్తే" (ఛాం. 3-19-4) ఇట్లు తెలిసినవాఁడై సూర్యుని బ్రహ్మముగా నుపాసించునో, 'యోవాచం బ్రహ్మేత్యుపాస్తే' (ఛాం. 7-2-2) ఎవఁడు వాక్కును బ్రహ్మగా నుపాసించునో ఇత్యాదులందును స్పష్టముగ సూర్యాదులందు బ్రహ్మదృష్టి చెప్పఁబడినదని తెలియవలయును. లోకమున నికృష్టులగు వారియందు ఉత్కృష్టదృష్టి యుంచఁబడును. అట్లయినచో ఫలము అధికముగ సిద్ధించును గాన బ్రహ్మదృష్టి చేయవలయునని భావము.

ఆదిత్యాదిమత్యధికరణము

6. సూ. ఆదిత్యాది మతయశ్చాంగ ఉపపత్తేః.

ఉపపత్తేః = ఉపపన్నమగుటవలన, అంగే = అంగోపాసనలో, ఆదిత్యాది మతయః చ = సూర్యాది బుద్ధులే యుంచవలయును.

సూ. 1. 'తపించుచున్న సూర్యుని ఉద్గీథముగ నుపాసింపవలయును' 2. 'హింకారము, ప్రస్తావము, ప్రతిహారము, ఉద్గీథము, నిధనము అను నైదు విధములు గల సామమును పృథివ్యాది లోకములుగ నుపాసింపవలయును' మొదలగు కర్మాంగములైన యుద్గీథాద్యుపాసనలను సూర్యాది బుద్ధితో నుపాసింపఁగా ఆ యుపాసనలు సూర్యాదుల వలె సంస్కరింపఁబడి, 3 జ్ఞానములోను శ్రద్ధతోను వేద రహస్యముతోను చేయు నుపాసన మిగుల శక్తి గలిగినదగును" అని శ్రుతిలో చెప్పిన ప్రకారము కర్మసమృద్ధిని గూర్చుటలో నుపపన్నము లగుటవలన ఉద్గీథాదులను సూర్యాదుల బుద్ధితోనే యుపాసింప వలయును గాని సూర్యాదులను ఉద్గీథాది బుద్ధితో నుపాసింపరాదు.

వివ :- 1. "య ఏవాసౌతపతి తముద్గీథ ముపాసీత" (ఛా. 2-2-1) 2. లోకేషు పంచవిధం సామోపాసీత (ఛాం. 2-2-1) 3. "యదేవ విద్యయా కరోతి శ్రద్ధయోపనిషదా తదేవ వీర్యవత్తరం భవతి" (ఛాం. 1-1-10) అని శ్రుతులు.

ఏకాగ్రతాధికరణము

11. యత్రైకాగ్రతా తత్రాఽవిశేషాత్.

అవిశేషాత్ = విశేషించి చెప్పకపోవుట వలన, యత్ర = ఎక్కడ, ఏకాగ్రతా=ఏకాగ్రత కలుగునో, తత్ర=అక్కడ ఉపాసింపవలయును.

సూ. ఉపాసన దిగ్దేశకాల విశేషములందుఁ జేయవలయునని నియమింపఁ బడకపోవుటవలన ఎప్పుడెక్కడ మనస్సున కేకాగ్రత కలుగునో అప్పుడక్కడ ఉపాసింపవలయును.

అప్రాయణాధికరణము

12. సూ. ఆప్రాయణాత్తత్రాపి హి దృష్టం.

ఆప్రాయణాత్ = శరీరము విడచువఱకు (ఉపాసింప వలెను), తత్రాపి = ఆ విషయమునఁ గూడ, దృష్టం = శ్రుతులలోఁ జూడఁబడినది.

సూ. శరీరము విడచువఱకు ఉపాసన సేయవలయును. 1. "జీవుఁడు శరీరము విడచునపుడు జ్ఞానము కలవాఁడగుచున్నాఁడు". 2. 'అట్టి విజ్ఞానముతోనే గమ్యస్థానము పొందును'. 3. 'మరణ సమయమున ఎట్టి మనస్సుగలవాఁడగునో ఆ మనస్సుతోడనె ప్రాణమును పొందును. ఆ ప్రాణము తేజస్సు గలదై ఆత్మతోఁ గూడఁ దాను సంకల్పించుకొన్న లోకమునకు ఆత్మను జేర్చును. 4. 'ఉపాసకుఁడు ఈ లోకమును విడుచునంతవఱకు ఉపాసన చేయవలయును' ఇత్యాది శ్రుతులలో జీవుఁడు శరీరము విడచునంతవఱకు ఉపాసన చేయవలయుననియు శరీరమును విడచు కాలమున నెట్టి మనస్సుతో నుండునో అట్టి వాఁడై లోకాంతరములు పొందుననియుఁ జూడఁబడుచున్నది.

వివ: 1. "విజ్ఞానో భవతి", 2. "సవిజ్ఞానమే నాన్వాక్రమతి", 3. 'యచ్చిత్తస్తేనైష ప్రాణమాయాతి ప్రాణస్తేజసా యుక్తస్సహాత్మనా యథాసంకల్పితం లోకం నయతి' 'సయావత్క్రతురయమస్మాల్లోకాత్ప్రైతి' అని శ్రుతులు. గడ్డిమీఁద ప్రాకు పురుగు తరువాతి పోచను బట్టుకొని ముందటి పోచను విడచునట్లును జీవుడు నుండును. 'యం యం వాపి స్మరన్ భావం త్యజత్యంతే కళేబరం తంతమేవైతి కౌంతేయ సదాతద్భావ

సర్వపాపములను దాటును. 'జ్ఞానినః సర్వపాపానిశీర్యంతేనాత్రసంశయః' జ్ఞానియొక్క పాపములన్నియు నశించును సందియము లేదు. అని శ్రుతిస్మృతులు విశేషించి ప్రాయశ్చిత్తాదుల వల్ల పాపము లన్నియు క్షయము పొందునని చెప్పుటచే 'అనుభవించినఁ గాని కర్మ క్షయింపదు' అను దానిని పై శ్రుతిస్మృతులు బాధించునని తెలియునది.

ఇతరాశ్లేషాధికరణము

14. మూ. ఇతరస్యాప్యేవ మసంశ్లేషః పాతేతు.

సూ. బ్రహ్మజ్ఞానము కలుగఁగాఁ బాపము అంటుకొననట్లే పుణ్యము కూడ అంటుకొనదు. అప్పుడు దేహము పడిపోఁగా మోక్షము తప్పక కలుగును.

వివ :- 'ఉభే ఉహ్యైవైష ఏతేతరతి' (బృ. 4-4-22) ఈ బ్రహ్మవేత్త పుణ్యపాపములు రెంటిని దాటును. అను శ్రుతిని బట్టి పాపము వలెఁ బుణ్యమును నశించునని తెలియుచున్నది కాన 'పాపము లన్నియు నశించు'నని సామాన్యముగా పాపశబ్దమును మాత్రమే ప్రయోగించి చెప్పినచోటఁ బుణ్యశబ్దము గూడ చెప్పఁబడినదని తెలియవలయును. కాన జ్ఞానము కలుగఁగా పుణ్యపాపములు నశించునని సూత్రమునఁ జెప్పఁబడినది.

అనారబ్ధాధికరణము

15. మూ. అనారబ్ధకార్యే ఏవతు పూర్వే తదవధేః

పూర్వే = ఆ పాపపుణ్యములు, అనారబ్ధకార్యే ఏవతు = ప్రారంభింపఁబడని కార్యములు గలిగినప్పుడే తదవధేః = ఆ శరీరము పోవుటయె అవధి అగుటవలన.

సూ. "బ్రహ్మవేత్తకుఁ బూర్వకర్మలచేఁ బ్రారంభింపఁబడి వచ్చిన దేహమున్నంతవఱకె మోక్షము గలుగుటలో నాలస్యమగును గాని పిదప వెంటనె మోక్షము పొందును" అని శ్రుతి శరీరము విడచిన పిదపనె మోక్షము కలుగునని చెప్పుటవలనఁ బూర్వకర్మలచే శరీరాది కార్యము

17. మూ. అతో౽న్యాపి హ్యేకేషా ముభయోః

అతః = అగ్నిహోత్రాదులకంటె, అన్యాపి = శ్రుతియోక్త సాధుకృత్య మును గలదు అది, ఏకేషాం హి = ఇతర శాఖలవారి విషయము కదా, ఉభ యోః = జైమిని బాదరాయణుల కిద్దఱకు సమ్మతమె.

సూ. అగ్నిహోత్రాది నిత్య కర్మల కంటె నితరములగు కామ్య కర్మలు "వాని పుత్రులు పిత్ర్యధనమును, స్నేహితులు సుకృతమును, శత్రువులు పాపమును బొందుదురు" అను శ్రుతి తాండిశాట్యాయన శాఖల వారికి చెందిన శ్రుతికి విషయములని తెలియునది. ఆ కామ్య కర్మలు జ్ఞానమునకు ఉపకారకములు గావను విషయము జైమిని బాదరాయణు లకు సమ్మతమె.

వివ :- "తస్య పుత్రా దాయముపయంతి సుహృదస్సాధుకృత్యాం ద్విషంతః పాపకృత్యాం" అని శ్రుతి. బ్రహ్మవేత్త యొక్క పుణ్యము, వాని మిత్రులందుఁ దానుజేసిన పుణ్యకర్మలవంటి కర్మలను, శత్రువు లందుఁ దన పాప కర్మలవంటి కర్మలను గలిగించి జ్ఞానముచే ఆ బ్రహ్మ వేత్త యొక్క పుణ్యపాపములు నశించునని భావము.

విద్యావీర్యవత్తరాధికరణము

18. మూ. యదేవ విద్యయేతి హి.

యదేవ = ఏదైతే, విద్యయా = జ్ఞానముతోఁ జేయబడునో అది వీర్య వత్తరమైనది, ఇతి హి = అని చెప్పుచున్నది గదా.

సూ. 1. "ఏది జ్ఞానముతోడను శ్రద్ధతోడను వేదరహస్యముతోను, జేయుచున్నాఁడో యీ కర్మయె మిగుల శక్తి గలదగును" అని శ్రుతిలో జ్ఞానాదులతోఁ జేసిన కర్మ మిగుల శక్తి గలదగునని చెప్పుట వలనను, 2. "ఆ యీ యాత్మను యజ్ఞముచేఁ దెలిసికొనఁ గోరుచున్నారు" అని జ్ఞానములేకుండఁ జేసినను కేవల కర్మచే ఆత్మజ్ఞానము గలుగునని చెప్పుట వలనను, జ్ఞానముచేఁ జేసినచో మిగుల శక్తియును జ్ఞానము లేకుండఁ జేసినచో సామాన్య శక్తియును గలుగునని తెలియుచున్నది గాన జ్ఞాన

బ్రహ్మ మీమాంసా దర్శనము

ఫలాశ్రియ విచారము

నాల్గవ అధ్యాయమున ఉత్క్రాంతిక్రమ మను రెండవ పాదము

వాగధికరణము

1. మూ. వాఙ్మనసి దర్శనాచ్ఛబ్దాచ్చ.

దర్శనాత్=కనిపించుటవలనను, శబ్దాత్ చ=శబ్దమువలనను, వాక్=వాక్కు, మనసి=మనస్సున లీనమగును.

సూ. 'ఓ సౌమ్యుఁడా! చనిపోవు పురుషుని వాక్కు మనస్సునందును, మనస్సు ప్రాణమందును, ప్రాణము తేజస్సునందును, తేజస్సు పరదేవత యందును లయమగుచున్నవి' అను శ్రుతిలో వాక్కు అనుదానికి వాగ్వ్యాపారమని యర్థము చెప్పవలయును. మనస్సు యొక్క వ్యాపారమున్నపుడే వాగ్వ్యాపారము లీనమగుట లోకమున మనుజుఁడు చనిపోవునపుడు గనిపించుట వలనను, వృత్తివృత్తిమంతముల కభేదము గాన వాక్కు అను పదమునకు వాగ్వ్యాపారము అని అర్థము చెప్పుట యుక్తమగుటవలనను మనస్సుయొక్క వ్యాపారమందు వాక్కు యొక్క వ్యాపారము లీనమొందుచున్నదని యర్థము చెప్పఁకొనవలెను.

వివ :- "అస్య పురుషస్య సోమ్య ప్రయతో వాఙ్మనసి సంపద్యతే మనః ప్రాణే ప్రాణ స్తేజసి తేజః పరస్యాం దేవతాయాం" (ఛాం. 6-8-6) అని శ్రుతి.

2. మూ. అత ఏవ చ సర్వాణ్యను.

అత ఏవ=కనుకనే, సర్వాణి=సర్వేంద్రియములు, అను=మనస్సుననుసరించును.

సూ. చనిపోయిన పురుషునిలోని తేజస్సు చల్లారఁగా పిదప మనస్సున లీనమైన యింద్రియములలో పునర్జన్మమును బొందును ఇత్యాది శ్రుతులందును పూర్వసూత్రమందు జెప్పఁబడినట్లు ఇంద్రియములతో అనుదానికి ఇంద్రియ వ్యాపారములతో అని చెప్పి కన్ను మొదలగు నింద్రియములన్నిఁటి వ్యాపారములును మనస్సునందు లీనమగుచున్నవని యర్థము చెప్పకొనవలయును.

సూ. 1. 'ప్రయాణము చేయు రాజును సేవకు లనుసరించునట్లే జీవుఁడు ఎగ యూపిరి తీయుచున్న చివరికాలమున నీ జీవునిఁ బ్రాణము లన్నియు ననుసరించిపోవుచున్నవి', 2. 'పరలోకమునకుఁ బోవుచున్న జీవునిని ఆ ప్రాణము వెంబడించి పోవుచున్నది. ఆ పోవుచున్న ప్రాణము ననుసరించి యింద్రియము లన్నియుఁ బోవుచున్నవి'. 3. 'చివరి కాలమున జీవుడు ఫలప్రాప్తికి విశేషజ్ఞానము గలవాఁడగును. అని శ్రుతులలో ప్రాణము జీవునితో పాటు పోవుచున్నదనియు ఫలము పొందు జ్ఞానము గలవాఁడనియు చెప్పుటవల్ల ఆ ప్రాణము ప్రాణములకుఁ ప్రభువైన జీవుని యందు లయించుచున్నదని తెలియునది.

వివ :- 1. "ఏవ మేవేమ మాత్మాన మంతకాలే సర్వే ప్రాణా అభి సమాయంతి యత్రైత దూర్ధ్వోచ్ఛ్వాసీ భవతి" 2. "తముత్క్రామంతం ప్రాణోఽనూత్క్రామతి" (బృ. 4-4-2), 3. 'సవిజ్ఞానో భవతి' అని శ్రుతులు. ప్రాణము తేజస్సునందును తేజస్సు పరదేవతయందు లయ మగుచున్నది అని శ్రుతిలో ప్రాణము తేజస్సునందు లయమొందుచున్న దని చెప్పఁబడినను ప్రాణములకు జీవుఁడు ప్రభువగుటవలనను, శరీరము నుండి ప్రాణములు విడిపోవుట జీవునిని బట్టి ముఖ్యముగఁ గలిగినవగుట వల్లను ఇతర శ్రుతులందుఁ జెప్పఁబడిన విశేషము లిక్కడ అపేక్షించుకొని ప్రాణము జీవునియందు లయించుచున్నదని చెప్పుకొనవలెనని భావము.

5. సూ. భూతేషు తచ్ఛ్రుతేః.

తచ్ఛ్రుతేః = అట్టి శ్రుతిని బట్టి, భూతేషు = సూక్ష్మభూతములందు లయించును.

సూ. ప్రాణములతోఁ గూడిన జీవుఁడు తేజస్సుతో పాటు చరించు సూక్ష్మ భూతములందు లయించును. ప్రాణము తేజస్సునందు లయించు నను శ్రుతినిబట్టి తెలియునది.

వివ :- స్రుఘ్న దేశమునుండి మధురకుఁ బోయి మధుర నుండి పాటలిపుత్రమునకుఁ బోవుచున్నాఁడని చెప్పనప్పుడు మధ్యమున్న మధురను జెప్పకపోయినను మధురకు వెళ్ళియె పాటలి పుత్రమునకుఁ బోవు చున్నాఁడని యర్థము తోఁచునట్లు ఇందు ప్రాణము జీవుని యందును

లయమగుచున్నది" అని శ్రుతియందు విద్వాంసునకును అవిద్వాంసునకును సమానముగనె ప్రాణాదులు జీవుని విడిచిపోవునని చెప్పుటవలన అవిద్వాంసుని వలెను విద్వాంసుడును భూతములందు లయమగుట సమానమె. అవిద్వాంసుఁడు దేహమునకు బీజములైన భూత సూక్ష్మముల నాశ్రయించి కర్మలచే దేహాంతరమును బొందఁబోవును. విద్వాంసుఁడు మాత్రము అవిద్యాదిక్లేశములను నశింపఁజేయకయె మోక్షనాడి ద్వారా యపరవిద్యా (వేదవిద్యా) శక్తిని బట్టి మోక్షమువలె శాశ్వతము గాక పోయినను స్వర్గాదులనుబట్టి శాశ్వతమగు బ్రహ్మలోక పదమును బొందును అని తెలియవలయు.

వివ :- 1. "ప్రాణస్తేజసి, తేజః పరస్యాం దేవతాయాం" (ఛాం. 6-8-6) అని శ్రుతి.

తదాపీత్యధికరణము - సంసారవ్యపదేశాధికరణము

8. మూ. తదాపీతేః సంసార వ్యపదేశాత్.

తత్ = తేజస్సు మొదలగునది, ఆపీతేః = సంసార మోక్షము కలుగువఱకుండుటవల్లను, సంసార వ్యపదేశాత్ = దానికి సంసారము గలుగునని చెప్పుట వలన.

సూ. "కొందఱు దేహులు వారి కర్మలనుబట్టియు, వారి జ్ఞానమును బట్టియు శరీరము గ్రహింతురు. మనుష్యాది జన్మలను బొందుదురు. కొందఱు అధములు స్థావరరూపమును బొందుదురు" అని శ్రుతి యందుఁ జెప్పఁబడిన ప్రకారము తేజస్సు మొదలగు భూతములు, జ్ఞానముచేత మోక్షము పొందువఱకు సంసారము పొందుచుండునని "తేజస్సు పరదేవత యందు లయమగును" అనుదానికి అర్థము గ్రహింపవలయును.

వివ :- "యోనిమన్యే ప్రపద్యంతే శరీరత్వాయ దేహినః స్థాణుమన్యేఽనుసంయంతి యథాకర్మ యథా శ్రుతం" (కఠ. 5-7) తేజ. 'పరస్యాం దేవతాయాం' (ఛాం. 6-8-6) అని శ్రుతులు.

9. మూ. సూక్ష్మం ప్రమాణత శ్చతదోపలబ్ధేః.

కోరికల నుండి విడివడినవాఁడై, కోరికలన్నియుఁ దీరినవాఁడై, ఆత్మమును మాత్రమె కోరునో వాని ప్రాణములు వెడలవు. వాఁడు బ్రహ్మమే యగుచు, బ్రహ్మమును బొందుచున్నాఁడు" అని శ్రుతి బ్రహ్మవేత్త దేహమునుండి ప్రాణములు వెడలవని నిషేధించుటచేత బ్రహ్మవేత్త ప్రాణములు వెడలవన్నచో ఈ నిషేధము జీవుని నుండి ప్రాణములు వెడలవని చెప్పుటకేగాని శరీరము నుండి వెడలవని చెప్పుటకుఁ గాదు కనుకనే". 2. "ఆ జీవుని నుండి ప్రాణములు వెడలవు" అని శ్రుతి జీవుని నుండి మాత్రమె ప్రాణములు వెడలవని స్పష్టము చేయుచున్నది గాన శరీరము నుండి ప్రాణములు వెడలునని చెప్పవచ్చును."

వివ:- ఇది పూర్వపక్షసూత్రము. 1. "అథాఽకామయ మానోయోఽకామో నిష్కామ ఆప్తకామ ఆత్మకామో భవతి, న తస్యప్రాణా ఉత్క్రామంతి" బ్రహ్మైవసన్ బ్రహ్మాప్యేతి (బృ. 4-4-6) నతస్య ప్రాణా ఉత్క్రామంతి అని శ్రుతులు.

13. సూ. స్పష్టో హ్యేకేషాం.

ఏకేషాం = కొందఱు శాఖలవారి శ్రుతులలో, స్పష్టో హి = స్పష్టముగానున్నది గదా.

సూ. 1. "ఎప్పుడు ఈ విద్వాంసుఁడు చనిపోవునో అప్పుడు ప్రాణములు వాని నుండి వెడలునా వెడలవా" అని యార్తభాగుఁ డడుగఁగా 2. అవి వెడలవు. 3. 'ఈ బ్రహ్మవేత్త యందే యేకీభవించుచున్నవి' 4. 'అప్పుడు దేహము ఉబ్బును, బాహ్య వాయువుచే నిండింపఁబడును. అట్లు నిండింపఁబడినదై చనిపోయి పడుచున్నది అని యాజ్ఞవల్క్యుఁడు చెప్పెను. 5. 'వానినుండి ప్రాణములు వెడలవు అతనియందె లయించుచున్నవి'. 6. 'ఇందె బ్రహ్మమును బొందును' అని కాణ్వాది శాఖలవారి శ్రుతులు స్పష్టముగా బ్రహ్మవేత్తయొక్క ప్రాణములు వానినుండి వెడలవనియు ఆ బ్రహ్మవేత్తయందే లయించుచున్నవని చెప్పుటవలన బ్రహ్మవేత్తయొక్క శరీరము నుండి ప్రాణములు వెడలినను ఆ బ్రహ్మవేత్త జీవుని నుండి వెడలక ఆ జీవునియందె లయించును.

వివ :- 1. 'యత్రాయం పురుషోమ్రియతే ఉదస్మాత్ప్రాణా,

తాని = ఆ యింద్రియములు, పరే = పర బ్రహ్మమున లయించును, తథా = అట్లు శ్రుతియు, ఆహ హి = చెప్పెను గదా.

సూ. 1. "అంతటను బ్రహ్మముఁ జూచు విద్వాంసుని యొక్క ప్రాణ శ్రద్ధాదులగు పదునారు కళలును పురుషునినె పొందునవియై నదులు సముద్రమున లయించునట్లు పురుషునినే పొంది యస్తమించును" అను శ్రుతి వాగాది ప్రాణములు పురుషునినె పొంది లయించుచున్నట్లు చెప్పు చుండెను గాన బ్రహ్మవేత్త యొక్క ఇంద్రియములు భూతములును బ్రహ్మయందె లయించుచున్నవి.

వివ :- 1. "ఏవమేవస్య పరిద్రష్టురిమాః షోడశ కళాః పురుషాయ ణాః పురుషం ప్రాప్యాస్తం గచ్ఛంతి" (ప్రశ్న. 6-5) అని శ్రుతి. 'గతాః కళాః పంచదశ ప్రతిష్ఠాః' (మం. 3-2-7) ప్రాణాదులగు పదునైదు కళలు తమ ప్రకృతులగు పృథివ్యాదులను పొంది బ్రహ్మమందు లయించు చున్నవి. అను శ్రుతి వ్యవహారము ననుసరించి చెప్పఁబడినదని తెలియు వలయును. 'అంతటను బ్రహ్మముఁ జూచు' అను శ్రుతి బ్రహ్మవేత్త యొక్క కళలన్నియు బ్రహ్మమే యగుచున్నవని చెప్పుచున్నది కావున ఈ రెండు శ్రుతులకు విరోధము లేదని భావము.

అవిభాగాధికరణము

16. మూ. అవిభాగో వచనాత్.

వచనాత్ = శ్రుతి చెప్పుటవలన, అవిభాగః = విభాగము లేక లయించును.

సూ. 1. 'ఈ కళల నామరూపములు భేదించుచున్నవి, సముద్రమున నదులవలె పురుషునియందుఁ గళలు లయమొందిన పిదప పురుషుఁ డనియే చెప్పఁబడును. ఇది తెలిసినవాఁడు కళారహితుఁడై యమృతుఁ డగును' అని శ్రుతి కళలన్నియు మిగులక లయించునని చెప్పుటచే బ్రహ్మవేత్త యొక్క ప్రాణాది కళలన్నియు విభాగము లేక మిగులక బ్రహ్మయందె లయమొందును.

వివ :- భిద్యేతే తాసాం నామరూపే, పురుష ఇత్యేవం ప్రోచ్యతే స ఏషోఽకలోఽమృతో భవతి (ప్ర. 6-5) అని శ్రుతి.

భావివిషయ స్ఫురణచే జ్ఞానసామర్థ్యము చేత తలనుండి వెడలుచున్నాఁడనియు అవిద్వాంసుఁడు మిగిలిన స్థానములనుండి వెడలుచున్నాడనియు ఈ సూత్రముచేఁ జెప్పఁబడుచున్నది. "శతంచైకా చ హృదయస్య నాడ్యస్తాసాం మూర్ధాన మభి నిఃసృతైకా, తయోర్ధ్వ మాయన్నమృతత్వమేతి విష్వఙ్ఙన్యా ఉత్క్రమణే భవంతి" (ఛాం. 8-6-6) హృదయమున ముఖ్యమగు నాడులు నూటయొకటి యున్నవి. వాటిలో సుషుమ్న అనునొక నాడి బ్రహ్మ రంధ్రమును జొచ్చియున్నది. ఆ నాడిచే పైకిఁబోవువాఁడు అమృతత్వమును బొందును. మిగిలిన నాడులు జీవుఁడు శరీరము నుండి వెడలుటకే యగును కాని యమృతత్వమునకుఁ గావు. అని శ్రుతిలోఁ జెప్పఁబడినట్లు జ్ఞాన సామర్థ్యము చేత సుషుమ్నా నాడి ద్వారా విద్వాంసుఁడు మాత్రము వెడలి అమృతత్వమును బొందువని అవిద్వాంసులు ఇతర నాడుల ద్వారా వెడలి కర్మానుసారముగా ఆయా లోకములఁ బొందుదురని భావము.

రశ్మ్యనుసార్యధికరణము

18. సూ. రశ్మ్యనుసారీ.

రశ్మ్యనుసారీ=సూర్యరశ్ముల ననుసరించినవాఁడై వెడలును.

సూ. 1. "పిదప నెప్పుడు జీవుఁడు ఈ శరీరము నుండి వెడలునో అప్పుడు ఈ నాడులందు వ్యాపించిన కిరణముల ద్వారా పైకిఁ బోవుచున్నాఁడు". 2. "ఆ నాడిచేఁ బైకిఁబోవువాఁ డమృతత్వము పొందును" అని శ్రుతిలో రాత్రియందని గాని పగటియందని గాని విశేషించి చెప్పక పోవుటవల్ల మరణించి అన్ని కాలములందును సూర్యకిరణముల ననుసరించి పైకిఁ బోవుచున్నాఁడని తెలియవలయు.

వివ :- 1. "అథ యత్రైత దస్మాచ్ఛరీరా దుత్క్రామ త్యథైతై రేవ రశ్మిభి రూర్ధ్వ మాక్రమతే" (ఛాం. 8-6-5), 'తయోర్ధ్వ మాయన్నమృతత్వమేతి' (ఛాం. 8-6-6) అని శ్రుతులు.

19. సూ. నిశినేతిచేన్న సంబంధస్య యావద్దేహభావిత్వా ద్దర్శయతి చ.

లోకాచారమును మన్నించుటకును తండ్రి యిచ్చిన స్వచ్ఛంద మరణమును జూపుటకును భీష్ముఁడు ఉత్తరాయణ ప్రవేశము వఱకు శరీరము విడక యుండెను గాని యుత్తరాయణమున శరీరము విడచినఁ గాని యుత్తమ లోకములు రావని గాదని తెలియవలయు. కాన ఏ కాలమునఁ జనిపోయినను జ్ఞానసామర్థ్యముచే విద్యాఫలము గలుగునని భావము.

21. సూ. యోగినః ప్రతి చ స్మార్తే చైతే.

యోగినః ప్రతి=యోగులను గూర్చి, స్మర్యతే చ=స్మృతియందు స్మరింపఁబడుచున్న ఉకూడా ఏతే=ఈ సాంఖ్యులు యోగులు, స్మార్తే చ=స్మృతియందుఁ జెప్పఁబడినవాడే.

సూ. 'ఓ యర్జునా! యే కాలమందు యోగులు చనిపోయినవారై పుట్టుక చావులను, మోక్షమును బొందుదురో యా కాలమును నీకుఁ జెప్పెదను' అని స్మృతి యోగులను గూర్చియె చెప్పుచున్నది గాన స్మృతియందుఁ జెప్పఁబడిన సాంఖ్యులను గూర్చియు యోగులను గూర్చియు ఉత్తరాయణము శ్రేష్ఠమనియు అందు పోవువారు మోక్షమును బొందుదురని చెప్పుటవలన స్మృతికాధారముగు శ్రుతియందుఁ జెప్పఁబడిన యుపాసకుఁని కాలనియమము లేదు రాత్రిగాని పగలుగాని యుత్తరాయణమునఁ గాని దక్షిణాయనమునఁ గాని విద్యాసామర్థ్యముచే ఉత్తమగతిని బొందెదరని తెలియవలయును.

వివ:- యత్రకాలే త్వనావృత్తి మా వృత్తించైవ యోగినః, ప్రయాతా యాంతి తం కాలం వక్ష్యామి భరతర్షభ అని (గీత. 8-23)

ఇది

శ్రీ వెంకమాంబా నారాయణశాస్త్రి దంపతుల తనయుఁ డగు
చర్ల గణపతిశాస్త్రిచే అనువదింపఁబడిన
బ్రహ్మమీమాంసా దర్శనమందు ఫలాశ్రయ విచారమను
నాల్గవ యధ్యాయమున ఉత్క్రాంతి క్రమమను రెండవ పాదము.

6-2-15) బ్రహ్మవేత్తలు బ్రహ్మలోకము నందుత్తములై హిరణ్యగర్భుని దగ్గరఁ జాల కాలముందురు. 'తస్మిన్ వసతి శాశ్వతీస్సమాః" (బృ. 5-10-1) బ్రహ్మలోకమందు శాశ్వత సంవత్సరము లుండును. ఇత్యాది శ్రుతులలో వెళ్ళఁదగినది బ్రహ్మలోకమని కూడఁ జెప్పఁబడినది. పై శ్రుతులలో "మఱి యీ సూర్య కిరణముల ద్వారానే పైకి పోవుదురు" అని నిర్ధారణగాఁ జెప్పుటచే రాత్రి సూర్యరశ్మి సంబంధము లేదుగదా అను సందేహమును వారించుటకై రాత్రి గూడ సూర్యరశ్మి సంబంధము గలదని యీ ఆ సూర్యరశ్ముల ద్వారానే పోదురు అని చెప్పుటకే గాని అర్చిరాది మార్గముగుండఁ బోవరని నిషేధించుటకుఁ జెప్పఁబడలేదని తెలియవలయును. 'స యావత్క్షిప్యేన్మనస్తావదాదిత్యం గచ్ఛతి' (ఛాం. 8-6-5) విద్వాంసుఁడు మనోవేగముతో సూర్యుని బొందును. ఇట ఇతర మార్గములకంటె అర్చిరాది మార్గమున మనోవేగముతోఁ బోవునని యర్థము గాదు. మార్గమొకటే యయ్యును 'ఇంటికిఁ ద్వరగా వత్తును' అని లోకమునఁ జెప్పునట్లు మనోవేగముతోఁ బోవునని చెప్పఁబడెను గాని మార్గములనేకములుండి ఈ మార్గమునఁ ద్వరగాఁ బోయినచోఁ బోవునని చెప్పుటకు మాత్రముగాదని తెలియునది. 'అథైతయోః పథోర్న కతరేణచన' (ఛాం 5-10-8) క్షుద్ర జంతువులు ఈ యర్చిరాది ధూమాదిమార్గములు రెంటిలో నేమార్గము ద్వారా గాని పోవవు. అను శ్రుతి దేవయానము పితృయాణము అను రెండు మార్గముల నుండి భ్రష్టులగువారికి మూఁడవ మార్గమును జెప్పుచున్నది. పితృయాణ మార్గముకంటె అర్చిరాదులైన చాల మజిలీలు గల దేవయానమను మార్గమొకటి యున్నదని యీ శ్రుతి ప్రకటించుచున్నది. అర్చిరాది మార్గమునఁ జాల మజిలీలును, ఇతర మార్గములఁ గొంచెము మజిలీలును గలవని తెలియవలయు. అర్చిరాది శ్రుతియందు అనేకమైన మజిలీలు చెప్పఁబడెను. అన్య శ్రుతులందు ఆ మార్గములు తక్కువగఁ జెప్పఁబడెను. చాల మజిలీలు చెప్పు శ్రుతికను గుణముగఁ దక్కువ మజిలీలు గల శ్రుతులను అన్వయించుట న్యాయము గాన సూత్రమున అర్చిరాది దేవతల మార్గమునె యుదాహరించి చెప్పఁబడెను.

వాయ్వధికరణము

2. సూ. వాయుమబ్దాదవిశేష విశేషాభ్యాం.

మాగచ్ఛతి తస్మై స తత్ర విజిహీతే యథా రథచక్రస్యఖం తేన స ఊర్ధ్వం ఆక్రమతే స ఆదిత్య మాగచ్ఛతి" (బృ. 5-10-1) అని శ్రుతులు. మాసేభ్యో దేవలోకం దేవలోకాదాదిత్యం (బృ. 6-2-15) మాసములనుండి దేవలోకమును దేవలోకము నుండి సూర్యుని అని వాజసనేయ శాఖలో పాఠము వేఱుగానున్నది. కాన ఈ సూత్రము ఛాందోగ్యశాఖ శ్రుతి పాఠమును బట్టి చెప్పఁబడెనని తెలియునది. ఛాందోగ్య వాజసనేయ శ్రుతులలో మాత్రము ఒకచోట దేవలోకము అనునది లేదు ఇంకొకచోట సంవత్సరము అనునది లేదు. అందు రెండు శ్రుతులనుబట్టి దేవలోకము సంవత్సరము అను రెండును రెండుచోట్లఁ జేర్పవలయును. అందును గూడ మాసములతో సంబంధమును బట్టి సంవత్సరము మొదటను తరువాత దేవలోకమును జేర్పవలయునని తెలియవలయును.

తడిదధికరణము

3. సూ. తడితోఽధి వరుణః సంబంధాత్.

సంబంధాత్ = సంబంధముండుటవలన, తడిత్ = మెఱపునకు, అధి = పైని, వరుణః = వరుణ లోకము గ్రహింపవలయును.

సూ. మెఱపునకు జలాధిపతి యగు వరుణునికి సంబంధముండుట వలన "సూర్యుని నుండి చంద్రుని చంద్రుని నుండి మెఱపును బొందుదురు" అనుచోట మెఱపునకుఁ దరువాత వరుణ లోకమును బొందును అనునది సంబంధించును.

వివ :- ఊఱుములు ఉఱిమినప్పుడు మెఱపులు ఎక్కువగా మేఘముల పైని నటించునపుడు వాన కురియును. "మెఱయుచున్నది యుఱుముచున్నది వర్షము కురియును" అని బ్రాహ్మణమును జెప్పుచున్నది గాన మెఱపునకు జలాధిపతి యగు వరుణునికి సంబంధమున్నది గాన మెఱపు అను పదమునకుఁ బిదప వరుణలోకము అనునది చేర్పవలయును. వరుణ లోకము పిదప ఇంద్ర ప్రజాపతి లోకములు పఠింపబడుటవలనను వానికి మఱియొక స్థానము లేకపోవుటవలన అవి వరుణ లోకమునకుఁ బిదప నుండునని తెలియవలయును. మఱియు అర్చిరాది మార్గమున మెఱపు చివరిదని తెలియవలయును.

6. మూ. వైద్యుతేనైవ తతస్తచ్ఛ్రుతేః.

తచ్ఛ్రుతేః=అట్టి శ్రుతినిబట్టి తతః=తరువాత, వైద్యుతేన ఏవ=మెఱపునకు సంబంధించిన యమానుషునిచేతనే తీసికొనిపోబడును.

సూ. "మెఱపును పొందిన యీ జీవులను ఒక యమానుష పురుషుఁడు వచ్చి బ్రహ్మలోకమును బొందించును" అను శ్రుతిని బట్టి మెఱపు దగ్గఱనుండి యమానుష పురుషుఁడు వచ్చి వారిని వరుణాది లోకముల నుండి బ్రహ్మలోకమును జేర్చునని తెలియుచున్నది.

వివ :- "తాన్ వైద్యుతాన్ పురుషోఽమానవః స ఏత్య బ్రహ్మలోకం గమయతి" అని శ్రుతి. వరుణాదులు ఆ యమానుష పురుషునికి అడ్డు గలిగింపక బ్రహ్మలోకము చేరుటకు సాయపడుదురని యూహించు నది.

కార్యాధికరణము

7. మూ. కార్యంబాదరిరస్యగత్యుపపత్తేః.

అస్య=ఈ సగుణబ్రహ్మమును, గత్యుపపత్తేః = పొందుటకు ఉపపన్నమగుటవలన, కార్యం = సగుణబ్రహ్మను ఆ పురుషుడు పొందించును అని, బాదరిః=బాదరి అనెను.

సూ. సగుణబ్రహ్మము పరిచ్ఛిన్న ప్రదేశము గలవాఁడు గాన ఆ బ్రహ్మ దగ్గఱకు పోవుట యుపపన్నమగును గాన, సగుణోపాసకులను ఆ యమానుష పురుషుఁడు ఆ సగుణబ్రహ్మమును బొందించుచున్నాఁడని బాదరి యనియె.

వివ :- నిర్గుణబ్రహ్మము సర్వదేశములందుండును గాన అతని దగ్గరకు వెళ్ళుటగాని వెళ్ళువాఁడుగాని తీసికొని వెళ్ళువారుగాని యనునది యుండదు గాన నిర్గుణ బ్రహ్మోపాసకుఁడు తన హృదయమందున్న యీ బ్రహ్మమందె లయమగునని రహస్యము.

8. మూ. విశేషితత్వాచ్చ.

విశేషితత్వాత్ చ=విశేషించి చెప్పుటవలనను.

సూ. 1. "బ్రహ్మలోకములను బొందించును ఆ బ్రహ్మవేత్తలను

సగుణబ్రహ్మ లోకమునకుఁ బ్రభువయిన హిరణ్య గర్భునితోఁ గూడ ఆ బ్రహ్మలోకమునకుఁ బ్రళయము సంభవించిన తరువాత క్రమముగా పరిశుద్ధమైన పరబ్రహ్మము యొక్క పరమ పదమును బొందుదురు.

వివ :- దీనినిబట్టి క్రమముగనే యుపాసకులకు పరమపదమగు ముక్తి సంభవించును గాని వెంటనే లభింపదని భావము. 1. "ఏతేన ప్రతిపద్యమానా ఇమం మానవ మావర్తం నావర్తంతే" (ఛాం. 4-15-6), 2. "తేషామిహ న పునరావృత్తిరస్తి", 3. "తయోర్ధ్వమాయ న్నమృతత్వమేతి" (ఛాం. 8-6-6) అని శ్రుతులు.

11. మూ. స్మృతేశ్చ.

స్మృతేశ్చ=స్మృతినిబట్టియు.

సూ. సగుణబ్రహ్మతోఁ గూడ నా యుపాసకులందఱు జ్ఞానము పొందిన పిదప ఆ సగుణబ్రహ్మ యొక్క యవసాన కాలమున ధన్యులై పరమపదమును బొందుదురు" అని స్మృతివాక్యమును బట్టియు ఆ సగుణ బ్రహ్మతోఁగూడ నుపాసకులు క్రమముగాఁ పరమపదమును బొందుదురని తెలియఁదగు.

వివ :- కావున అర్చిరాది గమన శ్రుతులన్నియు సగుణబ్రహ్మ విషయకములని భావము.

12. మూ పరం జైమిని ర్ముఖ్యత్వాత్.

ముఖ్యత్వాత్ = ముఖ్యమగుటవలన, పరం = పరబ్రహ్మమె అని, జైమినిః = జైమిని అనెను

సూ. 1. "అ యమానుష పురుషుడు బ్రహ్మను బొందించును" అను చోట బ్రహ్మపదమునకు ముఖ్యార్థమగు పరబ్రహ్మమని యర్థము చెప్పుటయె న్యాయము గాన ఈ శ్రుతిలోఁ బరబ్రహ్మమే చెప్పఁబడుచున్నదని జైమిని యనియె.

వివ :- 1. "స ఏనాన్ బ్రహ్మ గమయతి" అని శ్రుతి.

13. మూ. దర్శనాచ్చ.

దర్శనాత్చ = చూపుటవలనను.

అప్రతీకాలంబనాధికరణము

15. మూ. అప్రతీకాలంబనా న్నయతీతి బాదరాయణ ఉభయథా దోషా త్తత్క్రతుశ్చ.

ఉభయథా=రెండు విధములుగను, అదోషాత్=దోషము లేకపోవుట వలన, అప్రతీకాలంబనాన్ = నామాది ప్రతీకోపాసకుల కంటె నితరులగు వికారోపాసకులను, న యతి=తీసికొని వెళ్ళును, ఇతి=అని, బాదరాయణః= బాదరాయణుఁడనియె, తత్క్రతుః చ=తత్క్రతు న్యాయముగూడ దీనినే సమర్థించుచున్నది.

సూ. 1. "ఆ జీవులను ఒక యమానుష పురుషుఁడు వచ్చి బ్రహ్మ లోకమును బొందించును" అనుచోట నామాదిప్రతీకోపాసకులను బ్రహ్మ లోకమును అమానుష పురుషుఁడు జేర్పఁడు, నామాదిప్రతీకోపాసకులను గాక మిగిలిన వికారోపాసకులను బ్రహ్మలోకమును జేర్చునని రెండు విధములుగఁ జెప్పినను దోషము లేకపోవుటవలన నామాదిప్రతీకోపాసకు లను విడిచి తక్కిన వికారోపాసకులను మాత్రము బ్రహ్మలోకమును అమా నుష పురుషుఁడు పొందించునని బాదరాయణుఁడు తలఁచుచున్నాఁడు, 2. 'ఎవఁ డెట్లెట్లు దేని నుపాసించునో వాఁడు దానినే పొందును' అను శ్రుతి ఈ విషయమునే సమర్థించుచున్నది.

వివ :- 'పురుషోఽ మానవః స ఏత్య బ్రహ్మ గమయతి', 2. 'తం యథా యథోపాసతే తదేవ భవతి' పంచాగ్ని విద్యయందు 'స ఏనాన్ బ్రహ్మ గమయతి' (ఛాం. 4-15-5) అతఁడు వారిని బ్రహ్మముఁ బొందిం చును' అని ఇత్యాదికముగ విశేషించి చెప్పినచోట్ల మాత్రము ఈ నిషే ధము ప్రవర్తింపదని తెలియునది. 'యథాక్రతు రస్మిన్ లోకే పురుషో భవతి తథేతః ప్రేత్యభవతి' ఈ లోకమున పురుషుఁ డెట్టి క్రతువు చేయునో వాఁడు ఇటనుండి పోయి అట్టి క్రతుఫలమును పొందినవాఁడగును. ఈ యర్థముగలది క్రతున్యాయము.

16. మూ. విశేషంచ దర్శయతి.

విశేషం చ=విశేషమును, దర్శయతి=శ్రుతి చూపుచున్నది.

బ్రహ్మ మీమాంసా దర్శనము

ఫలాశ్రయ విచారమను నాల్గవ యధ్యాయమున జ్ఞానమునకు నుపాసనకు ఫల నిర్ణయ మను నాల్గవ పాదము.

సంపద్యావిర్భావాధికరణము

1. మూ. సంపద్యావిర్భావః స్వేన స్వశబ్దాత్.

శబ్దాత్ = శ్రుతిలో స్వశబ్దము ప్రయోగించుటవలన, స్వేన = ఆత్మ రూపముతోడ, సంపద్య=బ్రహ్మమును పొంది, ఆవిర్భావః=బ్రహ్మ సాక్షాత్కారము పొందును.

సూ. 1. 'వాయువు మొదలగునవి యాకాశరూపమును బొందినట్లు ఈ జీవుఁడు ఈ శరీరమునుండి లేచి ఆ పరమజ్యోతిని పొంది తన యాత్మ రూపమును బొందుచున్నాఁడు' అని శ్రుతిలో జీవుఁడు తన ఆత్మరూపమును బొందునని చెప్పుటవలన ముక్తిని బొందు జీవుఁడు పరంజ్యోతి యగు బ్రహ్మమును బొంది, దేవలోకాదులందువలె నితర రూపాదులతోఁ గాక, యాత్మరూపముతోనె బ్రహ్మ సాక్షాత్కారమును బొందును.

వివ :- 1. "ఏవమే వైష సంప్రసాదోఽస్మా చ్ఛరీరాత్సముత్థాయ పరంజ్యోతి రుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యతే" అని శ్రుతి.

2. మూ. ముక్తః ప్రతిజ్ఞానాత్.

ప్రతిజ్ఞానాత్ = ముక్తిని గూర్చి ప్రతిజ్ఞ చేయుటవలన, ముక్తః = ముక్తుఁడె ఆత్మరూపము పొందును.

సూ. 1. 'శరీరము నాత్మగాఁ జూడని వానిని ప్రియము గాని యప్రియముగాని తాకవు' అని మొదలుపెట్టి, 2. 'తన యాత్మ స్వరూపముఁ బొందుచున్నాఁడు అతఁడె యుత్తమ పురుషుఁడు', 3. 'పాపరహితము జరామరణ వర్జితమునగు నాత్మను దెలియవలెను. అట్లు తెలిసిన వాఁడెల్ల కోర్కెలను బొందును' అని శ్రుతిలో ముక్తుని గూర్చి ప్రతిజ్ఞ చేయఁబడుటవల్ల అదివరకు శరీరమున రాగద్వేషాది సర్వబంధములచే బంధింపఁబడి యిపుడు వానినుండి ముక్తుఁడై మొదటి రూపమగు పరిశుద్ధమైన యాత్మరూపముతో నుండును.

వివ :- 1. 'తత్త్వమసి' (ఛాం. 6-8-7) 2. 'అహం బ్రహ్మాస్మి' (బృ. 1-4-10) 3. 'నతుద్వితీయమస్తి తతోఽన్య ద్విభక్తం యత్పశ్యేత్' (బృ. 4-3-23) అని శ్రుతులు. ఇట్లే 'యథోదకం శుద్ధే శుద్ధమాసిక్తం తాదృగేవ భవతి, ఏవం మునేర్విజానత ఆత్మా భవతి గౌతమ' (క. 4-15) ఓ నచికేతుఁడా, నిర్మల జలమందుఁ బోయఁబడిన నిర్మలజలము నిర్మలముగానే యున్నట్లు జీవేశ్వరులను అభేదముగాఁ దెలిసికొన్న మనన శీలుని యాత్మ అట్టిదే యగును. ఇత్యాది శ్రుతులును నదీ సముద్రాద్యుదాహరణములును జీవేశ్వరుల కైక్యమునే బోధించు చున్నవని భావము.

బ్రాహ్మాధికరణము

5. సూ. బ్రాహ్మేణ జైమిని రుపన్యాసాదిభ్యః.

ఉపన్యాసాదిభ్యః=బోధనలబట్టి, బ్రాహ్మేణ=బ్రహ్మము తోనైక్యమగునని, జైమినిః=జైమిని యనియె.

సూ. 1. 'పాపరహితము జరామరణ వర్జితమునగు నాత్మను దెలిసికొనవలయును' అనునది మొదలుకొని 2. 'ఆత్మ సత్యసంకల్పుఁడు సత్యకాముఁడు అనునంతవఱకుఁ జెప్పఁబడిన శ్రుతినిబట్టియు ఇంకను ఆత్మ సర్వజ్ఞమై నది సర్వమునకుఁ బ్రభువైనది' ఇత్యాది శ్రుతుల బోధనల బట్టియు 2. 'తన యాత్మ రూపమును బొందుచున్నాఁడు' అనుచోట అపహతపాప్మత్వాదిగుణములు గల బ్రహ్మముతో నేకమగుచున్నాఁడని యర్థము గ్రహింపవలయునని జైమిని యనియె.

వివ :- 1. 'య అపహతపాప్మా' (ఛాం. 8-7-1) 2. సత్యకామః సత్యసంకల్పః' (ఛాం. 8-7-1) 3. 'స్వేన రూపేణాభి సంపద్యతే' అని శ్రుతులు.

6. సూ. చితితన్మాత్రేణ తదాత్మకత్వాదిత్యౌడులోమిః.

తదాత్మకత్వాత్=చైతన్య స్వరూపుఁడగుటవలన, చితితన్మాత్రేణ=చైతన్యముతో మాత్రమె యుండును అని ఔడులోమి యనియె.

సూ. ముక్తుఁడు చైతన్యమందుఁ గేవల చైతన్యముతో జైతన్య

9. మూ. అత ఏవ చానన్యాధి పతిః.

అత ఏవ చ=కనుకనే, అనన్యాధిపతిః=ఇతర ప్రభువు లేనివాఁడు.

సూ. ముక్తుని సంకల్పము లెన్నటికి వ్యర్థము గావు కనుకనే ముక్తునికిఁ దనకంటె నింకొక ప్రభువు లేఁడు. అతనికెల్ల యైశ్వర్యములు స్వాధీనమందె యుండును.

వివ :- "అథ య ఇహాత్మాన మనువిద్య వ్రజంత్యేతాంశ్చ సత్యాన్కామాన్ తేషాం సర్వేషులోకేషు కామ చారో భవతి" (ఛాం. 8-1-6) ఏదవ నెవరు ఆత్మను సత్య సంకల్పాదులను జక్కగాఁ దెలిసికొని పోవు చున్నారో వారికి సర్వలోకములందు స్వేచ్ఛా విహారము కలుగును. అను శ్రుతియు నీ సంగతినే బోధించుచున్నది.

అభావాధికరణము

10. మూ. అభావం బాదరి రాహహ్యేవం.

ఏవం హి=ఇట్లే, ఆహ=శ్రుతి చెప్పెను కాన, అభావం=మోక్షావస్థలో శరీరాదులు లేకుండుటను, బాదరిః=బాదరి యనియె.

సూ. 1. "ముక్తుఁడు బ్రహ్మలోకమందున్న యీ కోరికలన్నిటిని మనస్సుచేతనె చూచుచు నానందించును" అని శ్రుతినిబట్టి ముక్తుఁడు శరీరేంద్రియములు లేకుండనె సంకల్పముచేతనె సర్వము పొందుచున్నాఁడని తెలియుచున్నది గాన ముక్తునికి మోక్షావస్థయందు శరీరేంద్రియము లుండవని బాదరి యనియె.

వివ :- 1. "మనసైతాన్ కామాన్ పశ్యన్ రమతే" (ఛాం. 8-12-5) "య ఏతే బ్రహ్మలోకే" (ఛాం. 13-1) అని శ్రుతి.

11. మూ. భావం జైమిని ర్వికల్పామననాత్.

వికల్పామననాత్=వికల్పము గఁ జెప్పుటవలన, భావం=శరీరాదు లుండుటను, జైమినిః=జైమిని యనియె.

సూ. 1. "విద్వాంసుఁడు ఒక విధముగ నుండును, మూఁడు విధములుగ నుండును" అని శ్రుతి ముక్తుడు అనేక విధములుగాఁ గూడ నుందు

14. మూ. భావే జాగ్రద్వత్.

భావే=శరీరమున్నపుడు, జాగ్రద్వత్=జాగ్రదవస్థయందువలె.

సూ. మేలుకువగా నున్నపుడు శరీరేంద్రియములతోఁ బనిచేయు నట్లే మోక్షావస్థయందు సంకల్ప మాత్రముచేతనే లభించిన శరీరేంద్రియములతో ముక్తుఁడు సర్వకామములఁ బొందునని తెలియునది.

ప్రదీపాధికరణము

15. మూ. ప్రదీపవ దావేశ స్త థాహి దర్శయతి.

ప్రదీపవత్=ప్రదీపమువలె, ఆవేశః=అట్లు ఆవేశింపఁబడినది, తథాహి=అట్లే శ్రుతి, దర్శయతి=చూపుచున్నది.

సూ. అతఁడు ఒక విధముగను, మూఁడు విధములుగను, అయిదు విధములుగను, ఏడు విధములుగను, తొమ్మిది విధములుగను నుండును" అని శ్రుతి ముక్తుఁడు అనేక విధములుగ శరీరములతో నుండుట చూపుచున్నది గాన దీపమొక్కటియైనను వత్తులను బట్టి అనేకముగ నైనట్లు ముక్తుఁడు సత్యసంకల్పుఁడు గాన అనేక రూపములను బొందును.

వివ:- "నిర్మాణచిత్తా న్యస్మితామాత్రాన్ ప్రవృత్తిభేదే ప్రయోజకం చిత్తమేక మనేకేషా మస్మితామాత్రాత్" (పాతంజల. 4-4-1) యోగి యొక్క సంకల్పమాత్రము వలన నిర్మింపఁబడిన దేహములందు మనస్సులు పుట్టును, ఈ అనేక చిత్తములు ప్రవృత్తిభేదమును మొదటి మనస్సొక్కటే నియమించునది యగును అని యోగశాస్త్రమందుఁ గూడ నీ విషయమె చెప్పఁబడినది.

16. మూ. స్వాప్యయ సంపత్త్యో రన్యతరాపేక్ష మావిష్కృతం హి.

స్వాప్యయ సంపత్త్యోః=సుషుప్తి, మోక్షములతో, అన్యతరాపేక్షం=ఏదోయొక విశేషవిజ్ఞానము, ఆవిష్కృతం హి=ప్రకటింపఁబడినది గదా.

సూ. 1. "ఎప్పుడు వానికి సర్వము నాత్మయే యయినపుడు ఎవఁడు దేనిని దేనిచేఁ దెలిసికొనును". 2. "ద్రష్టకంటె వేఱుగా విడివట్లు దెలిసికొను నట్టి రెండవ వస్తువు లేనేలేదు" ఇత్యాది శ్రుతులతో ముక్తునికి వేఱే తెలిసికొను విశేష విజ్ఞానము లేదని చెప్పుట నిద్రావస్థ మోక్షావస్థలలో నొకదానిఁ

సగుణబ్రహ్మోపాసన చేసి మనస్సుతోఁ గూడ ఈశ్వర సాయుజ్యము పొందినవారికి జగద్వ్యాపారము తక్క మిగిలిన యణిమాద్యైశ్వర్యములు గలుగును.

వివ :- 1. "ఆప్నోతి స్వారాజ్యం" (తై. 1-6-2) సగుణబ్రహ్మోపాసకుఁడు స్వర్గరాజ్యాధిపత్యముఁ బొందును. "సర్వేఽస్మై బలిమావహంతి" (తై. 1-5-7) సగుణబ్రహ్మోపాసకుని అగ్న్యాదిదేవతలు పూజించుచున్నారు. 'తేషాం సర్వేషు లోకేషు కామచారో భవతి' (ఛాం. 7-25-2) సగుణబ్రహ్మోపాసకులకు సర్వలోకములందు స్వేచ్ఛాసంచారము గలుగును. ఇత్యాది శ్రుతులు ఈ సంగతినే బోధించుచున్నవని భావము. స సగుణోపాసనచే ముక్తులయినవారు మనస్సుతోఁ గూడినవారు గాన ఆ ముక్తులందరకు ఒకేదానియందె యైకమత్యము గలుగదు. ఒకరికి సృష్టి చేయుట యందు ఒకరికి సంహారము చేయుటయందు ఇచ్ఛ కలుగవచ్చును. అట్లు పరస్పర విరోధమగు నిచ్ఛలచే జగత్తు వ్యాకులమగును. కాన నిత్యశుద్ధుఁడగు నీశ్వరునికె యట్టి జగత్కర్తృత్వము గలదు గాని యితర ముక్తుల కట్టిది లేదు. కాన సగుణోపాసన ముక్తులు నిత్యముక్తుఁడగు నీశ్వర సంకల్పము ననుసరించి వారు ఐశ్వర్యాదుల ననుభవించుట యందె గాని సృష్టికార్యాదులందుఁ బ్రవర్తింపరని భావము.

18. సూ. ప్రత్యక్షోప దేశాదితి చేన్నాధికారిక మండలస్థోక్తేః.

ప్రత్యక్షోపదేశాత్=ప్రత్యక్షముగా నుపదేశించుటవలన, ఇతిచేత్=అని అన్నచో, అధికారిమండలస్థోక్తేః = అధికారమందున్న సూర్యాదిమండలముందున్న పురుషునిబట్టి చెప్పుటవలన, న = అట్లనరాదు.

సూ. 1. "సగుణ బ్రహ్మోపాసకుఁడు స్వర్గ రాజ్యాధిపత్యమును బొందుచున్నాఁడు" ఇత్యాది శ్రుతులు ఉపాసకునకు ప్రత్యక్షముగా నిరంకుశమయిన యైశ్వర్యము నుపదేశించుచున్నవి గాన సగుణ ముక్తులు ఈశ్వరాధీనులై జగద్వ్యాపారమందు గాక మిగిలిన యైశ్వర్యములందె ప్రవర్తింతురని చెప్పుట యెట్లన్నచో సూర్యాదిమండలము లందున్న పురుషునిబట్టియె సగుణోపాసకులకు స్వర్గరాజ్యప్రాప్తి గలుగునని చెప్పుట వలనను, పిదప 1. "మనస్సులకుఁ బ్రభువైన సర్వేశ్వరుని సగుణో

ఈ యగ్ని ఏ పాటిది. దానిని సూర్యుఁడు గాని చంద్రుఁడు గాని అగ్ని గాని ప్రకాశింపఁజేయలేదు' ఇత్యాది శ్రుతి స్మృతులు ఆ పరమేశ్వరునికి వికారములేని నిర్గుణ రూపమును గూడఁ జూపుచున్నవి గాన పరమేశ్వరునికి నిర్గుణరూపమును గలదు.

వివ :- 1. 'నతత్ర సూర్యోభాతి, న చంద్ర తారకం, నేమావిద్యుతో భాంతి, కుతోఽయమగ్నిః' (కఠ. 5-15) 2. 'న తద్భాసయతే సూర్యో న శశాంకో న పావకః' (గీత. 15-6) అని శ్రుతి స్మృతులు.

21. సూ. భోగమాత్రసామ్య లింగాచ్చ.

భోగమాత్రసామ్య లింగాత్ చ = సగుణోపాసకుఁడై ముక్తుఁడైన వానికి ఈ ఈశ్వరునితో భోగమందె సామ్యమును దెలుపు లింగమును బట్టియు.

సూ. 1. "అది యెట్లనఁగా నెల్ల జంతువులు ఈ దేవతనెట్లు సేవించుచున్నవో యట్లే ఎల్ల జంతువులు ఈ దేవత నిట్లు ఉపాసించువానిని సేవించును" ప్రాణవ్రతధారణచేతను ఈ దేవత యొక్క సాయుజ్యమును సమానలోకత్వమును పొందును" ఇత్యాది శ్రుతులు సగుణోపాసకునకును బరమేశ్వరునకును భేదమును దెలుపుటవలన సగుణోపాసక ముక్తునకు నీశ్వరునితో భోగమందె సామ్యముగాని నిరంకుశైశ్వర్యము నందు సామ్యము లేదని తెలుపుటను బట్టియు సగుణోపాసకుఁడైన ముక్తునకు జగద్వ్యాపార సామర్థ్యము ప్రాప్తింపదు.

వివ :- 1. "స యథైతాం దేవతాం సర్వాణి భూతాన్యవంతి ఏవం హైవం విదం సర్వాణి భూతాన్యవంతి" (బృ. 1-5-23) "తేన ఏతస్యై దేవతాయై సాయుజ్యం సలోకతాం జయతి" (బృ. 1-5-23) అని శ్రుతులు.

22. సూ. అనావృత్తిః శబ్దా దనావృత్తిః శబ్దాత్.

శబ్దాత్=శ్రుతివాక్య ప్రమాణమును బట్టి, అనావృత్తిః=తిరిగి పుట్టుక లేదు, శబ్దాత్=శ్రుతివాక్యమును బట్టి, అనావృత్తిః=తిరిగి పుట్టుక లేదు.

సూ. 1. 'ఆ సుషుమ్నా నాడిద్వారా పైకిఁ బోవువాఁడు అమృతత్వమును బొందును' 2. 'బ్రహ్మలోకము పొందువారు తిరిగి భూలోకమునకు